# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 11, 2003

11వ శా. స. X స. వాల్యూం -- III నంబరు --5

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 20

**TUESDAY, THE 11th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- III No. - 5**

20 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## మంగళవారము, మార్చి 11, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. సభా కార్యక్రమము
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. 2003–2004వ సం.నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

   గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం. XXIV (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం

   అభ్యర్థన నెం. XXI (21) – సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. XVIII (18) – గృహ నిర్మాణం
అభ్యర్థన నెం. XXII (22) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. XXIII (23) – వెనుకబడిన తరగతుల సంక్షేమం
అభ్యర్థన నెం. XXV (25) – మహిళ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం
(ప్రతిపాదించబడినవి)

7. స్పెషల్ మెన్షన్
8. పంచాయతీరాజ్ శాఖామంత్రి స్టేట్‌మెంట్
ఫ్లోరైడ్ పీడిత గ్రామాలలో త్రాగునీటి కొరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి
9. ప్రకటన
బిల్లులకు సవరణల ప్రతిపాదనల గురించి
10. పంచాయతీరాజ్ శాఖామంత్రి స్టేట్‌మెంట్
ఫ్లోరైడ్ పీడిత గ్రామాలలో త్రాగునీటి కొరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి
(కొనసాగింపు)
11. సభా కార్యక్రమము
12. 2003–04వ సం.నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)
అభ్యర్థనలకై చర్చ
**అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు**
**అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్న తరహా నీటిపారుదల**
**అభ్యర్థన నెం. XXXIII (33) – భారీ మరియు మధ్యతరహా నీటిపారుదల**
**అభ్యర్థన నెం. XXXV (35)– ఇంధనం**

---------------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వర్షాభావ పీడిత ప్రాంతాలకు కేంద్ర సహాయం

కంశ్న నెం. 121(**7004)**

Preferred by: Sri M.V. Krishna Rao(Ichapuram), Sri Sankineni Venkateswar Rao(Tungathurthi), Smt. Shobha Hymavathi Devi(Srungavarapukota), Smt. P. Saikalpana(Giddalur) and Sri D. Narendra Kumar(Ponnur) - Will the Minister for Revenue be pleased to state:

a) Whether any Central assistance has been received for drought affected areas in the state?
b) If so, the extent of amount that has been received; and
c) If not, the reasons therefor?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) Yes.
b) An amount of Rs.13.72 crores has been released by Government of India from the NCCF towards agricultural input subsidy to farmers other than small and marginal farmers for both sown and unsown areas upto the ceiling of two hectares.

The Government of India has also released five lakh MTs., of rice under Special Component for employment generation during current drought situation.
c) Does not arise.

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రావడం జరిగిందని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. ఇంకా మిగిలిన గ్రామాల విషయంలో, ఒక్కొక్క గ్రామానికి రు.1 లక్ష వరకూ నిధులను కేటాయించడం జరిగింది. హాబిటేషన్స్‌కు కూడా వచ్చిన బియ్యాన్ని కేటాయించి, పనులను చేపట్టే అవకాశం ఏమైనా వుందా అని అడుగుతున్నాను.

శ్రీమతి హైమావతి దేవి, శోభః అధ్యక్షా, ఈ మధ్య కాలంలో డ్రౌట్ మీద డిస్కషన్ జరిగినపుడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి చాలా వరకూ సహాయం అందిస్తున్నప్పటికీ, రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావం వల్ల ఎంతమేరకు నష్టం ఏర్పడింది, రాష్ట్రం కేంద్రాన్ని అడిగిన సహాయం ఎంత, కేంద్ర బృందాలు రాష్ట్రంలో ఎంత మేరకు నష్టం వచ్చినట్లుగా కేంద్ర ప్రభుత్వానికి రిపోర్ట్ చేసారు ?

కేంద్ర సహాయం ద్వారా ఎటువంటి సహాయ కార్యక్రమాలను చేపట్టారు, రాష్ట్రం చేపట్టిన సహాయ కార్యక్రమాలు ఏమిటి ? ప్రతి సంవత్సరమూ జాతీయ విపత్తు నిధి క్రింద ఇచ్చే సహాయం సక్రమంగా అందుతోందా? 2002-03 సంవత్సరంలో జాతీయ విపత్తు సహాయ నిధి ద్వారా అందిన సహాయం ఎంత అనేది తెలపాలని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రత్యేకంగా నెలకొన్న ఈ కరువు పరిస్థితులలో రాష్ట్రాన్ని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రు.13.72 కోట్ల సహాయన్ని, 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఈ రోజు పేపర్‌లో చదివాను. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ రు.2300 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి అజిత్ జోగి గారు జవాబు చెప్పినట్లుగా చదివాను. మొన్న కరువుపై చర్చ జరుగుతున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ పరిస్థితులలోనూ రాష్ట్రంలో ప్రజానీకాన్ని త్రాగునీటికోసం ఇబ్బంది పెట్టనివ్వడం జరగదు, వ్యవసాయ కూలీలు వలస పోకుండా ఆదుకోవడానికి పనికి ఆహారం పథకం ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.

కరీంనగర్ జిల్లాకు సంబంధించి దాదాపు 2 సంవత్సరాల నుంచి త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న గ్రామాలలో మంచి నీటి బావుల త్రవ్వకానికీ, బావులను లోతు చేయడానికీ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినప్పటికీ కూడా 2 మాసాల నుంచి కరీంనగర్ జిల్లాలో రైస్ ఎలాట్‌మెంట్ తక్కువగా వుంది, పనికి ఆహారం పథకం క్రింద బియ్యం అందుబాటులో లేకపోవడంతో మేము మంజూరు చేయలేకపోతున్నాము, ప్రభుత్వం నుంచి బియ్యం మంజూరు చేస్తే, పనులను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ అంటున్నారు. అసలు వాస్తవ పరిస్థితి ఏమిటి ?

గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ పరిస్థితులలోనూ ప్రజానీకాన్ని ఇబ్బంది పడనివ్వడం జరగదు, వారికి పనులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కనీసం ఈవాళ మంచి నీటి ఎద్దడికి సంబంధించి బావుల త్రవ్వకాన్ని, బావులను లోతు చేయడానికి కూలీల వలసలను నిరోధించడానికి మీరు జిల్లా కలెక్టర్‌తో చర్చించి సమస్య పరిష్కరిస్తారా ?

శ్రీమతి పి.సాయి కల్పన : అధ్యక్షా, ఇప్పటి వరకూ రు.13.72 కోట్ల నిధులను విడుదల చేసారని మంత్రిగారి సమాధానంలో చెప్పారు. మొన్న తీర్మానం పాస్ చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వాన్ని స్తంభింపచేయడం జరిగిందని విన్నాను. నేను

మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, ఈ మండలాలలో కొన్నిటిని కరువు మండలాలుగా రెండవ జాబితాలో కలపడం జరిగింది. అంతే కాకుండా ఇంకా కొన్ని మండలాలను డ్రౌట్ మండలాలుగా డిక్లేర్ చేయమని అడగడం జరిగింది. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి.సాయి కల్పన : అధ్యక్షా, ఇప్పటి వరకూ రు.13.72 కోట్ల నిధులను విడుదల చేసారని మంత్రిగారి సమాధానంలో చెప్పారు. మొన్న తీర్మానం పాస్ చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వాన్ని స్తంభింపచేయడం జరిగిందని విన్నాను. నేను మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, ఈ మండలాలలో కొన్నిటిని కరువు మండలాలుగా రెండవ జాబితాలో కలపడం జరిగింది. అంతే కాకుండా ఇంకా కొన్ని మండలాలను డ్రౌట్ మండలాలుగా డిక్లేర్ చేయమని అడగడం జరిగింది. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.వెంకటరమణా రెడ్డి (మెట్‌పల్లి): అధ్యక్షా, కరువు నిధులు రు.13.72 కోట్లు, పనికి ఆహారం పథకం క్రింద 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వచ్చాయని మంత్రి గారు చెప్పారు. కూలీలు వలస పోకుండా వారికి పని కల్పిస్తూ, రాబోయే రోజులలో కరువు నివారణకు పనులు కల్పించమని అడగడం జరిగింది. సాగునీటకి, త్రాగునీటికీ సహాయం చేయడానికి ఆ నిధులను ఉపయోగిస్తారా, లేకపోతే రోడ్ల నిర్మాణం వంటి పనులను ఏర్పాటు చేసి నిధులను వృధా చేస్తారా అని అడుగుతున్నాను. దీనికి సంబంధించి మా నియోజక వర్గంలో నేను పాదయాత్ర చేసాను. గత సంవత్సరం 30 లక్షల టన్నుల బియ్యం వచ్చినట్లుగా తెలిసింది, ఎన్ని నిధులు వచ్చాయి, వాటిని ఏమి చేయబోతున్నారో తెలపాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.సూర్యప్రతాప రెడ్డి (ధర్మవరం): అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వరుసగా కరువు వచ్చిన ప్రాంతాలలో రైతులు తీసుకున్న రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకటనకు సంబంధించి ఎన్ని జిల్లాల నుంచి ప్రతిపాదనలు పంపించారు, అనంతపురం జిల్లా ఆ ప్రతిపాదనలలో వుందా? లేకపోయినట్లయితే ఎప్పుడు పంపిస్తారు ?

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) : అధ్యక్షా, ఇటీవల కేంద్రం నుంచి వచ్చిన సీనియర్ అధికారి అగర్వాల్ గారు మన రాష్ట్రం నుంచి ఎన్.ఒ.సి. పంపలేదు, దాని కారణంగా సహాయాన్ని అందించడంలో జాప్యం జరిగిందని చెప్పిన మాట వాస్తవమేనా ? వర్షాభావ పీడిత ప్రాంతాలలో పనులను కల్పించడానికి ఏ ప్రాతిపదికన చేపడతారు ?

శ్రీమతి ఎ.శారదాంబ (కల్యాణదుర్గ్): మా అనంతపురం జిల్లా పూర్తిగా వర్షాభావ ప్రాంతం. 3 సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈనాడు పంటలు కూడా ఏ మాత్రమూ పండలేదు. అయితే మాకు పంట నష్టపరిహారం అందించైనా రైతులకు కాని, సాధారణ కూలీలకు కాని మేలు జరపాలని కోరుతున్నాను. అయితే వలసపోయిన కుటుంబాలలో వున్న ముసలి వారికి 10 కె.జి.ల బియ్యం ఇస్తామని అన్నారు. ఎప్పటిలోగా ఇస్తారని అడుగుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు(బుగ్గారం) : అధ్యక్షా, మా జిల్లాలో కరువు ఎక్కువగా వుంది. ప్రభుత్వ పరంగా బియ్యం లేవని కలెక్టర్ గారు పదే పదే చెబుతున్నారు. మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసేది, ఇప్పుడు పనులు లేని వారికి పనులు కల్పించాలని, పనిచేసిన వారికి సహాయం అందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

SMT. R. SHOBHA(Madanapalli): Madam Speaker, the assistance sought by the State Government is not fully fulfilled by the Central Government. I would like to know from the Hon'ble Revenue Minister as to when the rest of the amount is going to be received by the State Government.

Does the Central Government assistance is being demarcated for short term as well as long term measures separately for this state?

Further, to meet the acute drinking water problem, the Government of India has sanctioned Swajaladhara Scheme. When is that scheme going to be implemented? How much amount is being earmarked for that scheme?

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ): అధ్యక్షా, 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సెంట్రల్ అసిస్టెన్స్ క్రింద రిసీవ్ చేసుకుంది ఈ ప్రభుత్వం. అయితే ఆ విధంగా వచ్చిన బియ్యాన్ని ఓల్డ్ వర్క్స్‌కు క్లోజ్ చేసారు, కొత్త వర్క్స్‌ను టేకప్ చేయడం లేదని ప్రతి చోటా వింటున్నాము. 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించి కొత్త వర్క్స్ టేకప్ చేయడానికి ఆదేశాలు ఇస్తారా ? రెండోది, కేంద్రం నుంచి అడిగిన సహాయం ఎంత ? మీకు వచ్చిన సహాయం గురించే చెప్పారు, రాని సహాయానికి సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏ విధంగా పనులను టేకప్ చేస్తారు ? ఇక మూడోది, కరువు చాలా సివియర్‌గా వుందని చెప్పారు. దీనిని కేంద్రంపై వత్తిడి తెచ్చి, నేషనల్ కలామిటీ క్రింద డిక్లేర్ చేయడానికి అవకాశాలు వున్నాయా ?

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, మొన్ననే పూర్తి స్థాయిలో కరువుపై చర్చ జరిగిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. మొత్తం కేంద్రాన్ని అర్థించింది రు.2,373.44 కోట్లు ప్లస్, 20 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం.
ఉ.8.40

ఇది అండర్ డిఫరెంటు హెడ్సు కేంద్ర ప్రభుత్వం మనకు అందించిన సహాయంగా ఇంతవరకు మనకు ఇచ్చింది. 13.72 కోట్ల రూపాయలు, 5 లక్షల మెట్రిక్ టన్నులు రైస్ ఇచ్చారు. అన్నీ గ్రామల్లో వర్క్స్ తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లా స్థాయిలో ఏమేమి చేశారో నా దగ్గర సమాచారం లేదు. అయితే వేరుగా కావాలంటే I don't mind in giving it to the Hon'ble Member. ఇంతవరకు 1041 మండలాలు డ్రౌట్ ఎఫెక్టెట్ మండలాలుగా డిక్లేర్‌చేయడం జరిగింది. అయితే పనులలో వాటర్ హార్వెస్టింగ్ స్పెసిఫిక్‌గా ప్రాధాన్యత ఇవ్వాలని మేము ఆదేశాలు పెట్టడం అయినది. అయితే రుణాల ఇంటరెస్టు రైట్ ఆఫ్‌కు కొన్ని ఆర్డర్స్ ఉన్నాయి. అయినా మనకు ఇంకా it should go properly అని కేంద్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడం జరిగింది. అయితే యుటిలిటీ సర్టిఫికెట్సు కాస్త తొందరగా వస్తే కేంద్రానికి పంపించగల్గుతాము. మనం అదనపు బియ్యం అడగడానికి ఆస్కారం వుంటుందని తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను. Suresh Reddy Garu has asked that how do you fill up the gap of funds? I do not think that any body can fill up the gap of funds. ఏవరైనా భర్తీ చేయగలరా ఇంత నష్టాన్ని**?** Any government, anywhere in the world, is it possible? I do not think that it is possible. యుటిలిటీ సర్టిఫికెట్సు గురించి మనం కలెక్టర్సు అందరికి కొంచము తొందరగా పంపించమని చెప్పి ఉన్నాను. It will help us in requesting for more rice. There is no way that any government in the world can compensate or fill up the total loss that has occurred due to the natural disasters అని తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను.

(అంతరాయం)

SRI K.R. SURESH REDDY: The question is about the filling up of the gap. 2,100 కోట్ల రూపాయలు పైన వివిధ శాఖలకు సంబంధించి కరువు కార్యక్రమాలు అడిగితే వారు కేవలం 13 కోట్ల రూపాయలు ఇచ్చారు.

( కాంగ్రేస్ సభ్యుల నుంచి షేమ్ అని నినాదం అన్నారు)

My point is that some thing is missing. Either state government is unrealistic or the Central Government has taken for granted. You have given a projection of Rs.2100 crores as the requirement of the State Government under various heads. మీ అసెస్‌మెంటు పొరపాటు జరిగిందా? What is the message that you are going to give to the people?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, యుటిలైజ్ చేశామని చెప్పి సర్టిఫికెటు పంపించినట్లైతే కేంద్ర ప్రభుత్వం తిరిగి సహాయం చేయడానికి సిద్ధంగా వుందని చెప్పి వారు చెప్పారు. యుటిలిటి సర్టిఫికెటు తీసుకొస్తే మేము పంపిస్తామంటే ఎవరు తీసుకురావాలి? ఈ రోజు ఇ సేవా, కంప్యూటరైజేషన్ ఇవి అన్నీ ఉన్నతరువాత యుటిలిటీ సర్టిఫికెటు ఎవరు తీసుకురావలి? ఎందుకు తీసుకురాలేదు? కరువు వున్నది, యుటిలిటి సర్టిఫికెటు తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం నుంచి అడగడానికి ఎందుకు ఇబ్బందిపడుతున్నారు?

శ్రీ పి .అశోకగజపతిరాజు: అధ్యక్షా, వర్క్స్ స్టార్ అయినాయి, వర్క్స్ పూర్తి అయిన వెంటనే జాప్యం చేయకుండా మనం అడ్మినిస్ట్రేషన్‌ని యుటిలిటీ సర్టిఫికెటు పంపించమన్నాము. అది చెప్పి already we have utilized your money and please give us some thing more. దానిని కూడా తప్పు పడితే నాకు అర్థం కాదు. The works are started and they are goingon in full swing. They are still to pick up little more. We are here to do it and we are here to attend to it.

(Interruptions from Sri T.Jeevan Reddy)

The issue raised about the Karimnagar is a different one. This question is related to the assistance from the Government of India.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI(Charminar): How are you going to fill up the deficiency?

మేడమ్ స్పీకర్: ఈ ప్రశ్నలు ఒకసారి పోస్టుపోను చేసుకుంటే వేసినవి. 5 తారీఖను ఈ రోజుకు పోస్టుపోను చేసుకున్నాము. అక్కరలేదు అనే పద్ధతిలోమీరు వుంటే నాకు అయితే అభ్యంతరం లేదు. I will not allow any body except Suresh Reddy. ఒక ప్రశ్న పైనే 20 నిషుముషాలు టైము తీసుకున్నారు. కరువు పైన డిస్‌కస్ చేశారు. ఈ యొక్క ప్రశ్నతోనే ముగించి వేద్దామా? మీరు ప్రశ్న అడిగితే మంత్రిగారు క్లారిఫికేషన్ ఇచ్చారు. నేను అందరిని ఏలా చేస్తాను 9.30 నిముషాల తరువాత సింగిల్ సప్లమెంటరీ ఎలా చేస్తాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చింది. వచ్చిన రైస్‌ను విడుదల చేశారు జిల్లాలో కలెక్టర్సు ఏమి చెప్పారంటే ఆల్‌రెడీ వేరువేరు కార్యక్రమాలకు దానిని లింక్‌అప్ చేసి వాడుకున్నాము అనే మాట చెప్పారు.

ఉ.8.50

ఫ్రెష్ వర్క్స్ ఏమీ టేకప్ చేయలేదు. 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉన్నాయంటున్నారు. మీరు రూ.2000 కోట్లు పైన కేంద్రాన్ని అడిగితే వారు మీకు రూ.13 కోట్లు ఇచ్చారు. ఆ రూ.13 కోట్లు మీరు తీసుకుని works are going on in full swing అంటున్నారు. ఫుల్ స్వింగ్‌లో ఎట్లా జరుగుతాయి? మీరు అడిగినంత డబ్బు రానప్పుడు కేంద్రంపై ప్రెజర్ తెచ్చారా? కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చినప్పుడు వారికి సరిగా చూపించారా? Where is Rs.2000 crores, where is Rs.13

crores? ఇప్పుడు ఇస్తున్న డబ్బు కూడా This Rs.13 crores is only for agricultural subsidy to farmers other than small and marginal farmers అంటున్నారు. What is the plight of small and marginal farmers? మీరు అడిగినదాంట్లో కేంద్రనుండి కనీసం ఒక్క శాతమైనా సహాయం రాలేదంటే మీరేమి చర్య తీసుకోబోతున్నారు? How are you pursuing with the Government of India? Something wrong with your proposals or something wrong with your figures or Government of India had not trusted your figures ?

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, ప్రత్యేకంగా గౌరవసభ్యులు సురేష్‌రెడ్డిగారు extremely uncharitable in his remarks.

SRI K.R. SURESHREDDY: I have been realistic.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, am I permitted to answer or not ? Madam, number of works grounded in the State are 50,633. This is on 10-3-03, that is, upto yesterday. Works completed are 17.159. 19,20,69,001 man-days have been generated in the State. Total food grain utilization against lifted, is 3,42,141 tonnes, out of which already utilized till yesterday evening was, 58.77%. There is no way that the Government would evade its responsibility. I have been given clearly the input subsidy given to farmers other than small and marginal farmers for both unsowed and sowed areas upto the unit of 2 hacs. This is what it is. It has been very clearly mentioned here. I have just received all the necessary details and if the Hon'ble Speaker gives me 45 minutes, I will start reading it.

మేడమ్ స్పీకర్: ఇన్ఫర్మేషన్‌ను మీరు మెంబర్స్‌కు పంపించండి.

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి): మేడమ్ స్పీకర్, రాష్ట్రంలో ఉన్నది 80% సన్నకారు రైతులు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, కరువులో త్రాగటానికి నీరు కూడా లేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకశిర): మేడమ్, is it democracy? It is very unfrotunate. ఏమ్మా ఇది?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: 25 నిమిషాలు ఒకే ప్రశ్నపై మాట్లాడాము. మీరు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఒకటి ఇవ్వటం జరిగింది. రామకృష్ణారెడ్డిగారు, గుమ్మడి నర్సయ్యగారు కూడా అడిగారు. అది ఎస్.ఎన్.క్యు.లో వచ్చింది. అది ఫోర్త్ క్వశ్చన్‌గా వచ్చింది. దానిపైన కూడా డిస్కస్ చేయాల్సి ఉంది. ఇప్పటికే 9.00 గంటలు అయినది, ఇంకా మనం ఫస్ట్ క్వశ్చన్‌లోనే ఉన్నాము. ఫస్ట్ క్వశ్చన్ కంప్లీట్ కాకుండానే సింగిల్ సప్లిమెంటరీకి వచ్చే పరిస్థితి ఉన్నది. ఎట్లా డిస్కస్ చేస్తారు? ఏమి చేయమంటారు?

డా. జి. చిన్నారెడ్డి: మంత్రిగారు ఇర్రెస్పాన్సిబుల్ ఆన్సర్ ఇచ్చారు. ప్రశ్నకు వారు ఏమి జవాబు ఇచ్చారో చూడండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: సభలో మంత్రిగారు ఏమి జవాబు చెబుతున్నారో చూడండి.

మేడమ్ స్పీకర్: ఏమి చేయమంటారో చెప్పండి. ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్‌చేసి మరలా పోజ్ చేయమంటారా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఓ.కె. మేడమ్. We will go along with you. కనీసం మమ్మల్ని ప్రొటెస్ట్ అయినా చెప్పనీయండి. అధ్యక్షా, కరువువల్ల ఇంత పెద్దయెత్తున్న ఆత్మహత్యలు జరుగుతున్నా, వలసలుపోతున్నా, ఆకలిచావులు జరుగుతున్నా ప్రభుత్వం ఏ కొంచెం కూడా పట్టించుకోకుండా చాలా అన్యాయంగా సమాధానం చెబుతున్నారు. వారి సమాధానం ఎంత అన్యాయంగా ఉందో చూడండి. ''రెండు హెక్టార్ల పరిమితి వరకు విత్తే ప్రాంతాలు, విత్తనాలు నాటని ప్రాంతాలురెండింటిలో సన్న, చిన్నకారు రైతులు కాకుండా ఇతర రైతులకు వ్యవసాయ పరికరాల సబ్సిడి నిమిత్తం కేంద్రప్రభుత్వం ఎన్.సి.సి.ఎఫ్.నుండి రూ.13.72 కోట్లు మొత్తాన్ని విడుదలచేసింది'' అని సమాధానంలో చెప్పారు. వ్యవసాయ పరికరాల నిమిత్తం ఇచ్చింది కరువు సహాయమా? ఏమైనా అర్థముందా? మంత్రిగారు ఇటువంటి సమాధానం ఇచ్చినందుకు మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(గౌరవసభ్యులు తమ ప్రొటెస్ట్ తెలియచేసిన అనంతరం తనకు కేటాయించిన స్థానంలో ఆసీనులయ్యారు)

శ్రీ నోముల నరసింహయ్య(నక్రికల్): మంత్రిగారు కరువు సహాయంక్రింద మొత్తానికి మొత్తంగా, ఏమీలేకుండా అంతా ప్రజలకు పంపాము అంటున్నారు. కేంద్రపైన భారంవేసి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకునేవిధంగా యుటిలిటి సర్టిఫికెట్ ఇవ్వనందుకే స్పష్టంగా ఈ పరిస్థితి వచ్చింది. దాంట్లో స్పష్టత ఉండాలి కదండీ? అందరినీ తీసుకెళ్లి ఏదోరకంగా ఒత్తిడి చేద్దామన్న స్పష్టత అయినా ఉండాలి కదండీ? ప్రభుత్వం కేంద్రనుండి డబ్బు రాబట్టటంలో విఫలమౌతున్నదానిపై మేము మా నిరసనను వ్యక్తంచేస్తున్నాము.

(గౌరవసభ్యులు తమ ప్రొటెస్ట్ తెలియచేసిన అనంతరం తనకు కేటాయించిన స్థానంలో ఆసీనులయ్యారు)

## గ్రామ సచివాలయ వ్యవస్థలో లోసుగులు

ప్రశ్న నెం.122 (6108)

సర్వశ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెదపల్లి), కె. హరిబాబు(విశాఖపట్నం), డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్), చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) గ్రామ సచివాలయ పరిపాలనా విధానంలో అనేక లోపాలు ఉన్న మాట నిజమేనా?
ఆ) అనేక గ్రామాలలో గ్రామకార్యదర్శులకు, సర్పంచ్‌లకు మధ్య సమన్వయంలేని విషయం కూడా నిజమేనా?
ఇ) కార్యదర్శులను నియమించిన గ్రామాల సంఖ్య ఎంత? అట్టి నియామకాలకు పాటించిన ప్రమాణాలేమిటి?
ఈ) రాష్ట్రంలో ఖాళీగా ఉన్నగ్రామ సహాయకుల పదవులు ఎన్ని? ఆ ఖాళీ పదవులను భర్తీచేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి (డా. ఎస్. జనార్దనరెడ్డి):**

అ) లేదండీ.
ఆ) లేదండీ.

ఇ) ఇప్పటివరకు 18,027 గ్రామపంచాయితీలకు పంచాయితీ కార్యదర్శులను నియమించటం జరిగింది. పంచాయితీరాజ్, ఇతర శాఖలలోని రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను, రెవెన్యూశాఖకు చెందిన అర్హులైన గ్రామపరిపాలనా అధికారులను తిరిగి నియమించటం ద్వారా పంచాయితీ కార్యదర్శులందరినీ నియమించటం జరిగింది.

ఈ) గ్రామ పంచాయితీలలో గ్రామ సహాయకుని పదవి ఏదీలేదు. అయినప్పటికీ అర్హత లేని గ్రామపరిపాలనా అధికారులు పంచాయితీ కార్యదర్శుల పదవికి అర్హులై ఉండి అభిమతం తెలపని గ్రామ పరిపాలనా అధికారులను గ్రామపంచాయితీలకు పార్ట్‌టైమ్ అసిస్టెంట్‌గా డెసిగ్నేట్ చేయడమయినది. గ్రామపంచాయితీకు 5,336 మంది పార్ట్‌టైమ్ అసిస్టెంట్లు ఉన్నారు. ప్రస్తుతమున్న ఉద్యోగి ఆ పదవిని ఖాళీచేసినప్పుడు ఆ పదవి దానంతట అదే రద్దవుతుంది. అందుచేత, గ్రామపంచాయితీకి పార్ట్‌టైమ్ అసిస్టెంట్‌ను భర్తీచేసే ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.00

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు మొదటి ప్రశ్నకు సమధానంగా లేదండీ అన్నారు. కాని ప్రస్తుతమున్న గ్రామ సచివాలయాల్లో లోపాలు, లొసుగులు వున్న మాట వాస్తవం. కాని వారి సమాధానంలో లేదని చెప్పడం సమంజసం కాదు. ఈ గ్రామ కార్యదర్శులకు జీతాలు MPDOs ఇస్తారు. కాని వారు గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు పది శాతం కూడా చేయడం లేదు. దాదాపు 90 శాతం పైగా పనులు రెవిన్యూ యాక్టివిటీసే చేస్తున్నారు. మరో వైపు వీరుఅటు సర్పంచులకు, MPDOలకు, MRO లకు ఇంతమందికిసమాధానం చెప్పవలసిన పరిస్థితి వుండడంతో అసలు ప్రజలకు ఎటువంటి జవాబుదారీతనం ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా పోతున్నది. ఈ విధంగా ఈ గ్రామ సచివాలయ వ్యవస్థలో గ్రామ కార్యదర్శులకు ప్రజలకు సంబంధించి ఎటువంటి జవాబుదారీతనం లేకుండా ఇబ్బందికరంగా మారిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. రెండవ ప్రశ్నకు అనేక గ్రామాలలో గ్రామకార్యదర్శులకు,సర్పంచ్‌లకు మధ్య సమన్వయంలేని విషయం కూడా నిజమేనా అంటే అది కూడా లేదన్నారు. కాని అనేక గ్రామాల్లో పర్పంచులకు, గ్రామ కార్య దర్శికి మధ్య సమన్వయ లోపం ఎంతగానో వుంది. ముఖ్యంగా అనేక చోట్ల గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలు లేకపోవడం వల్ల పంచాయతి రికార్డులు భద్రపరిచే విషయంలో కాని మిగతా విధి నిర్వహణలో కాని కార్యదర్శి ఇంటికి సర్పంచ్ వెళ్లాలా, సర్పంచ్ ఇంటికి గ్రామ కార్యదర్శి వెళ్లాలా అన్న విషయంలో సమన్వయ లోపం వల్లనిత్యం వారి మధ్య ఘర్షణలు చెలరేగుతున్నాయి. ఒక ఉదాత్త ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఈవిధంగా వారిమధ్యనున్న అభిప్రాయభేదాల వల్ల, సమన్వయ లోపం వల్ల నీరుకారిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సచివాలయాలకు భవనాలు ఏర్పాటు చేస్తారా? అదేవిధంగా ఈగ్రామ కార్యదర్శులు ఆ గ్రామంలోని రెవిన్యూ, పంచాయతిరాజ్ మరియు శాంతిభద్రతలు వంటి ముఖ్యమైన విధులెన్నో నిర్వహించవలసి వుంటుంది కాబట్టి ఇటువంటి బాధ్యతాయుతమైన పదవికి బోర్ మెకానిక్‌లను, వర్క్ ఇన్‌స్పెక్టర్లను నియమించడం వల్ల సరియైన రీతిలో తమ విధులను నిర్వర్తించలేకపోతున్నారు. గతంలో మేజర్ గ్రామపంచాయతీలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించేవారు. ఇప్పుడు ఈ కార్యదర్శులు గ్రామ పంచాయతీ విధులతో పాటుసర్టిఫికెట్లను ఇస్యూ చేయడం లాంటి రెవిన్యూ విధులను నిర్వహించడంలో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి ప్రజల ఇబ్బందులను తొలగించడానికి వాటి విషయంలో ఏవైనా ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచిస్తారా?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: మేడమ్ స్పీకర్, తొలుత VAO వ్యవస్థ ఉండేది. అది రద్దయ్యింది. తరువాత VDO వ్యవస్థ వచ్చింది. అది కూడా రద్దయ్యింది. ఆతరువాత నాలుగయిదు గ్రామాలకు కలిపి ఒక గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను వేసేవారు. అది కూడా రద్దయింది. 13 నెలల క్రితం జనవరి1, 2001 నుండి ఈ గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చింది. కనీసం ఈ వ్యవస్థను అయినా మిగతా వాటిలాగా రద్దు చేయకుండా పటిష్టం చేస్తారా అని అడుగుతున్నాను మేడమ్!

గ్రామ కార్యదర్శులుగా ఏ కేడర్‌లోని వారు అపాయింట్ అయినప్పటికీ వారిలో క్వాలిఫై అయిన వారిని పర్మనెంట్ చేస్తారా అని అడుగుతున్నాను. ఒకవేళ చేస్తే అది ఎప్పటిలోగా చేస్తారు?

ఈ గ్రామ సచివాలయాలకు సంబంధించిన రికార్డ్స్ ఇంకా కొన్ని ఎం ఆర్వోల దగ్గర నుండి, ఎక్స్ సర్పంచుల నుండి hand over చేయని మాట నిజమేనా? ఒకవేళ చేయకపోతే వాటిని ఎప్పటిలోపల hand over చేసుకుంటారు? అలాగే కొంతమంది ఎక్స్ సర్పంచులు నిధులను దుర్వినియోగం చేశారు. ఆ మొత్తం ఎన్ని కోట్ల రూపాయలుంటుంది? దానిని ఎప్పటిలోగా రికవరీ చేస్తారు? ఇక పంచాయతీల్లో ఆడిటింగ్ కేవలం నామ్‌కే వాస్తే గా జరుగుతున్నది. దానిని సీరియస్‌గా తీసుకొని సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.గణపతి రావు(ఉనుకూరు)ః అధ్యక్షా, పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేయబడిన ఈ గ్రామ సచివాలయ వ్యవస్థ బాగానే పని చేస్తున్నప్పటికీ ఆ కార్యదర్శులు ఆయా గ్రామాలలో కేవలం పది లేక ఇరవై శాతం మాత్రమే ఉంటున్నారు. కాబట్టి వారు అక్కడే తప్పనసరిగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా రెండు మూడు గ్రామాలకు కలిపి ఒకరు చొప్పున అవున్నందు వల్ల ప్రజలకు ఇబ్బందికరంగా వుంది. అందువల్ల ప్రస్తుతమున్న ఖాళీలను నింపి అన్ని గ్రామాలలోనూ ఈ వ్యవస్థ చక్కగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, చివరి ప్రశ్నకు మంత్రి గారి సమాధానం సరిగా లేదు. గ్రామ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేసేటప్పుడు గ్రామ సహాయకులకు కూడా అవకాశమిస్తామని కోర్టు ముందు కూడా ఒక అఫిడవిట్ ఫైల్ చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తామని, ఎస్సీ, ఎస్టీలతో భర్తీ చేస్తామని చెప్పినప్పటికీ చేయడం లేదు. ఎందుకీ వివక్ష? వాళ్లు కేవలం వెట్టి చేయడానికి మాత్రమే వున్నారనుకుంటున్నారా?

శ్రీ జి.జైపాల్ యాదవ్(కల్వకుర్తి)ః అధ్యక్షా, గ్రామ పాలనకాని, గ్రామ సచివాలయ వ్యవస్థ కాని సక్రమంగా నడవాలంటే గ్రామ కార్యదర్శులు గ్రామాల్లోనే వుండవలసినవ అవసరముంది. ఈ రోజు గ్రామాల్లో చూసినట్లయితే రెవిన్యూ రికార్డ్స్ విషయంలో కాని, సర్టిఫికెట్లు జారీ చేసే విషయంలో కాని ఈ గ్రామ కార్యదర్శికి, సర్పంచుకు పొంతన లేకపోవడం వల్ల ఈ వ్యవస్థ కొంతమేర కుంటు పడుతున్నప్పటికీ వారిద్దరి విధులు, అధికారాలకు సంబంధించి ప్రభుత్వం ఎవరికి సంబంధించినవి వారికి ఖచ్చితంగా నిర్దేశించినప్పటికీ వాటి అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామ కార్యదర్శి అక్కడే వుండేలా చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా ఈ రోజు మూడు నాలుగు గ్రామాలకు ఒకరు చొప్పున వున్నారు కాబట్టి ప్రస్తుతమున్న ఖాళీలను వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్)ః అధ్యక్షా, మంత్రి గారు ఏ ప్రశ్నకు, బి ప్రశ్నకు NO అన్నారు. మంత్రి గారి సమాధానం ఏవిధంగా అస్తవ్యస్తంగా వుందో ఈ గ్రామ సచివలయ వ్యవస్థ కూడా అంత అస్తవ్యస్తంగా వుంది తప్ప ఏమాత్రం తేడా లేదు. గ్రామాల్లో గ్రామ కార్యదర్శులకు, సర్పంచులకు సమన్వయ లోపల వల్ల వారి విధి నిర్వహణ సరిగా లేదు. రెవిన్యూ, పంచాయతిరాజ్ విభాగాలనుండి VAO లను, VDO లను గ్రామ కార్యదర్శులుగా తీసుకువచ్చిన ఈ గ్రామ సచివాలయాల్లో కార్యదర్శుల్లో VAOలు పని చేస్తున్న చోట రెవిన్యూ రికార్డులను బాగా మెయింటైన్ చేస్తున్నారు. VDOల నుండి గాని,అదేవిధంగా పంచాయతిరాజ్ నుండి ప్రమోషన్ల ద్వారా తీసుకువచ్చిన అటెండర్లు, బోర్ మెకానిక్‌లు మొదలైన వారు తగిన training orientation లేకపోవడం వల్ల తమ విధులను సరిగా నిర్వర్తించలేకపోతున్నారు. అందువల్ల వారు రికార్డ్స్ సక్రమంగా మెయింటైన్ చేయలేకపోతున్నారు.

ఉ. 9.10

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, పంచాయతీ సెక్రెటరీల ఫంక్షనింగ్‌కు సంబంధించి ప్రత్యేకంగా రూల్స్ ఇచ్చారు. పంచాయతీ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫంక్షన్స్ – జనరల్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్ ఫంక్షనింగ్, కమ్యూనిటీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ఫంక్షనింగ్, కోఆర్డినేషన్ ఫంక్షన్స్, మిస్‌లేనియస్ విషయాలలో విలేజ్ సెక్రెటరీస్‌కు బాధ్యతలు ఏం ఉన్నాయి, ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలి అనేది నిర్దేశించడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అది చట్టం. రూల్స్ వేరే ఉంటాయి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః చట్టంలోరూల్స్ గురించే చెబుతున్నాను. వినే ఓపిక ఉండాలి. రామకృష్ణా రెడ్డిగారు చెప్పారు. జీతాలు ఎం.పి.డి.వోలు ఇస్తున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి 10 శాతం వర్క్స్ మాత్రమే చేస్తున్నారు అన్నారు. వారు ఏేమేం పనులు చెయ్యాలనేది యాక్ట్‌లో, రూల్స్‌లో క్లియర్‌గా మెన్షన్ చేశారు. గ్రామాలలో ఉండి, కార్యక్రమాలను చేపట్టి, సూపర్‌వైజ్ చేసే బాధ్యత ఉంది. సర్పంచ్ కింద పని చెయ్యాలి. సర్పంచ్‌కు అసిస్టెన్స్ చెయ్యాలి. దాని కోసం ఈ వ్యవస్థను తెచ్చాము. రికార్డ్స్‌ను మెయిన్‌టెయిన్ చెయ్యడానికి కానీ, ఇచ్చిన నిధులకు ఎకౌంట్స్ మెయిన్‌టెయిన్ చెయ్యడం కోసం గ్రామ కార్యదర్శులకు బాధ్యత పెట్టడం జరిగింది. సర్పంచ్‌లు, కార్యదర్శుల మధ్య సమన్వయం లేదని అన్నారు. అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరిగితే జరిగి ఉండవచ్చును. ఆన్ ది హోల్ బాగానే పని చేస్తున్నారు. దానికి మనందరం సహకరించాలి. కొత్తగా ఇప్పుడు వ్యవస్థ వచ్చింది. సరిగ్గా పని తీసుకుంటే, వారు కూడా పని చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేవు అన్నారు. రాష్ట్రంలో 11 వేల గ్రామ పంచాయతీలకు భవనాలు లేవు. 11వ ఆర్థిక ప్రణాళికలో గ్రాంట్స్ ఉపయోగించుకుని 3 వేలకు పైగా భవనాలు నిర్మించడానికి చర్యలు చేపట్టడం జరిగింది. మిగతావి తెరువాతి ఫైనాన్స్ కమిషన్ రికమండేషన్స్‌లో ఉంచుతాము. ఆ తరువాత దశల వారీగా చేస్తాము. స్వంత భవనాలు లేకపోతే అద్దె భవనాలు తీసుకునే అవకాశం ఉంది. ధృవీకరణ పత్రాలు కానీ ఏవి ఇవ్వాలనేది నిర్ధారించారు. ఇబ్బంది ఉండదు. రామకృష్ణా రెడ్డిగారు అడిగారు. వి.ఎ.వో, వి.డి.వోల వ్యవస్థలు రద్దు చేశారన్నారు. నిజమే. ఈ నాడు గ్రామాలలో ఒక ప్రత్యేక అధికారి ఉంటే సర్పంచ్‌కు అసిస్టెన్స్ ఇవ్వడానికి విలేజ్ సెక్రెటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఖచ్చితంగా అమలులోకి ఉంటుంది. ఉపయోగకరంగా ఉంటుంది. అందరూ సహకరించాలని కోరుతున్నాను. ఎం.ఆర్.వోల నుంచి రికార్డ్ రాలేదన్నారు. చాలా వరకూ రికార్డ్స్ పంచాయతీలకు అందచేయడం జరిగింది. ఎక్కడయినా సమస్య ఉంటే చర్యలు తీసుకుంటాము. పాత సర్పంచుల రికార్డ్స్ గురించి అడిగారు. అవి కూడా తీసుకోమని చెప్పాము. అటువంటివి మా దృష్టికి వస్తే, అధికారుల దృష్టికి వచ్చినా చర్యలు చేపట్టడం జరుగుతుంది. మిస్‌ఎప్రాప్రియేషన్ గురించి, ఆడిట్ గురించీ అడిగారు. ఆడిట్ విషయంలో ఫస్ట్ టైం ఆడిట్‌ను ఖచ్చితంగా చెయ్యాలని, అవసరమయితే ప్రైవేట్ ఆడిటర్స్‌తో చేయించడానికయినా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మిస్‌యూజ్ జరిగిందన్నారు. మిస్‌యూజ్ జరగకుండా, ఆడిట్ సక్రమంగా చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గణపతిరావుగారు అడిగారు. సివియర్ డ్రౌట్ ఉంది. గ్రామాలకు సెక్రెటరీస్ లేకపోతే ఇబ్బంది అని నిర్ణయం తీసుకున్నాము. కాంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకోడానికి చర్యలు తీసుకుంటున్నాము. ముందు మెడికల్ ఇన్‌వాలిడేషన్‌కు సంబంధించి ఖాళీలు ఉన్న పోస్టులను భర్తీ చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నాము. అవి కూడా భర్తీ కాకపోతే, కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకుని, అధికారాలు ఇచ్చి, ఖాళీలను భర్తీ చెయ్యడానికి చర్యలు తీసుకుంటాము. నోముల నర్సింహయ్యగారు చెప్పారు. ఆయన ప్రశ్న చదవాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రామ సహాయకుల పదవులెన్ని అన్నారు. గ్రామ సహాయకుల పదవులు అనేవే లేవు. కార్యదర్శులుగా అన్‌క్వాలిఫైడ్ అయిన వారు కానీ, క్వాలిఫై అయి, ఆపిన వారిని కానీ నియమించుకున్నాము. 5332 మందిని తీసుకున్నాము. దానిని వక్రీకరించి మాట్లాడుతున్నారు. ప్రశ్న అర్థం చేసుకోవాలని వారిని కోరుతున్నాను. జయపాల్‌యాదవ్‌గారు ఖాళీల విషయం చెప్పారు.గ్రామాలలో విలేజ్ సెక్రెటరీస్ ఉండాలని అన్నారు. ఖచ్చితంగా ఉండేలా నిర్ణయం తీసుకుంటాము. రామనారాయణరెడ్డిగారు చెప్పారు. సమన్వయం లేదన్నారు. ట్రెయినింగ్ గురించి చెప్పారు. విలేజ్ సెక్రెటరీలకు దశల వారీగా ట్రెయినింగ్ ఇచ్చి, టోటల్ ఇన్ఫర్మేషన్ ఇచ్చి, ఏ విధంగా గ్రామ

పరిపాలనా వ్యవస్థ ఉండాలి  అనేది తెలియపరచడం జరుగుతుంది. ముసు ముందు సర్వీసెస్ ఇవ్వడానికి గాను విలేజ్ లెవెల్‌లో ఎం.ఆర్.వొ ఆఫీసులకు అనుసంధానం చేసి, ఫంక్షన్స్ నిర్వహించడానికి, మెరుగుపరచడానికి చర్యలు చేపడుతున్నాము.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః  ఖాళీలు గల గ్రామ కార్యదర్శుల పోస్టులు అన్నీ కూడా కాంట్రాక్ట్ బేసిస్ మీద ఫిలప్ చేస్తామన్నారు. వి.డి.వొలలో గ్రాడ్యుయేట్స్, పి.జిలు చేసిన వారు చాలా మంది డిపార్ట్‌మెంట్‌లో ఉన్నారు. వారిని గ్రామ కార్యదర్శులుగా పోస్ట్ చెయ్యడానికి అభ్యంతరం ఏమిటి? కాంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకుంటాము అంటే వారికి రెస్పాన్సిబిలిటీ ఉంటుందా? సర్‌ప్లస్ పూల్ నుండి జనరల్ పూల్ నుండి క్వాలిఫై అయిన వారున్నారు. వారిని నియామకం చెయ్యండి. ఉన్న వారితో పని చేయించుకోకుండా, కాంట్రాక్ట్ పద్ధతిలో నాలుగయిదు వేల మందిని తీసుకుంటాము అనడం ప్రభుత్వానికి సరైన విధానం కాదు. విడివొలు క్వాలిఫై అయిన వారున్నారు. సర్‌ప్లస్ పూల్ నుండి ప్రభుత్వ శాఖలలోగల ఉద్యోగులు, ఆప్షన్ ఇచ్చిన వారిని తీసుకోండి. అసిస్టెంట్ సెక్రెటరీస్‌కు జాబ్ చార్ట్ లేదు. దాంతో పని చెయ్యడం లేదు. బాధ్యత లేదని వారంటున్నారు. జాబ్ చార్ట్ ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ జి. రామకృష్ణా రెడ్డిః మంత్రిగారి సమాధానంలో ఈ రాష్ట్రంలో 21 వేల గ్రామ పంచాయతీలుంటే, 11 వేల పంచాయతీలలో భవనాలు లేవన్నారు. ముఖ్యమైన విషయాలలో గ్రామ కార్యదర్శులకు ఇన్ని బాధ్యతలు ఇస్తూ, గ్రామ కార్యదర్శులు గ్రామాలలోనే ఉండాలని అంటూ,  గ్రామ సచివాలయం లేకపోతే పరిపాలన ఏ రకంగా ముందుకు పోతుందనేది కూడా ఉంది. ఎప్పటి వరకూ భవనాలు నిర్మిస్తారు అంటే చెప్పలేదు. దాటవేస్తున్నారు. రెవెన్యూ రికార్డ్స్ ముఖ్యమైనవి. కార్యదర్శులను పార్ట్‌టైంగా వేసుకుంటామంటే ఎట్లా? ఇప్పటికే గ్రామాలలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. రెవెన్యూ విషయాలలో భూముల నెంబర్లు ఛేంజ్ అయి, ఇబ్బంది కలుగుతోందనే మాట వాస్తవం కదా? పార్ట్ టైం వారిని వేసుకుంటే ఏ విధంగా భద్రత చేస్తారు? మేజర్ గ్రామ పంచాయతీలలో ఇ.వొలు, సెక్రెటరీలుగా ఇ.వొ, సెక్రెటరీలుగా ఉన్న వారికి గ్రామ పంచాయతీ పనులు చెయ్యడానికే సరిపోతుంది. రెవెన్యూకి సంబంధించి కానీ, ఇతర ధృవీకరణ పత్రాలు జారీ చెయ్యడానికి చర్యలు తీసుకుంటారా అంటే జవాబు రాలేదు.

శ్రీ నోముల నర్సింహయ్యః సెల్ఫ్ కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్ ఇవ్వడం న్యాయం కాదు.  కాంట్రాక్ట్ బేసిస్‌లోపెట్టుకుంటామని అన్నది వారే. కరవు ఉంది కనుక ఇబ్బంది అన్నది మంత్రిగారే. నేను అడిగింది, కాంట్రాక్ట్ బేసిస్‌లో పెట్టడం అనే మాట మంత్రిగారి నోటి నుంచి వచ్చింది. కోర్టు ముందు రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో గ్రామ సేవకుల నియామకం విషయంలో ఒక మాట చెప్పారు. ఆ మాట మీద నిలబడతారా లేదా? వారు ఇచ్చిన మాటే. సభలో చెప్పింది. వారు చెప్పిన దాని మీద ఉండేట్లు చేస్తారా, లేదా? ఎంత కాలం వివక్షతకు గురి చేస్తారు? పార్ట్ టైం ఎందుకు? వ్యవస్థ పెట్టిన దగ్గర నుండీ గ్రామ సేవకులు ఊడిగం చేస్తున్నారు. ఆ గ్రామ సేవకులకు ఎందుకు ఇవ్వరు అంటే నోముల నర్సింహయ్య తప్పు చెబుతున్నాడంటారు. ఇప్పుడయినా చెప్పండి ఇస్తారా, లేదా? గ్రామ సేవకులకు  గ్రామానికి సంబంధించి పట్టు ఉంటుంది.అన్ని విషయాలు వారికి తెలుసు. అర్హులైన వారు ఉన్నారు అని ఒప్పుకున్నారు. కోర్టు ముందు ఒప్పుకున్నారు. తేల్చి చెప్పారు. ఇస్తారా, లేదా?

ఉ. 9.20

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం):  అధ్యక్షా, రాష్ట్రంలో చాలా గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు లేరు. ఒకొక్క దగ్గర  ఇద్దరు ఇద్దరు వున్నారు.  క్వాలిఫికేషన్ లేదని చెప్పి  మనము అసిస్టెంట్ సెక్రటర్సీగా కొన్ని చోట్ల నియమించాము. కాబట్టి మనము పూర్తి స్థాయిలో భర్తీ చేసినంతవరకు ఈ ఇద్దరు వున్నటువంటి కార్యదర్శులను ప్రక్క పంచాయతీలకు నియమిస్తే కొంతవరకు పని  జరగడానికి అవకాశం వుంటుంది.  అది ఆలోచన చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. రెండవది 11 వ ఫైనాన్స్  రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలకు భవనాలు కట్టుకోమని చెప్పడం  వల్ల అన్ని పంచాయతీలు ప్రారంభించారు. అవి సగంలోనే  అన్నీ కూడా ఆగిపోయాయి, కాబట్టి ఈ గ్రామ సచివాలయ వ్యవస్థకు  ప్రధానమైనది, సచివాలయ కార్యలయం కాబట్టి

స్పెషల్‌గా ఏమైనా నిధులు ఇచ్చి ఈ కార్యాలయాన్ని పూర్తి చేయమని మంత్రి గారిని కోరుతున్నాను. అన్ని సచివాలయాలకు రాష్ట్రంలో టెలిఫోన్ సౌకర్యం కలిపిస్తే మెరుగైన సేవలు అందించడానికి అవకాశం వుంటుంది. కాబట్టి మంత్రి గారిని ఆదేశాలు ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా ఒక ప్రశ్న అడిగాను. పంచాయత్ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో పార్ట్ టైం ఎంప్లాయిస్ ఏ క్యాడర్‌లో ఉన్నప్పటికీ కూడా వాళ్లు క్వాలిఫై అయితే పర్మెనెంట్ చేస్తారా, చేస్తే ఎప్పటిలోగా చేస్తారు? దానికి సమాధానం ఇవ్వమంటే, ఇవ్వకుండా దాటేశారు. అలాగే రాష్ట్రంలో అనేక చోట్ల ఎక్స్ సర్పంచ్‌ల మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. అది ఎన్ని కోట్లలో ఉంది అనే దానికి ఫిగర్ ఏమి చెప్పలేదు. అందులో ఎంత రాబట్టుకోగలిగారు, ఇంకా ఎంత రావలసి వుంది, ఆ రావలసిన దానిని ఎప్పటిలోగా రాబట్టుకోగలుగుతారు?

డా.ఎన్.జనార్థన రెడ్డి: అధ్యక్షా, ఆనం రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ వి.డీ.ఒలు క్వాలిఫైడ్‌గా వున్నారన్నారు. ఈనాడు ఈ విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లను గ్రేడ్ 1 పోస్టులను 1609 పూర్తిగా తీసుకోవడం జరిగింది. ఎవరిని కూడా తీసుకోకుండా లేము. తరువాత రామకృష్ణా రెడ్డి గారు అడిగారు అసిస్టెంట్ సెక్రటరీస్‌కు జాబ్ ఛార్ట్ అన్నారు. They have to assist the Secretary. విలేజ్ సెక్రటరీలను అసిస్ట్ చేయాలి. తరువాత బిల్డింగ్స్ నిర్మాణం గురించి అడిగారు. పదకొండు వేలు నిర్మించవలసి వుంది. మూడు వందలు 11వ ఫైనాన్స్ కమీషన్‌లో కాని, ఫుడ్ ఫర్ వర్క్స్‌లో కాని చేసుకున్నాము. మిగిలిన వాటికి కూడా సెకండ్ ఫైనాన్స్ కమీషన్ రిపోర్ట్ పెట్టిన తరువాత రెండు వందల కోట్ల రూపాయలకు ఈ సంవత్సరం మనము ఇయర్‌మార్క్ చేసి బడ్జెట్‌లో ప్రతిపాదన చేయడం జరిగింది. జీ.పి బిల్డింగ్ నిర్మాణానికి కూడా స్థానం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. రెవెన్యూ రికార్డ్స్ పార్ట్‌టైం వాళ్లకు ఏ విధంగా ఇస్తారంటే అన్ని జాగ్రత్తలు తీసుకున్న తరువాతే వాళ్లకు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. ధృవీకరణ పత్రాలు గ్రామపంచాయతీలకు ఇస్తున్నాము అన్నారు. Almost all అన్ని గ్రామ పంచాయతీలను ఈ- సేవ కేంద్రాలుగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. నోముల నరసింహయ్య గారు దీని గురించిన ఆన్సర్ చదువుతూ డి. ప్రశ్న గురించి చెప్పారు. గ్రామ సహాయకులనే పోస్టులు లేవు, అన్ క్వాలిఫైడ్ అయి వుండడం వల్ల వాళ్లు అప్ట్ చేసుకొని కొంతమంది గ్రామ సహాయకులుగా వున్నారు. అది కోర్టులో పరిశీలిస్తామని చెప్పి నేను మనవి చేస్తున్నాను. అచ్చన్నాయుడు గారు అసిస్టెంట్ సెక్రటరీస్, సెక్రటరీస్ వున్న దగ్గర వున్నారని చెప్పి చెప్పారు. వాళ్లకు సెపరేట్‌గా వున్న వాటిని వెంటనే భర్తీ చేసేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ వన్ వీక్ లోపల అన్ని కాంట్రాక్ట్ బేసిస్ పోస్టులను రాష్ట్రంలో ఉన్నటువంటి 21,943 అన్నింటినీ కూడా భర్తీ చేయడానికి చర్యలు చేబడుతున్నామని మనవి చేస్తున్నాను. కొన్ని బిల్డింగ్స్ EFC ద్వారా ఆగిపోయాయన్నారు, నేను దానికి కావలసిన సమాచారం తెప్పించి వాటిని పూర్తి చేస్తాను. దీని సక్రమంగా పరిశీలిస్తామని కూడా చెబుతున్నాను. చల్లా రామకృష్ణా రెడ్డి గారు చెప్పారు ఏ. స్థాయిలో ఉద్యోగులు అర్హత సాధించనటువంటిది అది కూడా పరిశీలించడం జరుగుతుంది. కార్పోరేషన్ గురించి మాట్లాడారు, మీరు గ్రామ సచివాలయ వ్యవస్థ గురించి మట్లాడారు. అటువంటి ఆడిట్ గురించి పూర్తిగా సమాచారం తెప్పించుకొని మీ ముందు ఉంచడం జరుగుతుంది.

## కార్మిక శాసనాలకు సవరణ

ప్రశ్న నెం . 123(7153)

సర్వశ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం), జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి) – గౌరవనీయ కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రస్తుత అవసరాల మేరకు కార్మిక చట్టాలను సవరించేందుకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆ) అయితే, వాటిని ఎప్పుడు సవరించడం జరుగుతుంది?

**కార్మిక శాఖ మంత్రి (శ్రీ పి. బాబు మోహన్)**

అ) అవునండీ.

ఆ) ప్రస్తుత అవసరాల మేరకు 1947 పారిశ్రామిక వివాదాల చట్టం 1948, ఫ్యాక్టరీల చట్టం, 1970 కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధం,( క్రమబద్ధం రద్దు ) చట్టం, 1926 ట్రేడ్ యూనియన్ల చట్టం విషయంలో కొన్ని సవరణలను ప్రతిపాదించడమయింది. వాటిని కేంద్రప్రభుత్వ పూర్వామోదం కోసం పంపడమయింది. 1970, కాంట్రాక్టు లేబరు (క్రమబద్ధం, రద్దు) చట్టం 1948, ఫ్యాక్టరీల చట్టం విషయంలో ప్రతిపాదించిన సవరణలను, కేంద్రప్రభుత్వం ఆమోదించింది. ఈ సవరణలను త్వరలోనే తీసుకొని రావడమవుతుంది. ప్రతిపాదించిన మరో రెండు సవరణల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం అందవలసి వుంది.

శ్రీ అప్పల సూర్యనారాయణ: అధ్యక్షా, కరెంట్ బర్నింగ్ ప్రాబ్లమ్ రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొన్నా, దేశాన్ని దృష్టిలో పెట్టుకొన్నా ఉపాధికల్పన కావాలి అనేటువంటి విషయం అందరికీ తెలిసినదే. దీనిగురించి ఇండస్ట్రీస్ తీసుకురావాలని, సర్వీస్ సంఘాలను అభివృద్ధి చేయాలని, యువతలో ఒక రకమైన స్ఫూర్తి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ప్రభుత్వం ముందుకు వెళ్తునప్పటికీ, ప్రతిబంధకంగా ఈ యొక్క ఔట్ డేటేడ్ ఎనాక్ట్మెంట్స్ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్, ట్రేడ్ యూనియన్ యాక్ట్, కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్, ఫ్యాక్టరీస్ యాక్ట్ విధానం స్వాతంత్ర్యానికి ముందుగా పాస్ చేసిన చట్టాలు వున్నాయి. అందుకోసం ఇండస్ట్రీయలిస్ట్లు ఇక్కడ రావడానికి ఇష్ట పడడం లేదు. ఇండస్ట్రియల్ హార్మనీ, లేబర్ హార్మనీ రెండు పట్టుకొని రావాలని చాలా జాగ్రత్తగా ఆలోచించి సున్నితమైన ఇష్యూ కాబట్టి, ఈ ఇష్యూకి అమెండ్మెంట్స్ తీసుకొచ్చేటప్పుడు చక్కగా ప్రభుత్వం ఆలోచన చేసి ఈ యొక్క ఎనాక్ట్మెంట్ తీసుకొచ్చి ఇండస్ట్రియలిస్ట్లను అదే విధంగా లేబర్ను ఒక రకమైన కాన్ఫిడెన్స్ తోని తీసుకువస్తే ఈనాడు ప్రపంచీకరణ, ఉత్పాదకత , పోటీతత్వం ఈ ముడు అంశాలతో దృష్టి కేంద్రీకరించి రాష్ట్రప్రభుత్వం ఈ చట్టాలను తీసుకువచ్చి రాష్ట్రంలో ఇండస్ట్రియల్, లేబర్ హార్మనీలను అభివృద్ధి చేయాలని మీ ద్వారా మంత్రి గారికి చెబుతున్నాను. ఇది చాలా జాగ్రత్తగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, పారిశ్రామిక ప్రగతికి పారిశ్రామిక శాంతి కావాలన్నది ఏ దేశంలో అయినా ఒక్కటే. ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న సాంకేతిక పరమైన అభివృద్ధి ఆర్థిక వ్యవస్థలో ప్రపంచీకరణ. వ్యాపార వాణిజ్య రంగాలలో సరళీకరణ లో ఎదురవుతున్న సమస్యలను ఎదుర్కోవాలంటే పోటీతత్వం ముఖ్యం . దీనికి ముఖ్యంగా కార్మిక చట్టాల సవరణ అవసరమనేది ప్రభుత్వ దృష్టిలో ఏమైనా వుందా? ఇప్పటికే అనేక కార్యక్రమాలు ఈ కార్మిక చట్టాల మార్పుల విషయంలో ముఖ్యంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కేరళ, కర్నాటక, మహరాష్ట్ర వంటి రాష్ట్రాలు చట్టాలు సవరించి ముందుకు వెళ్తున్నాయి. చైనా లాంటి కమ్యూనిస్ట్ దేశంలో కూడా ఈ కార్మిక చట్టాల మార్పుతో ముందుకు వెళ్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని 1. మన రాష్ట్రంలో కేవలం 8 శాతం మాత్రమే సంఘటిత రంగానికి 92% అసంఘటిత రంగానికి చెందని వారు వున్న విషయం యధార్థమేనా? అలాంటప్పుడు అసంఘటిత రంగంలో వున్న ఎక్కువ మందికి ప్రయోజనాలు చేకూర్చడం కోసం సంక్షేమంగా తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఏదైనా సరే ఎన్ని సమీక్షలు పెట్టినా సరే, పారిశ్రామిక శాంతి లేనిదే ప్రగతి రాదు. ఇవాళ పారిశ్రామిక నేత్తలు ఈ రాష్ట్రానికి రావాలన్నా కార్మిక శాంతి ముఖ్యం .

ఉ. 9.30

కనుక కేరళ ఆదర్శంగా ఈ మధ్య కొన్ని చట్టాలు చేసింది. తమ ద్వారా ముఖ్యమంత్రిగారికీ, మంత్రిగారికీ చెబుతున్నాను. అక్కడ కొన్ని చట్టాలు చేశారు. లోడింగ్, అన్‌లోడింగ్ విషయంలో కానీ కార్మిక చట్టాల విషయంలోకానీ కొన్ని చట్టాలు 2002లో చేశారు. చట్టాలను అమలు చెయ్యడం వల్ల సత్ఫలితాలు వచ్చి, ఇన్వెస్ట్‌మెంట్స్ ఎక్కువగా వస్తాయి కనుక నేను కోరేది సత్వరమే కార్మిక ప్రయోజనాలు చేకూర్చి, పారిశ్రామిక ప్రగతికి పరిశ్రమలు పెట్టే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, యాజమాన్యాన్ని అడ్డం పెట్టినా, దుర్భాషలాడినా, పని చెయ్యనివ్వకుండా అడ్డుకున్నా దానిని నిరోధించే చర్యలు చేపట్టాలి. కూలీ రేట్ల పెంపుదలకు సంబంధించి కేరళ లేబర్ పాలసీ ప్రభుత్వ దృష్టిలో ఉందా? కార్మికులను ఏ సంస్థలో, ఏ సెక్షన్‌లోనయినా పని చేయించుకునే హక్కు, సంస్థ ప్రారంభించిన మొదటి 5 సంవత్సరాలలో సమ్మెల నిషేధం, యాజమాన్యాన్ని ఘెరావ్ చేసే వారి మీద క్రిమినల్ కేసులు,..........

మేడమ్ స్పీకర్: ప్రశ్న అడగకుండా స్పీచ్ ఇస్తే ఎట్లా?

(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: ఇవన్నీ పరిశీలించాలని అడుగుతున్నాను. కార్మిక సంఘాలు, యాజమాన్యం, ప్రభుత్వం తరఫున త్రైపాక్షిక సంఘాలు ఏర్పాటు చేసి, చర్యలు తీసుకోవాలని అడుగుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, 1975లో క్రమబద్ధీకరణ కోసం పంపిన సవరణలు కేంద్రం ఆమోదించిందని అన్నారు. ఎప్పుడు ఆమోదించారు? అప్పటి నుంచీ ఇప్పటి వరకూ వాటిని ఎందుకు అమలు చెయ్యడం లేదు? ఉపాధి కల్పన విషయంలో పబ్లిక్ సెక్టార్స్ మూతపడుతున్నాయి, ప్రైవేటు సెక్టార్స్ వస్తున్నాయి. వీటిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చెయ్యడం వంటివి చేస్తారా, లేదా? ఒక కోటి 80 లక్షల మంది నిరుద్యోగులున్నారు. రిజిస్టర్ అయిన వారే 35 లక్షల మంది ఉన్నారు. గ్రామాలలో దాదాపు 1 కోటి మంది నిరుద్యోగులున్నారు.అందరికీ ఇవ్వాలంటే కాంట్రాక్ట్ లేబర్‌ను క్రమబద్ధీకరించే అవసరం ఉంది. అది ఎప్పటి లోగా చేస్తారు? సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చినా, ఎం దుకు అమలులోకి తీసుకురాలేదు?

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి: గతంలోఅసంఘటిత కార్మికులకు భీమా సౌకర్యం కలుగ చేస్తామని ప్రభుత్వం సమావేశానికి పిలిచారు. అసంఘటిత కార్మికులకు బీమా సౌకర్యం కలిగించే విషయంలో చట్టంలో సవరణలు తేవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందా? అసంఘటిత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ సవరణ తెచ్చే ముందు దానికి సంబంధించి అసంఘటిత కార్మికులు కూడా పని చేస్తున్నారు. వారికి జీవిత బీమా, పెన్షను, జీవితాలకు సంబంధించిన గ్రాంట్స్‌కు సంబంధించిన విషయాలలో సవరణ తెచ్చే ఆలోచన ఉందా? యాజమాన్యం కావాలని కార్మికులను ఇబ్బందికి గురి చేస్తూ, రాజ్యాంగ పరమైన హక్కులను హరింప చేస్తున్నారు. ఆ రకంగా కాకుండా చేసే ఆలోచన ఉందా? కార్మికులకు సంబంధించిన విషయాలు – ఒక వైపున సరళీకరణ, పారిశ్రామికీకరణల తరువాత అనేక విధాలుగా హక్కులు కోల్పోతున్నారు. ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆ కార్మికులకు సంబంధించి, డ్రైవర్స్‌ను కానీ ఇతరులను కానీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. బాబూమోహన్(అందోల్): గౌరవ సభ్యులు అప్పల సూర్యనారాయణ గారు, బుచ్చయ్య చౌదరి గారు కొన్ని వివరాలు అడిగారు. అసంఘటిత, సంఘటిత కార్మికుల గురించి సవరణ చేసిన ఉద్దేశం ఏమిటి అన్నారు. ఈ సవరణ కార్మికుల శ్రేయస్సును

దృష్టిలో పెట్టుకుని, కార్మికుల ప్రయోజనాలకు భంగం కలుగకుండా, పారిశ్రామిక శాంతిని కాపాడుతూ, పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఉద్యోగావకాశాలు మెరుగుపరుస్తూ, ఈ పోటీ ప్రపంచంలో ధీటుగా నిలబడడానికి ఈ సవరణ చేశారు. ముఖ్యంగా ఫ్యాక్టరీల చట్టానికి రెండు సవరణలు చేశారు. మొదటిది మహిళలకు పురుషులతో సమానంగా నైట్ షిఫ్ట్‌లో ఫ్యాక్టరీలో పని చెయ్యడానికి వీలు కల్పించడం, రెండవది, 15 సంవత్సరాల లోపు పిల్లలు ఫ్యాక్టరీలలో పని చెయ్యడాన్ని నిషేధించడం. కాంట్రాక్ట్ లేబర్ చట్టంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని కోర్ యాక్టివిటీ అంటే, మెయిన్ యాక్టివిటీలో కాంట్రాక్ట్ కార్మికుల నియామకాలను నిషేధించడమయింది. నాన్ కోర్ అంటే హౌస్ కీపింగ్, క్యాంటీన్, క్లీనింగ్, సెక్యూరిటీ వంటి వాటిలో కాంట్రాక్ట్ లేబర్‌ను నియమించడానికి అవకాశాలు కల్పించాము. గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డిగారు, రామకృష్ణా రెడ్డిగారు, నర్సింహయ్య గారు అసంఘటిత కార్మికుల గురించి అడిగారు. వారి సంఖ్య సుమారుగా 92 శాతం వరకూ ఉంది. సంఘటిత కార్మికుల సంఖ్య 7 నుండి 8 శాతం వరకూ ఉం ది. దానికి గాను అసంఘటిత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం, ఇ.ఎస్.ఐ పథకాలు వర్తింపచెయ్యడం కోసం ఒక చట్టం చెయ్యాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచిస్తోంది. దీనికి గాను నలుగురు మంత్రులతో ఒక కమిటీని ముఖ్యమంత్రిగారు వేశారు. దేవేందర్ గౌడ్‌గారు, గోపాలకృష్ణారెడ్డిగారు, విద్యాధర రావుగారు, నేను దానిలో ఉన్నాము. నాలుగయిదు సార్లు చర్చలు జరిగాయి. పూర్తి నివేదికను ముఖ్యమంత్రిగారికి సమర్పించబోతున్నాము. అతి త్వరలో ఈ బిల్లు తేబోతున్నాము. కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందిన ఈ సవరణలు కూడా అతి త్వరలో బిల్లు రూపంగా హౌస్‌లో పెడతాము. గౌరవ సభ్యులు ఆ డిబేట్‌లో పాల్గొనవచ్చునని తెలియచేస్తున్నాను. అసంఘటిత కార్మికుల బిల్లు అతి త్వరలో ప్రవేశపెట్టబోతున్నాము.

## ఎ.పి. పబ్లిక్ సర్వీస్ కమీషన్ పనితీరు

ప్రశ్న నెం .124( 5933)

SRI CH. RAMAKRISHNA REDDY : Will the Chief Minister be pleased to state:

a) whether it is a fact that the A.P.Public Service Commission is not working actively to prove better services for un-employees;
b) the category-wise annual number of posts which recruitments have been made during the last five years;
c) whether it is a fact that the A.P.Public Service Commission is not taking any steps for filling the backlog posts and Group.I and Group.II posts; and
d) if so, the steps taken by the A.P.Public Service Commission to ensure better services in solving the problem of un-employees?

**MINISTER FOR REVENUE (DEPUTISING CHIEF MINISTER)(SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) No Madam.

b)

| Year | No. of vacancies | Vacancies filled | Vacancies un-filled |
|---|---|---|---|
| 1998-1999 | 773 | 735 | 38 |
| 1999-2000 | 927 | 758 | 169 |
| 2000-2001 | 493 | 458 | 35 |
| 2001-2002 | 1285 | 1106 | 179 |
| 2002-2003 | 281 | 175 | 106 |

c) No Madam.
d) Does not arise.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: మేడమ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సంబంధించిన ప్రశ్న. దీని ప్రాధాన్యత గురించి నేను ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. అందరికీ తెలిసిందే. కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు సంబంధించిన సమస్య. కొంత టైం ఇవ్వాలని

మిమ్మల్ని కోరుతున్నాను. మొదటి ప్రశ్నకు లేదు అన్నారు. ఈ సభలో మంత్రులతో సహా, సభ్యులందరికీ ఇది ఎంత వరకూ వాస్తవమో సభ్యులందరికీ తెలుసు. రెండవ ప్రశ్నకు వివరాలు సభలో ఉంచాము అన్నారు. మీరు అంగీకరిస్తే, మీరు కూడా ఆలోచించండి. ఏం వివరాలో మాకు అర్థం కాలేదు. ఇటువంటి ఫిగర్స్ ఇచ్చి ఏ దో చేశామంటే అయిపోతుందా? పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరిధిలోని గ్రేడ్-1, గ్రేడ్-11, గ్రేడ్-111, గ్రేడ్-1౧ ఇంకా టెక్నికల్ పోస్టులు, బ్యాక్‌లాగ్ పోస్టులు, ఎస్.సి, ఎస్.టి, పి.హెచ్.డి మొత్తం కలిపితే రాష్ట్రంలో సుమారు అన్ని ప్రభుత్వ శాఖలలో కనీసం అన్ని కేడర్స్‌లో 10 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఉన్నతాధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నారు. మీరు అనుమతిస్తే ఫిగర్స్ చదువుతాను. 1999లో 735 పోస్టులు భర్తీ చేశారట. మొత్తం 5 సంవత్సరాల ఫిగర్స్ ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ః అక్కడున్నవే ఎందుకు మళ్లీ చదవడం?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః గ్రూప్ 1,గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, టెక్నికల్ వివరాలు లేకుండా కేవలం 5 సంవత్సరాలకు కలిపి 3.232 పోస్టులు భర్తీ చేశామన్నారు. మన రాష్ట్రంలో కొన్ని లక్షల మంది నిరుద్యోగులుంటే, 5 సంవత్సరాలకు కలిపి కేవలం 3232 పోస్టులు మాత్రం భర్తీ చేశామనడం ఎంత వరకూ సమంజసంగా ఉంది?
ఉ.9.40

ఇంత దానికి 700,800 పోస్టులు ఫిల్ అప్ చేసే దానికి ఒక పెద్ద పబ్లిక్ సర్వీస్ కమీషన్ అవసరమా అని అడుగుతున్నాను. దానికి ఒక ఛైర్మన్ , , ముగ్గురు మెంబర్లు, ఒక సెక్రటరీ, 300 మంది ఉద్యోగస్తులు, వారికి సంవత్సరానికి 10 కోట్ల రూపాయాల జీతాలు . ఇంత తతంగం అవసరమా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మంత్రిగారు ఇచ్చిన లెక్కల ప్రకారమే ఈ అయిదు సంవత్సరాల్లో కేవలం 3232 అంటే సంవత్సరానికి కేవలం ఏపిపిఎస్‌సి ద్వారా మీరు ఫిల్ అప్ చేసింది 600 మాత్రమే. ఇది నేను చెప్పడం లేదు మేడమ్, ఆయన చెప్పిన ఫిగర్స్‌నే చెపుతున్నాను. ఆ విధంగా సంవత్సరానికి 600 పోస్టులు ఫిల్ అప్ చేయడానికి 10 కోట్ల రూపాయాలు ఖర్చు చేయడం ధర్మమా అని మిమ్మల్ని అడుగుతున్నాను. ఇక మూడవది, ఇటీవల గ్రూప్ 1, గ్రూప్ 2 క్యాటగిరిల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ కొరకు ఎపిపిఎస్‌సి ఎటువంటి చర్యలు తీసుకున్నది అని అడిగితే లేదండీ అనే సమాధానం ఇచ్చారు. జిఓ. నంబరు 275 ప్రకారం ఫైనాన్స్ డిపార్టుమెంట్ జనరల్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఉద్యోగాల భర్తీ కోసం ఇవ్వవలసిన కన్సెంట్ ఇవ్వకుండా ఎన్నో నెలలు అయింది. ఫైనాన్స్ డిపార్టుమెంట్ కన్సెంట్ ఇస్తే తప్ప సర్వీస్ కమీషన్ ఉద్యోగాల భర్తీ కొరకు నోటిఫికేషన్ ఇష్యూ చేయదు. అది అందరికీ తెలిసిన విషయమే. మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను, అమ్మా ! కనీసం ఇప్పుడైనా నిరుద్యోగస్తుల కష్టాలను, బాధలను దృష్టిలో ఉంచుకొని, వాళ్ల ఉసురు పోసుకోకుండా, అర్హులైన వారికి అన్ని ప్రభుత్వ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ ఎప్పటిలోగా నిర్వహిస్తారు? ఎంత కాలం లోపల ఖాళీగా ఉద్యోగాలను భర్తీ చేస్తారు ? ఖచ్చితమైన సమాధానం ఇవ్వమని కోరుతున్నాను. అలాగే, లాస్ట్ క్వశ్చన్, మోస్ట్ ఇంపార్టెంట్ క్వశ్చన్ . గ్రూప్ 1, గ్రూప్ 2 క్యాటిగిరిల్లో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కొరకు రాష్ట్రం అంతటా హైదరాబాద్‌లోనే కేవలం ఒకే ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు హైదరాబాద్‌తోపాటు, విజయవాడ, తిరుపతి, విశాఖపట్టణంలో పరీక్షా కేంద్రాలుండగా, అప్పారావు ఛైర్మన్ అయ్యాక, ఆ కేంద్రాలన్నింటిని తీసేసి, కేవలం ఒక్క హైదరాబాద్‌ను మాత్రమే పరీక్షా కేంద్రంగా పెట్టారు. దాని వల్ల 50 శాతం మంది దరఖాస్తుదారులు హైదరాబాద్‌కు వచ్చి పరీక్ష వ్రాయలేకపోయారు. చాల మంది కాళ్లు, చేతులు లేని ఫిజికలీ హ్యాండికేప్డ్ అభ్యర్థులు హైదరాబాద్‌కు వచ్చి పరీక్ష వ్రాయలేకపోయారు. కాబట్టి గతంలో ఉన్న పరీక్షా కేంద్రాలను యధాతథంగా ఉంచి, తిరిగి పరీక్షలు నిర్వహించాలని మీ ద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది కొంత మిస్‌లీడింగ్‌గా ఉంది. One of the Agencies for Government recruitment is the Public Service Commission. The total recruitment by Government if we look at for the same period is 1,46,299 and out of which 3232 is by the Public Service Commission. If

we compare this with that of the previous Government from 1989 onwards during the period of five years they have recruited only 20 to 24 thousand people. It is not as if we are not recruiting the candidates.

SRI M.V.MYSOORA REDDY(Kamalapuram): We are asking about the recruitment made by the Public Service Commission only. You are telling the entire thing.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am trying to dispel the misnomer entertained by the Hon'ble Member. Had he not mentioned, I would not have brought it. The Government will recruit where it wants to recruit. We have financial problems. Our resources are not un-limited. So, we would like to recruit where we feel the people benefit the most. That's why, teachers are recruited and para-medical staff recruited. Backlog vacancies were already filled up. They will continue to be filled up. I have placed the details of the recruitment made by the Public Service Commission year-wise before the House. As and when the Government feels that it requires manpower, it will definitely refer to the Public Service Commission according to the rules. We are not going to make any indiscriminate recruitment.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : అమ్మా నేను అడిగిన చాల వాటికి సమాధానం చెప్పలేదు. ఆయనే చెప్పారు, ఈ అయిదు సంవత్సరాల్లో 3232 మందిని రిక్రూట్ చేశామని. ఏ పోస్టులకు, ఏ క్యాడర్లకు మీరు రిక్రూట్ చేశారు ? 3232 మంది అంటే సంవత్సరానికి కేవలం 600 మందినే రిక్రూట్ చేస్తే ఈ ఆంధ్ర రాష్ట్రంలో 23 జిల్లాల్లో 40 లక్షల మంది నిరుద్యోగులుంటే 600 మందిని సంవత్సరానికి రిక్రూట్ చేశామని చెప్పడం ఎంతవరకు సమంజసంగా ఉందో చూడమని అడుగుతున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం ఎన్ని వేకన్సీలున్నాయి, ఏయే డిపార్టుమెంట్‌ల్లో, ఏయే క్యాటగిరిల్లో అవి ఉన్నాయి చేతులెత్తి అడుగుతున్నాను, దయ ఉంచి ఆ వివరాలు అందచేయవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : మీరు అడగాలంటే, ఆయన్ను అడగండి. మళ్లీ నన్ను ఎందుకు అడుగుతున్నారు?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : వారే చెప్పారమ్మా, ఫైనాన్స్ ప్రాబ్లమ్ ఉందని. ఫైనాన్స్ ప్రాబ్లమ్ ఉందని విద్యావంతులను నిరుద్యోగులుగా చేస్తూరా? అదే విధంగా గ్రూప్ 1, గ్రూప్ 2 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కొరకు గతంలో ఉన్న విశాఖపట్టణం, తిరుపతి, విజయవాడ పరీక్షా కేంద్రాలను రద్దు చేసి, కేవలం హైదరాబాద్‌లోనే పెట్టారు. దాని వల్ల ఎంతో మంది ఫిజికలీ హ్యాండికేప్డ్ అభ్యర్థులు హైదరాబాద్‌కు వచ్చి పరీక్ష వ్రాయలేపోయారు. కాబట్టి తిరిగి ఆ కేంద్రాలన్నింటిని ఉంచి, తిరిగి పరీక్షలు నిర్వహించేందుకుగాను దయచేసి ఆలోచన చేయవలసిందిగా మరొక్కసారి చేతులెత్తి మిమ్మల్ని అడుగుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, మళ్లీ గౌరవ సభ్యులు మిస్‌లీడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. There have been in the past five years 3232 recruitments through the Public Service Commission and 1,43,067 through various other Agencies. The total recruitment done by the Government of Andhra Pradesh is 1,46,299 ఇంకా ఆయనకు మళ్లీ డౌట్ వస్తుంది, కాబట్టి, I would like to say that wherever need is felt we have recruited. If the question is - Are you going to fill up all the vacancies, I would say that we fill as per the necessity. We have filled backlog posts. We will continue to fill the SC backlog posts. We have filled Physically handicapped vacancies. I make it very very clear. If we compare this with previous Government's tenure of five years when they were in power, the recruitment was not even 24,000 during five years. అంతకంటె ఎక్కువ చెపితే వారు మళ్లీ బాధ పడతారు.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్ సింగిల్ సప్లిమెంటరీ అని అనుకోకుండా, ఇది ఎంతో అవసరమైన సమస్య కాబట్టి అందరికీ అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : థరోగా డిస్కస్ చేయాలంటే, మీరు ఇంకొక ఫార్మ్‌లోరండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అన్నారు 3232 బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిల్ అప్ చేశామని. అది బ్యాక్‌లాగ్ కాదు. గ్రూప్ 1 గ్రూప్ 2 క్రింద అవి పోతే, జనరల్ రిక్రూట్‌మెంట్ వచ్చి ఒక లక్ష ఫిల్ అప్ చేశామన్నారు. నేను మళ్లీ స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, ఈ రాష్ట్రంలో ఎన్ని లక్షల ఖాళీలు ఉన్నాయి, వాటిలో మీరు ఎన్ని ఫిల్ అప్ చేశారు? మీరు ఫిల్ అప్ చేసిన సంఖ్య అడగడటం లేదు. అన్ని శాఖలు, అన్ని క్యాటగిరిలు కలుపుకొని ఎన్ని ఖాళీలు ఉన్నాయి, మీరు ఎన్నింటిని ఫిల్ అప్ చేశారు ? స్పెసిఫిక్‌గా చెప్పండి. అట్లాగే నేను మళ్లీ మూడవసారి అడుగుతున్నాను, బ్యాక్‌లాగ్ పోస్టుల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి మీరు గతంలో ఉన్న పరీక్షా కేంద్రాలను రద్దు చేసి, కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే నిర్వహించారు. చాల మంది నిరుపేదలు, ఛార్జీలకు గతి లేక, కాళ్లు, చేతులు లేని హ్యాండికేప్డ్ నిరుద్యోగులు హైదరాబాద్‌కు రాలేకపోయారు. కాబట్టి దయ ఉంచి ఇప్పుడైనా దానికి సమాధానం ఇవ్వమని కోరుతున్నాను.

ఉ.9.50

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, ఈ అయిదు సంవత్సరాల్లో టోటల్ రిక్రూట్‌మెంట్ 1,46,299, 3232 people have been recruited by this Government through the A.P.P.S. Therefore, thousands of teacher posts have been sanctioned and recruited by this Government as per the policy initiated by it. Wherever there is a need and whenever there is a requirement, definitely, this Government is going for recruitment in different sectors. We are trying to convert redundancy into productivity. We are working under stresses and strains and we will continue to do that.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : వేకన్సీలు ఎన్ని సార్?

SRI P. ASHOKGAJAPATHI RAJU: As per the need, we are going for recruitment.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : వారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు అమ్మా !

SRI P. ASHOKGAJAPATHI RAJU: Recruitment is a continuous process. Wherever and whenever there is a need, people are being recruited. There is no need for this Government to mislead the House.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : ఎన్ని వేకన్సీలకు ఎన్ని ఫిల్ అప్ చేశారు?

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : ఐ విల్ నాట్ అలౌ. నేను ఇంతకు ముందే సింగిల్ సప్లిమెంటరీ అన్నాను. కొత్త సాంప్రదాయాన్ని నేను తెచ్చి పెట్టను.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను మా ప్రభుత్వం గురించి మాట్లాడాడు ఆయన. మీరు ఎన్ని పోస్టులు ఫిల్ అప్ చేశారు, మేము ఎన్ని పోస్టులు ఫిల్ అప్ చేసింది అన్నది కాదు. మా

ప్రభుత్వంలో ఎన్ని ఖాళీలకు ఎన్ని ఫిల్ అప్ చేశాం, మీ ప్రభుత్వంలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి, వాటిలో ఎన్నింటిని ఫిల్ అప్ చేశారు? .......

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

చెప్పనీయండి. అయ్యా, మీ నియోజకవర్గాల్లో కూడ నిరుద్యోగులున్నారని ఇప్పుడే మంత్రిగారు చెప్పారు కదండీ . మీ ప్రభుత్వంలో ఎన్ని చేశారో చెప్పారు కదండీ . నేను అంటున్నాను, మా ప్రభుత్వ హయాంలో ఎన్ని ఖాళీలున్నాయి, మేము ఎన్ని ఫిల్ అప్ చేశాం, మీ ప్రభుత్వ హయాంలో ఎన్ని ఖాళీలు వచ్చాయి, ఎన్నింటిని మీరు ఫిల్ అప్ చేశారు? అది చెప్పండి చాలు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు అధ్యక్షా, ప్రతి సంవత్సరం రిటైర్‌మెంట్స్ ఉంటాయి, ప్రతి నెలా ఉంటాయి. అవన్నీ పెట్టుకొని ఎంత మంది రిటైర్ అయ్యారు అని చెప్పి లెక్కలోకి తీసుకొంటే, retirement by the employees is a continuous process. It is not started just now. I can say that as against the 1,46,299 vacancies now, only 24000 people were recruited ruing the regime of the Congress Government. It is misnomer to say that the recruitment is not taking place.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : ఎన్నిసార్లు ఇట్లా సమాధానం ఇస్తారు ? మేము అన్ని ఇచ్చాం, ఇన్ని ఇచ్చాం అని చెప్పుకుంటున్నారు.....

మేడమ్ స్పీకర్ : కూర్చోండి రామకృష్ణారెడ్డిగారు. క్వశ్చన్ నంబరు .....

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. కనీసం రెండున్నర లక్షల పోస్టులు వివిధ ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేయబడకుండా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చేయవలసిన పనులను అది చేయడం లేదు. గతంలో కాలేజీ సర్వీస్ కమీషన్ ఉంటే, దానిని రద్దు చేసి, దాని విధులను కూడ ఎపిపిఎస్‌సికి అప్పజెప్పారు. అయితే ఈ రెండు కమీషన్ల విధులను సర్వీస్ కమీషన్ నిర్వర్తించనీయకుండా, దాదాపు రెండున్నర లక్షల ఉద్యోగాలను ఖాళీగా ఉంచి, ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది కాదని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని అవలంభిస్తున్నది. ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆపు చేసిన వైఖరికి నిరశనగా కాంగ్రెస్ శాసనసభాపక్షం వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యులు షేమ్ షేమ్ అంటూ సభ నుండి నిష్క్రమించారు )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఎపిపిఎస్‌సి రాజ్యాంగపరమైన ఇనిస్టిట్యూషన్. ఉద్యోగాలను భర్తీ చేయవలసిన బాధ్యత దాని మీద ఉంది. దాదాపు 83 ఎసిటివో పోస్టులను భర్తీ చేయమని కోర్టు కూడ డైరక్షన్ ఇచ్చింది. వీటన్నింటి విషయంలో స్పష్టత లేనప్పుడు మేము నిరశన చెప్పకుండా తప్పేది కాదు. ఇప్పటికైనా మంత్రిగారు , మాకు చెప్పడానికి వారికేమైనా నామోషీ అనిపిస్తుండవచ్చు, కాని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉంది, కాబట్టి కనీసం వారి గురించి అయినా ఏమైనా చేస్తారా లేదా ? ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో వారి గురించి ఆలోచించకపోతే, వారు మీకు తగిన శాస్తి చెప్పబోతున్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి, మొండి వైఖరికి నిరశనగా మేము వాకౌట్ చేస్తున్నాం .

(సి.పి.ఎం. పార్టీకి చెందిన శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్యలు సభ నుండి వాకౌట్ చేశారు )

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, what I would like to stress here is that రాజశేఖర్‌రెడ్డిగారు ఏమన్నారు, రెండున్నర లక్షల పోస్టులు ఖాళీగా ఉంచామని నిరశనగా వాకౌట్ చేశారు. అధ్యక్షా, గతంలో కూడ ఎన్‌టిఆర్ గారు ఉన్నప్పుడు ఇదే మాట అన్నారు. వారు అప్పుడు అధికారంలోకి వచ్చే ముందు రెండున్నర, మూడు లక్షల పోస్టులు ఖాళీగా ఉంచామని అయితే కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చాక ఆ అయిదు సంవత్సరాల్లో ఫిల్ అప్ చేసింది కేవలం 24 వేలు మాత్రమే. ఇప్పుడు మేము, 1,46,299 చేస్తే, మళ్లీ ఈ మాట . I think it is in-correct. This Government is recruiting the people in a particular direction and it is converting the redundancy into productivity.

## ఎస్.సి. కార్పొరేషన్‌చే దుకాణ సముదాయాల నిర్మాణం

ప్రశ్న నెం. 125(6686)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర) , కె. లక్ష్మణ్, అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం)– గౌ.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ఎస్.సి. కార్పోరేషన్ అనేక పట్టణాల్లో నిర్మించిన దుకాణా సముదాయాలు బినామి వ్యక్తుల నియంత్రణలో ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
(ఆ) అయితే, ఆ వ్యక్తులను గుర్తించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్ .పుష్పరాజ్ ):**

(అ) ఎస్.సి. కార్పోరేషన్ నిర్మించిన దుకాణాలు చాల వరకు ఎస్.సి. లబ్దిదారుల నియంత్రణలో ఉన్నాయి. అయినప్పటికీ , బినామి వ్యక్తుల అధీనంలో ఉన్న / ఉపకౌలు క్రింద ఉన్న కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి.
(ఆ) కొన్ని కేసులలో బినామి వ్యక్తులను గుర్తించడం జరిగింది. వారిని ఖాళీ చేయించి దుకాణాలను తిరిగి కేటాయించడం జరిగింది. మిగిలిన కేసులలో కూడ బినామి ఆక్రమణలు/ఉప కౌలుదార్లపై అదే విధమైన చర్యను తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు : అధ్యక్షా, ఇప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్.సి. లకు ఎన్ని షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించారు ? వాటి నిర్మాణం కొనసాగించడానికి ప్రభుత్వం పరంగా ఏదైన అవకాశం ఉన్నదా? అట్లాగే కొంత మంది బినామీ ఆక్యుపేషన్‌లో ఈ షాపింగ్ కాంప్లెక్సులు ఉన్నాయని, వాటిని కూడ కొంత మేరకు గుర్తించామని మంత్రిగారు చెప్పారు. అట్లా గుర్తించినట్లయితే, అటువంటి వారిని వెకేట్ చేయించి, ఎవరి కోసం అయితే ఈ నిర్మాణాలు చేపట్టామో, అటువంటి వారికి కేటాయింపులు జరపడానికి ప్రభుత్వం ఎప్పటిలోగా నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటుంది ? ఎప్పటిలోగా వారికి షాపింగ్ కాంప్లెక్స్‌లు హ్యాండోవర్ చేయడానికి చర్యలు తీసుకొంటారో స్పష్టంగా చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.10.00

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: మేడమ్ స్పీకర్, యస్‌సి షాపింగ్ కాంప్లెక్స్‌లు ఈ రాష్ట్రంలో 23 జిల్లాలలో కలిపి 352, ప్రధానమైన పట్టణాల్లో నిర్మించడం జరిగింది. అందులో 2542 షాప్స్ వుంటే ఇటీవల డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో స్పెషల్ డ్రైవ్ పెట్టి , బినామీదార్లు ఎవరైనా వున్నారా అని తనిఖీ చేయిస్తే , 581 మంది బినామీదార్లు వున్నట్లుగా తేలింది. వారందరినీ వెకేట్ చేయించి నిజమైన లబ్దిదారులకు వాటిని కేటాయించడం జరుగుతూ వుంది. ఇప్పటికే 59 షాప్స్‌ను ఎవాక్యుయేట్ చేయించడం జరిగింది. 59 షాప్స్‌ను యస్‌సి బెనిఫిషరీస్‌కు తిరిగి యివ్వడం జరిగింది. మిగతా వాటి విషయంలో కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రు. 4 కోట్ల 30 లక్షలు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వ్యయం చేయడం జరిగింది.

## ఆర్.టి.సి.బస్సులలో వికలాంగులకు సీట్ల ప్రత్యేకింపు

ప్రశ్న నెం .126(5907-బి)

శ్రీ అసదుద్దీన్ ఓవై సి – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నగర, జిల్లాలలోని ఆర్‌టిసి బస్సులలో ముందు సీటు ఒక దానిని వికలాంగులు/ మహిళలు/వయో వృద్ధుల కోసం రిజర్వ్ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) రోజు రోజుకు వికలాంగుల సంఖ్య పెరుగుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) వికలాంగులు మధ్య సీట్లలో కూర్చోలేరు కనుక మానవతా దృక్పథంతో అన్ని బస్సులలో కుడి, ఎడమ వరుసల్లోని ముందు భాగంలోని రెండు సీట్లను రిజర్వు చేయడానికి ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ యం . దామోదర రెడ్డి):**

అ)అవునండీ.

ఆ) లేదండీ.

ఇ)ఈ విషయాన్ని పరిశీలించడమవుతున్నది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Hon'ble Minister says that answer to "b" question is "No". Madam Speaker, it is a known fact that large number of physically handicapped people in the state are availing RTC bus pass concessions. In this connection, I request the Government to kindly announce in this august House that in addition to the first seat at the left side of the bus, first seat at the right side i.e. behind the driver seat in the bus should be reserved for these physically handicapped people as they are facing many a problem when they get into the buses. I also request the Government to kindly increase the number of seats to be reserved in all the buses for these physcially handicapped people.

శ్రీ యం . దామోదర్ రెడ్డి: అధ్యక్షా, 1988 నుండి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వారికి ఆర్‌టిసి బస్సులలో రిజర్వేషన్స్ కల్పించడం జరుగుతోంది. బస్ ఎక్కిన తరువాత డ్రైవర్‌కు లెఫ్ట్ సైడ్ ఫ్రంట్ సీట్ ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వారికి రిజర్వ్ చేశాము. నెక్స్ట్ టు సీట్స్ సీనియర్ సిటిజెన్స్‌కు రిజర్వ్ చేశాము. డ్రైవర్ వెనుకాల ఏడు రోస్‌లో కలిపి 21 సీట్లు మహిళలకు రిజర్వ్ చేశాము. 2001 సెన్సస్ ప్రకారం రాష్ట్ర జనాభాలో దాదాపు 6 శాతం ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ పర్సన్స్ వున్నారు. గౌరవసభ్యులు యింకా ఏమయినా సీట్స్ పెంచుతారా అని అడిగారు. పరిశీలించడం జరుగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

## కనకదుర్గ దేవాలయంలో దొంగతనంపై విచారణా నివేదిక

ప్రశ్న. నెం . 127(6731)

సర్వశ్రీ ఎం . వి. మైసూరారెడ్డి, టి. జీవన్‌రెడ్డి – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) విజయవాడలోని శ్రీ కనకదుర్గ దేవాలయానికి చెందిన ఆభరణాల దొంగతనం విషయంలో విచారణ
జరపడానికి కమిషన్‌ను నియమించిన విషయం వాస్తవమేనా?
ఆ) ఆ కమిషన్ తన నివేదిక యిచ్చిందా?
ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ దండు శివరామరాజు)ః**

అ) అవునండీ.
ఆ ) అవునండీ.
ఇ) వివరణను సభా సమక్షంలో వుంచడమైంది.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్న విజయవాడలోని కనకదుర్గ దేవాలయంలో జరిగిన దొంగతనం గురించి. దానిపై పాండురంగారావుగారి నేతృత్వంలో కమిషన్ వేశారు. ఆ రోజుల్లో యిది సెన్సేషనల్‌గా జరిగిన విషయం . కమిషన్ వేసిన తరువాత కూడా ' కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా' వుంది. అసలు సమస్య మకర తోరణానికి సంబంధించింది. నేను అసలుదా, నకిలీదా అనే జోలికి పోవడం లేదు. నేను హోం మినిష్టర్‌గా పనిచేశాను కాబట్టి దొంగతనం, రికవరీ విషయాల జోలికి పోను. మకర తోరణానికి సంబంధించిన తూకం 243 గ్రాములా లేక 1 కిలో 234 గ్రాములా? ఈ సందేహ నివృత్తి చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఇంత ఎంక్వయిరీ జరిగినా, కమిషన్ వేసినా యిన్వెంటరీలో 243 గ్రాములనే వ్రాశారు. యిన్వెంటరీతో సరిపోయినట్లుగా ఎంక్వయిరీ కమిషన్‌లో తేల్చారు. మకర తోరణం బరువు విషయంలో సందేహ నివృత్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దండు శివరామరాజు: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు చెప్పినట్లుగా జూలై 17, 1998 తేదీ నాడు దీన్ని గురించి సుదీర్ఘంగా చర్చించాము. గౌరవసభ్యులందరు పార్టిసిపేట్ చేశారు. మైసూరారెడ్డిగారు మకర తోరణం బరువెంత అని అడిగారు. అయ్యా, 9 వస్తువులు దొంగిలింపబడ్డాయి.ఐదు వస్తువులు దొరికినట్లుగా కేసుకు సంబంధించి జమ వేయబడ్డాయి. అవి యింతవరకు అప్పగించడం జరగలేదు. మకర తోరణం యాక్చువల్ బరువు 1 కిలో 243 గ్రాములు. ఇంకా కేసు డిస్పోజ్ కాలేదు. కేస్ డిస్పోజ్ అవుతే హ్యాండోవర్ చేస్తామని కోర్టు చెబుతున్నది. ఇంకా వారి దగ్గరే , కోర్టులో జమ చేసి వున్నాయి. అంతకుముందు దీని తూకం 1 కిలో 243 గ్రాములు.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: కమిషన్ ముందు 243 గ్రాములు మాత్రమే పోయిందని అప్పటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎందుకు చెప్పారు? పోలీసు రిపోర్టులో కూడా 243 గ్రాములనే యిచ్చారు. 1 కిలో 243 గ్రాములకు, 243 గ్రాములకు కిలో తేడా వస్తోంది. ఇన్వెంటరీలో కూడా 243 గ్రాములని ఎందుకు రికార్డ్ చేశారు? కమిషన్ ముందు, పోలీస్ రిపోర్టులో 243 గ్రాములని ఎందుకు పేర్కొన్నారు? కిలో బంగారం లెక్కలేకుండా పోయినట్లు కాదా?

శ్రీ దండు శివరామరాజు: వారు అడిగింది మకర తోరణం గురించి . దాని వెయిట్ చెప్పబడింది. ఇంకా నాలుగు వున్నాయి. టోటల్ వెయిట్ 2. 211 గ్రాములు. ఇవి కాకుండా కిరీటం బరువు వేరే వుంది. మంగళ సూత్రం వెయిట్ వేరుగా వుంది. లక్ష్మి తాడు, మంగళ సూత్రం విత్ చెయిన్ అండ్ రూపులు, సూర్య చంద్రులు విత్ స్టోన్స్, యివన్నీ కలుపుతే వెయిట్ వేరుగా వుంది. మకర తోరణం వెయిట్ 1 కిలో 243 గ్రాములు. బొట్టు, నత్తు కూడా చేరి వున్నాయి. ఇవి కమిషన్ ముందు సబ్‌మిట్ చేయబడిన మాట వాస్తవం .

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: మకర తోరణానికి సంబంధించి రాయపాటి సాంబశివరావు యిచ్చిన బరువు 1 కిలో 243 గ్రాములు. ఇన్వెంటరీలో వ్రాయడం, పోలీస్ రిపోర్టు యివ్వడం, కమిషన్ ముందు చెప్పడం మాత్రం 243 గ్రాములనే. కిలో బంగారం తేడా వస్తోంది. కిరీటం, మంగళసూత్రం, లక్ష్మి తాడు, మంగళ సూత్రం విత్ చెయిన్ అండ్ రూపులు, బొట్టు, నత్తు గురించి కాదు. సూర్య, చంద్రులు విత్ స్టోన్స్ గురించి నేను అడగలేదు. మకర తోరణం విషయంలో కిలో తేడా వచ్చింది కదా. కిలో బంగారం కనబడకుండా మాయం అయింది. ఆ బంగారం ఎక్కడికి పోయిందనే సందేహం కలిగింది. ఎంక్వయిరీ వేసినా, కమిషన్ వేసినా, పోలీస్ యిన్వెస్టిగేషన్ జరిగినా కిలో బంగారం విషయం సందేహంగానే వుంది. ఆ బంగారం ఎక్కడ మాయమైంది?
ఉ.10.10

శ్రీ దండు శివరామరాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేది, ఇంతవరకూ మాకు అది చేరలేదు. కోర్టులోనే ఉంది. అతడు అపీల్ చేసుకున్నాడు. తీర్పు అయిన వెంటనే కావాలంటే తూకం వేసి తమకు తెలియజేస్తాను. వారు చెప్పింది, 1.243 కేజీలు మకర తోరణం అని. ఒక కేజీ కంటె ఎక్కువ ఉన్నట్లు వారికి సమాచారం ఉన్నట్టుంది. వారు చెప్పింది ఖచ్చితంగా వెరిఫై చేసి, ఆ విధంగా ఉంటే బంగారం ఎక్కడికీ పోకుండా చూస్తాను.

## ఖమ్మం జిల్లాకు ''గుత్తి కోయల'' వలస

ప్రశ్న నెం. 128(6956)

సర్వశ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి), కె. వెంకటరావు(మల్లేశ్వరం), డి.వి. బాలవర్ధనరావు(గన్నవరం) – గౌరవ నీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి మన రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు వలస వచ్చిన 'గుత్తికోయలు' జిల్లా పాలనా యంత్రాంగానికి సమస్యలు సృష్టిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఈ వలసలు ప్రతి సంవత్సరం పరిపాటి అయినప్పటికీ, ప్రస్తుత సంవత్సరంలో పెద్ద సంఖ్యలో వలస వస్తున్న మాట నిజమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం. మణికుమారి) :-**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) వలస వస్తున్న 'గుత్తికోయలు' రిజర్వు అడవులను లేదా పంట పొలాలను పాడు చేస్తున్నపుడు, సంబంధించిన వారిపై పోలీసు ఫిర్యాదులు దాఖలు చేయడం జరుగుతున్నది. పోలీసు శాఖ కూడా చర్య తీసుకుంటున్నది.

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, ఈ గుత్తికోయలు ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్నారా లేదా? వీరు చాలా బలిష్టంగా ఉంటారని తెలిసింది. వీరి వల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమే కాకుండా, వీరు పెద్ద పెద్ద లూటీలు, దొంగతనాలు కూడా చేస్తున్నారు. వీరు ఛత్తీస్‌ఘడ్ జిల్లా నుంచి మన రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో సరిహద్దు గ్రామాలలో ప్రతిసారీ రెండు మూడు నెలలకు ఒకసారి, దొంగతనాలు చేయడానికి వస్తున్న మాట వాస్తవమా? వాళ్లు రావడమే కాకుండా వలస వచ్చి, టెంపరరీగా నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్న మాట వాస్తవమా? గతంలో దొంగతనాలు మాత్రమే చేసే వారిప్పుడు రిజర్వు ఫారెస్టు నరకడం, దాడులు, దొంగతనాలు చేస్తున్నారు. ఇది ఎంత వాస్తవం? ఇప్పటి వరకూ ఎన్నిసార్లు మన రాష్ట్రం సరిహద్దు గ్రామాలలోకి వచ్చారు? ఎన్నిసార్లు దొంగతనాలు చేశారు? ఏం చర్యలు వారి మీద తీసుకున్నారు? వీరు రాకుండా నిరోధించడానికి చర్యలేమైనా తీసుకున్నారా? ఇది చిన్న సమస్య కాదు. ఈ మధ్య వాళ్లు ఒక గ్రామానికి వచ్చి 200 నుంచి 400 బస్తాలు దొంగతనం చేసిన మాట వాస్తవమా?

శ్రీ ఎం. మణికుమారి :- ఛత్తీస్‌ఘడ్ నుంచి ఖమ్మం జిల్లాలో రెండు మండలాలకు వారు రావడం జరిగింది. _14 గ్రామాలలో చెర్ల, చింతూరు మండలాల్లో ఉన్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు నవంబరు, డిసెంబరు మధ్యలో కొన్ని సందర్భాలలో ధాన్యం దొంగిలించడానికి చెర్ల మండలం, ఆర్ కొత్తగూడెం గ్రామంలో 29.11.02 నాడు రావడం జరిగింది. దుమ్ముగూడెంతో కలిపి 3 గ్రామాలలో దొంగతనం చేయడం జరిగింది. అంతేకాకుండా అటవీ ప్రాంతంలో 83.42 హెక్టార్సు రిజర్వు ఫారెస్టు ఆక్రమించారు. సబ్ మేజిస్ట్రేట్ ఆఫీసులో 4 కేసులు నమోదు చేయడం జరిగింది. అదే విధంగా ఛత్తీస్‌ఘడ్‌లో అనుకూలంగా లేని పరిస్థితులలో మన రాష్ట్రానికి వలస వచ్చి, తర్వాత వెళ్లిపోతున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాలలో కొందరు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. కొంతమంది మాత్రం వలస వచ్చి వెళ్లిపోతున్నారు. కొంతమంది మాత్రం ఇక్కడే ఉండిపోతున్నారు. ఇక ముందు ఈ విధంగా జరగకుండా చూడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ అన్ని చర్యలునూ తీసుకోవడం జరుగుతోంది.

## సాగునీటి చెరువులలో పూడిక ఏర్పడుట

ప్రశ్న నెం.129(7241)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని పంచాయతీరాజ్ శాఖ కింద ఉన్న సాగునీటి చెరువులలో ఒండ్రు చేరిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (డా. ఎన్. జనార్ధనరెడ్డి ):-**

అ) అవునండీ.
ఆ) చెరువులలో పూడిక తీయడాన్ని క్రమం తప్పకుండా చేపట్టడం జరుగుతున్నది. ఇంతవరకూ నీరు-మీరు కార్యక్రమం కింద 2000 ఏప్రిల్ నుండి 1వ దశ నుండి 5వ దశ కింద 17,301 చిన్నతరహా సాగునీటి చెరువులలో 637.70 లక్షల సియుఎం పరిమాణంలో పూడికను తీసివేయడం జరిగింది. ఇందుకుగాను రూ.7768.10 లక్షల మొత్తం ఖర్చు అయింది. పై కార్యక్రమం 6వ దశ కింద 74.40 లక్షల సియుయంల పరిమాణం గల పూడికను తీసివేయడానికి, రూ.926.97 లక్షల అంచనా వ్యయంతో 1016 చెరువులను ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, రాష్ట్రంలో సాగులో ఉన్న చెరువులను పూడిక తీయడానికి 2,3,4 దశలలో నీరు-మీరు కార్యక్రమం కింద ఎంత సొమ్ము కేటాయించారు? 4వ దశ కింద 74.40 లక్షల సియుయంల పరిమాణం గల పూడికను రూ.926.97 లక్షల అంచనాతో ప్రతిపాదించారన్నారు. ఇవి కాకుండా ఏమైనా ఉన్నాయా? ఒక క్యూబిక్ మీటరుకు ఎంత రేటిస్తున్నారు? తక్కువ ఇస్తున్నారు. వారిచ్చిన సమాధానంలో 1వ దశ నుంచి 5వ దశ కింద 17,301 పనులు చేశామన్నారు. 4వ దశ అన్నారు. మరి 2వ దశకు, 3వ దశకు ఎంత ఖర్చు చేశారు? 5వ దశ ఉంటే 4వ దశ ఎట్లా వచ్చింది? మంత్రి గారు 4వ దశ అన్నారు. 4వ దశ కరెక్టా? 6వ దశ కరెక్టా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, 4వ దశ అనేది ప్రింటు తప్పు పడింది. అందుకే నేను సమాధానంలో 6వ దశ అన్నాను. 2003-04లో నీరు-మీరు పెద్ద ఎత్తున చేపట్టబోతున్నాం. రూ.50 కోట్ల బడ్జెటుతో ప్రతిపాదించడం జరిగింది. పూడికలకు అవసరమైన నిధులు బడ్జెటులో కేటాయించడం జరుగుతుంది. రేటు విషయం చెప్పారు. ఆయా జిల్లాలలో అక్కడుండే పరిస్థితులను బట్టి ఆయా జిల్లా కలెక్టర్లు అక్కడి వారితో మాట్లాడి నిర్ణయిస్తారు.

## మంత్రాలయ దేవస్థానంలో అదనపు సౌకర్యాలు

ప్రశ్న నెం. 130(6496)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి, శ్రీ ఆనం రామనారాయణరెడ్డి - గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) మంత్రాలయ పీఠాధిపతుల నియామకాన్ని ప్రభుత్వం నిలిపి ఉంచిన విషయం వాస్తవమేనా?
ఆ) ఎంత శాతం దేవాదాయ శాఖకు మంత్రాలయ దేవస్థానాల ఆదాయం నుంచి జమ చేయడం జరుగుతున్నది.
ఇ) దేవస్థానంలో అదనపు సౌకర్యాలను కల్పించేదుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ దండు శివరామరాజు ) :-**

అ) లేదండీ.
ఆ) మంత్రాలయం దేవస్థానం ప్రతి సంవత్సరం నిర్ధారిత ఆదాయంపై 15 శాతం రేటు చొప్పున విరాళాన్ని చెల్లిస్తున్నది.
ఇ) అవునండీ.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సమాధానం బాగా చెప్పారు. చాలా బాగా చెప్పారు. ఎందుకింత తక్కువగా చెప్పారంటే, అసత్యాలు చెప్పడం కోసం తక్కువగా చెప్పారు. అసత్యం చెప్పారు. పీఠాధిపతుల నియామకం స్టే చేసిన మాట వాస్తవమని మా అభిప్రాయం. ప్రజలందరికీ తెలుసు. లేదన్నారు మంత్రి గారు. 6 మాసాల స్టే రిలాక్సేషను కూడా ఇచ్చారు. పీఠాధిపతుల మీద దాదాపు 9 మాసాల క్రితం ఎవరో దౌర్జన్యం చేశారు. వాళ్లు పెట్టిన పిటిషను మీద స్టే చేయడం ధర్మమా? పీఠాధిపతుల యొక్క వారసులను నిర్ణయించాల్సింది పీఠం మాత్రమే. ప్రభుత్వానికి సంబంధం లేదు.

ఉ 10 . 20

అదేవిధంగా దైవసంబంధమైన విషయాలలో నిజాలు చెప్పడం చాలా అవసరం . మనకు పంచ మహాపాతకాలు చుట్టుకుంటాయి . ఇంతకుమించి నేనేమీ చెప్పలేను . మంత్రాలయం దేవస్థానానికి చాలామంది భక్తులు పోతూ వుంటారు . దీనిని పెట్టమొదట మంత్రశాల అనేవారు . 12 వందల మంది జనాభా వున్న ఈ గ్రామానికి సిద్ధిఖీ మొహమ్మద్ మసూద్‌ఖాన్ 4000 ఎకరాలు ఇచ్చారు . మద్రాసు గవర్నరు గా వున్న సర్ థామస్ మన్రో గారు బృందావనంలో వున్న సెయింట్‌తో డైరెక్టుగా మాట్లాడి మళ్లీ కన్‌ఫరం చేశారు . ఇటువంటి దానిని ఈ రోజు దాదాపు సంవత్సరానికి రు 85 లక్షలు వసూలుచేస్తున్నారు . అది విరాళం అంటే నాకు అర్థం కావడంలేదు . ఎక్కడయితే ఆదాయం వచ్చే దేవస్థానం ఉంటుందో అక్కడ కొల్ల గొడదామని చూచే అలోచన సరైనది కాదు . రు 85 లక్షలు వసూలు చేసే మంత్రాలయ గ్రామానికి కనీసం ఏమన్నా చేశారా ? మంత్రాలయంలో నాకు తెలిసి వైశ్యభవన్, మధ్వబ్రాహ్మణ సత్రం, మఠం నిర్వహించే సత్రాలు తప్ప మరేమీ లేవు, ఎపి టూరిజం వారిది, కర్ణాటక టూరిజం వారివి గెస్ట్‌హౌస్‌లు వున్నాయి . కనీసం దేవస్థాన ముఖద్వారం ముందు రోడ్ సరిగాలేదు . ఇటువంటి దీనికి ఇప్పుడు మనం చేయబోతున్నది ఏమిటి ? అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నాము, మా దగ్గర ప్లాన్ వుందని చెబుతున్నారు ? ఏమి చేయబోతున్నారు ? మఠం వారు ఆ గ్రామానికి త్రాగునీరు అందించాలని రు 60 లక్షలు ప్లాన్ ఇస్తే రు 30 లక్షలు అక్కడ కట్టారా లేదా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . దీనిపై స్టే ఇవ్వడం వాస్తవం. ఇది అంగీకరించాలని కోరుతున్నాను .

శ్రీ దండు శివరామరాజు ః మేడమ్, చాలా ఘోరాతి ఘోరమైన ఆరోపణ . పాపం చుట్టుకుంటే నాకు, లేకపోతే ఆయనకు చుట్టుకోవాలి . నిక్కచ్చిగా నేను చెప్పింది వాస్తవం . Brother, it is a fact that the appointment of Manthralayam pitadhipathi is stayed by the Government. పీఠాధిపతికి ఉత్తరాధికారిని అపాయింట్ చేసే విషయం మీద స్టే ఇచ్చాము . దీనికి వివరంగా చెప్పాలంటే అతి పవిత్రమైన మంత్రాలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది . దీనికి పూర్వం ఈ మఠాధిపతి గారిని అపాయింట్ చేసినతను అన్న కుమారుడికి ఇవ్వకుండా మరొకరికి వేశారనేది అభియోగం . అయితే పెద్దాయన కొడుకును ఎందుకు నిర్లక్ష్యం చేశారంటూ, స్టే ఇచ్చిన మాట వాస్తవం . ఇచ్చిన తరువాత పూజా కార్యక్రమాలు జరగడంలేదు, ఏదీ జరగడంలేదు అంటే వెంటనే ఉభయులను పిలిపించి నా పేషీలో కూర్చోబెట్టి తగువులు వద్దు, పవిత్రమైన మఠం అపవిత్రం చేయవద్దు అని చెప్పి మీ ఇద్దరు కాక మీ వైపునుండి ఇద్దరు, నా వైపు నుండి ఒకరు మొత్తం ఐదుగురిని పంపి, పరిశీలించి ఇది చేయమంటే విత్‌డ్రా చేసుకుని వెంటనే ఆర్డరు ఇస్తానని చెప్పాను . మధ్వబ్రాహ్మణులు

తగవు తేల్చుకోలేదు .  ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని  ఇద్దరిదీ విన్న తరువాత  ఆర్డర్స్ సస్పెండ్‌చేసి  పూజా కార్యక్రమాలు యధావిధిగా  జరగాలని  ఎంత చెప్పినా  వినడంలేదు . ఒక  6 మాసాలు సమయం ఇస్తున్నాను మీలో మీరు  ఎడ్‌జస్ట్ చేసుకుంటే పూర్తిగా విత్‌డ్రా చేస్తాను  అని చెప్పి ఆర్డరు ఇచ్చాను .  ఇప్పుడు యధావిధిగా కార్యక్రమాలు జరుగుతున్నాయి .  ఎటువంటి అభ్యంతరం లేదు .  కాబట్టి పాపం  ఏమన్నా వుంటే వారికి తగులుతుంది  . రెండవది  తమద్వారా  గౌరవసభ్యులకు మనవిచేసేది  అన్నదమ్ములు ఇద్దరూ  ఈ ప్రశ్నవేశారు కాబట్టి  వారు  ఇద్దరూ  నా పేషీకి రేపు వస్తే  వారిద్దరిని పంపి వారు రాజీ చేయగలిగితే, వారి ఎదురుగానే  క్యాన్సిల్ చేయించుతాము .  15 శాతం ఘోరాతిఘోరం అంటున్నారు .  యాక్ట్ ప్రకారం వసూలు చేస్తున్నది 15 శాతం .  15 శాతం వసూలు చేయలేకపోతే  ఎండోమెంట్స్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు  ఫుడ్ లేదు . యాజమాన్యం చేయడానికి కేవలం 15 శాతం  మాత్రమే బడ్జెట్‌లో  పెట్టబోతున్నాము .  రు  85 లక్షలు ఘోరాతిఘోరంగా చెప్పడం న్యాయం కాదు .  ఇవన్నీ  రు  25 వేల ఆదాయం  పైబడిన దేవాలయాలకు యాక్ట్  ప్రొవిజన్ ప్రకారం  వసూలు చేయబడుతుంది .  గౌరవసభ్యులు వాటితో ఏమిచేశారు అని అడిగారు .  వారి ప్లాన్ ప్రకారం  201 పనులకు  24 చేశారు . రు  1,39,56,734  ఈ పనులకు ఖర్చుచేశారు .  2001 -2002 లో  26 పనులు పూర్తిచేశారు . వీటికి రు  1,75,43,017 లు  ఖర్చయింది . 2002-2003 లో  21 పనులకు గాను 5  ప్రోగ్రస్‌లో వున్నాయి .  వీటికి  రు  2 ,12,26,944 లు ఖర్చయింది .  అలాగే  2000-2001 లో వారు చెప్పిన డోనర్స్ ఎవరూ ఇవ్వలేదు .  2001-2002 లో 2 పనులకు గాను రు 54 లక్షలు డొనేట్ చేశారు .  అది కట్టి మఠానికి స్వాధీనంచేశారు .  2002 - 2003 లో రు  36,33,303 లతో  పనులు జరుగుతున్నాయి .  మంచినీటికిగాను మఠంవారు  అక్కడ  డెవలప్‌మెంట్‌కు  ఏదయితే టేకప్ చేస్తారో  ఈ ప్రభుత్వం ఖచ్చితంగా వాటిని  ఆమోదించడానికి సిద్ధంగా  ఉందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## ఇబ్రహీం పట్టణం నియోజకవర్గంలోని దడ్పల్లి గ్రామం వెంకటేశ్వర్ల తండా వద్ద, కల్వకుర్తి నియోజక వర్గంలోని గానుగ గుట్ట తండా వద్ద వంతెనల నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .130-ఎ(7618-W)

Smt.K.Pushpa Leela(Ibrahimpatnam) and Sri G.Jaipal Yadav - Will the Hon'ble Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

a) the steps being taken to remove the hillock which is blocking the road to Venkateshwarula Thanda of Dadpally village in Manchala Mandal in Ibrahimpatnam constituency and to construct a bridge at the said place; and

b) whether sanction will be accorded to construct a bridge to Ganuga Gutta Thanda in Veldandi Mandal of Kalvakurthy constituency in the current year?

Dr. N.JANARDHAN REDDY:

a) Proposals for removing the hillock portion and providing WBM Road at an estimated cost of Rs.10.00 lakhs are finalised and sent to Zilla Parishad for sanction under General Funds. Sanction is awaited.

Tentative estimate for Rs.60.00 lakhs is prepared for construction of vented cause way as the stream with a width of 73 mts is crossing the road. Sanction for the proposal is under consideration.

b) No Madam.

శ్రీమతి కె పుష్పలీల ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో మంచాల మండలంలో గట్టుమీద వున్న వంతెన నిర్మాణానికి పెట్టిన ప్రపోజల్‌కు గాను జడ్‌పికి నిధులు పంపామని చెప్పారు . ఇది చాలా వెనుకబడిన గిరిజన ప్రాంతం . అక్కడ చాలా సమస్యలు ఉన్నాయి . దీనిని దృష్టిలో పెట్టుకుని నిధులు జడ్‌పి నుండి కాకుండా స్పెషల్ ప్యాకేజి క్రింది మంజూరుచేయాలని మంత్రిగారికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను . కల్వకుర్తి కి సంబంధించినంతవరకు అది కూడా గిరిజన తండ . అక్కడ కనీస వసతులు లేవు . అక్కడ వారికి సంబంధించిన గొల్లంపల్లి చెరువు వుంది . అక్కడ వంతెన కడితే ప్రజలకు కమ్యూనికేషన్ ఏర్పడడమే కాకుండా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం వంటి వాటికి అనుకూలంగా ఉంటుంది . దీనికి ఇచ్చిన నిధులు జనరల్ ఫండ్ కాకుండా స్పెషల్ ప్యాకేజి క్రింద ఇస్తే గిరిజన తండాలకు ఉపయోగంగా ఉంటుందని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను .

ఉ.10.30

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి ః- అధ్యక్షా, ఈ తాండాలో 255 పాప్యులేషన్ వుంది. అదే విధంగా ఆ ప్రాంతంలో మొత్తం 3,900 జనాభా వుంది. వారికి ఈ బ్రిడ్జి వస్తే చాలా ఉపయోగంగా వుంటుంది. అందువల్ల దీనిని సానుభూతితో పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఆలపాడు – పైడిచింతలపాడు రోడ్డుపై గల పైలట్ ఛానల్ పై వంతెన నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 130-బి(7619-టి)

శ్రీ పై. రాజా రామచందర్(కైకలూరు) – గౌరవ నీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఆలపాడు- పైడిచింతలపాడు ఆర్ అండ్ బి రోడ్డుపై ఛానలు అంటే సర్కారు ఛానలుపై వంతెన నిర్మాణం కోసం 1993 సంవత్సరంలో శంకుస్థాపన చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) కొల్లేరు ఛానలైజేషన్ చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?
ఇ) అయితే, దానిని ఎప్పుడు పూర్తి చేయడమవుతుంది?
ఈ ) కొట్టాడ లేదా కొల్లేరు సరస్సు ఉప్పుటెన్ను మౌత్ వద్ద రెగ్యులేటరును నిర్మించే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

**భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి )**

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) పైలట్ ఛానల్‌ను అడుగు భాగం 45 అడుగుల వెడల్పుతో 1974 లో చేపట్టి పూర్తి చేయడమయింది.
ఈ) ప్రస్తుతం రెగ్యులేటరును నిర్మించే ప్రతిపాదన ఏదీలేదు.

శ్రీ పై. రాజా రామచందర్ ః- అధ్యక్షా, ఆలపాడు – పైడిచింతలపాడు ఆర్ అండ్ బి రోడ్డుపై పైలెట్ ఛానలు వుంది. 1993 వ సంవత్సరం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.2.30 కోట్ల ప్రతిపాదనతో ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగింది.

తర్వాత మళ్లీ 1994 లో కంట్రాక్టరుతో అగ్రిమెంట్ చేశారు. పని పూర్తి ప్రారంభించిన తర్వాత సెల్ఫ్ డీఫాల్ట్‌తో దానిని మార్చి రూ. 4.90 కోట్లతో మరో ప్రతిపాదన చేశారు. అది చేసి దాదాపు 10 సంవత్సరాలు గడచింది. ఇంతవరకూ పనులు జరగడం లేదు. మొన్న రూ. 6 కోట్లతో మళ్లీ ప్రతి పాదన గవర్నమెంటుకు పంపించారు. ప్రభుత్వం వద్ద అది పెండింగులో వుంది. దాన్ని ఎప్పుడు కడతారు? కట్టినట్లైతే ఎప్పటి లోగా పూర్తి చేస్తారన్న విషయాలకు మంత్రి గారు సమాధానం చెప్పాలి.

అలాగే కొల్లేరు విషయంలో , దాని చరిత్రలోనే ఇంత వరకూ అది ఎండిపోవడం జరగలేదు. ఇప్పుడు కనీసం ఒక్క చుక్క నీరు కూడా లేదు. పూర్తిగా ఎండిపోయింది. దీనికి రెగ్యులేటరీ ఛానల్ కడతామని ప్రతిపాదన చేశారు. అలా చేయక పోయినట్లైతే అక్కడ వున్న పర్యావరణ గానీ, పరిస్థితులు గానీ బాగుండవు. ఒక సంవత్సరం నుంచి ఉప్పుటేరు నీరు అక్కడ చేరడం ద్వారా కైకలూరు నియోజక వర్గంలో చాలా గ్రామాలలో త్రాగు నీరు లేవు. కాబట్టి దీనికి రెగ్యులేటరీ ఛానల్ అవసరం వుంది. అలాగే కొల్లేరు మొత్తం అస్తవ్యస్తంగా చేపల చెరువులు త్రవ్వారు. గత రెండు మూడు సంవత్సరాలుగా భారీ వర్షాలు పడినపుడు చాలా గ్రామాలు మునిగి పోయాయి. కాబట్టి దానిని ఛానలైజ్ చేయాలి. లేకపోతే వచ్చే వర్షాకాలానికి మొత్తం మునిగిపోయే ప్రమాదం వుంది. కనుక తప్పనిసరిగా ఛానలైజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, 1990 వ సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సి ఆర్ ఎఫ్ లో ఈ ప్రాజెక్టును టేకప్ చేయడం జరిగింది. అందుకుగాను ఒక కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగింది. 1993 లో ఫౌండేషన్ వేసి, 1994 లో పని ప్రారంభించారు. కానీ తర్వాత ఫౌండేషన్‌ను వెరిఫై చేసి డిజైన్ సరిగా లేదన్న నిర్ధారణ చేయడంతో పనిని ఆపడం జరిగింది. 1997 వ సంవత్సరంలో ఆ కాంట్రాక్‌ను రద్దు చేయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తిరిగి దీనికి సంబంధింధి డిజైన్స్ ఇన్వెస్టిగేట్ చేసి ఫ్రెష్ ప్రపోజల్స్‌ను సబ్మిట్ చేయవలసిందిగా అడిగింది. ఆ విధంగా చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి వుందని తెలియజేస్తున్నాను. అలాగే రెగ్యులేటర్‌కు సంబంధించి పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## సభా కార్యక్రమము

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, మనందరికీ తెలుసు, ఇది బడ్జెట్ సెషన్. అందుచేత మనం ఇచ్చిన టైము ఎలాట్‌మెంట్ ప్రకారం డిస్కస్ చేయకపోతే డిమాండ్స్ అన్నీ గిలిటెన్ అయ్యే ప్రమాదం వుంది. ఇపుడు దాదాపు రెండు గంటల పైన ఒక క్వశ్చన్ కు తీసుకున్నారు. బడ్జెటు మీద జనరల్ డిస్కషన్ మనం 6 రోజులు చేయాలి. మనం 4 రోజులు మాత్రమే చేశాము. ఇప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద డిస్కస్ చేయాలి ఈ పాటికి అది పూర్తయిపోయి సెకండ్ సెట్ ఆఫ్ డిమాండ్స్ మీద మాట్లాడవలసి వుంది. అది కూడా 3 రోజులు చేయాలి. ఒక రోజు చేశాము. ఒక రోజు చేయలేదు. ఈ రోజు దీనిని పూర్తి చేయవలసిందిగా ఆదేశాలున్నాయి. అందుచేత మనం సమయాన్ని మెయిన్టేన్ చేయాలి. 304లు, బిల్స్ వున్నాయి. ఈ విధంగా ప్రశ్నలకే గంటల తరబడి సమయం తీసుకుంటే, మిగతా ఎజెండాలోకి పోవడం కష్టం . ఈ విధంగా ఒక ప్రశ్నకు రెండు గంటలు తీసుకోవడం మూలంగా అనుకున్న విధంగా ఎజెండా కాదు . కాబట్టి దీని మీద ఒక చర్య తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ఈ సమస్యకు సులభమైన సమాధానం ఎక్కడ నుంచి వస్తుందంటే, ఐదర్ నెంబర్ ఆఫ్ డేస్‌ను పెంచడం, లేదా నెంబర్ ఆఫ్ అవర్స్‌ను పెంచడం . మీరు దానికి ఒప్పుకోరు. ప్రతి రోజూ సాయంత్రం కూర్చోవడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. సమస్యలు కాబట్టి ఎక్కువ సమయం డిస్కస్ చేయవవలసిన అవసరం వుంటుంది. సెషన్స్ డేస్‌ను 100 రోజులకు పెంచాలని దివంగత బాలయోగి గారు, పార్లమెంట్ సభాపతిగా అధ్యక్షత వహించి

స్పీకర్స్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ సమావేశం ఏర్పాటు చేసినపుడు నిర్ణయించిన దానికి మీరు కూడా హాజరయ్యారు. సెషన్స్‌ను 100 రోజులుగా పెంచాలని ఆ సమావేశంలో నిర్ణయించి ఒక తీర్మానం చేయడం జరిగింది. ఆ నిర్ణయానికి మీరు కూడా ఒప్పుకున్నారు. మరి మీరు వారి ఆత్మకు శాంతి చేకూరే విధంగా కనీసం 100 రోలకు ఒప్పుకుంటే ఈ సమస్య వుండదు. ఎటు తిరిగీ మీరు దీనికి ఒప్పుకోరు. కాబట్టి ఆల్టర్నేట్‌గా ప్రతి రోజూ కార్యక్రమం చేయండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, మనం ఎజెండాను ఏరోజుకారోజు చేసుకుంటే చాలు. 100 రోజులు కాదు, 200 రోజులు పెట్టినా మనకు రోజుకు ఐదున్నర గంటల సమరుం వుంటుంది. దానికి కావలసి ఎజెండాను పోస్ట్ చేస్తున్నారు. కనీసం ఏరోజు ఎజెండాను ఆ రోజు చేయడం, ఒక వేళ మిగిలితే దానిని మరుసటి రోజు పూర్తి చేయడం మన సంప్రదాయంగా వుంది . అలాకాకుండా ఒక ప్రశ్నకే రెండు గంటల సమయం తీసుకున్నట్లైతే ఏ విధంగా ఎజెండా పూర్తవుతుంది? అందుచేత ఈ బడ్జెట్ CONSTITUTIONAL OBLIGATIONS వున్నాయి. ఆ ప్రకారం మనం ఎజెండా పూర్తి చేయవలసిన అవసరం వుంది. మనం ఈవినింగ్స్ కూర్చున్న సందర్భాలు చాలా వున్నాయి. బడ్జెటు మీద మనం ఈవినింగ్ కూర్చున్నాము. ఇంతకు ముందు బిల్స్ మీద కూర్చున్నాము. అయినప్పటికీ కూడా ఎజెండా కంప్లీట్ కాకాపోతే ఎన్ని రోజులు కూర్చున్నా ఏమి లాభం లేదు. చెప్పిందే చెప్పడం, చెప్పిందే చెప్పడం అవుతుంది.

## జీరో అవర్

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి):-అధ్యక్షా, ఈ రాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి అయినటువంటి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు చనిపోయిన తర్వాత, రవీంద్ర భారతిలో సంతాప సభలో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి గారు మాట్లాడటం జరింగింది. అప్పుడు ఆయన సంజీవ రెడ్డి గారు ఒక రాజకీయ దురంధురుడనీ, నీతినియమాలకు మారుపేరనీ అన్నారు. వారు ముఖ్యమంత్రిగానే కాదు మౌలంకర్ అంతటి వారిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన వారనీ, భారత దేశానికి స్పీకరుగా, రాష్ట్రపతిగా ఎనలేని సేవలను అందించిన మహనీయుడని , అటువంటి వారికి ఒక కాంస్య విగ్రహాన్ని ఇక్కడ హైదరాబాదులోను, అక్కడ ఢిల్లీ లోనూ తప్పకుండా పెట్టిస్తామని చెప్పారు. అలాగే ఈ రోజు ఈ రాష్ట్రానికి అన్నపూర్ణగా పేరు రావడానికి కారకులు వారేనని కూడా మనం చెప్పక తప్పదు.

వారు నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కట్టించారు. వంశధార ప్రాజెక్టుకు అగ్రిమెంట్ చేయడానికి కారకులయ్యారు. సీలేరు, పోచంపాడ ఇలా ఎన్నో ప్రాజెక్టులను కట్టించారు. ఆ విధంగా ఎనలేని సేవ చేసిన వ్యక్తిని ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం మరచి పోయిందని తెలియజెయడానికి నేను చింతస్తున్నాను. గత మూడు సంవత్సరాలుగా ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ఎన్నో ఉత్తరాలను ముఖ్యమంత్రి గారికి రాయడం జరిగింది. వారిని ఎన్నో సార్లు కలవడం జరిగింది. ఆ విధంగా కలసిన ప్రతి సారీ మన ముఖ్యమంత్రి గారు మేము చెప్పింది విని కొంత సమయం అడగడం జరిగేది. గత వారం కూడా మేము మా కాంగ్రెసు పార్టీ ఎమ్ఎల్ఏలము వారిని కలవడం జరిగింది. అప్పుడు కూడా వారు ఒక వారం రోజుల సమయం అడగడం జరిగింది. నిన్నటి రోజున వారం రోజులు గడచినా వారి నుండి సమాధానం రాలేదని మళ్లీ మేము వారిని కలవడం జరిగింది. అయితే వారు ' నాకు సంజీవ రెడ్డి గారి విగ్రహం పెట్టడానికి అభ్యంతరం లేదు అన్నారు. అయితే ఎక్కడో ఒక మారుమూల ప్రదేశంలో పెడతాము ' అన్నారు. నేను మీ ద్వారా సభుకు, సభ్యులకు, ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే మన రాష్ట్రానికి ప్ర ప్రథమ ముఖ్యమంత్రి గా ఎనలేని సేవలు చేసిన వ్యక్తి ఆయన. వారికి ఈ దేశంలో ఒక సముచిత స్థానం కల్పించాలి. అందుకు సెక్రటేరియట్‌గా ఒక ఐ ల్యాండు వుంది. బహుశా మీరు మీ ఇంటికి వెళ్లి వచ్చేప్పుడు పలుమార్లు చూసే వుంటారు. కాబట్టి అక్కడ వారి విగ్రహాన్ని పెట్టవలసిందిగా కోరుతున్నాను. మీరు అందుకు గాను ఒక్క అంగుళం భూమిని ఇవ్వవలసిన అవసరం లేదు. మరొక మాట ఒక్క రూపాయి కూడా మీరు ఖర్చు పెట్టవలసిన పని లేదు. మేము ఈ ప్రభుత్వానికి సంజీవ

రెడ్డి గారి కాంస్య విగ్రహాన్ని డొనేట్ చేస్తామని చెప్పాము. వారు సంజీవ రెడ్డి గారి విగ్రహాన్ని చెరువు రోడ్ పై ఆవిష్కరించడానికి నిరాకరించారు.

ఉ.10.40

అంతే కాదు, ఈ రాష్ట్రానికి సేవ చేసిన వ్యక్తులను ఎవరిని మరచిపోవడానికి వీలు లేదు. చాలా మంది దివంగత ముఖ్యమంత్రులు ఉన్నారు. వారి వారి విగ్రహాలు ఈ రాజధాని నగరంలో పెట్టడం బాగానే ఉంటుంది. అయితే, సంజీవరెడ్డిగారి విగ్రహానికి ఆ స్థలం తప్ప ఏ ఒక్క స్థలం సరయినది కాదు. స్వర్గీయ ముఖ్యమంత్రులు ఎంతో మందికి వందల కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని ఇచ్చారు. మాకు అందులో ఎటువంటి అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఇష్టం వారిచ్చారు. సంతోషం. మేము మనవిచేసేదేమంటే, సంజీవరెడ్డిగారికి ఆ స్థలం తగదా? ప్రత్యేకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క అంగుళం స్థలం కూడా ఇవ్వవలసిన అవసరం లేదు. మిగతా వారికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ విషయంలో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టవలసిన అవసరం లేదు. మేము డొనేట్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. సంజీవరెడ్డిగారి విగ్రహాన్ని సెకటేరియట్ ఎదురుగా ఉన్న ఐలాండ్‌లో ప్రతిష్ఠించడానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, the memory of late Sanjeeva Reddy garu must be honoured and there are no differences of opinion on that. It has to be done appropriately. His memory should be honoured. He had been the founder Chief Minister of the State, Speaker of Lok Sabha and Rastrapathi and all of us know it. We are all well aware of the services he rendered to the State. About such a figure of eminence we are proud of. We do not want to make controversy on certain things. ఇక్కడ మహాత్మాగాంధిగారి విగ్రహం అన్నప్పుడు, తమరి అధ్యక్షతన జరిగింది. Then, the Government, Hon'ble Speaker and every one thought it was relevant and they erected it. They did not say that they would collect money from the people. There are certain things, which we should allow ourselves to be above controversy. Appropriately it has to be done. It is a fact that yesterday the issue was brought by N. Indrasena Reddy garu. He said that some lorry hit Gandhi statue. అలాంటి పరిస్థితికి విగ్రహాలు రాకూడదు. We have to find an appropriate place, which will honour the memory of a great man without making it controversial. But, it has to be appropriate. It should not come in the say of other things. గౌరవ సభ్యులు చెప్పింది సజెషన్. That suggestion can be considered. Other suggestions can come up. But, the Government is a responsible Government and the Government will take on itself to find an appropriate place to honour the memory of late Sanjeeva Reddy garu. The Government have provided a ministerial bungalow to the family. We are aware of our duties. We will not find ourselves wanting there.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో మీరు రైజ్ చేశారు. జీరో అవర్‌లో ఆన్సర్ చెప్పకూడదనుకున్నా ఆన్సర్ చెప్పడం జరిగింది. ఇంకా ఏమి కావాలి?

SRI J. C. DIWAKARA REDDY: Madam Speaker, one thing. వారుచెప్పింది చాలా బాగానే ఉంది.నేను వారితో ఎక్కడా విభేదించడం లేదు. కానీ దురదృష్టం ఏమంటే, వారు అప్రాప్రియేట్ టైమ్, అప్రాప్రియేట్ ప్లేస్అని అన్నారు. Appropriate place for the statue of late Sanjeeva Reddy garu.B సెక్రటేరియట్ ఎదురుగా ఐల్యాండ్ ఉంది. అక్కడ ఏ లారీ, ఏ కారు వచ్చి క్రింద పడేసే పరిస్థితి లేదు. అంతకన్నా మంచి స్థలం లేదు. నాకుఅర్థం కావడం లేదు. నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడితే వారు నాకు సంజీవరెడ్డిగారి మీద ఎలాంటి వ్యతిరేకత లేదంటున్నారు. మరొకవైపు నాకు అనుమానం ఏమిటంటే, వారికి ఏదయినా నిఘూఢమయిన బాధ ఉందా.

( అంతరాయం )

MADAM SPEAKER: You listen to me. You have raised it. The Minister has given answer. This is Zero Hour. Minister for Revenue, you please note it down.

(At this juncture, Sri J.C. Diwakara Reddy and some other Hon'ble Members of Congress-I rushed towards the Podium.)

MADAM SPEAKER: You please resume your seats. మీరు రైజ్ చేశారు. మంత్రిగారికి జవాబు చెప్పడానికి అవకాశం ఇచ్చాను. ఇంకా ఏమి కావాలి. మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. ఇది కరెక్ట్ కాదు. What is this? It is not proper.

SRI J.C. DIWAKARA REDDY: Let the Government come up.

MADAM SPEAKER: No. It is not proper. Do as you like. I have given opportunity to speak to you. జీరో అవర్‌లో రైజ్ చేశారు. ఇప్పుడే జవాబు చెప్పే సాంప్రదాయం లేదు. ఇలా చేయడం కరెక్ట్ కాదు. డెప్యూటీ లీడర్ పోడియం వద్దకు వస్తే ఎలా? మిమ్ములను చూసి కొత్తగా వచ్చిన శాసనసభ్యులందరూ నేర్చుకుంటారు. లీడరే ఇలా వస్తే మాకేంటి బాధఅని వారు నేర్చుకుంటున్నారు. మీరు ఒక డెప్యూటీ లీడర్. ...

( అంతరాయం )

SRI J.C. DIWAKARA REDDY: Is it not an issue?

MADAM SPEAKER: It is not correct. It is not correct at all.

SRI J.C. DIWAKARA REDDY: This issue has been pending for the last seven years.

SRI P. ASHOK GAJAPATHI RAJU: One thing. ఇలాంటి మంచి ఇష్యూని దయచేసి ఎవరూ కాంట్రావర్సి చేయకండి. There is no difference of opinion.

SRI J.C. DIWAKARA REDDY: The difference is regarding site only.

SRI P. ASHOK GAJAPATHI RAJU: There is no difference of opinion. The memory of late Sanjeeva Reddy garu has to be honoured. There has been no difference of opinion at all. It should be done at an appropriate place, which does not generate any controversy at all. It will not come in the developmental plans in any way. It should be appropriate. The suggestion that the Member made has been noted and there is no problem with that. But, this attitude is incorrect. We should not do anything in a situation, which will generate controversy. There is no difference of opinion in honouring the memory of late Sanjeeva Reddy garu.

(At this stage, Sri J.C. Diwakara Reddy and the other Hon'ble Members of Congress-I resumed their seats.)

SRI J.C. DIWAKARA REDDY: Madam, one thing. Where is the question of dispute? వారు చ్పేది చాలా బాగా ఉంది. కానీ ఎప్పుడు అనేది రావడం లేదు. ఈ రోజు సభ అయ్యేలోపల ఏ ప్లేస్‌లో పెడతారో అది చెప్పమనండి. డిస్ప్యూట్ ఉండదు. వారితో విభేదించడం జరగదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I can only appeal to the Hon'ble Member through you kindly do not make it an issue.

SRI Y.S. RAJASEKHARA REDDY: I suggest to the Chief Minister to call the Floor Leaders Meeting to decide this issue.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Whatever suggestion they have given and whichever place they want let them pass on the information to me. We will make note of it.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః ఇది కాదు. ఇప్పుడు ఎక్కడ అనేది చెప్పమనండి.

( అంతరాయం )

ఉ.10.50

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- ఏడు సంవత్సరాల నుండి మేము చెపుతున్నా వీరు స్పందించడం లేదు.

SRI P. ASHOKAGAJAPATI RAJU: Once again I can only

శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, కాంట్రవర్సీ చేయాలనే ఉద్దేశ్యం ఎవరికీ లేదు. ఇది ముఖ్యమైన అంశమైనప్పటికీ, గడచిన కొద్ది సంవత్సరాల నుండి తెగడం లేదు. Without any controversy సెటిల్ చేసుకోడానికి దయచేసి ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిష్కరించండి. ఇందులో ఇబ్బంది ఏమి ఉంది.

SRI P. ASHOKAGAJAPATI RAJU: Whatever suggestion

శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గడచిన 7 సంవత్సరాల నుండి సజషన్స్ ఇస్తూనే ఉన్నారు. అయినా అనుకూలంగా స్పందించడం లేదు. ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి ఈ విషయంలో తుది నిర్ణయానికి రావాలని చెపుతున్నాను. దీనిని కాంట్రవర్సీ చేయాల్సిన అవసరం లేదు. ఫ్లోర్ లీడర్స్‌తో, నేడో, రేపో లేక వచ్చే వారంలోనో సమావేశాన్ని ఏర్పాటు చేయండి. మీ మెడ మీద కత్తి పెట్టి ఎదైనా చెప్పమనేది కాదు కదా. ఈ విషయంలో భేషజాలకు, ప్రిస్టేజీలకు పోకుండా చెప్పాల్సి అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

SRI P. ASHOKAGAJAPATI RAJU: I have mentioned

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- గత ఏడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి గార్ని కలవడం జరిగింది. మీటింగ్‌ని మీరు రేపో, మరో వారం లోపో పెడతామని చెపితే మీ సొమ్ము ఏమి పోతుంది.

SRI P. ASHOKAGAJAPATI RAJU: If they

మేడమ్ స్పీకర్ :- రెవెన్యూ మంత్రి గారు మీటింగ్ కాల్‌ఫర్ చేస్తామని అన్నారు. మీరు కూర్చోండి. What more you want? వింటే కదా. It is the main problem with you.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి :- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం మెడికల్ అండ్ హెల్త్ మంత్రి గారికి సంబంధించింది. టి.గన్నవరం లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం గురించి గత నాలుగు నెలల క్రితం టెండర్లు పిలిచినప్పటికి, నేటి వరకు ప్రభుత్వ పరంగా, శాఖా పరమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఈ 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకి కావాల్సిన సిబ్బందిని కూడా అప్పాయింట్ చేయడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఈ ఆసుపత్రి నిర్మాణం నిమిత్తం టి.గన్నవరం లోని

పెద్దలందరూ విరాళాలు ఇచ్చి, ఆసుపత్రికి స్థలం కొనివ్వడం జరిగింది. గౌరవ మంత్రిగారు ఆసుపత్రి నిర్మాణంతోబాటు, అక్కడ కావాల్సిన సిబ్బంది నియామకాలను ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. ఆసుపత్రి నిర్మాణం నిమిత్తం సత్వర చర్యలు గైకొనాల్సినదిగా కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె.శివప్రసాదరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు 30 పడకల ఆసుపత్రి నిర్మాణం గురించి చెప్పారు. నేను నోట్ చేసుకొన్నాను. త్వరలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

جناب سید سجاد۔ محترمہ اسپیکر صاحبہ ڈائرکٹر آف پبلک لائبریرس کے خلاف کئی شکایتیں وصول ہوئی ہیں ۔ یہ مسئلہ ایجوکیشن منسٹر صاحب سے تعلق رکھتا ہے ۔ وہاں کے ملازمین کو غیر ضروری ہراساں کیا جا رہا ہے ۔ ان ملازمین کو جو رخصت اتفاقی کیلئے درخواست دیتے ہیں تو انکی رخصت اتفاقی منظور نہیں کی جارہی ہے اور ملازمین کی تنخواہ کاٹ دی جا رہی ہے۔ اگر کوئی ملازم میڈیکل رخصت اتفاقی بھی لیتا ہے تو رخصت اتفاقی میڈیکل منظور نہیں کی جارہی ہے۔ انہیں میڈیکل سرٹفیکٹ لانے کیلئے کہاجارہا ہے۔ جب میڈیکل سرٹفیکٹ دیاجاتا ہے تب بھی رخصت منظور نہیں کی جارہی ہے۔ ان ملازمین کی تنخواہ کاٹ دی جارہی ہے۔ محمد نعیم الدین لکچرار کو جب معطل کیا گیا تب وہ Andhra Pradesh Tribunal Court سے رجوع ہونے پر Andhra Pradesh Tribunal Court نے اس معطل آرڈر کو منسوخ کردیا۔ لیکن یہ ڈائرکٹر Andhra Pradesh Tribunal Court کے آرڈر کو روبعمل نہیں لا رہا ہے اور ان کی نوکری کو بحال نہیں کیا جا رہا ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ Andhra Pradesh Tribunal Court کے آرڈر کو روبعمل لاتے ہوئے محمد نعیم الدین لکچرار کی نوکری کو بحال کیا جائے ۔ ڈائرکٹر آف پبلک لائبریرس کے عہدہ پر ایک اچھے اورایماندار آفیسر کو متعین کیا جائے ۔

---

శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని పరిశీలన చేయడం జరుగుతుంది. వాపి దగ్గర రిటెన్ కంప్లయింట్ ఉన్నట్లు ఉంది. దాన్ని పంపించినా పరిశీలనచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇది గ్రామ సేవకులకు సంబంధించిన విషయం. పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు సభలో లేరు. కానీ సబ్ కమిటికి చెందిన మంత్రి గారు ఉన్నారు. వారైనా స్పందించాలని కోరుతున్నాను. 'గ్రామ కారోబార్' లు గతంలో ఉండే వారు. వారిని 'గ్రామ కార్యదర్శులు' గా నియమించాలని హై కోర్టు ఆదేశాలు ఇచ్చింది. హై కోర్టు ముందు ప్రభుత్వం కమిట్ అయింది. గ్రామ కారోబార్‌లను గ్రామ కార్యదర్శులుగా నియమిస్తామని చెప్పినప్పటికీ, దాన్ని అమలు చేయలేదు. గ్రామ సేవకుల విషయంలో వారికి సంబంధించిన ఖాళీలు ఇంతకు ముందు ఉన్న జి.ఓ. ప్రకారంగా పదోన్నతి ఇస్తామని అన్నారు. అది లేదు. వీరికి గ్రామాల గురించి, గ్రామాభివృద్ధికి సంబంధించిన విషయాల్లో ఎంతో అనుభవం ఉన్నది. వీరిని వదిలివేసి పంపు మెకానిక్స్‌ని, రోడ్డుపై కంకరపరిచే వర్క్ ఇన్స్‌పెక్టర్లను తీసుకు వచ్చి ఈ పోస్టులో బర్తీ చేస్తున్నారు. గ్రామాల్లో వారసత్వంగా వచ్చి పనిచేసే ఈ అణగారిన వారిని వదిలిపెట్టి అనుభవం లేని వారికి ఇవ్వడమున్నది క్రింది వర్గాల వారిని కించపరచడమే తప్ప మరొకటి కాదు.

**ఉ. 11-00**

ఖచ్చితంగా ఈనాడు ఉన్న వాళ్లకు ఇస్తున్నామని అనడం జరిగింది. ఒప్పుకున్న ప్రకారం ఇవ్వాలి. ప్రత్యేకించి 19 వేల పోస్టులు వుంటే రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడానికి ప్రభుత్వం ఆ నాడు ఆలోచన చేయాలి. ఎన్ని సార్లు మేము చెప్పినా అరణ్యరోదనగానే ఉంటుంది. వారు చేసేదెలా వుందంటే ఇల్లు పీకి పందిరి వేసే కార్యక్రమాలు చేస్తున్నారు. పంచాయత్ రాజ్

వ్యవస్థ ప్రత్యేకించి 2002-03 సంవత్సరంలో సబ్ కమిటీ ముందు వాగ్దానం చేశారు. ఆ చేసిన వాగ్దానాన్ని అమలు చేయండి. పాత జిఓలు అమలు చేయడం , ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా వారికి జీతాలను పెంపు చేయండి. వాళ్లందరూ ఎన్నో రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. ఒక చిన్ని మాట గతంలో వాళ్లకు ఏమి ఉన్నాయో వాటిని వారికి ఇవ్వమని చెబుతున్నాము. మేము ' నాదన్నా నాకీయరా రాజన్న దేవుడా ' అంటున్నారు. ప్రభుత్వం మాత్రం కనికరించడం లేదు.

డా. ఎన్. జనార్థన రెడ్డి :- అధ్యక్షా, నర్సింహయ్య గారు చెప్పినట్లు నాకు సామెతలు రావు. వాళ్లు చెప్పింది నేను నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి కె. విజయమ్మ (బద్వేల్):- అధ్యక్షా, ఇది ఆర్ అండ్ మినిస్టర్ గారికి సంబంధించినది. మాది బాగా వెనుకబడిన ప్రాంతం. అతి వృష్టికి, అనా వృష్టికి లోనవుతున్న ప్రాంతం మాది. 1996 సంవత్సరంలో వరదల సందర్భంలో సగిలేరు నీటి ప్రవాహం వల్ల కాకినాడ మండలంలోని నర్సాపురం మండల హెడ్ క్వార్టర్‌లో లో లెవెల్ బ్రిడ్జ్ ఒకటి కొట్టుకు పోయింది. అదే విధంగా 2001 సంవత్సరంలో ఈ ప్రాంతం చాలా డ్యామేజ్ అయింది. ఈ బ్రిడ్జ్ లేకపోవడం ద్వారా రాకపోకలకు, రవాణాకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్లు కూడా పాడైపోయాయి. ట్రాఫిక్ కూడా చాలా ఎక్కువగా వుంది ఈ మండలంలో జ్యోతి పుణ్య క్షేత్రం వుంది చాలా ప్రాంతాల నుంచి జనులు దర్శనార్థం వస్తూ వుంటారు. కాబట్టి ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని గురించి మేము ప్రతిపాదనలు చేయడం జరిగింది. నిధులను మంజూరు చేస్తూ, అలాగే రోడ్ల మరమ్మత్తులకు కూడా నిధులు మంజూరు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి ఆర్. శోభ :- అధ్యక్షా, నా నియోజక వర్గం వశిష్ట గోదావరి గట్టున పిడబ్ల్యుడి గెస్ట్ హౌస్ వుంది. సుమారు అర ఎకరం పైగా భూమి లో అది వుంది. వరదలు వచ్చిన సమయంలో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు దానిని ఉపయోగించుకుంటారు. అది చాలా శిథిలావస్తలో వుంది. దానిని జన్మ భూమిలో జరిగే కార్యక్రమాలలో హెల్త్ క్యాప్స్ నిర్వహించడంలో కూడా ఉపయోగించుకుంటారు. దీనిని పునర్నిర్మాణం చేయవలసిందిగా గౌరవ మంత్రి గారికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- డీటేల్స్ తీసుకుని యాక్షన్ తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- అనంతపురం జిల్లాలో జిఇసి వాళ్లు పంట నష్టపరిహారం ఇవ్వడానికి గాను ప్రభుత్వం రూ. 20 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. దానికి సంబంధించిన విషయం . వ్యవసాయ మంత్రి గారికి సంబంధించిన విషయం .

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట్):- అధ్యక్షా, మంచినీటికి సంబంధించిన విషయం . పంచాయత్ రాజ్ శాఖ వారు దీనిని పరిశీలించాలి.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, రఘువీరా రెడ్డి పిటిషను ఇస్తూ, అగ్రికల్చర్ మినిష్టరు గారికి పంపిస్తున్నామన్నారు. ఆ విధంగా మంత్రి గారికి పంపించ కూడదు. పిటిషన్‌ను పిటిషను కమిటీకి మాత్రమే పంపించాలి. ఇటువంటి వాటిని అంగీకరించ కూడదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- నేను చెప్పింది వారు వినలేదు. నేను చెప్పేది పూర్తి అయ్యే వరకు నాకు మైకు ఇవ్వలేదు. నేను చెప్పింది అది అగ్రికల్చర్ మినిష్టరు గారికి సంబంధించినది అని. మాకు మేము చెప్పేలోపు మైక్ కట్ చేస్తారు. పంపించమంటారు. మేమూ 8 , 9 సంవత్సరాలుగా శాసన సభలో సభ్యులుగా వున్నాము. పిటిషన్స్ పిటిషన్స్ కమిటీకే పోతాయని మాకు తెలుసు.

MADAM SPEAKER :Pititions presented Now, I will request the concerned Ministers to move the their respective Demands.

## 2003-2004 సం. నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XXIV (24) | – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXI (21) | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం. XVIII (18) | – | గృహ నిర్మాణం |
| అభ్యర్థన నెం. XXII (22) | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXIII (23) | – | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXV (25) | – | మహిళ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం |

SRI N. Md. FAROOQ : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.38,72,67,000/- under Demand No. XXIV (24) - Minority Welfare."

SRI J.R. PUSPA RAJ : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.807,84,58,000/- under Demand No. XXI (21) - Social Welfare."

SRI P. RAMA SUBBA REDDY : Madam Speaker, with your permission, I beg to move :

That the Government be granted a sum not exceeding Rs.535,07.56,000/- under Demand No.XVIII (18) - Housing."

SMT. M. MANI KUMAR : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.433,50,32,000/- under Demand No.XXII (22) - Tribal Welfare."

SRI N. NARASIMHA RAO : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding RS.258,18,58,000/- under Demand No.XXIII (23) - Backward Classes Welfare."

SMT. S. SARASWATHI : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.560,35,55,000/- under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare."

MADAM SPEAKER : All the Demands moved. Cut Motions from 297 to 399 were also moved.

Now, the House is adjourned for Tea-Break for 10 Minutes.

**( The House then adjourned at 11-06 AM for Tea-Break for 10 Minutes.)**

(టి విరామానంతరము సభ తిరిగి గం . 11..25 ని.లకు సమావేశమైనది.)

( శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## స్పెషల్ మెన్షన్

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పట్టు పరిశ్రమ డిపార్టుమెంటులో ఫుల్‌టైమ్ కంటెన్‌జన్సీ ఎంప్లాయిస్ గత 25, 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. మామూలుగా ఇంతకుముందు 5 సంవత్సరాలు పూర్తి చేసినటువంటి ఎంప్లాయిస్‌ని పర్మినెంటు చేసేటటువంటి పరిస్థితి ప్రభుత్వంలో ఉండేది. కాని దురదృష్టం ఈ డిపార్టుమెంటులో 25,30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నటువంటి వారు ఎన్నోసార్లు కోర్టు నుంచి చాలా ఆర్డర్సు తెచ్చుకోవడం జరిగింది. వాళ్లు కోర్టు ఆర్డర్సును ప్రభుత్వం పరిశీలిస్తుందని పర్మినెంటు చేస్తారని ప్రతి వాళ్లు ఎదురు చూస్తున్నటైములో 1786 మంది ఉద్యోగస్థులను క్యాబినెట్ నిర్ణయంతో తీసివేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ రోజు కొత్త ఉద్యోగాలు రాకా 25, 30 సంవత్సరాల నుంచి ఉద్యోగాల నుంచి వాళ్లను తీసివేస్తున్నారు. వాళ్ల పిల్లలు, కుటుంబాలు ఒక్కసారే రోడ్డున పడే పరిస్థితి ఈ రోజు పట్టు పరిశ్రమ డిపార్టుమెంటులో వుంది. వాళ్లకు బాధ్యతలు ఉన్నటైములో వీళ్లను తీసివేయడం ఏ విధమైన న్యాయం? దీనిని ప్రభుత్వం పునరాలోచించాలని ఈ 1786 మంది ఉద్యోగస్థులకు పని కల్పించే నిర్ణయం చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్: అధ్యక్షా, ఈ వ్యవహారం మొత్తం కోర్టులో ఉన్నది. మళ్లీ ఈ వ్యవహారం మీద ఏమైనా కామెంటు చేయడం సబ్‌జ్యుడిస్ అవుతుంది. కాబట్టి మొన్ననే మేము అపీల్ కూడా చేయడం జరిగింది. ఆ జడ్జిమెంటు వచ్చిన తరువాత ఈ విషయం ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

CHAIRMAN: Notices under rules 304 and 74 are postponed. Now statement by Minister for Panchayat Raj.

DR. Y.S.RAJASEKHARA REDDY: Why have you postponed Sir?

CHAIRMAN: We will have it. Tomorrow we are going to have it. Kindly cooperate.

DR. Y.S.RAJASEKHARA REDDY: This is not good.

CHAIRMAN: Statement by the Minister for Panchayat Raj on Flourosis is important.

(Interruptions)

They are postponed. Let us get along with the statement by the Minister. This is a decision taken by the Hon'ble Speaker. Kindly consult her.

ఉ.11.30

CHAIRMAN: Now, the Minister for Panchayatraj will make a statement.

DR. N. JANARDHAN REDDY: Sir, fluorisis caused by excessive fluoride ..................

శ్రీ నోముల నర్సింహయ్య: తమరిద్వారా మనవిచేసేదేమంటే ఈ స్క్రిప్ట్ తయారుచేసే అధికారులను మార్చండి. కనీసం వారికి తెలుగు కూడా రాదు. మొదలు ఇంగ్లీష్‌లో పెట్టి తెలుగులో తరువాత ఇస్తామంటే ఎట్లా? సెక్రటేరియట్‌లో అంతా తెలుగులోనే నడుస్తోంది. మంత్రిగారు గమనించాలి. ప్రతి స్టేట్‌మెంట్ ఇంగ్లీష్‌లో వచ్చిన తరువాత తెలుగులో వస్తోంది. మనం ఎటువైపు పోతున్నాము? తెలుగువైపు పోతున్నామా, లేక వరల్డ్‌బ్యాంక్‌వైపు పోతున్నామా?

## పంచాయతీరాజ్ శాఖామంత్రి స్టేట్‌మెంట్

## ఫ్లోరైడ్ పీడిత గ్రామాలలో త్రాగునీటి కొరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి

DR. N. JANARDHAN REDDY: Sir, fluorisis caused by excessive fluoride in drinking water is a slow progressive, crippling malady affecting young and old, poor and rich, rural and urban population. According to W.H.O., the desirable limit of fluoride in drinking water is 1.00 mg., per litre and maximum permissible limit if a better alternative is not available is 1.50 mg., per litre. There are 1332 villages in Anantapur, Guntur, Kurnool, Krishna, Mahabubnagar, Nalgonda, Rangareddy, Nellore and Prakasham districts having fluoride incidence more than 3.00 mg., per litre out of a total of 7228 that have fluoride more than 1.50 mg. Per litre.

Fluoride concentration in the range of 1.50 mg., to 3.00 mg., per litre causes dental fluorosis. While that in excess of 3.00 mg., per litre causes endemic skeletal fluorosis. If the fluoride content exceeds 5.00 mg., per litre, there is a possibility of neurology symptoms.

Endemic fluorosis was detected in about twenty countries. So far 15 states in our country are endemic for fluorosis and more endemic villages are detected in Andhra Pradesh.

Fluorosis was first detected in cattle in India by the farmers of Andhra Pradesh in the year 1930. Later, Mr.Shortetal detected it in human beings in 1937 in Podili area in Prakasham district.

Early survey conducted in early 90's revealed 21028 habitations to be with quality problem. Out of these, 12068 with excess fluoride, 8519 with brackish and 451 habitations with excess iron content.

Under Netherlands Aided Project phase-I (NAP-I), six projects one each in Prakasham, Krishna, Guntur, Nalgonda, Karimnagar and Kurnool districts were taken up at a cost of Rs.18.20 crores in the year 1979 for covering 201 fluoride affected habitations including 14 habitations in Nalgonda district. All these projects were completed by 1987 except in Prakasham district which was completed in 1990.

Under Netherlands Aided Project phase-II 9NAP-II), 4 PROJECTS ONE EACH IN Prakasham, Kurnool, Medak and Mahabubnagar districts were taken up at a cost of Rs.53.10 in the year 1987 for covering 284 fluoride affected habitations. All these projects were completed between 1993 and 1995-96 incurring an expenditure of Rs.50.71 crores and 267 fluoride-affected habitations have been covered.

A project was formulated to benefit 226 fluoride-affected villages and 337 hamlets, proposing Nagarjunasagar Left Bank Canal as Raw Water Source, during 1990-91 at a cost of Rs.125.56 crores under NAP AP-III project. The share of Netherland Government assistance was proposed at Rs.105.54 crores and Government share at Rs.19.52 crores. Against this the Government provided Rs.3.30 crores only in 1991-92 for Water Supply along with other activities of Sericulture, Dairy Development etc., due to which the project could not be implemented.

In 1991-93, 262 Handpump Defluoridation plants in 262 habitations of Nalgonda, Rangareddy and Prakasham districts were commissioned and handed over to gram panchayats. The plants were declared to be failure as Nalgonda technique is not feasible for hand pumps.

Subsequently, during 1992-93, 15 Community Defluoridation plants based on Fill and Draw type Nalgonda technique precipitation method were installed in Nalgonda district. All these plants turned defunct except one at Choutuppal. Reasons for failure are non-acceptance of technology by the community.

In 2002-03, 11131 Domestic Defluoridation Filters have been distributed in 16 mandals of Nalgonda district with 60% subsidy (Unit cost is Rs.425/-, Government share Rs.250/- and the beneficiary share Rs.175/-).

Further, it is proposed to provide Domestic Defluoridation Filters to all households in the fluoride-affected habitations of Nalgonda district and other parts of the state. Supply of Domestic Defluoridation Filters with 90% subsidy for SC/ST families, 80% subsidy for BPL families and 50% subsidy for others is under examination of the Government.

58 Sub-Mission projects were taken up to provide safe water to 2032 fluoride affected habitations in the state at a cost of Rs.738.88 crores. One Project (Bibinagar) to benefit 108 fluoride habitations were taken up and completed at Rs.26.77 crores and could not be commissioned due to successive drought years. This is going to be clubbed to Nalgonda Project under implementation to provide water.

28 projects have been taken up at a cost of Rs.297.15 crores to benefit 730 fluoride habitations in the state under NABARD, RIDF VI, VII & VIII. These projects are initiated in 2001 and are to be completed in 2004.

Keeping in view of the seriousness of the fluoride problem, Hon'ble Chief Minister has sanctioned Nalgonda Project in 2001 at Rs.147.20 crores to benefit 604 habitations. The Raw Water Source for the project is proposed to be the Panagal reservoir fed by AMR Canal.

<u>Phase-I:</u>

A project costing Rs.29.92 crores to benefit 74 habitations is sanctioned under NABARD in December, 2001. Tenders were received in May, 2002 and settled in September, 2002. The work could not be grounded due to Hon'ble High Court stay order. The stay order was vacated in December, 2002 and orders were communicated on 3-1-2003. Agreement was concluded on 6-1-2003. The Minister for Panchayatraj along with District Minister Smt. A. Uma Madhava Reddy, Sri G. Sukhendar Reddy, M.P., and Sri K. Venkata Reddy, M.L.A., Nalgonda launched the work on 15-1-2003. An amount of Rs.50 lakhs was advanced for land acquisition and other start up works for the scheme in January, 2003. The work is in progress. The agreement time for the work is 18 months i.e., upto the end of June, 2004. In the light of loss of time due to litigation, the Minister for Panchayatraj held meeting with contractors and engineers and made them to agree to reduce the time by three months and complete by the end of March, 2004.

<u>Phase-II:</u>

The second phase project to benefit 120 habitations is sanctioned under NABARD at Rs.19.29 crores and the tenders are to be received on 11-03-2003. Here also the time will be shortened and efforts will be made to complete the Phase-II work also along with Phase-I by the end of March, 2004.

Phase-III:

The third phase project to benefit 56 habitations is posed to NABARD at Rs.45.00 crores and is to be cleared by the end of March, 2003. This work also will be grounded immediately and will be targeted for completion by June, 2004. This phase will be extended to Bibinagar Project and the project will be stabilized and commissioned along with the scheme.

Under Sector Reforms, schemes have been sanctioned for 433 habitations at a cost of Rs.45.46 crores and these schemes will be completed by June, 2004. In addition during the years 2000-2002, 203 fluoride affected habitations were covered with safe sources under ARWS, MNP etc.

**ACTION PLAN:**

There are 5,057 NSS habitations, which are to be provided with safe and adequate quantity of drinking water. For covering these habitations by 2007 as envisaged in Vision 2020, an amount of Rs.1510 crores is required.

**PERMANENT MEASURES:**

Ongoing105 projects at an estimated cost of Rs.472.00 crores are goingon to provide safe water to 940 fluoride affected habitations. These are expected to be completed by March, 2004.

Further, 156 projects costing Rs.2756 crores identified are being prioritize and 1332 severely fluoride affected habitations will be provided with safe water.

Projects will be formulated for coverage of balance 1434 fluoride affected habitations and will be implemented. All these projects are planned for implementation and coverage by 2007 as envisaged in Vision 2020.

**INTERIM RELIEF:**

1. All the sources with excessive fluoride content have been marked and villagers informed not to use this water for drinking and cooking.

2. Individual house holds Defluoridation units have been supplied with 60% subsidy. Further, supply of house hold Defluoridation units with enhanced subsidies at 90% for SC/STs, 80% for BPL families and with 50% for others in all the affected habitations in the state are under examination.

3. In each of the villages with NSS sources intensive exploration was done and safe sources identified in the neighbourhood for utilization by the community.

The Government is committed to provide safe drinking water to all the habitations in the state by 2007 under Vision 2020. The concerted efforts of the Government listed above amply prove this commitment of Government in the direction of achieving the goal.
ఉ.11.40

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, నేనూ ఒక డాక్టర్ని. ఈ ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడిన అనేకమందిని ఈ నాడు దేశంలో చాలా మందిని చూస్తున్నాము. ముఖ్యంగా మన రాష్ట్రంలో కూడా ఈనాడు ఫ్లోరోసిస్ బారిన పడిన వారు చాలా మంది వున్నారు. నిజానికి చెప్పాలంటే మన రాష్ట్రంలోని ప్రకాశం, నల్గొండ జిల్లాలలో చాలా మంది పెద్దలు పిన్నలు ఈ వ్యాధి బారిన పడి చాలా

ఇబ్బందులు పడుతున్నారు. దానిని దృష్టిలో వుంచుకొనే ఈనాడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని మన తెలుగుదేశం ప్రభుత్వం ఒక విజన్‌తో ముందుకు పోతున్నది. ఈ ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న గ్రామాలలో safe drinking water ఇవ్వాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నది. అంత లోపల ఫ్లోరైడ్ సమస్యతో బాధ పడుతున్న గ్రామాలలోఆ సమస్యను ఎదుర్కోవడానికి deflouridation చేయడానికి గాను ఆయా గ్రామాలలోని ప్రజలకు హౌస్‌హోల్డ్ యూనిట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కాబట్టి we are seriously concern about the flourin problem అని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

(ఈ దశలో కాంగ్రెస్ సభా పక్షం సభ్యులు కొంతమంది ఫ్లోరిన్ వ్యాధి పీడితుల ఫోటోలను, ఆ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాసిన ప్లకార్డులను సభలో ప్రదర్శించారు.)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,నిన్న నేను అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇచ్చాను. దానికి సంబంధించి మంత్రి గారు ఈరోజు ఒకస్టేట్‌మెంట్ ఇచ్చారు. చాలా సంతోషం . అయితే ఈ జీ ఓ 70కి సంబంధించినంతవరకు గౌ.ముఖ్యమంత్రి గారు నా నియోజక వర్గానికి వచ్చినప్పుడు హైదరాబాదు నగరానికి క్రిష్ణా వాటర్‌ను అక్కంపల్లినుండి కాకుండాఎట్టి పరిస్థితుల్లోనూ సుంకిశాల నుండే తీసుకురావడం జరుగుతుందనే మాట చెప్పారు. మరి మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఆ మాట రాలేదు. ఇక్కడ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ వేరే అక్కడ ముఖ్యమంత్రి గారుచెప్పిన విషయం విషయం వేరే. ఏది నమ్మాలో మాకు అర్థం కావడం లేదు.

చైర్మన్: మీకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ ఇచ్చినస్టేట్‌మెంట్ మీరు చెప్పినట్లుగానే ఉండాలని లేదు కాదా! కాబట్టి ఆ స్టేట్‌మెంట్‌పై మీకేమైనా సందేహాలుంటే క్లారిఫికేషన్స్ అడగండి.

డా.ఎన్.జనార్థన్ రెడ్డి: గౌ.సభ్యులకు మనవి చేసేదేమంటే జీ ఓ 70 గురించి ఎవరూ ఆందోళన చెందనవసరం లేదు. జంటనగరాల ప్రజలకు మంచినీటిని సుంకిశాల నుండే ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగానే చేసి తీరతాము. అదేవిధంగా రెండు లక్షల 50 వేల ఎకరాలకు AMR కెనాల్ నుండిరైతాంగానికి నీరు ఇవ్వడం జరుగుతుంది. దానిలో ఎటువంటి సందేహం లేదు. సుంకిశాల నుండిజంటనగరాలకు త్రాగు నీరు ఇవ్వడానికి తగిన చర్యలు ఖచ్చితంగా తీసుకోవడంజరుగుతుంది. అదేవిధంగా నల్గొండ జిల్లా రైతాంగానికి నీరిచ్చి వారిని ఆదుకోవడం జరుగుతుంది. ఆ జిల్లా రైతులను ఆదుకోవడంలోప్రభుత్వం ఎటువంటి నిర్లక్ష్యం చేయదని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): small point of clarification sir, మంత్రి గారుఇప్పుడు హౌస్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్ ఒకసారి చూడమనండి సర్. వారు అక్కం పల్లి నుండి కాదు సుంకిశాల నుండి హైదరాబాదు జంటనగరాలకు మంచినీరు తీసుకువస్తామని చెప్పారు. కాని నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఈ క్రిష్ణా వాటర్‌ను జంటనగరాలకు తరలించడానికి సంబంధించి అక్కంపల్లి నుండి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, దానికి సంబంధించిన పనుల కోసం కొంత డబ్బు కూడా ఖర్చు చేసినట్లు మా దగ్గర సమాచారం వుంది. కాని మంత్రి గారు సుంకిశాల నుండి తీసుకువస్తామని చెబుతూ ఈ హౌస్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ విధంగా తప్పుడు సమాధానంతో సభను తప్పుదోవ పట్టించిన మంత్రి గారు అపాలజీ చెప్పాలి. వారు సరియైన సమాచారం తెలుసుకొని చెప్పమనండి.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, మంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమన్నారు. ఆ విధంగానే ఇచ్చారు. క్లారిఫికేషన్స్ కావాలంటే అడగమనండి. దానికి మంత్రి గారు సమాధానాలు ఇస్తారు. ఏదో కెమెరాల్లో పడాలని ఫోటోలు, ప్లేకార్డులు పట్టుకొచ్చి ఇక్కడ రాజకీయ లబ్ది పొందాలని చూడడం, ఆవిధంగా మాట్లాడడం సరియైన పద్ధతి కాదు. వాళ్లు అడగదలచుకున్నదేదో అడగమనండి. దానికి మంత్రి గారు తగిన సమాధానాలు చెపుతారు.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, గౌ.సభ్యులకు నేను క్లారిఫై చేస్తున్నాను. హైదరాబాదు నగరానికి సుంకిశాల నుండే నీరు తీసుకురావడం జరుగుతుంది. ముందు అక్కంపల్లి నుండి తీసుకువస్తామని చెప్పినా ఆ తరువాత ముఖ్యమంత్రి గారు నల్గొండ జిల్లాలో పర్యటించినప్పుడు ప్రకటించిన విధంగానే సుంకిశాల నుండే తీసుకురావడం జరుగుతుంది. ఆ విధంగా తీసుకువచ్చే నాటికి రెండు వర్కింగ్ సీజన్ల టైమ్ పడుతుంది.కాబట్టి ఆ రెండు వర్కింగ్ సీజన్ల టైమ్‌లో అక్కంపల్లి నుండి ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాము. ఆవిధంగా సుంకిశాల నుండే జంటనగరాలకు క్రిష్ణా వాటర్ ఇచ్చి తీరతామని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు దానికి సంబంధించిమంత్రి గారి చేత ఒక స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు నిండు సభలో చెప్పారు. My Adjournment Motion is very clear. కాని మంత్రి గారు ఇచ్చిన స్టే ట్‌మెంట్‌లో జీ ఓ 70 రద్దు చేస్తామన్న దానికి సంబంధించి ఒక్కమాట కూడా లేదు. ఆ విషయాన్ని స్టేట్‌మెంట్‌లో చెప్పడానికి ఎందుకు భయపడుతున్నారు? మీరు భయపడుతున్నారంటే తిమ్మిని బమ్మిని చేయడానికే ఆ స్టేట్‌మెంట్ ఇచ్చారని అర్థమవుతుంది.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ఈ విధంగా ప్రతి విషయాన్ని రాజకీయం చేసి రాజకీయలబ్ది పొందాలని చూడడం మంచిది కాదని నేను ప్రతిపక్షాలకు మనవి చేస్తున్నాను.

ఉ.11.50

అధ్యక్షా, ప్రతిదీ రాజకీయం చేయవద్దని గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వీళ్లేదో రాజకీయ లబ్ధి కోసం ఈ సభను ఉపయోగించుకోవడం మంచిది కాదు. సుంకిశాల పనులకు సంబంధించి టెండర్లు పిలుస్తాం, పనులు కూడా మొదలు అవుతాయి. ఇంత కంటె ఇంకేమి ఎస్యూరెన్స్ కావాలి వీళ్లకు? అనవసరంగా రాజకీయం చేయవద్దు. This floride problem is very serious issue. జీ.ఓ. నెం . 70 ను రద్దు చేయాలని అడగవలసిన అవసరం లేదు. సుంకిశాల పనులకు సంబంధించి టెండర్లు పిలుస్తాం, పనులు కూడా మొదలు అవుతాయని మరొకసారి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దానికి స్టేటుమెంటులో చెప్పిన దానికి చాలా వ్యత్యాసం కనబడుతోంది. We are all concerned about drinking water for Hyderabad. He is in no way connected with the city drinking water. ఆల్‌రెడీ వున్న గవర్నమెంటు రికార్డు ప్రకారంగా అక్కంపల్లి రిజర్వాయరు నుంచి 40 జిఎండి నీటిని హైదరాబాదు సిటీకి తీసుకరావడానికి ఆల్‌రెడీ అన్నీ ప్రిపేర్ చేసుకున్నారు, ఎమౌంటు కూడా రెడీగా పెట్టుకున్నారు. కాని ఇక్కడ రెయిజ్ చేసిన ఇష్యూ ఏమంటే నల్గొండ జిల్లా ప్రజలను పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్య . నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి సంబంధించిన ఇష్యూ గురించి చెప్పాలి. అంతే గాని హైదరాబాదు నగరానికి నీళ్లు తెచ్చే విషయాన్ని, ఫ్లోరైడ్ విషయాన్ని రెండింటినీ క్లబ్ చేయవద్దు.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, నేను క్లబ్ చేయడం లేదు. ఒక డాక్టర్‌గా నాకు ఫ్లోరైడ్ సమస్య బాగా తెలుసు . I have great concern for this. ఏవిధంగానైనా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకోవాలని ప్రయత్నం చేస్తున్నాం . నరసింహయ్యగారు అడిగిన దానికే చెప్పాను. మళ్లీ చెబుతున్నాను, సుంకిశాల నుంచి హైదరాబాదు సిటీకి నీళ్లు తెస్తాం .

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు స్టేట్ మెంటులో జీ.ఓ. నెం . 70 రద్దుకు సంబంధించి ఎటువంటి మెన్షన్ లేదు. దాని గురించి స్పష్టంగా చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః నరసింహయ్యగారూ, దయచేసి కూర్చోండి, క్లారిఫికేషన్స్ కోసం మీకు టైము ఇస్తాను అప్పుడు అడగండి.

శ్రీ నోముల నరింహయ్యః జీ.ఓ. నెం . 70ను రద్దు చేస్తామని మీ సమక్షంలోనే చెప్పారు. కాని స్టేటుమెంటులో దాని ఊసే లేదు. నేను వాయిదా తీర్మానం ఇచ్చినపుడు మీముందే చెప్పారు ఆ జీ.ఓ. రద్దుకు సంబంధించి స్టేటుమెంటు ఇస్తామన్నారు, కాని ఇవ్వలేదు. స్టేటుమెంటు ఇస్తామని చెప్పి ఎస్యూరెన్స్ ఇచ్చి కూడా ఇవ్వకపోతే ఎలా? నిన్న మీముందే చెప్పారు కదమ్మా, ఇది చాలా అన్యాయమమ్మా.

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి, క్లారిఫికేషన్స్ మీకు కూడా టైము ఇస్తాను.

(ఈ దశలో సిపిఐ-ఎం సభ్యులు వెల్‌లోకి వచ్చి జీ.ఓ. నెం . 70 రద్దుకు సంబంధించి మంత్రిగారిచే స్టేట్‌మెంటు ఇప్పించాలని గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః (వెల్‌లో వుండి) మేము వాయిదా తీర్మానం ఇచ్చినపుడు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఇస్తారో, ఇవ్వరో చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః నరసింహయ్యగారూ, వెళ్లి కూర్చోండి, మినిస్టర్‌గారు మాట్లాడతారు.

(సీపిఐ-ఎం సభ్యులు వెల్‌లోంచి వెళ్లి తమ తమ సీట్లలో కూర్చున్నారు.)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, నేను ముందు స్టేట్‌మెంటు ఇచ్చాను. తర్వాత మళ్లీ ఓరల్‌గా కూడా స్టేట్‌మెంటు ఇచ్చాను. Is oral statement not a statement? Just now, I have given an oral statement on the floor of the House. సుంకిశాల పనులకు సంబంధించి టెండర్లు పిలుస్తాం, ఆ పనుల పూర్తి కావడానికి రెండు వర్కింగ్ సీజన్లు పడుతుంది. హైదరాబాదులో వున్న పరిస్థితుల దృష్ట్యా మొదటిసారి అక్కంపల్లి నుంచి తర్వాత సుంకిశాల నుంచి వాటర్ తీసుకరావడం జరుగుతుంది. అదే విధంగా రైతుల ప్రయోజనాలను కూడా కాపాడడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః నిన్న మేము వాయిదా తీర్మానం ఇచ్చినపుడు స్టేటుమెంటు ఇస్తామన్నారా లేదా? అధ్యక్షా, మీ సమక్షంలోనే ఇస్తామని వాళ్లు ఒప్పుకున్నారు. మేము అడిగిన దానికి స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండమ్మా . నిన్న ఎందుకు స్టేట్‌మెంటు ఇస్తామన్నారు, ఈరోజు ఎందుకు ఇవ్వడం లేదు? Let the Minister make a statement on this issue.

మేడమ్ స్పీకర్ః నరసింహయ్యగారూ,దయచేసి కూర్చోండి. ముందు నేను చెప్పేది వినండి. మీరు అడగవలసిన క్లారిఫికేషన్స్ అడగండి. Minister is prepared to answer. గోవర్ధన్‌రెడ్డిగారు, బిజెపివాళ్లు మాట్లాడిన తర్వాత మీకు కూడా

క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇస్తాను. మీరు చెప్పేది మీరు చెప్పండి, వాళ్లు చెప్పేది వాళ్లు చెబుతారు. మీకెందుకు ఇంత పట్టుదల? సబ్జెక్ట్‌లోకి వెళ్లకండి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను సబ్జెక్ట్ లోకి వెళ్లడం లేదు. మేము ఇచ్చిన వాయిదాతీర్మానానికి సంబంధించి వాళ్లు ఎస్యూరెన్స్ ఇచ్చారు. మేము అడిగిన దాని మీద స్టేటుమెంటు ఇస్తారా లేదా? నోటి మాటలతో దాటేస్తే ఎలా? ఎంతమందిని దగా చేస్తారు? అధ్యక్షా,మీముందు ఒప్పుకున్నదానికి మీరే అడగాలి స్టేటుమెంటు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదో చెప్పమనండి. మమ్ములను పూర్తిగా కౌంట్‌లోకి తీసుకోకుంటే చెప్పండి, ఇక్కడి నుంచి వెళ్లిపోతాం . ఒకసారి రికార్డ్సు వెరిఫై చేయండి.

మేడమ్ స్పీకర్ః రికార్డులన్నీ చూస్తే ఇద్దరు సభ్యులున్న పార్టీ వాళ్లు ఎంత సేపు మాట్లాడారు, తొంభై మంది సభ్యులున్న వున్న పార్టీ వాళ్లు ఎంత సేపు మాట్లాడారో, ఎవరెవరికి ఎంతెంత టైము ఇచ్చానో తెలుస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఎంతమంది సభ్యులున్నారన్నది ముఖ్యం కాదు, మాది నేషనల్ పార్టీ .
మ.12.00

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి (మునుగోడు)ః ఫ్లోరిన్ ప్రాబ్లం మొత్తం ఆంధ్రప్రదేశ్ ను పెద్దయెత్తున కుదిపేస్తుంది. నల్గొండ జిల్లాలో వెయ్యి కంటె ఎక్కువ గ్రామాలలో ఈ ఫ్లోరిన్ ప్రభావం విపరీతంగా వుంది. మా నియోజక వర్గంలో, యింకా వేరే నియోజక వర్గాల్లో 14 శాతం వరకూ ఫ్లోరిన్ వుంది. ఈ విషయంలో ప్రభుత్వం క్షుణ్ణంగా, ప్లాన్ ప్రకారం చేస్తుంటే ఇంతవరకు చాలా మంది ఫ్లోరిన్ బారిన పడకుండా రక్షించబడివుండేవారు. 1979లో నెదర్లాండ్ గవర్నమెంటు వారి గ్రాంట్ సహకారంతో ఈ ఫ్లోరిన్ ఎఫెక్టెడ్ గ్రామాలు ప్రకాశం, కృష్ణా, గుంటూరు, నల్గొండ, కరీంనగర్, కర్నూలు జిల్లాల్లో స్కీమ్స్ చేపట్టబడి, కంప్లీట్ చేయడం జరిగింది. దానివల్ల 201 ఫ్లోరిడ్ హాబిటేషన్స్‌ను నల్గొండ జిల్లాలో, 14 హాబిటేషన్స్‌ను నెదర్లాండ్ గవర్నమెంటు ఎయిడెడ్ ప్రాజెక్టు క్రింద చేయడం జరిగింది. ఈ నల్గొండ జిల్లాలో వున్నటువంటి మహమ్మారి నుంచి రక్షించడానికి 1981లో నేను మంత్రిగా వున్నప్పుడు 125 కోట్ల రూపాయలతో, నెదర్లాండ్ సహకారంతో దాదాపు 250 గ్రామాలకు మంచినీరు యివ్వాలనే ఉద్దేశ్యంతో ఒక స్కీమ్‌ను తయారుచేయడం జరిగింది. అప్పుడు వెంకటరామిరెడ్డిగారు మన ముఖ్యమంత్రిగా వుండి తరువాత విజయభాస్కర రెడ్డిగారు వచ్చిన తరువాత ఆ స్కీమ్‌ను కంప్లీట్ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ఆ స్కీమును మొదలుపెట్టే సమయంలో తెలుగుదేశం అధికారంలోకి రావడం, 7 సంవత్సరముల నుంచి కూడా దానిని గురించి ఆలోచించకపోవడం, తరువాత మళ్లీ 1989లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఈ స్కీము 125 కోట్లతో అయిపోయేదానికి 250 కోట్ల రూపాయలు అయింది. తరువాత ఆ స్కీము అంతా తయారుచేసి నెదర్లాండ్ గవర్నమెంటు సహకారంతో దానిని తీసుకోవడం జరిగింది కాని మరలా ఈ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ చేసే దశలో మళ్లా తెలుగుదేశం రావడం, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని నెదర్లాండు గవర్నమెంటువారు విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. తరువాత శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ నుంచి తీసుకుంటామని చెప్పి డి.డి.ఆర్.సిలో 2 సంవత్సరముల క్రితం మేము ఖచ్చితంగా తీవ్రమైన డిస్కషన్ చేసి వెంటనే ఈ నల్గొండ జిల్లాలో వున్నటువంటి మహమ్మారి నుండి ప్రజలను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీమును వెంటనే మొదలుపెట్టాలని ఒక నిర్ణయం తీసుకోవడం, తరువాత ప్రభుత్వం దానిని చాలా డిలే చేసుకుంటూ వచ్చి, ఇప్పుడు ఆఖరికి ఫస్ట్ ఫేజ్ క్రింద కొన్ని గ్రామాలను టేకప్ చేయాలని కూడా ప్రభుత్వం సంకల్పించింది. కాని నేను చెప్పేదేమిటంటే ప్రతిసారి ప్రభుత్వం మేము టేకప్ చేస్తాం, వెంటనే ఈ పని కంప్లీట్ చేయిస్తాం, ప్రజలను ఈ మహమ్మారి నుంచి రక్షించగలుగుతామని పొలిటికల్ స్టేట్‌మెంట్‌లు యివ్వడం తప్ప దానివలన ఏ విధమైన ఉపయోగం వుండడం లేదు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ ద్వారా నిర్మించాలని చెప్పి అఖిలపక్షంలో ఒక నిర్ణయం తీసుకున్నాము. ఎందుకంటే ముఖ్యంగా సాగునీరే కాకుండా త్రాగునీరు కూడా 365 రోజులు ప్రజలకు దొరకడానికి అవకాశం

వుంటుందనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టి కొనసాగిస్తున్నారు కాని 20 సంవత్సరములయినా ఒక్క ఎకరానికి కూడా త్రాగునీరు లేదు. ఒక్క గ్రామానికి కూడా మంచినీళ్ల సప్లయ్ జరగలేదు. కాబట్టి నేను చెప్పేది ఒక్కటే అధ్యక్షా, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ సమస్య పరిష్కరించాలని అనుకుంటున్నదా? లేకుంటే ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఎన్నికల ముందు ఈ స్కీమును తీసుకొని, ఎన్నికలు అయిపోయిన తరువాత ఈ స్కీముకు మళ్లా తిలోదకాలు యివ్వాలని అనుకుంటుందా. ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా టైమ్ బౌండ్ ప్రోగ్రాం మీద దీనిని యిచ్చినారా, దీని ప్రకారం ఖచ్చితంగా వారు దానిపైన నిలబడతారా అన్న విషయం ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పాలి. అదే కాకుండా అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి నల్గొండ జిల్లాకు సాగునీటకి, త్రాగునీటికి నీరు తీసుకోవాలనే ఉద్దేశ్యం ఏదైతే వుందో దాని ప్రకారంగా టాంక్స్ నింపుకొని ఎండాకాలంలో ఆ ట్యాంకుల నుండి నీళ్లు తీసుకొని సప్లయ్ చేయాలని కూడా ఒక ఉద్దేశ్యం వుంది. కాని ప్రభుత్వం జీవో నెంబరు 70ని ఇష్యూ చేసింది. దానివలన హైదరాబాద్‌కి కూడా అక్కంపల్లి నుంచే నీళ్లు తీసుకుపోవాలి. దానివల్ల నాగార్జునసాగర్‌లో 5,10,11 నీళ్లే వుండవు. ఈ ప్రభుత్వం నీళ్లన్నీ కూడా పవర్ ప్రొడక్షన్ చేసి ఈ రోజు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి కూడా నీళ్లు పంప్‌చేసి నల్గొండలో వున్నటువంటి ఈ రిజర్వాయర్‌లో నీళ్లు నింపాలని అనుకుంటే ఇప్పుడు ఆ పంపులు ఏవీ పనిచేసే పరిస్థితిలో లేవు. ఎందుకంటే నీళ్లు లేవు అక్కడ. ఈ రోజు ప్రభుత్వం నల్గొండ జిల్లాకు మంచినీళ్లు లేకుండా డెప్రైవ్ చేసింది. కాబట్టి మేము ఏమి చెబుతున్నామంటే ఈ 70 జీవోను రద్దు చేయకుండా నల్గొండకు వచ్చే ప్రాజెక్టు ద్వారానే హైదరాబాద్ సిటీ కలిపినట్లయితే ఇప్పుడు మెదక్‌లో సింగూరు ప్రాజెక్టు కట్టాము. 3 టి.యమ్.సిల నీళ్లు హైదరాబాద్ పట్టణానికి తీసుకుపోతున్నాము. ఏదైతే డిప్రైవ్ అయిందో, నిజాంసాగర్ ప్రాజెక్టు వాళ్లకు లక్ష ఎకరాలకిస్తామన్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 50 వేల ఎకరాలు మెదక్‌లో యిస్తామన్నారు. కాబట్టి ఈ రోజు సింగూరు ప్రాజెక్టు వల్ల యిరిగేషన్ ఏ విధంగా డిప్రైవ్ అయిందో అదే విధంగా అక్కంపల్లి నుంచి అల్టిమేట్‌గా అగ్రికల్చర్ కూడా డిప్రైవ్ అవుతుంది. హైదరాబాద్ పట్టణానికి నీరు తీసుకుపోతే అగ్రికల్చర్ వున్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలి. ప్రజలు ఇది గ్రహించారు. కాబట్టి అక్కంపల్లి నుంచి నీరు హైదరాబాద్‌కు తీసుకోవడానికి లేదని ప్రజలు చెబుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి వెంటనే అక్కంపల్లి ఫస్ట్ ఫేజ్‌లో మేము తీసుకుపోతాము, తరువాత మేము చేస్తామంటే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ఏ విధంగా అయిందో, మెదక్‌లో వున్న ఈ ప్రాజెక్టు గతి ఏమైందో అదే గతి ఈ నల్గొండ ప్రాజెక్టుకు అవుతుందనే విషయం మీద ప్రజలకు తీవ్రమైనటువంటి అనుమానాలు వున్నాయి. అందుకోసమే యం .యల్.ఏ.,గారు 6 రోజుల నుంచి హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. వెంకట రెడ్డిగారు చేసిన హంగర్ స్ట్రైక్‌ను ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని న్యాయంగా జీవో నెం .70ని రద్దు చేసుకోవాలి. తరువాత నల్గొండ పట్టణానికి హడ్కో నుంచి స్పెషల్ పైప్ లైన్ శాంక్షన్ యివ్వండి. దురదృష్టవశాత్తు ఈ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ నీళ్లు వస్తాయి, రిజర్వాయర్ నింపుతాము అని, తరువాత దానిలో నుండి నీళ్లు తీసుకుందామని 2 సంవత్సరముల నుంచి నల్గొండ పట్టణానికి నీరు రాకుండా ఈ ప్రభుత్వం డిప్రైవ్ చేసింది. దానివల్ల నల్గొండకు 10 రోజులకొకమారు నీళ్లు వస్తున్నాయి. మనం నెత్తిమీద రిజర్వాయర్ పెట్టుకొని, నీళ్లు రావడానికి అవకాశం వుందనే విషయాన్ని కూడా ప్రభుత్వం ఏ మాత్రం గ్రహించకుండా, మంచినీళ్లతో ఆ సెకండ్ పైప్ లైన్ వేయకుండా కావాలని చెప్పి ఈ ప్రభుత్వం నల్గొండకు మంచినీరు రాకుండా చేస్తుంది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మేమడుగుతున్నాము. 70 జీవో రద్దు చేసి, నల్గొండ జిల్లాకు సాగునీరు, త్రాగునీరు యివ్వడానికి అవకాశం వుండాలి. సుంకిశాల నుంచి మాత్రమే లిఫ్ట్ పెట్టి హైదరాబాద్‌కు నీరు తీసుకురావాలని చెప్పి కోరుతున్నాము.. హైదరాబాదుకు మేము కూడా నీళ్లు వద్దనడం లేదు. నీళ్లు రావాలి. నాగార్జునసాగర్ నుంచి, సింగూరు నుంచి హైదరాబాదుకు నీళ్లు పంప్ చేసి అగ్రికల్చర్‌కు, మెదక్ జిల్లాకు, నిజామాబాద్ జిల్లాకు యివ్వాలనిచెప్పి మేము కోరుతున్నాము. వెంకట రెడ్డిగారి ఆరోగ్యం క్షీణిస్తుంది, కాబట్టి ప్రభుత్వం వెంటనే జీవో నెం .70ని విత్‌డ్రా చేసుకొని, సెకండ్ లైన్ ఇమ్మీడియట్‌గా మొదలుపెట్టి, ఏదైతే హడ్కో శాంక్షన్ చేసిందో, ఆ విధంగా నల్గొండ పట్టణానికి నీళ్లు యిచ్చి, ప్రభుత్వం వెంటనే స్పందించి, మంత్రిగారు అక్కడికి వెళ్లి వెంకట రెడ్డిగారికి నచ్చచెప్పి వారిచేత హంగర్ స్ట్రైక్‌ను విత్‌డ్రా చేయించాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. కాబట్టి అధ్యక్షా, ఈ తీవ్రమైనటువంటి ఫ్లోరిన్ బారినుంచి నల్గొండ ప్రజలను రక్షించవలసిన అవసరం ఎంతైనా వుంది కాబట్టి రేపు 2004, ఆగష్టు వరకు ఈ ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫేజ్‌లను కూడా పూర్తిచేసి నల్గొండ ప్రజలను ఫ్లోరిన్ మహమ్మారి నుంచి రక్షించాలని కోరుతున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం

వెంటనే స్పందించాలని, 70 జీవోను రద్దు చేసుకోవాలని, అక్కంపల్లి నుంచి నల్గొండ జిల్లాకు అగ్రికల్చర్ మరియు త్రాగునీటికి నీళ్లు యివ్వడానికి పూర్తిగా దానివల్లనే చేయాలని చెప్పి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను . జైహింద్.
మ. 12.10

డా. ఎం .ఎస్. పార్థసారథి(కదిరి): అధ్యక్షా, ఈ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు మనం ఎక్కువ సర్వీసులు చేయవలసిన అవసరం వుంది. దురదృష్టం ఏమిటంటే ఈ స్టేట్మెంట్లో కనీసం అనంతపురం జిల్లా యొక్క ప్రస్తావన రాలేదని నేను బాధ పడుతున్నాను. ఎందుకంటే రాష్ట్రంలో 810 హేమ్లెట్స్ దాదాపు highest habitation problem వున్న ఫ్లోరైడ్ ఏరియా ఏదంటే అది అనంతపురం. కాంగ్రెసు వాళ్లు ఈరోజు అమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు కాని, దీని విషయంలో 1978లో కదిరి మున్సిపాలిటీకి మొట్టమొదట డీఫ్లోరైడేషన్ ప్లాంట్స్ ఇచ్చారు. అవి ఇస్తే, కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే పనిచేసిన తరువాత రెండు లక్షల రూపాయలు రిపేర్ చేస్తే ఆ ప్లాంట్కి సరిపోతుందని చెప్పారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కూడా మెంటనెన్స్ మున్సిపాలిటీదే కదా. మున్సిపాలిటీ రెండు లక్షల రూపాయలు ఇచ్చి రిపేర్ చేయలేదు కాని ఆ ప్లాంట్ నీటిలో కలపడానికి ఆలం యొక్క కొనుగోలికి సంవత్సరానికి ఆరు లక్షల నుంచి ఇరవై లక్షల దాకా డ్రా చేస్తున్నారు. ప్లాంట్ ఇవ్వడమే కాకుండా అవి మెంటనెన్స్ స్థానిక సంస్థలకు ఇచ్చినటువంటి కారణంగా స్థానిక సంస్థలలో వున్నటువంటి అవినీతి, నిర్లక్ష్యం ద్వారా ఫైనల్గా అఫెక్ట్ అవుతుంది మన ప్రజానీకం. ఈ ప్రజానీకం బారిన ఇది పడకుండా వుండాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇది తప్పనిసరిగా చేస్తే తప్ప ఈ ప్రాబ్లం సాల్వ్ కాదు. అనంతపురం జిల్లాకు శ్రీ సత్య సాయి సంస్థ వారు ఫ్లోరైడ్ రహిత నీళ్లను ఇవ్వడం జరిగింది. కదిరి మున్సిపాలిటీకి నీళ్లు ఇ స్తూ, 65 లక్షలు బకాయి పెట్టారు. ప్రజల దగ్గరైతే కలెక్ట్ చేశారు కాని ఒక పైసా కూడా శ్రీ సాయి సేవా సంస్థ వారికి ఇవ్వలేని కారణంగా రెండు సంవత్సరాల నుండి వారు ఒక్క నీటి చుక్కను కూడా ఇవ్వడానికి ముందుకు రాలేదు. ఈ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలలో ప్రభుత్వం నేరుగా ఇంటర్వీన్ అయి ఆ ఫండ్ కలెక్ట్ చేస్తుందా, ఏ విధంగా చేస్తుంది, చేయకపోతే ఇది కేవలం స్థానిక సంస్థల మీదే వదిలేస్తే వంద కోట్ల రూపాయల స్కీం వస్తుంది కాని ప్రయోజనం మాత్రం శూన్యంగా వుండిపోతుంది. స్థానిక సంస్థలను మాత్రమే నమ్ముకుంటే ఫైనల్గా ప్రజలు వాటి బారిన పడేఅవకాశం వుంటుంది. ముఖ్యంగా యునిసెఫ్ ద్వారా కదిరి ప్రాంతంలో మైత్రి ఆర్గనైజేషన్ ద్వారా సబ్సిడీల మీద మొత్తం డీఫ్లోరైడేషన్ ప్లాంట్ ప్రతి ఇంటికి ఇచ్చే పద్ధతి వుంది. ఈరోజు ప్రభుత్వం 90% సబ్సిడితో అవి ఇస్తున్నామని చెబుతున్నారు. ఎందుకంటే ఈ ప్రాజెక్టులు అమలు కావడానికి కనీసం మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుంది. అంతవరకు ఆ ప్రాబ్లం క్లియర్ కావడానికి వెంటనే దీని మీద ఒక యుద్ధ ప్రాతిపదికన వీలైనంత ఎక్కువ కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రతి గ్రామంలో కోరిన ప్రతి ఒక్క వ్యక్తికి ఆ డీఫ్లోరిడేషన్ ప్లాంట్ దీనికి మాక్సిమమ్ వెయ్యి రూపాయలు అవుతుంది. యునిసెఫ్ కూడా దీనికి చక్కటి సహాయసహకారాలు అందిస్తుంది. దానిని ఒక ప్రాజెక్టు క్రింద టేక్ అప్ చేస్తే అప్పుడు ఫలితం బాగుంటుంది. అంతే కాకుండా దానిని మోనిటర్ చేయడానికి దానికంటే ఆ యొక్క ప్లాంట్కి వేసినటువంటి మెడిసిన్ మూడు నెలల తరువాత పవర్ పోయి పనిచేయడం లేదు.కేవలం ప్లాంట్ ఇవ్వడమే కాకుండా ఆ ప్లాంట్ కు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి అది క్లీనింగ్ చేయకపోతే విషంగామారే ప్రమాదం వుంది. కాబట్టి దానికి కూడా ఒక సెపరేట్ మెకానిజమ్ ఏమైనా తయారుచేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి డీఫ్లోరిడేషన్ ప్లాంట్స్ ను శుద్ధి చేయడం ద్వారా పేద ప్రజానీకానికి, మధ్యతరగతి ప్రజానీకానికి ఈ ఫ్లోరైడ్ రక్షిత మంచినీరు అందించినప్పుడు మాత్రమే ఈ ప్రాజెక్టు సఫలం అవుతుంది. అనంతపురం జిల్లాలో దాదాపు 60 కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు పూర్తి అవుతున్నాయి. చిత్రావతి ప్లాంట్స్ యొక్క రిజర్వాయర్ పూర్తి కాకాపోతే డబ్బు కడుతున్నా కూడా పవర్ లేని కారణంగా నీళ్లు అఫెక్ట్ అవుతున్నాయి. ఈ నీటి ప్రాజెక్టులు ఎక్కడైతే వున్నాయో, వాటికి స్పెషల్ స్కీమ్స్ క్రింద ఖచ్చితంగా మొత్తం ఇరవై నాలుగు రూపాయలు ఆ పవర్ను ఇస్తే తప్ప మున్సిపాలిటీ గ్రామాలకు నీళ్లు రావు. అనంతపురం జిల్లా ప్రస్తుత రక్షిత మంచినీరు కూడా విద్యుత్ లేని కారణంగా ఇబ్బంది వస్తుంది కాబట్టి ఆ ప్రాజెక్టులన్నింటికి కూడా ఎలక్ట్రిసిటీ లైన్స్ సెపరేట్గా వేయాలని కోరుతున్నాను. కాబట్టి దీనికి అందరూ చిత్తశుద్ధితో పని చేయాలి. అందరూ ప్రచారం చేస్తే తప్ప ఇది ముందుకు సాగదని చెప్పి విజ్ఞప్తి చెస్తున్నాను. ఇరవై నాలుగు సంవత్సరాలుగా వాళ్లు పార్టీ మా కదిరి ప్రాంతంలో వుంది ఈ రోజు

కూడా  మేము డీసెంట్ మోషన్స్ ఇచ్చిన తరువాత రెండు లక్షల రూపాయలు రిపేర్ కి వాళ్లు పెట్టారు.  ఈ స్కీం గవర్నమెంటు ఇచ్చింది.  దీంట్లో నేను ఖచ్చితంగా చెబుతున్నాను.  అక్కడ వున్నటువంటి  స్థానికంగా మున్సిపాలిటీలు 28 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తుంది. కనీసం లక్షా యాభై వేల రూపాయలు ప్లాంట్‌కి రిపేర్ చేయకుండా  దాదాపు ముప్పై, నలభై లక్షల రూపాయలు ఆలం పేరుతో అవినీతి చేస్తున్నారు. నేను పార్టీని విమర్శించడానికి అనడం లేదు. మనం స్కీమ్స్ ఇక్కడ సాధించుకోవడం  కాకుండా గ్రౌండ్ లెవల్ లో కూడా ఖచ్చితంగా వాటిని క్లారిఫై చేయాలి దీని శ్రద్ధ చూపించినప్పుడే  మంచినీరు వస్తుంది.  కాని రాజకీయని మాత్రమే  ఈ ప్రాజెక్టుల పరిమితమై వున్నాయి.  చిత్తశుద్ధితో ఈ విషయంలో ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు సర్వీస్  చేయవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు ఒకసారి  వార్తలలో చూస్తే 15 సంవత్సరాల బాలుడికి  ఫ్లోరైడ్ కారణంగా వ్యాధులు వచ్చాయి. 28 సంవత్సరాల వయసు గలవారికి  కూడా వ్యాధులు వచ్చాయి. 28 సంవత్సరాల క్రింద తెలుగుదేశం, బి.జేపి కాని వున్నాయా?  ఆ రోజు ఎవరూ చేయకుండా ఈ రోజు నిరాహారదీక్ష పేరుతో ఫోటోలు తీసుకుంటున్నారంటే  ఒకసారి ఆ ఫోటోలు చూస్తే  15 సంవత్సరాల క్రిందట ఇరవై సంవత్సరాల క్రిందట ఫ్లోరైడ్ ఎఫెక్ట్ అయిన వారే తప్ప వేరే వారు కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా, ఈ స్టేట్‌మెంట్‌కి సంబంధించి నల్గొండ జిల్లా మొత్తం  ముప్పై సంవత్సరాలకే ముసలివారు అవుతున్నారు.  5 సంవత్సరాలకే అన్ని అవయవాలు వంకం పోయి హీనంగా కనిపిస్తున్నారు.  వారు వికలాంగులుగా అవుతున్న వియంలో  adjournment motion  ఇచ్చిన తరువాత  ఆ కాంగ్రెస్ పార్టీ వైపు నుండి కాని, మా వైపు నుండి కాని స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు.  మంచిది. పెద్దలు మాటలు చెప్పిన తరువాత  సభలో ఒప్పుకుంటారేమో అనుకున్నాను.  తీరా అడిగింది ఏమిటంటే  జి.వో 70కి సంబంధించి  ఎందుకు రద్దు చేయలేదు.  ముఖ్యమంత్రి గారు ఒక మాట అంటే అది  ఆదేశం అవుతుందని నాకు తెలిసిన విషయం .  As a advocate  I can  know it.  అక్కడ  నుంచి వచ్చిన ఆదేశాలు  ఇక్కడికి వచ్చేవరకు రెండవ రకంగా మాట్లాడారు.  నేను అనేది ఏమిటంటే ఈ నోట్  ప్రచారానికి సంబంధించి మీరు ఇంగ్లీషులో ఇస్తారా. ఫ్లోరైడ్స్‌తో బాధ పడుతున్నవారెవరు మన వాళ్లండీ, బ్యాంకు వాళ్లు కాదు.  మీరు తెలుగులో నోట్ ఇవ్వలేనటువంటి దయనీయ స్థితిలో వున్నారు. మీరు అనేక విషయాలు చెప్పారు  ఈ నోట్‌లో.  నోట్ ప్రకారంగా  నేను అడిగినప్పుడు మంత్రి గారు  అటు ఇటు దొర్లకుండా   స్పెసిఫిక్‌గా  మీ సమాధానం రావలసిన  అవసరం వుంది. ఎందుకుంటే నల్గొండ  జిల్లాకు సంబంధించనటువంటి ప్రపంచంలోనే హైయెస్ట్  ఫ్లోరిన్ కాంటెంట్స్  వున్నాయని కోర్టు డైరెక్షన్స్  ఇచ్చింది  వాళ్లు విషపు నీళ్లు త్రాగుతున్నారు.  మీ పరిపాలనను ఏ రకంగా  శంకించాలో  ఆలోచించాల్సి న అవసరం వుంది. అయితే దాని తరువాత  ఫిల్టర్‌లు వేసాము.  పదకొండు వేల ఫిల్టర్లు ఇచ్చారు ఎందుకంటే పేపర్లలో ప్రచారం  చేసుకోవడం తప్ప ఏమీలేదు. అంతకు ముందు నెదర్‌లాండ్స్ స్కీమ్ వుంది.
మ. 12.20

అది వారం రోజులు పని చేస్తే, తరువాత పనికి రాకుండా పోయేది. ఒక మిషనరీ  స్కూల్ వారు మూడున్నర అంగుళాల పైప్ తెచ్చారు. సంవత్సరంన్నర క్రితం వేసింది మొత్తం పోయింది. వెంట్రుకవాసి చోటు లేకుండా అంతా ఫ్లోరిన్ ఉంది. జి.వో. 70ను రద్దు చెయ్యండి.  హైదరాబాదుకు నీరు తెస్తామంటున్నారు. దానికి మేము వ్యతిరేకం కాదు. కానీ అక్కంపల్లి రిజర్వాయరుకు సంబంధించి కాదన్నాము. అందరికీ తెలుసు. విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా కొండాపురం వద్ద హైదరాబాదుకు నీరు తేవడానికి ఫౌండేషన్ వేస్తామని అంటే అక్కంపల్లిని అక్కడే వదేస్తే, సభ మీద ఏమేం పడ్డాయో ఒక సారి గుర్తు చేసుకోండి. ఆ తరువాత రామారావు గారు ప్రజలకు అంతో ఇంతో చెయ్యాలని అనుకుని, ప్రజల మీద ప్రేమ ఉంది  కనుక అక్కంపల్లిని పూర్తి చేశారు. ఇప్పుడున్న పెద్దలయితే ప్రపంచ బ్యాంకు వ్యక్తులు కనుక అక్కంపల్లిలో కూడా వేలు పెట్టరు.

(అధికార పక్ష సభ్యుల నుండి అభ్యంతరాలు)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, వారేం మాట్లాడుతున్నారు? రాఘవ రెడ్డిగారిని అడగమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అయ్యా, ఎందుకు తొందరపడుతున్నారు? మీరు దాని వారసులం అని చెప్పుకోడానికి ఉంది. తొందరెందుకు పడుతున్నారు? ఒక విషయం అర్థం చేసుకోండి. 1981 నుంచీ నేను నల్గొండ జిల్లాలో అడ్వకేటుని. 15 సంవత్సరాల నుంచీ ప్రజా జీవితంలో ఉన్నాను. నాకు చెప్పక్కర లేదు. నాకు తెలుసు. మీకెంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తూనే ఉంది. " హనుమంతు, హనుమంతు అంటే నా పేరు నీకెలా తెలుసంటే, నీ చేష్టలను చూసి చెబుతున్నాను" అని చెప్పినట్లుగా ఉంది. మిమ్మల్ని తప్పు పట్టడం లేదు. ఏ ఒక్కరో చేశారని అనడం లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, ఎస్.ఎల్.బి.సి కానీ అక్కంపల్లి రిజర్వాయరు కానీ చేసింది మేము. ఆయన 20 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్నారు. ఎం.పి.పిగా ఉన్నారు. పార్టీలో ఉన్నారు. రాఘవ రెడ్డిగారు సభ్యులుగా ఉన్నారు. వారు ఫ్లోరైడ్ గురించి ఎన్నో సార్లు ఇక్కడ పోరాటం చేస్తే, ఎస్.ఎల్.బి.సి ని కంటెమ్‌ప్లేట్ చేసి, ఇరిగేషన్ మరియు 250 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు మంచినీరు ఇవ్వడానికి రు. 450 కోట్లతో పూర్తి చేశాము. ఫ్లోరైడ్ గ్రామాలలో నివారణకు కార్యక్రమాలు చేపట్టి, మొదలు పెడితే , నిరాహార దీక్షలు, ఆహార దీక్షలు అంటూ కార్యక్రమాలు చేస్తుంటే, అన్నీ తెలిసిన పెద్ద మనిషి, ఆ విధంగా మాట్లాడడం సమంజసం కాదు.

( ఇంటరప్షన్స్)

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి: రు. 200 కోట్లతో నెదర్‌ల్యాండ్ స్కీము తెచ్చాము. అదేమయింది? ఎందుకు దానిని ఇంప్లిమెంట్ చెయ్యలేదు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, రాఘవ రెడ్డిగారు అడిగారు కనుక ....

శ్రీ నోముల నర్సింహయ్య: ఎవరినీ తప్పు పట్టాలని నా ఉద్దేశం కాదు. ....

(ఇంటరప్షన్స్)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: రాఘవ రెడ్డిగారు అడిగారు కనుక ఆ కార్యక్రమం ప్రభుత్వం చేసింది. గోవర్ధన రెడ్డిగారికి కానీ కాంగ్రెస్ వారికి కానీ ఒక్క మాట కూడా మాట్లాడడానికి వీలు లేదు. వారి వల్లనే ఆ జిల్లాకు ఆ గతి పట్టింది.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: నా పేరు చెప్పారు. నేను చెప్పాలి.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

నేను మంచి నీటికి మంత్రిగా ఉండగా రు. 165 కోట్లు నెదర్‌ల్యాండ్ సహాయంతో 250 గ్రామాలకు నీరు ఇవ్వడానికి స్కీమ్ పెట్టాము. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని పక్కకు పెట్టారు. తిరిగి మేము వచ్చిన తరువాత 1989 నుంచీ 1994 మధ్యన రు. 250 కోట్లతో 300 గ్రామాలకు నీరు ఇవ్వాలని స్కీము తయారు చేశాము. నెదర్‌ల్యాండ్ వారు ఆమోదం తెలిపారు. ఈ ప్రభుత్వం రాగానే దానిని అమలు చెయ్యకుండా పెట్టింది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ప్రశాంతంగా ఆలోచిస్తే బాగుంటుంది. మాటల వరుసలో ఫ్లోరైడ్ సమస్య కొట్టుకుపోరాదు. ఈ సమస్యను ఏ రకంగా పరిష్కారం చేస్తారనేది దాటవేసే వైఖరి సరైనది కాదు అనేదే నా ప్రయత్నం కానీ ఎవరినీ నిందించే అవసరం లేదు. ఇక్కడ ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం 11 వేలకు పైగా ఫిల్టర్స్ ఇచ్చామన్నారు. ఒకసారి మంత్రిగారు వస్తే, ఫిల్టర్ ఇచ్చిన గ్రామాలకు తీసుకుపోతాను. 10 శాతమయినా పని చేస్తుంటే, వారేం చెబితే అది చేస్తాను.

శ్రీ కె. విద్యాధర రావు: అధ్యక్షా, ....

శ్రీ నోముల నర్సింహయ్య: విద్యాధర రావు గారూ ఆవేశపడకండి, మీ ఆరోగ్యం కాపాడుకోవాలి. మీ ఆరోగ్యం మాకు అవసరం. ప్రత్యేకంగా నేను చెప్పేది, కొండాపురం వద్ద వేసినప్పుడు, తుమ్మల నాగేశ్వర రావుగారికి కూడా తెలుసు – ఆ రోజున గల అక్కంపల్లి రిజర్వాయరు కెపాసిటీ సగానికి రెడ్యూస్ చేశారు. హైదరాబాదుకు నీరు తీసుకురావాలని అనుకున్నప్పుడు రెట్టింపు ఉంది. సుంకిశాల నుంచి నీరు తేవాలని అనుకున్న తరువాత నల్గొండ జిల్లాలో ఆందోళన మొదలయిన తరువాత సగం కెపాసిటీతో ఏర్పాటు చేశారు. ఇది వాస్తవం. దయచేసి విషయాలు వక్రీకరించకండి. మొదట హైదరాబాదు నీటి కోసం, నల్గొండ కోసం ఉద్దేశించిందే. కాదనను. దాని పరిమాణంలో తక్కువ చేసిన తరువాత హైదరాబాదుకు సుంకిశాల నుంచి తీసుకువస్తే, 365 రోజులు డెడ్ స్టోరేజ్ నుంచి ఈ రోజుకి కూడా తీసుకోవచ్చు. మా అక్కంపల్లి రిజర్వాయరు ఎండిపోయింది. ఈ సంవత్సరం చుక్క నీరు లేదు. ఇటువంటి పరిస్థితులలో హైదరాబాదు నీరు కావాలంటే సుంకిశాల ఒకటే మార్గం. ఆ విషయమే చెప్పాము. హైదరాబాదుకు ఎండమావులు చూపకుండా, ఎండమావులలోనీరు తాపకుండా, సుంకిశాల నుంచి డెడ్ లెవెల్ స్టోరేజి వాటర్ కూడా తెచ్చే వీలుంది అన్నాము.

(ఇంటరప్షన్స్)

దాని కోసం జి.వొ 70ని రద్దు చెయ్యాలని అడిగాము. దాని మీద అనధికార తీర్మానం ఇచ్చాము. మంత్రిగారు అంటున్నారు తాత్కాలికంగా అక్కంపల్లి నుంచి తెస్తాము, శాశ్వతంగా సుంకిశాల నుంచి తెస్తామంటున్నారు. పాలకుల దుర్నీతి ఏ రకంగా ఉందో? ఒకసారి తాత్కాలికంగా, మరొకసారి శాశ్వతంగానట.

డా. ఎన్. జనార్దన రెడ్డి: నోముల నర్సింహయ్య గారు ఎందుకు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు? సుంకిశాల నుంచి తేవడానికి రెండు వర్కింగ్ సీజన్స్ అవసరం. అంత వరకూ అక్కంపల్లి నుంచి వాడతాం. టైం పడుతుంది. జంతర్ మంతర్‌గా కమ్యూనిస్ట్‌వారు తీసుకురాగలరా? ఎందుకు మాట్లాడతారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్య: నేను అన్నది మంత్రిగారు చెప్పింది ఒకటే. వారన్నదే నేనన్నాను. అర్థం చేసుకోవడం లేదు. సుంకిశాల అంటున్నారు. నిజమే. రెండు సీజన్స్‌కు అంటున్నారు. దానికి కూడా సిస్టం అవసరం లేదా? రెండు సీజన్స్ కోసమయినా ఇంద్రజాల మహేంద్రజాలంతో నీరు తీసుకురాలేరు కదా? జంతర్‌మంతర్ చేసేది వారా, మేమా? 365 రోజులలో పూర్తి చెయ్యడానికి టర్న్‌కీ బేసిస్‌లో అవుతుందని అంటున్నారు. దానికెందుకు ప్రయత్నం చెయ్యరు? హైదరాబాదు మీద ప్రేమ ఉంటే, హైదరాబాదులో ఉండాలనుకుంటే ఆ రకంగా ఎందుకు చెయ్యరు?

(ఇంటరప్షన్స్)

మాకు ఫ్లోరైడ్ సమస్య ఉంది. దయచేసి ఈ స్టేట్మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం చెప్పిన దానిలో వాస్తవాలు లేవు. నల్గొండ ప్రజాప్రతినిధులకు సంబంధించి ఉంది. అనేక రకాలుగా వక్రీకరించి చెబుతున్నారు. మునిసిపల్ ఛైర్మన్, నల్గొండ, ఎం.ఎల్.ఎ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారేమో అది స్టంట్ అంటున్నారు. ఎందుకు చేస్తున్నారనేది ప్రశ్న కాదు. మాజీ ఎం.ఎల్.ఎ నంద్యాల నరసింహారెడ్డిగారు హైకోర్టుకు పోయినప్పుడు ఎగ్జిక్యూట్ చెయ్యాలని, డైరెక్షన్ ఇస్తే, చేశారా?వర్క్ ఎగ్జిక్యూట్ చెయ్యలేదు. వాటర్ సప్లయ్‌కి సంబంధించి, ఏ ఆఫీసుకయినా వెళ్లి అడుగుదాము. భూమి ఎక్వైర్ చేశారా? టెండర్స్ కాల్‌ఫర్ చేశాము, ఎవరూ రాలేదన్నారు. టెండర్స్ కాల్‌ఫర్ చేసినా రాలేదంటే ఎంత హాస్యాస్పదం? దాటవేసే వైఖరి బాగాలేదు. ఇప్పుడు వారంటున్నారు. మా కంటే చేసిన వారు ఎవరూ లేరు, మేమే చేశాము అంటున్నారు. 2004 వరకూ 105 గ్రామాలకు రు. 472 కోట్లతో పూర్తి చేస్తారట. ఇంకా కొన్ని 152 గ్రామాలకు 2003 తరువాత కొన్ని కోట్లు పెట్టి చేస్తారట. 2004 తరువాత ఏముంటుంది? ఆపద మొక్కులు మొక్కుతున్నారు. దాని కోసం ఈ ప్రయత్నం చేస్తున్నారు. మాటలకు, చేతలకు వెయ్యి పాళ్లు తేడా ఉంది. నల్గొండకు డబ్బు మంజూరయితే రెండవ పైప్ లైన్ వెయ్యలేదు. వర్క్ ఎగ్జిక్యూట్ కాలేదు. దానికి చెప్పమంటే చెప్పలేదు. జి.వొ 70 రద్దు చేస్తారా, లేదా చెప్పండి.

మ.12.30

మీరు చక్కగా సుంకిశాల నుంచి చక్కగా తీసుకుపోతారా, లేదా అంటే దానికి ఏమీ చెప్పకుండా మళ్లీ మమ్మలను మీరు మేమంతా తప్పు చేసిన వారం అంటే మీరు ఒక్కర్ పరిశుద్ధులా? చెప్పండి. మీరు పరిశుద్ధులు ఎట్లా అవుతారు? పరిశుద్ధాత్మలు ఎట్లా అవుతారు? మీరు చెప్పిన పరిస్థితిలో మేము ఒక్కటే అడుగుతున్నాము. కొంతమంది నల్గొండ శాసన సభ్యులను అధికార పార్టీ వారిని లేపి మీరేదైనా చేసి కౌంటర్ చేయాలనే ఆలోచనతో డిఫెన్స్‌లో పడిపోయారు. మీకు ఇకనైనా ఆలోచన ఉంటే మేము కోరేది ఒక్కటే – మీరు హైదరాబాదుకు నీళ్ల సుంకిశాల నుంచి డైరెక్టుగా పని మొదలు పెట్టండి. పైపులతో సహా అక్కంపల్లి వచ్చినట్లు పత్రికలలో చూశాము. నాగం జనార్ధరెడ్డి గారు ఇప్పుడు జంతర్–మంతర్ అంటున్నారు. వార్త పేపర్లో స్టేట్‌మెంట్ వచ్చింది. ఈ వార్త పేపర్లో వచ్చిన దానిని ఏమంటారు? మంతర్–జంతర్ అంటారా? ఏమంటారు, నాకు తెలియక అడుగుతాను. మనం కలసి తిరగవలసిందే. గంజి పోస్తుంటే తండోపతండాలుగా వస్తున్నారు. నన్ను చూసి మంత్రి గారు నవ్వితే ఎట్లా? ఈ రోజుకు కూడా మమ్మలను కుంటి, గుడ్డి వారుగా చేసే కార్యక్రమంలో ఉంటారా? దయచేసి మీ మాటలకు, చేతలకు పొంతన లేకుండా ఉంది. ఇప్పటికైనా జిఒ 70 ని స్పెసిఫిక్‌గా రద్దు చేస్తాము అని చెప్పండి. మోటార్ల లైఫ్‌కి సంబంధించి ఏదైతే ఉన్నదో పెద్దలు మంత్రులు చాలా మంది ఉన్నారు. వారికి తెలుసు. మోటారు లైఫ్ 12 సంవత్సరాలు మాత్రమే. ఇంత పొడుగు చేసిన మేము ఏమీ చేయలేదు అంటున్నారు. కనీసం సొరంగం మొదలు పెట్టాలి కదా? రు.15 వేల కోట్ల నుంచి రు.57 వేల కోట్ల అప్పుకు వచ్చాము. అన్నీ చేశాము అంటే వద్దు అనడం లేదు. 12 సంవత్సరాల లైఫ్ ఉన్న మోటార్లతో అక్కంపల్లి నింపి నల్గొండకు నీళ్లు ఇచ్చారు. మీరు సొరంగం ఇంతవరకు మొదలు పెట్టకుండా తాత్కాలికంగా అక్కంపల్లి, శాశ్వతంగా సుంకిశాల అంటే ఎలా? కూట్లో రాయి తీయలేనాయన ఏట్లో రాయి తీస్తానన్నాడట. తీస్తాము అంటే నేను నమ్మనా? మీరు చేసిన అప్పులు ప్రజలందరినీ మోసగిస్తున్నారు. మోయలేని పరిస్థితి ఉంది. ఈ ఇబ్బందిని గమనించండి. ఇప్పటికైనా నిండు సభలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోండి. జీఓ 70 మీద స్టేట్‌మెంట్ ఇస్తాము అన్నారు. స్టేట్‌మెంట్ ఇవ్వండి. కమిట్ అవుతాము అన్నారు. కమిట్ అయిన దానికి ఇష్టం లేకుండా ఊసర వెళ్లి కన్నా రంగులు మారిస్తే ఎట్లా? నిన్న స్టేట్‌మెంట్ ఇస్తాము అన్నారు. ఇప్పటికీ జీఓ 70 మీద స్టేట్‌మెంట్ రాలేని పరిస్థితి. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్, రామకృష్ణుడు గారు ఉన్నారు. అడగండి. స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని వారే అన్నారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటి? లేదా, స్టేట్‌మెంట్ ఇవ్వము అని చెప్పండి. ఎంతసేపూ మసి పూసి మారేడు కాయ అమ్మినట్లు ఉంది. మీకంటే మేము ఎక్కువ చేశాము. మాకే అర్హత ఉంది మీకు అర్హత లేదు అంటే ఎలా? నేను ఇంతకు ముందే చెప్పాను. రు.15 వేల కోట్ల నుంచి రు.57 వేల కోట్లకుం అప్పు అయింది. ఒక్కటే కాలువ తవ్వారు. వారు ఎన్ని తప్పులు చేసినా నాగార్జున సాగర్, శ్రీశైలం చేశారు, నీవు అటువంటి ప్రాజెక్టులు తేలేదు అంటే, విరుచుకు మీద పడడం

ఎందుకు? జిఒ 70 రద్దు చేస్తారా, లేదా? ముఖ్యమంత్రి గారు రద్దు చేస్తాము అని నల్గొండ జిల్లాలో ప్రకటించారు. అది అమలు చేస్తారా, లేదా? సుంకిశాల నుంచి వాటర్ తీసుకు పోవడానకి వాటర్ వర్క్స్ పైప్స్ వచ్చాయి. వర్క్ స్టార్ట్ అయింది. దానిని ఆపుతారా, లేదా? కొండాపూర్ దగ్గర జరిగిన ప్రారంభోత్సవం నాడు ఉన్న నీళ్ల డిజైన్ అక్కంపల్లికి చేసిన డిజైన్ మారిపోయింది. అది నల్గొండ జిల్లాకు మాత్రమే చేసింది కాబట్టి నల్గొండ జిల్లాను ఎడారిగా మార్చడానికో, ఇబ్బంది పెట్టడానికో ఏదో పేరుకు మాత్రం హైదరాబాదుకు నీళ్లు ఇస్తామని చెప్పడం కోసమో నీళ్లు ఇస్తున్నారు. కాని వాస్తవ పరిస్థితులు చెప్పండి. మసిపూసి మారేడు కాయ లాగ చేయవద్దు. చిన్న పిల్లలు ముసలి వారుగా అయిపోతున్నారు. అక్కడి పరిస్థితి రోజూ తేజ టి. వి లో చూపిస్తున్నారు. మా మంత్రి గారు అవి చూడకుండా వేరే కామెంట్స్ చూస్తారేమో. ఒకసారి తేజ టి. వి చూడండి. కాళ్లు, చేతులు వంగిపోయిన వారిని అందరినీ చూపిస్తున్నారు. చూసి ఈ తప్పుడు స్టేట్మెంట్ విషయంలో ఒక ఆలోచనకు రావాలి. జీ.ఓ 70 ని రద్దు చేయాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:– టి. వి లలో కాదు. నేను డాక్టర్ని. ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదివినప్పుడు 1965 నుంచి 70 వరకు నల్గొండ జిల్లాలో ఎన్నో కేసులు చూశాను. మేము అక్కడ విలేజెస్లో పర్సనల్గా చూడడం జరిగింది. టి. వి లలో కాదు. టి. వి లలో చూడడం వారికి అలవాటు. మేము గ్రామాలకు వెళ్లి ఆనాడూ చూశాము. ఈనాడు కూడా బయలుదేరి వెళ్లి చూస్తాము. వారి కష్టం తీరుస్తాము

(అంతరాయం)

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, ఈ రోజు సభలో ఫ్లోరిన్ పీడిత ప్రజల కోసం చర్చ జరుగుతున్నది. వాస్తవంగా రాష్ట్రంలో దాదాపు ఎక్కువ మంది ప్రజలు ఫ్లోరసిస్ వ్యాధితో ఇబ్బందులు పడుతున్నారు. అందులో ప్రధానంగా నల్గొండ జిల్లా ప్రజలు ఈరోజే కాదు గత 50 సంవత్సరాలుగా విషపు నీరు తాగి ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. దానికి రాష్ట్రంలో ఎక్కడా కూడా ఏ ప్రభుత్వం కూడా 50 సంవత్సరాలలో తీసుకోని నిర్ణయం ఈ రోజు తెలుగు దేశం ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఈ రోజే కాదు. ఎన్. టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్ఎల్బిసి కి శంకుస్థాపన చేశారు. ఆరోజు 2.72 లక్షల ఐకరాలకు సాగునీరు,నల్గొండ జిల్లాలో 212 గ్రామాలకు ఫ్లోరిన్ పీడిత ప్రజలను రక్షించడానికి మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఆరోజు అక్కంపల్లి వల్ల నల్గొండకు సాగు నీరు, హైదరాబాదుకు తాగు నీరు ఇవ్వాలని శంకుస్థాపన చేశారు. ఈ రోజు నర్సింహయ్య గారు, గోవర్థన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. ఆరోజు రామారావు గారు శంకుస్థాపన చేసినప్పుడు రాఘవ రెడ్డి గారు పక్కనే ఉన్నారు. ఆ రోజు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. ఈ రోజు వారు మట్లాడుతున్నారు. నాగేందర్ గారిని అడుగుతున్నాను. హైదరాబాదు పట్టణంలో ఈ రోజు నీటి ఎద్దడి ఉన్న మాట వాస్తవం కాదా? హైదరాబాదులో ఉన్న నీటి సమస్య వల్ల ప్రజలు ఎక్కడకు వలస వెళ్లాలో తెలియని పరిస్థితి ఉంది. నల్గొండ జిల్లాలో1985 లో తాగునీరు అందించాలని ఫ్లోరిన్ పీడిత ప్రజలను రక్షించాలనే ఉద్దశ్యంతో 212 గ్రామాలకు మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఆనాటి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేస్తే ఈ నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దానిని రు.164 కోట్లతో నల్గొండ, దేవరకొండ, మునుగోడు, భువనగిరి, రామన్నపేట, మిర్యాలగూడ, నకిరెకల్ 7 నియోజక వర్గాలకు సంబంధించి 722 గ్రామాలకు మంచినీళ్లు అందించాలనే ఉద్దేశ్యంతో, నల్గొండ జిల్లా ప్రజలను విషపు నీటి నుంచి కాపాడాలని ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. ఫస్ట్ ఫేజ్లో 7 వేల హేబిటేషన్స్కు రు.34 కోట్లతో టెండర్స్ పిలవడం జరిగింది. అదే విధంగా సెకండ్ ఫేజ్లో 120 హేబిటేషన్స్కు రు.19 కోట్లతో టెండర్స్ పిలవడం జరిగింది. 3, 4, 5 ఫేజులకు కలిపి రు.164 కోట్లతో 722 గ్రామాలకు ఖర్చు పెట్టి వచ్చే 12 మసాలలో నీరు అందించాలని ప్రభుత్వం, మంత్రి గారు నిర్ణయం తీసుకుని ఆ రకంగా అయినా ఈ రోజు నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్ పీడిత ప్రజలకు నీళ్లు అందించాలని అనుకుంటే రాజకీయంగా కమ్యూనిస్టు పార్టీ వారు, కాంగ్రెస్ పార్టీ వారు చేస్తున్నారు. ఈ రోజు వెంకట రెడ్డి గారు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు.

పంచాయతీ రాజ్ శాఖా మంత్రి గారు నల్గొండ జిల్లా నుంచి రెండవ ఫేజ్‌లో పనులు జరగడానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో వెంకటరెడ్డి గారు కూడా రావడం జరిగింది.

మ.12.40

ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్, ఫోర్త్ ఫేజ్‌లో కలిపి నల్గొండ జిల్లాలోని 722 గ్రామాలకు మంచినీరు యివ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత 55 సంవత్సరాలుగా ఫ్లోరిన్ పీడిత గ్రామాల ప్రజలు త్రాగునీటికి యిబ్బందిపడడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వాలు. కానీ వారు ఈనాడు మాట్లాడుతూ ఫ్లోరిన్ కంటెంట్ వున్న నీరు త్రాగిన ఆ గ్రామాల వారు కాళ్లు వంకర పోయి, ఎముకలు వంగిపోయి పనులు చేయలేని పరిస్థితిలో బాధపడుతున్నట్లుగా చెబుతున్నారు. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వాలా, తెలుగుదేశం ప్రభుత్వమా అనేది ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని 40 సంవత్సరాల పాటు పరిపాలించిన ఈ కాంగ్రెస్ నాయకులు , ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో కరువు వచ్చినా, తుఫాను వచ్చినా, మంచినీరు లేకపోయినా సంతోషిస్తున్నారు అధ్యక్షా. ఎందుకంటే ప్రజలు యిబ్బందులు పడితే, తెలుగుదేశం పార్టీకి నెగెటివ్‌గా ఓట్లు పడితే లబ్దిపొందాలనేది వారి ఆలోచన. ఆవిధంగా కాకుండా వారు అధికారంలో వున్నప్పుడు ఏమి చేశారనేది ఒక్కసారి గమనించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, గోవర్ధనరెడ్డిగారు మాట్లాడారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఉమా వెంకట్రామరెడ్డిగారు వున్నప్పుడు ఇదే శాసనసభలో చర్చ జరిగింది. ఆనాడు స్వర్గీయ రఘుమారెడ్డి, స్వర్గీయ మాధవరెడ్డి సభ్యులు. నల్గొండ జిల్లాలోని ఫ్లోరిన్ పీడిత ప్రజల కోసం శాసనసభలో చర్చ పెడితే , వచ్చే మూడు సంవత్సరాల్లో ఫ్లోరిన్ పీడిత గ్రామాల ప్రజలను తాము కాపాడతామని ఉవరూ వెంకట్రామరెడ్డి చెప్పారు. 1994 వరకు వారే అధికారంలో వున్నారు కదా. ఉమా వెంకట్రామరెడ్డిగారి హామీ ఏమయింది? ఆ విషయాలు పత్రికల్లో కూడా వచ్చాయి. రఘుమారెడ్డి, మాధవరెడ్డి ఈనాడు మనమధ్య లేరు. కానీ వారు నల్గొండ జిల్లాలోని ఫ్లోరిన్ పీడిత ప్రజలను గురించి మాట్లాడినప్పుడు ఉమా వెంకట్రామరెడ్డిగారు మూడు సంవత్సరాల్లో నల్గొండ జిల్లాలోని ఫ్లోరిన్ పీడిత ప్రజలను కాపాడతామని స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. ఆనాడు ఫ్లోరిన్ పీడిత ప్రజల విషయంలో సానుభూతి లేని ఈ కాంగ్రెస్ వారు, రాజకీయ లబ్ది కోసం ఈరోజు ఈరకంగా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారైన నాగం జనార్దనరెడ్డిగారు నల్గొండ జిల్లాలోని 722 గ్రామాల ప్రజలకు మంచినీరు అందించే విషయంలో పూర్తి ప్రయత్నం చేస్తున్నారు. నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల్లో ఎక్కువగా ఫ్లోరిన్ కంటెంట్ వున్న గ్రామాలు వుండగా మిగతా 5 నియోజకవర్గాల్లో 10, 15, 20 గ్రామాలు ఆ రకంగా వున్నాయి. ఈనాడు రు. 164 కోట్లతో, ఫ్లోరిన్ పీడిత ప్రాంత ప్రజలను రక్షించడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆలోచన చేయడం జరిగింది. దీన్ని కూడా రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం? ఈనాడు రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరిగినా, కాంగ్రెస్ పార్టీవారు ఉద్యమాలు చేస్తేనో, రక్త తర్పణాలు చేస్తేనో, చెట్లు నాటితేనో వచ్చింది కాదు. ఇది ఎలా వుందంటే '' రోమ్ నగరం తగలబడుతూ వుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా'' కాంగ్రెస్ వారి పరిస్థితి వుంది. ఈరోజు శుంకిశాలకు సంబంధించిన జీవో నంబర్ 70 రద్దు చేయాలని అంటున్నారు. నల్గొండ జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంలో క్లియర్‌గా పత్రికా ప్రకటన చేశారు. తాత్కాలికంగా మాత్రమే అక్కంపల్లి నుండి మంచినీరు తీసుకుపోతామని, శాశ్వతంగా శుంకిశాల నుండి తీసుకుపోతామని క్లియర్‌గా చెప్పారు. నాగేందర్ గారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లో హైదరాబాదుకు త్రాగునీరు యిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా చెబుతున్నారు.

(ఇంటరప్షన్స్)

నేను నాగేందర్ గారిని తప్పుపట్టడం లేదు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులకు కమిట్‌మెంట్ లేదు. నాగేందర్ గారు మాట్లాడుతూ''హైదరాబాదు పట్టణానికి అక్కంపల్లి నుండి రెండు సంవత్సరాల్లో నీరు యిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంకా రాలేదు'' అని మాట్లాడారు. గోవర్దన్‌రెడ్డిగారు, సిపిఐ(యం)గారు మరొక విధంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వానిది

ద్వంద్వ వైఖరి అని అంటున్నారు. ప్రభుత్వానిది ద్వంద్వ వైఖరి కాదు. నర్సింహయ్యగారు ద్వంద్వ వైఖరితో, రెండు నాల్కల ధోరణిలో మాట్లాడుతున్నారు. యన్.టి రామారావు గారు శంకుస్థాపన చేసినప్పుడు యిదే హౌస్‌లో రాఘవరెడ్డిగారు వున్నారా, లేదా? ఆరోజు సభలో వారెందుకు మాట్లాడలేదు? అక్కంపల్లి కాదు, శుంకేశుల అని ఎందుకు చెప్పలేదు? ఈనాడు రెండు నాల్కల ధోరణితో కమ్యూనిస్ట్ పార్టీవారు, కాంగ్రెస్ పార్టీ వారు వున్నారు. ఈ ప్రభుత్వం చేసేదే చెప్పే ప్రభుత్వం . మా ముఖ్యమంత్రి సాధ్యమయ్యేదే చెబుతారు. అసాధ్యాలను సాధ్యమంటూ రాజకీయ లబ్దికోసం మాట్లాడే ప్రభుత్వం మాది కాదు. మా ముఖ్యమంత్రి మాటల ముఖ్యమంత్రి కాదు. 70 జీవో రద్దు గురించి వారంతా మాట్లాడుతున్నారు. ఈ జీవోను రద్దు చేయవలసిన అవసరం లేదు. నల్గొండ జిల్లా రైతాంగాన్ని కాపాడడానికి , వారికి సాగునీరు, ఫ్లోరిన్ పీడిత ప్రజానీకానికి త్రాగునీరు యిచ్చి కాపాడడానికి, –తాత్కాలికంగా అక్కంపల్లి నుండి హైదరాబాదుకు త్రాగు నీరు తీసుకుపోయి నా – శుంకేశుల నుండి శాశ్వతంగా పైప్‌లైన్ వేయడం జరుగుతుంది. ఇప్పటినుండే అక్కంపల్లి, శుంకేశుల పనులు చేపట్టాలని తమ ద్వారా కోరుతున్నాను. నాబార్డ్ నిధుల ద్వారా ఈ పనులు చేయవలసిందిగా కోరుతున్నాను. తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రజలు కూడా ఫ్లోరిన్ పీడితులే. వీరి కొరకు కూడా నాబార్డ్ నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే పాలేరుకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయడం జరిగింది. అది ప్రభుత్వానికి వచ్చింది. దాన్ని పరిశీలించి త్వరలో మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్ నాయకులు భిన్నాభిప్రాయాలు కలిగి వున్నారు. వారు తెలుగుదేశం పార్టీని విమర్శించడం ఎంతవరకు సమంజసం? అంతే కాకుండా హైదరాబాదుకు కృష్ణా జలాలు తీసుకువచ్చే సందర్భంలో , ఆ పైప్ లైన్ ఎంత దూరం వరకు వుందో, అంతవరకు నల్గొండ జిల్లాలోని అన్ని గ్రామాలకు మంచినీటిని అందించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

శ్రీ డి. నాగేందర్: వారు నా పేరు ఎన్నిసార్లు తీసుకుంటారు? క్లారిఫికేషన్ కొరకు అనుమతించండి.

ఛైర్మన్: చెప్పిందే చెబుతారా మీరు? వారేం తప్పుగా మాట్లాడలేదు. మీరు కూర్చోండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఇంతకుముందు మాట్లాడిన తెలుగుదేశం శాసనసభ్యులు మాలో భిన్నాభిప్రాయాలు వున్నాయని ఒక ఎలిగేషన్ చేశారు. వారు నాగేందర్ గారి పేరు స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు. క్లారిఫికేషన్ కొరకు అవకాశం యివ్వాలి కదా. వారు చెప్పింది రికార్డు లోకి పోయింది. Is it not necessary for the records to be straightened? ఇది సీరియస్ ఎలిగేషన్. నాగేందర్ గారికి లేని అభిప్రాయం వారికి వుందని ఆపాదించే ప్రయత్నం ఆయన చేశారు.
మ.12.50

అది నాగేందర్ wants to give clarification. Why do not you allow him ?

ఛైర్మన్:– నేను ఆల్‌రెడీ క్లారిఫై చేశాను. ఓన్లీ టూ మినిట్స్. ఎవరూ పేర్లు చెప్పకుండా చెప్పమని చెబితే వినరు. ప్రతి వారు పేర్లు చెబితే ఇలాగే ఉంటుంది.

శ్రీ డి. నాగేందర్:– మా వద్దకు వచ్చేసరికి రెండు నిముషాలు అంటారు. వారికి గంటల తరబడి ఇస్తారు.

శ్రీ కాగిత వెంకట్రావ్:– అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ వెంకటేశ్వర రావు గారు నాగేందర్ గారి పేరు తెచ్చారని అన్నారు. పేరు చెప్పి అభియోగాలు చేస్తే దానికి కౌంటర్ చేయడానికి అవకాశం ఉంటుంది. కానీ

పేరు చెబితేనే తప్పు పట్టే విధానం అయితే ఎట్లా అధ్యక్షా? మంచి డిస్కషన్ జరుగుతోంది. ఫ్లోరైడ్ గురించిన సమస్య నల్గొండ జిల్లాలోను, రాష్ట్రంలోను ఉన్న సమస్య. దాని పైన మాట్లాడడానికి సభ్యులకు అవకాశం ఉంటుంది.

ఛైర్మన్:- వెంకట్రావు గారు మీరు కూర్చోండి. పేరు చెప్పకుండా మీరు ఎవరూ మాట్లాడలేరా? పేరు చెప్పకుండా చెప్పడం కొంచెం అలవాటు చేసుకోండి. Why did you bring names? నాగేందర్ గారు క్లారిఫికేషన్ అడగండి. సబ్జెక్టులోకి పోకండి. You said he has made an allegation. You counter it.

శ్రీ డి. నాగేందర్:- మంత్రి గారు మాట్లాడినప్పుడు నేను చెప్పాను. హైదరాబాదు సిటీ వాటర్‌కు సంబంధించి కృష్ణా వాటర్‌కు క్లబ్ చేయవద్దని చెప్పాను. అన్‌ఫార్చ్యునేట్లీ, ఫార్చ్యునేట్లీ క్లబ్ చేశారు. నేను ఒక చిన్న సూచన చేశాను. ఇందాక వారు విని ఉండకపోవచ్చు. కృష్ణా వాటర్ గురించి ఇక్కడ ఇవ్వడం జరిగింది. వెంకటేశ్వర రావు గారు మరీ మరీ చెప్పారు. The flow diagram for stage-I. హైదరాబాదుకు సంబంధించి సుమారు 8, 9 మంది మంత్రులతో ఈ కార్యక్రమాలు మొదలు పెట్టారు. ఎక్కడ మొదలు పెట్టారో డయాగ్రమ్ ఇచ్చారు సర్ చూడండి. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి అని చెప్పి చాలా క్లియర్‌కట్‌గా ఉంది. మీరు సభను తప్పుదోవ పట్టిస్తున్నారా, లేదా అని అడుగుతున్నాను. We are very much concerned about Hyderabad City water. హైదరాబాదు సిటీలో ఉన్న డ్రింకింగ్ వాటర్ స్కేర్‌సిటీని దృష్టిలో ఉంచుకుని అక్కంపల్లి నుంచి తీసుకున్న వాటర్ వల్ల 45 ఎమ్‌జిడి వాటర్ హైదరాబాదుకు వస్తుంది.

(అంతరాయం)

నేను సబ్జెక్టులోకి వెళ్లడం లేదు. కృష్ణా వాటర్‌కు సంబంధించి రేపో, మాపో డిస్కషన్ వస్తుంది. అప్పుడు డిస్కస్ చేసుకోవచ్చు. మేము చెప్పేది సుంకిశాల నుంచి హైదరాబాదు సిటీకి డ్రింకింగ్ వాటర్ తీసుకు వస్తే 45 ఎమ్‌జిడి కి బదులు 90 ఎమ్‌జిడి వచ్చే అవకాశం ఉంది. రు.600, 800 కోట్లో అని చెప్పడం జరిగింది. మాకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయని వారు చెబుతున్నారు. మాకు భిన్నాభిప్రాయాలు లేవు. కాంగ్రెస్ పార్టీలో డెమక్రసీ ఉంది. కాబట్టి స్వేచ్ఛగా మాట్లాడుకుంటాము. మీరు ముసుగులో మాట్లాడుకుంటారు.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:- చర్చ వేరే వైపు వెళుతున్నది. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ వాటర్‌కు సంబంధించి మనం చర్చ చేయాలి. చర్చ హైజాక్ చేయబడుతోంది. అసలు ఇస్యూ పక్క దారికి పోతున్నది. ఇక్కడ రెండు స్కీమ్స్ ఉన్నాయి. 1. ఇరిగేషన్ ప్రాజెక్టు. 2. డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు. ఇరిగేషన్ ప్రాజెక్టు ఎస్.ఎల్.బి.సి ని ఇప్పుడు ఏ.ఎమ్.ఆర్ ప్రాజెక్టుగా పిలుస్తున్నాము. ఎస్.ఎల్.బి. సి కి సంబంధించి మొత్తం చరిత్ర నల్గొండ ఎమ్ఎల్ఏలకు, మిగతా వారికి చాలా మందికి తెలుసు. ఎందుకు ఒరిజినల్ స్కీమ్ మాడిఫై చేసి లిఫ్ట్ ద్వారా వాటర్ నాగార్జున సాగర్ ఫోర్‌షోర్ నుంచి తీసుకోవాలని ఆనాటి ముఖ్యమంత్రి గారు అందరి ఎమ్ఎల్ఏల సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- వుయ్ హావ్ నాట్ అగ్రీడ్. The Congress Party has not agreed.

శ్రీ కడియం శ్రీహరి:- గోవర్ధన్ రెడ్డి గారు తొందర పడకండి. ఆనాడు నల్గొండ జిల్లాకు సంబంధించి ఏకాభిప్రాయంతో నాగార్జున సాగర్ ఫోర్‌షోర్ తో లిఫ్ట్ చేసి ఎస్ఎల్‌బిసి వరకు వర్క్‌టేకప్ చేయాలని నిర్ణయించారు. ఆ తరువాత మాధవ రెడ్డి గారు, రాఘవ రెడ్డి గారు నంద్యాల నర్సింహా రెడ్డి గారు వారందరి ఏకాభిప్రాయం మేరకు ప్రభుత్వం పనులు చేట్టడానికి నిర్ణయం

జరిగింది. ఆ కమిటీ రిపోర్టు నా దగ్గర ఉంది. ఏదైతే ఐడెంటిఫై చేశారో ఆ రికమెండేషన్స్ సభ ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అయితే మేము హైదరాబాదుకు సంబంధించినంత వరకు రాష్ట్ర ప్రభుత్వం సుంకిశాల నుంచి నేరుగా వాటర్ తీసుకు రావాలని కోదండాపూర్ నుంచి డ్రా చేయాలని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాన్ట్ చేయాలని ఒరిజినల్ ప్లాంట్ కాంటెంప్లేట్ చేశారు. హైదరాబాదు పట్టణంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ఒక సంవత్సరం ఆలస్యం అయినా పరిస్థితులు భిన్నంగా ఉంటాయని ఆలోచించి ఆల్‌రెడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ అయి ఉంది కాబట్టి టెంపరరీగా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కోదండాపూర్ నుంచి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు వాటర్ డ్రా చేసి అది కూడా స్టేజ్‌-1లో 45 ఎమ్‌జిడి లు. టోటల్‌గా హైదరాబాదుకు 16.5 టిఎమ్‌సిల వాటర్ కావాలి. స్టేజ్-1 లో 5.5 టిఎమ్‌సిలు. జస్ట్ డ్రాయింగ్ 2.7 టిఎమ్‌సిలు మాత్రమే డ్రా చేసే విధంగా అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి కోదండాపూర్‌కు డ్రా చేసుకుని అక్కడ నుంచి హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారు. It is only a transition phase. సుంకిశాల నుంచి తీసుకురావాలంటే టైమ్ ఎక్కువ అయితే రెండు వర్కింగ్ సీజన్స్‌లో చేయవలసి ఉంటుంది. హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ వస్తుంది అని ఆలోచించి మాత్రమే అక్కంపల్లిని తాత్కాలికంగా ఉపయోగించుకోవాలనుకున్నాము. దీనిలో రాజకీయాలు లేవు. ఇరిగేషన్ ప్రాజెక్టు ఎస్ఎల్‌బిసి ఏఎమ్ఆర్ ప్రాజెక్టు as it is గా ఇరిగేషన్ నీడ్స్ ఆఫ్ నల్గొండను కాపాడడానికి టేకప్ చేస్తాము. ప్రభుత్వం నల్గొండ ప్రజలను మోసం చేయడం లేదు. చిత్తశుద్ధితో ఏఎమ్ఆర్ ప్రాజెక్టును టేకప్ చేసి పూర్తి చేయడం కూడా జరుగుతుంది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలను దృ ష్టిలో ఉంచుకుని సంవత్సరం లోపల డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌ను కంప్లీట్ చేయాలని ఆలోచన చేస్తున్నాము. ఈ రెండూ ఎంటైర్లీ టూ డిఫరెంట్ స్కీమ్స్. దీనిని కాంట్రవర్సీ చేయవలసిన అవసరం లేదు. క్లారిటీ కొరకు చెప్పాను. నల్గొండ ప్రజలను ఫ్లోరిసిస్ నుంచి కాపాడుతాము. ఆ రకమైన చర్య తీసుకుని ముందుకు పోతామని అని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- చిన్న క్లారిఫికేషన్. ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

శ్రీ డి. నాగేందర్:- పాయింటాఫ్ ఆర్డర్ సర్.

(అంతరాయం)

చైర్మన్: మీరు ఎవరి క్లారిటీ కోసం అడుగుతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య:- మంత్రి గారు ఒక మాట చెప్పారు. అది వాస్తవం కాదు. అందుకని ఒక నిమిషం అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ కాగిత వెంకట్రావ్:- నర్సింహయ్య గారు ఆ రోజున లేకపోవచ్చు. రాఘవరెడ్డి గారు ఉన్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఎన్. టి. రామారావు గారు శంకుస్థాపన కార్యక్రమం చేశారు. రాఘవరెడ్డి గారితో సహా నిలుచుని శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం చేశారు అన్నారు. ఆ రోజున అక్కంపల్లి రిజర్వాయర్ కెపాసిటీ ఎంత? ఈ రోజు ఉన్న కెపాసిటీ ఎంత? తేల్చి చెప్పమని కోరుతున్నాను. హైదరాబాదుకు సంబంధించి ఉంది. దాని కెపాసిటీ ఎంత ఉంది? ఈ రోజు ఎంత కెపాసిటీతో దానిని నిర్మాణం చేశారో చెప్పమంటే దానిని పక్కన పెట్టి రాఘవరెడ్డి గారు ఎన్.టి. రామారావు గారితో ఉన్న చనువుతోనే మాట్లాడి ఆ రోజు చేయించగలిగారు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– పాయింటాఫ్ ఆర్డర్ సర్.

(అంతరాయం)

మంత్రి గారి స్టేట్‌మెంట్ తరువాత మాట్లాడడానికి ఎంతమందికి అవకాశం ఇస్తారు?

చైర్మన్:– నాగేందర్ గారు దయచేసి కూర్చోండి. దీనిలో ఏమి పాయింటాఫ్ ఆర్డర్ ఉంది? Donot waste time. రూల్ చెప్పండి.

(అంతరాయం)

మ. 1.00

శ్రీ డి. నాగేందర్ :– అధ్యక్షా, మంత్రి గారు స్టేట్‌మెంటిచ్చాక మనకొక ప్రొసీజరుంది. మినిస్టరు గారి స్టేట్‌మెంటిచ్చాక డిస్కషనుకి అనుమతించకూడదు. ఏ రూలు కింద ఎలవ్ చేశారు? ఒకటో రెండో క్లారిఫికేషన్సు అంటే ఇవ్వవచ్చు గానీ, అందరినీ ఎలవ్ చేస్తున్నారు. ఫ్లోరిన్ మీద కూడా ఎలవ్ చేయండి.

శ్రీ ఎం. నరసింహులు(ఆలేర్) :– అధ్యక్షా, నల్గొండ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యుడిగా నాకు కూడా మాట్లాడే హక్కు ఉంది. ఏది ఏమైనా మా నల్గొండ జిల్లా ప్రజానీకానికి వాస్తవంగా ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో ఈనాడు రూ.147 కోట్లతో 604 హేబిటేషన్సుకు మంచినీళ్లు ఇవ్వడానికి గాను నిర్ణయం తీసుకున్నారు. వందల సంవత్సరాలుగా ఫ్లోరైడ్ వాటర్‌తో ప్రజలు ఎంతో బాధ పడుతున్నారు. ఒక ముఖ్యమైన విషయం అధ్యక్షా. కరువు వల్ల నీళ్లు లేవు. వర్షాలు లేవు. దీని వల్ల ఫ్లోరైడ్ అధికం అవుతోంది. నల్గొండ జిల్లాకు శాశ్వతంగా నీళ్లు నాగార్జునసాగర్ ఎఎంఆర్ ప్రాజెక్టు ద్వారా ప్రత్యేకం గా కృష్ణా జలాలను తెచ్చి ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి నల్గొండ జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మాటలు కాదు చేతలు కావాలి. మాట్లాడే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. నేను నల్గొండ జిల్లా శాసనసభ్యుడిగా 1989లో ఇండిపెండెంటుగా ఉన్నాను. ఆనాడు ఎస్ఎల్‌బిసి కి కనక అప్పటి కాంగ్రెసు గవర్నమెంటు ఉన్న 5 సంవత్సరాలలో డబ్బు కేటాయించి ముందుకు తేగలిగివుంటే, ఆ ప్రాజెక్టు వచ్చి ప్రజలకు మేలు కలిగి ఉండేది. ఒక్క పైసా ఎస్ఎల్‌బిసి మీద ఖర్చు చేయకపోవడం వల్ల దానికి పదేళ్లు పట్టింది. ఈనాడైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పాలి తప్ప, రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. నల్గొండ జిల్లాకు అన్యాయం చెస్తే పరిస్థితిలో ఎవరూ మాట్లాడకూడదు. ఒక మాట చెప్పాలంటే, ఉమా వెంకటరామరెడ్డి గారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. 1989లో గవర్నమెంటు వచ్చింది. 3 సంవత్సరాల కాలంలో ఒక స్టేట్‌మెంటిచ్చారు. ఏమయ్యింది? 2 సంవత్సరాల కాలంలో ముఖ్యంగా 10–20 ప్లాంట్సు పెడితే అవి తుప్పుపట్టిపోయాయి. చిత్తశుద్ధి ఉండాలి. చిత్తశుద్ధి లేని పరిస్థితుల వల్ల న్యాయం జరగదు.

ఒక్క విషయం గమనించాలి. ఏది ఏమైనా ప్రాజెక్టు టేకప్ చేసి, కృష్ణా జలాలను నల్గొండ జిల్లా ప్రజానీకానికిస్తే 7 నియోజకవర్గాలలో మంచి నీరు వస్తుంది. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, తెలుగుదేశం ఎమ్మెల్యేలు, కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు అందరికీ నీళ్లు ఇచ్చే కార్యక్రమం ముఖ్యమంత్రి గారు చేపట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేయాలి. జిల్లాలో అందరికీ సాగు నీరు, తాగునీరు కూడా ఇస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఈ జిల్లాను చంద్రబాబునాయుడు గారే ఆదుకున్నారు. రూ.500

కోట్లు ఇచ్చిన ఘనత వారికి దక్కింది. గతంలో ఒక్క నయా పైసా కూడా ఇవ్వకుండా ఉన్నవారికి ఈనాడు మాట్లాడే నైతిక హక్కు ఎట్లా ఉంటుంది?

ఒక్క విషయం మనవి చేస్తున్నాను అధ్యక్షా. నల్గొండ జిల్లాలో మొదటి పంపు, రెండవ పంపు మొదలయ్యాయి. ఈ రెండు పంపులూ మొదలై నీళ్లు వస్తే అందరూ పోయి చూశాం. నల్గొండ జిల్లా ప్రజలు నేడు పండగ చేసుకుంటున్నారు. ఇటువంటి మంచి కార్యక్రమంలో వెంకటరెడ్డి గారు కూడా హాజరైనారు. రెండు నెలల క్రితం పంచాయతీరాజ్ మంత్రి గారు అక్కడకు వస్తే, వెంకటరెడ్డి గారు కూడా వచ్చి, హాజరై సంతోషం వ్యక్తం చేశారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయని రాజకీయాలు చేస్తూ, నిరాహారదీక్ష చేస్తే మంచిది కాదు. రూ.600 కోట్లు వెచ్చించి నీరిచ్చినందుకు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 12 సీట్లనూ నిలబెట్టుకుంటుంది. రాజకీయాలు మాట్లాడితే చెప్పాల్సి వస్తుంది. నల్గొండ జిల్లా ప్రజలకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి గారి నుంచి నిధులు తీసుకురావలసిన బాధ్యత అందరు ఎమ్మెల్యేల మీద ఉంది. ఈనాడు ప్రత్యేకంగా 3వ ఫేజ్ కింద ఆలేరు నియోజకవర్గం భువనగిరి వరకూ నీళ్లు వస్తున్నాయి. అందుకు ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. ఆ కార్యక్రమం టేకప్ చేశారు. ఆలేరును కూడా దీనిలో కలపాలని మనవి చేస్తున్నాను. ఆలేరు ప్రజల కూడ ఫ్లోరిన్ బాధతో ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ఈ విషయం అంగీకరించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. చిరకాలంగా భువనగిరి, ఆలేరు కవల పిల్లలుగా ఉన్నాయి. నా నియోజకవర్గం ఆలేరులో కూడా ఫ్లోరిన్ మూలంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారికి మేలు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఒక విషయం. సభ ద్వారా వెంకటరెడ్డి గారికి మనవి చేస్తున్నాను, మీరు ఆందోళన చేస్తున్నారంటే నవ్వుకున్నాము. ముందు మీ నియోజకవర్గానికి నీళ్లు వస్తున్నాయి. మాకు రావడానికి చాలా టైము పడుతుంది. వెంకటరెడ్డి గారు నిరాహార దీక్ష చేయడాన్ని ఎవరూ అంగీకరించరు. దాని వల్ల రాజకీయ ప్రయోజనం ఉండదు. రాజకీయ లబ్ధి కోసం ఈ కార్యక్రమం చేపడితే ఎవరూ హర్షించరు.

దయచేసి, ఆలేరు నియోజకవర్గానికి కూడా ఫ్లోరిన్ ప్రాబ్లెం నుంచి రక్షణ కల్పించాల్సిందిగా మంత్రి గారిని మరోసారి కోరుతున్నాను.

శ్రీ డి. గోపాల్ (సూర్యాపేట):- అధ్యక్షా, ఈ సభలో ఈ రోజు పంచాయతీరాజ్ మినిస్టరు గారు ఎందుకు స్టేట్‌మెంట్ ఇవ్వాల్సివచ్చిందో వారు చెప్పుకోలేకపోయారు. కాని శాసనసభ్యులు, మునిసిపల్ ఛైర్మన్ 6 రోజుల నుంచి నిరాహారదీక్ష చేస్తున్నారు. ఫ్లోరిన్ వాటర్ గురించి మూడున్నర సంవత్సరాలు ఓపిక పట్టి, ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ తీసుకోకపోతే, ప్రజలకిచ్చిన వాగ్దానం ప్రకారం ఇంప్లిమెంటు చేయడానికి నిరాహార దీక్ష చేస్తున్నారు. అది 6వ రోజుకు చేరుకుంది. హైదరాబాదుకు వాటర్ గురించి చెప్పారు. దయచేసి ఇప్పటికైనా పంచాయతీరాజ్ మంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి గారు 71 జీవోను రద్దు చేస్తూ, ఫ్లోరిన్ ఎఫెక్టెడ్ గ్రామాలకు మంచినీటిని అందజేయాలి. ఎస్ఎల్‌బిసి నుంచి నల్గొండకు వచ్చే కెనాల్ లో త్రాగునీరు లేదు. కాబట్టి అక్కంపల్లి నుంచి విత్‌డ్రా చేసి, సుంకిశాల నుంచి ఇవ్వాలని, జీవో ఇచ్చి శాసనసభ్యులు, మునిసిపల్ ఛైర్మన్ చేస్తున్న నిరాహార దీక్షను విరమింప చేయాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు చెప్పారు. ఫ్లోరిన్‌కు కాంగ్రెసు ఏమీ చేయలేదని అన్నారు. అంజయ్య గారి టైములో మంజూరు చేశారు. గౌరవ సభ్యులు గోవర్థనరెడ్డి గారు చెప్పారు. నెదర్లాండు స్కీం ద్వారా ప్రభుత్వానికి డబ్బు వస్తే తెలుగుదేశం పార్టీ వచ్చేక దానిని రద్దు చేసింది. గౌరవ సభ్యులు గమనించాలి. అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ ప్రజలకు సేవ చేయాలి. కాని కేవలం కాంగ్రెసు పార్టీ 20 సంవత్సరాలు పరిపాలించిందంటే, వారు చేయలేదు కాబట్టే ప్రజలు చెబుతున్నారు. నల్గొండ పట్టణానికి సుంకిశాల నుంచి నీళ్లు తెస్తామని ప్రకటించి, వెంకటరెడ్డి గారిని నిరాహార దీక్ష విరమింపజేయాలని పంచాయతీరాజ్ మినిస్టరు గారిని కోరుతున్నాను.

మ 1 . 10

శ్రీ పి గోవర్ధన రెడ్డి :  అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు .  తరువాత  కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, నా పేరు ప్రస్తావించడం జరిగింది .  నేను ఒకటి అడుగుతున్నాను . మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చినపుడు, హైదరాబాద్ సిటీకి డ్రింకింగ్ వాటర్ వస్తుంది, దోవలో  వున్న దేవరకొండ నియోజకవర్గానికి, నా నియోజకవర్గంలోని 3 మండలాలకు అక్కడ ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాలు చాలా ఎక్కువగా ఉన్నాయి .  ఈ ప్రాంతాలను ఏమి చేస్తున్నారు అనేది మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఎక్కడా లేదు .  రెండవది మంత్రిగారు టన్నెల్ కాకుండా లిఫ్ట్ ద్వారా అని ఏదయితే చెప్పారో దానికి మా కాంగ్రెస్‌పార్టీ ఒప్పుకోలేదు .  మూడు . ఆల్‌పార్టీ మీటింగ్‌లో లిఫ్ట్ వద్దు, టన్నెల్ ద్వారా  తేవాలని నిర్ణయం తీసుకున్నారు . దానిని కాదని రాఘవరెడ్డిగారికి టన్నెల్ తీసుకుంటామని నచ్చచెప్పి  లిఫ్ట్ తీసుకున్నారు .  20 సంవత్సరాలయినా లిఫ్ట్ రాలేదు , టన్నెల్ ప్రయత్నంచలేదు .  కాంగ్రెస్ హయాంలో టన్నెల్ తేవడానికి సర్వే చేయించి, గ్లోబల్ టెండర్లు కాల్‌ఫర్ చేశాము .  ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత  ఏ గ్లోబల్ టెండర్లు చేపట్టలేదు .  ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పలు కాంగ్రెస్‌పార్టీ మీద పెడుతున్నారు తప్ప అంతకంటే ఏమీ లేదు .  మేము నెదర్లాండ్స్ గవర్నమెంట్‌తో రెండు స్కీములు తయారుచేయించాము .  ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంప్లిమెంట్ చేయలేదు .  ఇంజనీర్లు వారిలో వారు తగాదా పెట్టుకుని ఇంప్లిమెంట్ కాకుండా చేశారు .  దీనికి జవాబు ఏమిటి ?  హైదరాబాద్‌కు తెచ్చే నీళ్లను నా నియోజకవర్గంలోని 3 మండలాలు, దేవరకొండ నియోజకవర్గానికి నీళ్లు ఇస్తారా లేదా అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .  అధ్యక్షా, వెంకట రెడ్డిగారు 5 రోజుల నుండి, ఈరోజుకు 6 రోజుల నుండి నిరాహారదీక్ష చేస్తున్నారు .  వారి ఆరోగ్యం క్షీణిస్తున్నది .  దీనిపై మంత్రిగారు వెంటనే నిర్ణయం తీసుకుని, జివో 70 రద్దుచేసి నిరాహారదీక్షను వెంటనే విరమింపజేయాలని కోరుతున్నాను .

ఛైర్మన్ : వెంకటేశ్వర రావుగారూ, మీరు ఆయనను కాంట్రడిక్టరీ చేయడానికి ప్రయత్నించకండి .

శ్రీ ఎస్ వెంకటేశ్వర రావు :  అధ్యక్షా, వాస్తవాలు  మాట్లాడాలి కదా ?  ఈరోజు సుంకిశాల నుండి తీసుకుపోవాలని మాట్లాడుతున్నారు .  30 సంవత్సరాలు అధికారంలో వున్నారు . నాగార్జునసాగర్ ఎ ఎం ఆర్ ప్రాజెక్టు అంతర్భాగం అని మర్చిపోవచ్చు .  ఈ రోజు కాదు .  1957 లో నాగార్జునసాగర్ ఎఎంఆర్ ప్రాజెక్టు శంకుస్థాపన అయితే, ఎస్ఎల్‌బిసి ఎన్ టి రామారావుగారు వచ్చి ప్రారంభించారు .  వారు అదికారంలో వున్నప్పుడు 1953 నుండి 83 వరకు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వుంది .  ఎస్ ఎల్‌బిసి గురించి టన్నెల్, లిఫ్ట్ అని కాలాయాపన చేసి, నల్గొండ జిల్లాకు అన్యాయం చేసి ఈరోజు మాట్లాడుతున్నారు .  ఈ రోజు నాగార్జున సాగర్‌లో అంతర్భాగంగా వున్న ఎస్ఎస్‌బిసి ప్రాజెక్టును పూర్తిచేయాల్సిన బాధ్యత 1953లో శంకుస్థాపన చేసినా, 83 వరకు అధికారంలో వుంది ఎవరు ?

డా డి శివరాం (కందుకూరు): అధ్యక్షా, ఫ్లోరోసిస్ మంచినీటికి సంబంధించిన సమస్య విషయానికి వస్తే, ఒక ప్రాంతం అని కాకుండా రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో ఈ సమస్య ఉంది . ముఖ్యంగా నల్గొండ జిల్లా, మా ప్రకాశం జిల్లాల్లో దీనిబారిన పడిన ప్రజలు చాలామంది ఆరోగ్య దెబ్బతిని ఉన్నారు .  ఈ విషయంలో మనం చాలా ముందుకు పోవలసి ఉంది .  ప్రజల ఆరోగ్య కాపాడే బాధ్యత ప్రభుత్వానిది .  ఇపుడు ఒక ప్రభుత్వం అని కాకుండా గత 50 సంవత్సరాల నుండి ఉన్న ప్రభుత్వాలు సరైనజాగ్రత్త తీసుకోగలిగి వుంటే , కనీసం ఇప్పుడయినా సరే కనీసం 50 సంవత్సరాల తరువాతయినా సరే ఈ ఇష్యూను సెటిల్ చేయగలిగే అవకాశం ఉండేది .  దురదృష్ట వశాత్తు కొంతమంది పెద్దలు ఉన్నారు .  ఒకప్పుడు ఆర్ డబ్ల్యు ఎస్ మంత్రిగా పనిచేశారు .

ఛైర్మన్ : మీరు పేర్లు తీయకండి .

డా డి శివరాం ః ఈ ఫ్లోరోసిస్ జబ్బు ఒకరోజులో వచ్చేది కాదు . మనం త్రాగే నీళ్లలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువ ఉండడం వలన ......

ఛైర్మన్ ః గోపాల్‌గారూ, కూర్చోండి ఆయన ప్రకాశం జిల్లా గురించి చెబుతున్నారు .

డా డి శివరాం ః వారు చెప్పింది విన్నాము . మేము చెప్పింది కూడా వారు వినాలి . ఈ ఫ్లోరోసిస్ ఒక్క గోపాల్‌గారి కాన్‌స్టిట్యుయెన్సీలో ఉందా ? అన్ని నియోజకవర్గాలలో ఈ సమస్య ఉంది . ఇది ఒక్కరోజులో వచ్చింది కాదు . మా ప్రకాశం జిల్లాలో ఈ వ్యాధితో బాధపడేవారు మూడింట రెండు వంతుల మంది వున్నారు . దీని నివారణ ఒక యజ్ఞం లాగా చేయవలసి ఉంది . గత 5 సంవత్సరాలలో రాష్ట్రప్రభుత్వం, సెంటర్ లో వున్న రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టరుగారు కొని ప్రాజెక్టులు చేపట్టి నా నియోజకవర్గంలో 48 హ్యామ్లెట్లకు మంచినీరు ఇచ్చారు . ఈ ప్రాంతాలను ఫ్లోరోసిస్ నుండి కాపాడే అవకాశం చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వంలో వచ్చింది . అంతకుముందు చాలామంది మంత్రులు, చాలా ప్రభుత్వాలు ఉన్నాయి . వీటి విషయం ఆలోచించిన వారు లేదు . జరిగిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ఈ విషయంలో స్పెషల్ యాక్షన్ తీసుకుని మన ప్రభుత్వం ఇప్పుడు చేపడుతున్న చర్యలే కాక ఇంకా కొనిచర్యలు చేపట్టాలి . ఇప్పుడు 50 శాతం మాత్రమే ప్రొటెక్టెడ్ వాటర్‌సప్లయి ఈ ఫ్లోరోసిస్‌కు సంబంధించి తేగలిగాము . దీనికోసం ఆర్ డబ్ల్యు ఎస్ డిపార్ట్‌మెంట్, నల్గొండ జిల్లా వంటి ప్రాంతాలకు రెండుమూడు రెట్లు బడ్జెట్ ఇచ్చి కేవలం మంచినీటికే కాక వారి ఆరోగ్యానికి కూడా కేటాయించాలి. ఈ జబ్బువచ్చిన వారు ఎక్కువకాలం బ్రతకలేకపోవడమే కాక, ఉన్న జీవితకాలంలో నడవలేని పరిస్థితి ఉంది . ఈ మహమ్మారి బారిన పడిన ప్రజ లను కాపాడాలంటే, వారికి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి పథకాలు ఇతోధికంగా చేసుకోగలిగితే, రాబోయే తరాలు దీని బారినుండి తప్పించుకునే అవకాశం ఉంది . దీనిని రాజకీయం చేయవద్దు అని కోరుతున్నాను . ప్రతి ప్రాంతం వారు అందరూ కలిసిమెలిసి రాజకీయాలకు అతీతంగా కావాలంటే సెంట్రల్ గవర్నమెంట్ నుండి ప్రత్యేక ఫండ్స్ తెచ్చుకుని ఈ ఫ్లోరోసిస్ బారినుండి ప్రజలను కాపాడాలి . దీనికై పార్టీలకు అతీతంగా ఒక తీర్మానాన్ని చేస్తే బాగుంటుందని కోరుతున్నాను . ఇది అందరం కలసి చేసుకోవలసిన ప్రాజెక్టు, దీని ద్వారా మన రాష్ట్రప్రజల ఆరోగ్యం బాగుపడాలని మీద్వారా అందరినీ కోరుతున్నాను .

శ్రీ ఎన్. రాజలింగం(చేర్యాల) ః అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు . నా సమస్య చెర్యాల ప్రాంతము తెలంగాణాలో చాలా ఎత్తైన ప్రాంతంలో వుంది . నేను 1981 నుండి 86 వరకు సమితి అధ్యక్షునిగా ఉన్న రోజులలో ఫ్లోరైడ్ పథకాలకు సంబంధించిన కేంద్రబృందం వస్తే ప్రతిగ్రామం తిరిగి వారితో సర్వే చేయించాను . ప్రపోజల్ ఎప్పుడో వెళ్లింది . అప్పుడు వివరించిన అంచనాల ప్రకారం1999 వరకు రు 42 కోట్ల ఖర్చుతో ఫ్లోరైడ్ ఫ్రీ వాటర్ అందించాలనే ఉద్దేశ్యంతో ఫస్ట్‌ఫేజ్ క్రింద రు 8 కోట్లు చేసింది . రు 4 కోట్లు జడ్‌పి నుండి విడుదల అయింది . 1999లో శాసనసభ్యునిగా ఎన్నికయినప్పటి నుండి మా జిల్లా మంత్రులతో, పంచాయతీ రాజ్ మంత్రిగారితో, చట్ట సభలోనూ మనవిచేస్తున్నాను .

మ.1.20

తమరు నాకు ఇప్పుడు అవకాశం కల్పించారు. ఇంతకు ముందు ఈ ఫ్లోరైడ్ వాటర్ గురించి మాట్లాడాను. దురదృష్టం ఏమంటే 2001లో రు.76 కోట్ల 67 లక్షలకు తిరిగి ఎస్టిమేట్ చేశారు. కొద్ది మొత్తంతో కాదు. అడిగినప్పుడు పెద్ద మొత్తం అన్నారు. తిరిగి ఎస్టిమేట్ అన్నారు. చాలా సంతోషపడ్డాము. తిరిగి నాబార్డ్‌కు ప్రపోజల్స్ పంపించారు. రు.2 కోట్ల ప్రపోజల్స్ పెట్టారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో నడపవలసిన స్కీమ్‌ని ప్రక్కన పెట్టి ఆ నిధులను వాడుకొని మా చెర్యాల ప్రాంత ప్రజలను ఈ ఫ్లోరైడ్ బారి నుండి కాపాడండి అంటే ఎవరేమి చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. ఆ స్కీమ్‌ని నీరు కార్చే

ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రం నిధులు మాకు అందకుండా పోయింది. ఏ స్కీమూ మంజూరు కాని నియోజకవర్గాలు వర్ధన్నపేట, నరసన్నపేట, మైపాడు, ములుగ వీటికి రు.10 కోట్లు చొప్పున సబ్మిషన్ ప్రోగ్రామ్ క్రింద మంజూరు చేసుకుంటూ పెట్టారు. అన్ని విధాలా వత్తిడిలు ఉండే కేంద్ర ప్రభుత్వ సారధ్యంలో ఉన్న దీనిని నీరు కార్చి రు.2కోట్లకు పెట్టడం దానిగురించి ఆలోచించమనండి. ఇంత వివక్షతా? మమ్ములను వెక్కిరించినట్లుగా ఉంది.

మా చేర్యాల జనం నాలుగుసార్లు కంటిన్యూగా తెలుగుదేశం పార్టీ ఉన్నప్పటి నుండి ఆ పార్టీ శాసనసభ్యులనే గెలిపించడం జరిగింది. మొన్న ఏదో చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు, 2,000 మీద నేను గెలిస్తే ఒక్కసారి గెలిచినందుకు చేర్యాల జనానికి ఇంత అన్యాయం చేయవద్దు. ఇంత నిర్లక్ష్యం తగునాఅది వారే ఆలోచించాలి. మా పంచాయితీరాజ్ శాఖామాత్యులు రైతు బిడ్డ. వారు పక్షపాతంగా వ్యవహరించరు. న్యాయంగా ఆలోచిస్తారని అనుకుంటున్నాను. వారికి మా ప్రాంత పరిస్థితి కొంత అవగాహన ఉంది. దయనీయమయిన పరిస్థితిలో డిస్ట్రబ్డ్ ఏరియా క్రింద కరువు ప్రాంతంగా ఉన్న ఈ చేర్యాల జనానికి అన్యాయం చేయడంలో దీని వెనక ఎవరు ఉన్నారో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారికి మా ప్రాంతం అభివృద్ధి కాలేదని ఉంది. ఆయన మాకు అన్యాయం చేస్తారని అనుకోను. దీని వెనక ఎవరి కబంధ హస్తం ఉందో. ఆ కబంధుడు, కొండముచ్చు ఎవరో పసిగట్టి తగిన బుద్ధి చెబుతారని తమ ద్వారా నేను కోరుతున్నాను. ఇప్పుడున్న పంచాయితీరాజ్ మంత్రిగారు మా చేర్యాల ప్రాంత దాహార్తిని తీరుస్తారని భావిస్తున్నాను. వారు డాక్టర్. ఈ ఫ్లోరైడ్ పరిస్థితి వారికి తెలుసు. తక్షణం మాకు న్యాయం చేయాలని, మా ప్రాంత పరిస్థితిని సరిచేయాలని కోరుతూ, నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

## బిల్లులకు సవరణల ప్రతిపాదనల గురించి

CHAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up for consideration by the Assembly tomorrow, the 12th March, 2003 in the evening sitting. Amendments to the Bills will be received up to 1.00 p.m. on 12.3.2003.

1) Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2002 (L.A.Bill No.17/2002),

2) Andhra Pradesh Motor Vehicles' Taxation (Amendment) Bill, 2003 (L.A.Bill No.1/2003) and

3) Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2003 (L.A.Bill No.2/2003).

Now reply by the Minister for Panchayat Raj.

## ఫ్లోరైడ్ పీడిత గ్రామాలలో త్రాగునీటి కొరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి

(కొనసాగింపు)

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : ఈనాడు ఈ ఫ్లోరైడ్ సమస్య గురించి గౌరవనీయులు గోవర్ధనరెడ్డి, పార్ధసారధి, నర్సింహయ్య, వెంకటేశ్వరరావు, నర్సింహులు, నాగేంద్ర, గోపాల్, శివరాం, రాజలింగం గార్లు మాట్లాడారు. అన్నింటికన్నా నాకు ఆశ్చర్యం అనిపించేది ఏమిటంటే, గోవర్ధనరెడ్డిగారు ఏదో బాధ్యత అంతా మాదిఅని అభియోగం మోపడం చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది. ఒకసారి వారు చెబుతున్నారు. 1981లో మేము ఒక ప్రాజెక్ట్ తయారుచేశాము. ఆనాడు నెదర్‌ల్యాండ్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఒకటి తీసుకున్నాము. దాని తరువాత 1989లో అధికారంలోకి వచ్చిన తరువాత రెండు ప్రాజెక్టులు తయారుచేశాము. వారిని ఇంప్లిమెంట్ చేయవద్దన్నది ఎవరు?

గౌరవ సభకు తెలియచేసేదేమంటే, ఆనాడు సెప్టెంబరు 14న 1992లో ఇదే సభలో ఉన్న గౌరవ మంత్రిగారు చెప్పారు. గౌరవ మున్సిపల్ శాఖామాత్యులు ఉమా వెంకటరామిరెడ్డి చెప్పారు. స్వర్గీయ మాధవరెడ్డి,రఘుమారెడ్డిగార్లు వేసిన ప్రశ్నకు వారు చెప్పిన సమాధానాన్ని చదివి వినిపిస్తాను. అది విని వారికి ఒక్కసారి కనువిప్పు కలగాలి. నల్గొండ జిల్లాలో 208 గ్రామాలలో మంచి నీటికి నెదర్‌ల్యాండ్ పథకం చేపట్టే ప్రతిపాదన ఏదయినా ఉన్నదా? ఆ పథకం కోసం కోరిన సహాయం ఎంత? అది ఎప్పటికి చేస్తారు. 1992-93లో ప్రతిపాదించిన బడ్జట్‌లో కేటాయింపులు అడిగారు. దానికి ఆనాడు ఉన్న మంత్రి సమాధానం చెబుతూ అవునండి, ఎన్ఏపి ప్రాజెక్ట్ ఏపి3అని నెదర్‌ల్యాండ్ సహాయంతో అమలుచేసే మంచినీటి పథకాల క్రింద నల్గొండ జిల్లాలో 226 గ్రామాలకు , 337 శివారు గ్రామాలకు మంచినీటి సరపరా కల్పించాలని ప్రతిపాదన ఉంది. ఈ సమగ్ర ప్రాజెక్ట్‌కి మొత్తం రు.125 కోట్ల వ్యయం కాగలదని అంచనా.

( అంతరాయం )

రఘువీరారెడ్డిగారు మీరు మళ్లి అడగండి, సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ రాష్ట్రంలో క్లోరోసిస్‌కి బాధ్యత వీరే? నన్ను సమాధానం చెప్పనివ్వకుండా అడ్డుకుంటున్నారు. దానిని సమర్ధించడానికి ప్రయత్నం చేస్తున్నారు. సబ్జక్ట్‌చెబుతూ ఉంటే ఇలా అడ్డు పడడం సమంజసం కాదు.

( అంతరాయం )

ఆనాడు ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ సమగ్ర ప్రాజెక్ట్‌కి మొత్తం రు.166.06 కోట్లు వ్యయం కాగలదని అంచనా. నెదర్‌ల్యాండ్ ప్రభుత్వ సహాయం రు.105 కోట్ల మేరకు ఉండగలదు. మిగిలిన రు. 19.5 కోట్ల మొత్తాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భరించవలసి ఉంటుంది. ఒక్కో దశకు కేటాయించిన దానిలో ఇప్పుడు పని జరుగుతున్నది. ఎన్ఏపి ప్రాజెక్ట్ కోసం తాత్కాలికంగా 1992-93 సంవత్సరానికి రు.330 లక్షల మొత్తం ప్రతిపాదించడం జరిగింది. దానిలో మళ్లీ మాధవరెడ్డిగారు అడిగారు.ఏ విధంగా రు.330 లక్షలు కేవలం దీనికని అడిగారు. మంచినీటి కోసం అడుగుతూ, రు.330 లక్షలు రాష్ట్రంలో ఆన్‌గోయింగ్ స్కీమ్స్ ఏపి2 నెదర్‌ల్యాండ్ ప్రాజెక్ట్‌కి మరియు ఏపి3 నెదర్‌ల్యాండ్ ప్రాజెక్ట్‌కి కలిపి ఈ సంవత్సరం రు. 330 లక్షలు కేటాయించడం జరిగింది. ఇందులో డీఫ్లోరైడేషన్ ప్లాంట్స్ కలిసీ ఉన్నాయి. దానికి సెపరేట్‌గా అలొకేషన్ లేదు. ఉన్నవాటికి ఈసారి ఖర్చు చేయడానికి అందులోనే డబ్బు ఉందని చెబుతున్నానుఅని అన్నారు. ఆనాడు మాధవరెడ్డిగారు మళ్లీ నాకు సమాధానం రాలేదు. నేను అడిగింది వేరు, వారు చెప్పింది వేరు అంటే ఆ రోజు మంత్రి ఇంటరప్షన్స్ చేశారు.

**మ.1.30**

డీఫ్లోరైడేషన్ ప్లాంట్స్‌ని ఇదివరకు ఏపి2లో కొని పెట్టారు. కొత్తగా కొనేది ఏమీ లేదని అన్నారు. ఈ స్కీమ్‌లో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్, వాటర్ సప్లయి సీమ్, చైల్డ్ ఎడ్యుకేషన్, శానిటేషన్, ఇన్‌కమ్ జనరేటింగ్ స్కీమ్స్, డైరీ డెవలప్‌మెంట్, సెరి కల్చర్ ఇటువంటి ప్రోగ్రామ్స్ తీసుకోవడానికి నెదర్‌ల్యాండ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ స్కీమ్‌లో ఉన్న వాటిని ఇన్‌స్టాల్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. రు.330 లక్షలు కేటాయించారు. గోవర్ధనరెడ్డిగారు మాట్లాడుతూ, మేము రెండు ప్రాజెక్టులు

నెదర్‌ల్యాండ్‌కి పంపించినామని చెప్పారు. రు.125కు ఆనాడు ప్రాజెక్ట్ రూపొందిస్తే రు.19 కోట్లు రాష్ట్రప్రభుత్వం పెట్టి ఉంటే రు.3 కోట్ల 30 లక్షలు ఇచ్చి దానిని కూడా వేరే విధంగా ఖర్చు పెట్టిన వీరికి చిత్తశుద్ధి ఉందా? 35 సంవత్సరాలు అధికారంలో ఉన్న వీరు క్లోరోసిస్‌కు కారకులు. దానికి రాష్ట్రంలో ఈనాడు వీరే బాధ్యులు. కానీ ఈవిధంగా మా మీద నిందలు వేయడం తగదు.

( అంతరాయం )

పొలిటికల్ స్టేట్‌మెంట్‌అని అంటున్నారు. మేము ఈనాడు ప్రాజెక్టులు శాంక్షన్ చేస్తూ పోతూ ఉంటే, 2001 లోముఖ్యమంత్రి ప్రాజెక్ట్ శాంక్షన్ చేస్తే రు.147 కోట్లు ఇప్పటికి 50 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. ఇంకా 45 కోట్లు నాబార్డ్‌కు పోస్ట్ చేశాము. చిత్తిశుద్ధితో పని చేస్తూ ఉంటే, పొలిటికలైజ్ చేస్తున్నారు ఎన్నికలు ముందుకువస్తున్నాయని మాట్లాడుతున్నారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఈనాడు తెలంగాణా ప్రాంతంలో, నల్గొండ జిల్లా మీద చిత్తశుద్ధి ఉంటే ఇలా మాట్లాడతారా? ఎస్ఎల్‌బిసికి అది ఇది చెప్పి కాలయాపన చేశారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్ట లేదు. వారికి చిత్తశుద్ధి ఉంటే, ఈనాటి వరకూ ఈ ఫ్లోరైడ్ సమస్య ఉండేది కాదు. వారు అధికారంలో ఉన్న నాడు డబ్బు ఏమయినా ఖర్చు పెడితే ఈ సమస్య ఉండేది కాదు. 1989-90లో రు.7 కోట్లు జీతాలకు సరిపోయింది. 1990-91లో రు.7 కోట్ల 29 లక్షలు జీతాలకు సరిపోయాయి. 1991-92లో రు. 3 కోట్ల 90 లక్షలు, ఇంకా కొంత మంది పని చేసిన వారిని తరిమారు. 1992-93లో రు.3 కోట్ల 91 లక్షలు ఈవిధంగా మొత్తం 5 సంవత్సరాలు ఉండి ఎస్ఎల్‌బిసి క్రింద ఖర్చు పెట్టింది రు.23 కోట్లు జీతాలకు మాత్రమే ఖర్చు పెట్టారు. చిత్తశుద్ధి లేదు. ఈ రోజు వీరు మాట్లాడుతున్నారు. ఈనాడు వీరికి మాట్లాడడానికి హక్కు లేదు. ఒకవేళ ఆ సమయంలో వారు చిత్తశుద్ధితో ఖర్చు పెడితే బాగుండేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాధవరెడ్డిగారు, సుఖేందర్‌రెడ్డిగారు ఆ నాడు బాగా పోరాడినారు. దాదాపు రు.557 కోట్లు ఖర్చు పెట్టి ఈనాడు నీటిని బయటకు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వానికే దక్కింది. ఇప్పుడు ఎందుకు వారు మాట్లాడుతున్నారు. ఈనాడు వివరాలన్నీ ఉన్నాయి. అవసరమయితే అవన్నీ సభ ముందు ఉంచుతాము. ఏ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టింది గౌరవసభ్యులకు మనవిచేస్తాను. మేము చేసింది కూడా చెబుతాను. వారు చేసిన రాజకీయం కూడా చెబుతాను. ఈ నాడు సెంట్రల్ వాటర్ కమీషన్ పర్మిషన్ లేకున్నా రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు చేపడుతున్నాము. డబ్బులకు ఇబ్బంది ఉన్నా రు.557 కోట్లు ఈనాడు మాధవరెడ్డి కెనాల్‌కి ఖర్చు పెట్టామంటే, మా చిత్తశుద్ధిని వారు శంకిస్తున్నారా? ఈనాడు సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్స్ లేకుండా ఇంత డబ్బు ఖర్చు పెడుతూ ఉన్నాము. అసలు పనులు చేయని వారిని ప్రజలు అడగరు. ఆనాడు అక్కంపల్లి నుండి హైదరా బాదుకు నీరు తీసుకురావాలని ప్రోగ్రామ్ చేశారు. ప్లాన్ చూపించారు. అంతే. ప్రజలు ఈనాడు ముఖ్యమంత్రిగారికి చెబితే విన్నారు. ముఖ్యమంత్రిగారు స్పందించి ఆలోచించి వెంటనే ఈ నీటిని తీసుకురావాలని దీనికి రెండు సీజన్స్ అన్నారు. ఒకటి గ్రౌండ్ లెవెల్‌లో నీటి మట్టం వరకూ పని చేయడానికి ఒక సీజన్, మిగతాది పూర్తి చేయడానికి రెండవ సీజన్ కావాలి. ఈ రెండు సీజన్లు పూర్తి చేస్తాము. హైదరాబాద్‌కి నీరు ఇవ్వాలి. అక్కడుండే రైతాంగాన్ని ఆదుకోవాలి. నల్గొండ జిల్లాలో ఉన్న ఫ్లోరైడ్ బాధితులను ఆదుకోవాలి. ఆ విధంగా ఆదుకోవడానికి ఈనాడు ఎంత డబ్బు అయినా ఖర్చు పెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. వీరు జి.వొ.నెం:70ని రద్దు చేస్తారాఅన్నారు. వీరికి ఎందుకు? మాకు క్లారిటి ఉంది. క్లారిఫైచేస్తున్నాము. ఏదో రాజకీయం చేయాలిఅని చేయడం మంచిది కాదని వారితో మనవి చేస్తున్నాను. ఈనాడు వెంకటరెడ్డిగారు హంగర్ స్ట్రైక్ చేస్తున్నారని అంటున్నారు. వారితోబాటు మున్సిపల్ ఛైర్మన్ చేస్తామన్నారు. నేను మున్సిపల్ శాఖా మంత్రిని కాదు. కాని ఒక విషయం చెబుతాను. ఈనాడు రెజల్యూషన్ నెం:353, తేది:31.10.02లో...

దానిలో మున్సిపల్ ఛైర్ పర్సన్ రెజల్యూషన్‌లో సంతకం పెట్టిన ఒక పేరాను చదువుతాను. " In the letter No.663/T-7/1, volume-5, 2001, dt. 5-10-2001, Engineer-in-Chief, Public Health directing to send the Council Resolution to obtain loans from HUDCO, New Delhi, for Nalgonda Water Supply Improvement Scheme."దాని కోసం రు.14 కోట్ల 47 లక్షల కోసం ఇంజనీర్-ఇన్-చీఫ్ రెజల్యూషన్ 5.10.01నాడు పంపిస్తే వీరు రెజల్యూషన్‌ని పాస్ చేసింది 31.10.02. అంటే ఒక సంవత్సరం దాటింది. ఇది పంపిస్తాను. చూసుకోమనండి. ఆ రెజల్యూషన్ కాపీని పంపిస్తున్నాను. దానిని చూసుకోమని చెబుతున్నాను.

( అంతరాయం )

వారు ఊరికే మాట్లాడుతున్నారు తప్ప ఏమీ లేదు. ఏదయినా చెప్పేది చేసేది మేమే. వారు రెజల్యూషన్‌ని 31.10.02న పంపిస్తే 11.12.02కి రు.14 కోట్ల 47లక్షలు హడ్కో నుండి శాంక్షన్ చేసిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. నేను నల్గొండ మున్సిపల్ ఛైర్మన్‌కి మరొక విజ్ఞప్తి చేస్తున్నాను. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మా నల్గొండ జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి నీరు లేకుండా పోతే ముప్పారం గ్రామంనుండి 35 కి.మీ పైప్‌లైన్ వేసి నల్గొండ పట్టణానికి ఇచ్చిన ఘనత ఆనాటి రామారావుగారు, తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఇటువంటి పరిస్థితులుంటే, 35 సంవత్సరాలు పరిపాలించిన ఈ నాయకులు, ఇప్పుడు మేము ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళుతూ ఉంటే వారు ఇలా చేయడం మంచిది కాదు. ఫస్ట్ ఫేజ్‌లో దాదాపు రు.30 కోట్లకు టెండర్స్ పిలిస్తే, ఆ టెండర్స్ అది కోర్ట్‌లో జాప్యం జరిగింది. జనవరి 3వనాడు మాకు దాన్ని కోర్ట్‌లో వెకేట్ చేయిస్తే 6వ తేదీన అగ్రిమెంట్ చేసుకున్నాము. 17వ తేదీనాడు గౌరవనీయులైన ఉమా మాధవరెడ్డిగారు, సుఖేందర్‌రెడ్డి, ఇప్పుడు హంగర్ స్ట్రైక్‌లో పాల్గొన్న వెంకటరెడ్డిగార్లను తీసుకువెళ్లాను. ఆ రోజు సంక్రాంతి పండుగ. అందరూ బార్యా బిడ్డలతో ఉంటే నేను వారితో అక్కడకు వెళ్లి ఆ పనులు ప్రారంభించాను. వీరందరి సాక్ష్యంగా ఆనాడు అందరూ ఉన్నారు. కావాలంటే ఫోటోలు ఉన్నాయి. ఈ 40 రోజుల్లో ఏమి జరుగుతుంది. వారెందుకు హంగర్ స్ట్రైక్‌లో వెళ్లాలి. 40 సంవత్సరాలునిద్ర పోయి 40 రోజుల్లో కావాలంటే ఎలా? నేను రెండు, మూడు సమావేశాలు పెట్టాను. కాంట్రాక్టర్లను, అధికారులను, ఇంజనీర్లను పిలిపించాను. మూడు నెలలు కోర్ట్‌లో జాప్యం జరిగింది. దీనిని ఏదో విధంగా మూడు నెలలు తగ్గించుకోమన్నాను. 18 నెలలు కాలవ్యవధి ఉంటే, జూన్ 2004 వరకూ పూర్తి అయ్యేది ఉంటే మార్చ్‌కి పూర్తి చేయమని కోరాను. దానికి వారు అంగీకరించారని గౌరవ సభకు తెలియచేస్తున్నాను.

మ.1.40

పార్థసారధి గారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లా ప్రస్తావనే చేయలేదని అన్నారు. నా స్టేట్‌మెంట మొదటి పేజీలో అనంతపూర్ గురించి చెప్పాను. అక్కడ ఫ్లోరోసిస్ ఉంది. ప్రకాశం జిల్లాలో ఫ్లోరోసిస్ ఎక్కువగా ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంచినీటి విషయంలో శ్రద్ధ వహించడం జరిగింది. కదిరి మునిసిపాలిటీ గురించి పార్థసారధి గారు చెప్పారు. నేను దాని జోలికి వెళ్లను. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు, ఎమ్.ఎస్.ఆర్. (ఎమ్. సత్యనారాయణరావు)గారు ఫ్లోరోసిస్ వ్యాధికి గురైన 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల వారు ఎదగక ముసలివారి లాగా ఉంటే వారిని ఆనరబుల్ గవర్నర్ గారి దగ్గరకు తీసుకువెళ్లి చూపించారు. అధ్యక్షా, 24 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ పుట్టలేదు కదా. ప్రజలను మభ్య పెట్టడానికి, ప్రజల్లో అపోహలు సృష్టించడానికి ప్రయత్నం వీరు చేస్తున్నారన్న విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

పార్థసారధిగారు అడిగారు. డొమెస్టిక్ డీఫ్లోరైడేషన్ ఫిల్టర్స్ కావాలంటే వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ముఖ్యమంత్రి గారు ఫ్లోరైడ్ ఉన్న అన్ని ప్రాంతాలను చూసి ఎస్.సి. ఎస్.టి. లు ఉంటే 90 శాతం సబ్సిడీ ఇవ్వమన్నారు. 80% సబ్సిడీతో మిగిలిన బి.పి.ఎల్ (బిలో పావర్టీ లైన్) ఫ్యామిలీలకు ఇవ్వాలని అన్నారు. ఇతరులు ముందుకు వస్తే, 50% సబ్సిడీతో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. సభ్యులు మాట్లాడుతూ ఫిల్టర్స్ ఇవ్వడం కాదు, వాటిలో ఎన్ని పనిచేస్తున్నాయని అన్నారు. ఫిల్టర్స్ యొక్కసక్రమ వినియోగానికి గాను ట్రెయినింగ్ ఇస్తాము. డ్వాక్రామహిళల సపోర్టు ఉంది. నీటిని ఎక్కువగా వాడేది మహిళలే కాబట్టి వారికి ట్రెయినింగ్ ఇస్తాము. దానికి కావాల్సిన డబ్బు కూడా ఈ సంవత్సరం కేటాయించాము. ఈ సంవత్సరం ట్రెయినింగ్ ఇచ్చి ఈ ఫిల్టర్స్ ఎలా వాడుకోవాలో చూపించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- ఫిల్టర్స్ సరిగా పనిచేయడం లేదు. అవి ఫైయిల్ అయ్యాయి.

డా. ఎన్.జనార్ధనరెడ్డి :- అన్ని ఫిల్టర్స్ ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. 1991-92వ సంవత్సరంలో పేపర్స్‌లో వచ్చిన విషయాలు చెపుతాను. 'అలంకార ప్రాయమైన నల్గొండ డిఫ్లోరేషన్ ఫిల్టర్స్' అన్న క్యాప్షన్‌తో ఆనాడు వచ్చింది. ఆనాడు ఖర్చు చేసిన కోట్లాది రూపాయలు ఏమయ్యాయని అడుగుతున్నాను. ఆనాడు, నీటి కొనుగోళ్లలో మొత్తం అవినీతి జరిగిందని పేపర్స్‌లో వచ్చింది. వీటిని చదవండి గోవర్ధనరెడ్డి గారు. ఈనాడు 15 కమ్యూనిటీ డీ ఫ్లోరేషన్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తే ఒక్క చౌటుప్పల్‌లో మాత్రమే పనిచేస్తోంది. మిగిలినవన్ని పనిచేయ లేకుండా పోతున్నాయి.

(అంతరాయం )

పనిచేయలేదని చెపుతున్నారు. దానికి ఏ విధంగా రీ ఛార్జీ చేయాలి, ఆలం ఏ విధంగా ఛేంజ్ చేయాలి వంటి విషయాల్లో ట్రెయినింగ్ ఇస్తాము. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, నాణ్యమైన రీతిలో ట్రెయినింగ్ ఇస్తాము. అన్ని విషయాల్లో జాగృతి తీసుకు వస్తాము. జల జాగృతి గురించి కూడా చెపుతాము. మంచినీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. అరిగిపోయిన పాత రికార్డులాగా నర్సింహయ్య గారు మాట్లాడతారు. జి.ఓ.నెం.70ని రద్దు చేయాలని అంటున్నారు. స్టేట్‌మెంట్‌లో ఒక్క మాట కూడా లేదని అన్నారు. ఓరల్‌గా చెప్పినప్పుడు అది స్టేట్‌మెంట్ కాదా. ఈ జి.ఓ. విషయంలో క్లారిటీ ఇచ్చాను. ఇప్పుడు సుంకశాల నుండి నీరు తీసుకొంటాము. రెండు వర్కింగ్ సీజన్స్ ఉన్నాయో వాటిలో ఆ హెడ్ వర్క్స్ పూర్తి చేస్తాము. ఈనాడు హైదరాబాద్‌కి నీరు ఇవ్వాలి. హెదరాబాద్ ప్రజలు నీరు లేక ఆందోళనలో ఉన్నారు. ఇంటర్నేషనల్ ఫేమ్ అయిన హైదరాబాద్‌ని ఆదుకోవాల్సిన బాధ్యత ఈనాడు చంద్రబాబునాయుడు గార్కి ఉంది. ఆదుకొని తీరుతామని మనవిచేస్తున్నాను. నేను డి.డి.ఆర్.సి. ఛైర్మన్‌గా హైదరాబాద్‌కి ఉన్నాను. ఈ సభ ద్వారా హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేసేదేమంటే, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చంద్రబాబునాయుడు గారు చెప్పింది చేసి తీరుతారు. ఖచ్చితంగా హైదరాబాద్‌కి నీరు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అక్కంపల్లి గురించి మాట్లాడతారు. రాఘవరెడ్డి గారితో మీరు సంప్రతించండి. ఆయన ద్వారా నిజాలు తెలుసుకోవాల్సిన అవసరం మీకు (నోముల నర్సింహయ్య) ఉంది. గోవర్ధనరెడ్డి గారు రెండు స్కీమ్స్ తెచ్చామని చెప్పారు. ప్రతిపాదించామని అన్నారు. ప్రతిపాదించి కాగితాల్లో వ్రాస్తే సరిపోదు. సరైన నిధులు సమకూర్చాలి. యాక్షన్ ప్లాన్ ఉండాలి. మైల్ స్టోన్స్ పెట్టుకొని ముందుకు వెళ్లాలి. ఈనాడు మేము ఆ విధంగా ముందుకు వెళుతున్నామని తెలియజేస్తున్నాను.

డీ ఫ్లోరిడేషన్ డొమెస్టిక్ ఫిల్టర్స్ రాష్ట్రంలో మొత్తం ఎన్ని గ్రామాల్లో ఉన్నాయో, ఎక్కడెక్కడ ఉన్నాయో అన్నది మా దగ్గర సమాచారం ఉంది. ఏ ఊరులో ఎంత పి.పి.ఎమ్. ఉంది, ఎన్ని కుటుంబాలు ఉన్నాయి అన్న సమాచారం కూడా మా దగ్గర ఉంది. అందరికి అందుబాటులో ఉండే విధంగా డిస్ట్రిబ్యూట్ చేయడానికి, సప్లయి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

2004వ సంవత్సరానికి నల్గొండకి రెండవ పైప్‌లైన్ వేస్తారా అని అడుగుతున్నారు. 'హడ్కో' లోనుకి రిజల్యూషన్ పంపమంటే సంవత్సరం ఆగారు. మేము వెంటనే టెండర్లు పిలిచాము. మార్చికల్లా వచ్చాయి. పనులు ప్రారంభించి నల్గొండ పట్టణానికి కూడా ఈ రూ. 14.47 లక్షల ఖర్చుతో ప్రాంత ప్రజల దాహార్తిని తీరుస్తాము. ఫ్లోరోసిస్‌ని కంట్రోల్ చేస్తామని తెలియజేస్తున్నాను.

నర్శింహయ్య గారు మాట్లాడుతూ 'గంజి' గురించి చెప్పారు. ఆ కాలం పోయింది. ఎన్.టి.రామారావు గారు వచ్చిన తరువాత 'గంజి' పోయింది. ' మెతుకులు' వచ్చాయి. చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత 11లక్షల మందికి, ఎవరైతే ఆలనా, పాలనా కరువైన ముసలి వారు ఉన్నారో వారికి అలాంటి వారికి పది కేజీల బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని ఈ

ప్రభుత్వం చేపట్టిందని తెలియజేస్తాను. పాత విధానాలను మీరు మర్చిపోండని తెలియజేస్తున్నాను. 'కూట్లోని రాయిని తీయలేని వాడు ఎట్లో రాయి తీస్తాడా, అని మాట్లాడారు. మేముకూట్లోని రాయిని తీస్తాము. అలాగే ఎట్లో రాయి కూడా తీస్తాము. మీరు కష్టాల్లో ఉంటే మిమ్మల్ని కూడా ఆదుకొంటామని నర్సింహయ్య గార్కి తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే మంచినీటి పథకాల నిమిత్తం ఎక్కువగా ఖర్చు చేసిందని తెలియజేస్తున్నాను. 1990-91వ సంవత్సరంలో రూ.55 కోట్లు, 1991-92లో 66 కోట్లు, 1992-93లో 70కోట్లు, 1993-94 లో 92 కోట్లు, 1994-95లో 129 కోట్లు, మొత్తం ఈ అయిదింట్లో రూ.363 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. దాని తరువాత 1995-96లో రూ.186 కోట్లు, 1996-97లో రూ.187 కోట్లు, 1997-98లో రూ.359 కోట్లు, 1998-99లో రూ.524 కోట్లు, 1999-2000లో రూ.545 కోట్లు, 2000-01వ సంవత్సరంలో రూ.321 కోట్లు, 2001-02లో రు.311 కోట్లు ఇంతవరకు అంటే 2002-03వ నుండి రూ.308 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

మ. 1.50

టోటల్ రూ. 2,745 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత ఈ నాడు టిడిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారిదేనని మనవి చేస్తున్నాను. నల్గొండ విషయంలో వస్తే 1990-91 వ సంవత్సరంలో కేవలం రూ. 2.60 కోట్లు, 1991-92 సంవత్సరానికి రూ. 3.14 కోట్లు, 1992-93 సంవత్సరంలో రూ. 3.58 కోట్లు, 1993-94 సంవత్సరంలో రూ. 4.69 కోట్లు, 1994-95 సంవత్సరంలో రూ. 4 కోట్లు, 1995-96 సంవత్సరంలో రూ. 5 కోట్లు, 1996-97 సంవత్సరంలో రూ. 5.69 కోట్లు, 1997-98 సంవత్సరంలో రూ. 14.63 కోట్లు, 1998-99 సంవత్సరంలో రూ. 18.28 కోట్లు, 1999-2000 సంవత్సరంలో రూ. 22.68 కోట్లు, 2000-01 సంవత్సరంలో రూ. 21.60 కోట్లు , 2001-02 సంవత్సరంలో రూ. 26 కోట్లు, దాదాపు గా రూ. 70 కోట్లు మేము ప్రపోజల్స్ చేయడం జరిగింది. ఆ విధంగా ఖర్చు పెడుతున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. 5 సంవత్సరాల కాంగ్రెసు వారి పాలనలో కేవలం ఖర్చు పెట్టింది రూ. 18 కోట్లు మాత్రమే. మేము ఖర్చు పెట్టింది. రూ. 70 కోట్లు. నల్గొండ ప్రాంతంలో మేము రూ. 124 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

( కాంగ్రెసు పక్షం వైపు గౌరవ సభ్యులు కొన్ని ఫోటోలను, ప్లే కార్డులను ప్రదర్శించారు.)

( అంతరాయం )

గోపాల్ గారూ, మీరు ఫోటోలను చూపకండి . ఈ ప్లే కార్డులను చూపనక్కరలేదు. వారిప్పుడు బాధపడుతున్నారు అధ్యక్షా. ఎందుకిప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లేదా అని. ఎందుకు మేము కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్నామా అని. మీరు బాధ పడే విధంగా ఫోటోలు ఎందుకు చూపిస్తున్నారు. మీరలా చేయకండి . దయచేసి, ప్లేకార్డ్సు చూపించకండి. ప్రజలు మిమల్ని చూసి బాధ పడుతున్నారు.

వెంకటరెడ్డి గారు చెప్పారు. ఆలేరు నుంచి తుంగతుర్తి వరకూ నాబార్డు నిధులు అడిగేరు. హైదరాబాదుకు కృష్ణా జలాలు తీసుకు రావడంలో ఏ ఏ ప్రాంతాలలో ఫ్లోరైడ్ ప్రాంతాలున్నాయో చూస్తే, దారి పక్కన నల్గొండలో 170 ప్రాంతాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో 144 ప్రాంతాలున్నాయి. మొత్తం 314 హేబిటేషన్సు ఉన్నాయి. ఇవి కృష్ణా వాటర్ స్కీములో కవర్ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. తుంగతుర్తి గురించి కూడా అడిగేరు. దానిని పరిశీలించి, ఏ విధమైన నిధులు సమకూర్చాలో గౌ.సభ్యులతో మాట్లాడి, పరిశీలించడానికి ప్రయత్నం చేస్తున్నాను.

నాగేందర్ గారు మాట్లాడుతూ దుర్గా వాటర్ స్కీంలో ఫ్లోరైడ్‌తో కలపవద్దని అన్నారు. నేను క్లబ్ చేస్తామని చెప్పలేదు. కాని, నరసింహయ్య గారు లొల్లి చేస్తున్నారు. జీవో 70లో ప్రస్తావన చేయలేదు. దానికి నరసింహయ్య గారు మాకవసరమని చెప్పారు.

గౌ.సభ్యులు నరసింహులు గారు మాట్లాడుతూ రూ.187 కోట్లు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఐదేళ్ల కాంగ్రెసు వారి పాలనలో దీని మీద ఎంత ఖర్చు పెట్టారు? వారు ఖర్చు పెట్టలేదన్న మాట వాస్తవం. భువనగిరి లో కూడా ఇస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో నీరు ఇవ్వాలని వారు చెప్పారు. ఖచ్చితంగా అందరితో మాట్లాడి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. గోపాల్ గారు మాట్లాడుతూ, మునిసిపల్ ఛైర్మన్ గారు, గౌ.శాసనసభ్యులు ...

( అంతరాయం)

వారికిది అలవాటైపోయింది. మేమొక జీవో ఇష్యూ చేసి, మా జిల్లాలో ప్రాజెక్టులకు డబ్బు కూడా ఎలకేట్ చేశాము. ఆ డబ్బును మేము ఎలొకేట్ చేయగానే కాంగ్రెసు వారు పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర మొదలు పెట్టినందుకు మహబూబునగరు జిల్లాకు ప్రాజెక్టులు ప్రారంభించడం జరిగిందని చెబుతున్నారు. ఎందుకీ రాజకీయం చేయడం? రాజకీయం చేయడం మంచిది కాదు.

గోపాల్ గారూ, ఒక నిముషం కూర్చోండి. రాజకీయం చేయకండి. వెంకటరెడ్డి గారు ఇదే హౌసులోకి స్పీకరు అనుమతి లేకుండా ఒక బాటిల్ నీరు తెచ్చారు. తీసుకువచ్చి ఎంత అధికంగా మాట్లాడేరో. గౌ. ముఖ్యమంత్రి గారిని గురించి కించ పరిచే విధంగా, గౌ.మంత్రులను, గౌ.శాసనసభ్యులను కించపరిచే విధంగా మాట్లాడేరు. ఈ నీళ్లు తాగండి, తాగితే చచ్చిపోతారు అన్నారు. నీళ్లు తాగితే చచ్చిపోరని వెంకటరెడ్డి గారికి తెలియదు. ఒక విషయం. ఫ్లోరైడ్ అన్నది క్రానిక్‌గా వాడితే వస్తుంది. 1930వ సంవత్సరం భారతదేశంలో ఆంధ్రరాష్ట్రంలో దీనిని క్యాటిల్‌లో కనుగొనడం జరిగింది. 1937వ సంవత్సరంలో ఇది పొదిలిలో హ్యూమెన్‌బీయింగ్‌లో కనుగొనడం జరిగింది. కొత్తగా ఈవేళ వచ్చింది కాదు. ఒకవైపు ఫ్లోరైడు బాధితుల గురించి పనులు ప్రారంభిస్తూవుంటే ఆ పనులను ఎలా చేశారని, నిరాహారదీక్ష చేస్తున్నారు. అయ్యా, 3 సంవత్సరాలుగా ఏం వర్క్సు ప్రజలకు అందుబాటులో లేవో, ఏ పనులు చేయలేరో అది, ఈనాడు చంద్రబాబునాయుడు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఓహెచ్చెస్ లేకుండా డ్రింకింగ్ వాటర్ ఇస్తున్నారు. మా వద్ద లెక్కలున్నాయి. ఏ ఊరికి ఎంత కరెంటు? రోడ్లు ఎన్ని? స్కూలు భవనాలెన్ని? హాస్పిటల్సు ఎన్ని? వాటర్‌షెడ్ కార్యక్రమాలెన్ని? చెరువుల మరమ్మతులు ఎన్ని? నీరు–మీరుకి ఎంత ఖర్చు పెట్టారు? ఈ రోజు నీరు–మీరు కింద ఖర్చు పెట్టడం మూలంగా మీ జిల్లాలో ఫ్లోరైడ్ ఎంత తగ్గింది? అన్నవి మనవి చేస్తున్నాను.

ఎందుకయ్యా, దీనిని మళ్లీ రాజకీయం చేయడం కోసం చేస్తున్నారు? రాజకీయం చేయడం కోసం గోపాల్ గారు, నిన్న కూడా పురుషోత్తమరెడ్డి గారు ఈ విధంగా చేస్తున్నారు. వారెందుకు ఇలా చేస్తున్నారో మాకర్థం కావడం లేదు. మేము రాము, మీరే వెళ్లి ఇన్ని మంచినీళ్లిచ్చి, ఇంత నిమ్మరసం ఇచ్చి, ఆయనను లేచి రమ్మని చెప్పండి. ఇక్కడ ఇంత డ్రామా ఆడేరు. కృష్ణారావు గారు కూడా డ్రామా ఆడేరు. డ్రామా ఆడి మహబూబునగరుకు స్పెషల్ ప్యాకేజీ ఇస్తేనే జైలు నుంచి బయటకు వస్తానని అన్నారు. ఆయన జైలులో ఏం చేసుకుంటారో అని హోం మినిస్టరు గారు భయపడ్డారు. చివరకు బయటకు వచ్చారు. ఈ డ్రామాలు బందు చేయండి. నాటకాలు బందు చేయండి. ప్రజలకు మేలు చేద్దాము. మంచి సజెషన్సు ఇవ్వండి. ఫ్లోరైడ్ బాధితులను ఆదుకునే విధంగా మంచి సజెషన్సు చెప్పండి. సలహాలు మంచివైతే తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ విషయం ముఖ్యమంత్రి

గారు పదే పదే చెబుతున్నారు. కనస్ట్రక్టివ్ సజెషన్సు ఇవ్వవలసిందిగా అపోజిషను పార్టీ వారిని కోరుతున్నాను. సలహాలు మంచివైతే, ప్రభుత్వం తీసుకోడానికి సిద్ధంగా ఉంది. ప్రతి దానినీ రాజకీయం చేయడం మంచిది కాదు.

డా. శివరాం గారు మాట్లాడుతూ చెప్పారు. అక్కడ ప్రకాశం జిల్లాలో సమస్య తీవ్రంగా ఉంది అన్నారు. ఆ జిల్లాకు ప్రత్యేకంగా ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. అవసరమైతే ఏ జిల్లాలో ఉన్నా అన్ని గ్రామాలలో సమాచారం తీసుకుని అధికారులతో సమావేశమై ఏ విధంగా చేయాలో తాత్కాలికంగా వెంటనే ప్రజలను ఆదుకోడానికి ఏం చర్యలు చేపట్టాలో ముఖ్యమంత్రి గారితో కూడా ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని, డబ్బులు అవసరమైతే వాటిని సమకూర్చుకుని, ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని ఇక్కడున్న గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

రాజలింగం గారు చేర్యాల గురించి చెప్పారు. ఖచ్చితంగా ఆ ప్రాంతంలో ఎక్కడ ఇబ్బంది వుందో అక్కడ ఆ ఇబ్బందుల నుంచి ప్రజలను కాపాడటానికి మేము శాయశక్తులా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ప్రతి దానికి ఈ ప్లే కార్డులను చూపడం, రాజకీయం చేయడం చేయవద్దని, 40 రోజులలో మీ వెంట వచ్చి, పనులు ప్రారంభించిన గౌరవ సభ్యులు ఈనాడు ఎందుకోసం నిరాహారదీక్ష చేస్తున్నారో మీకు తెలిసి వుండాలి. దయచేసి రాజకీయాలు మానుకోవాలని, మనందరం కూడా మంచి సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. మీరెక్కడికి రమ్మంటే అక్కడకు వస్తాను. ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలను పర్యటించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఎక్కడికి రమ్మంటే అక్కడకు వచ్చి, ఆ సమస్యను తీర్చడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం.
మ.2.00

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా సేపు పూర్తి రాజకీయ ఉపన్యాసం చేశారు. మాకు ఏమి అభ్యంతరం లేదు. డ్రామాలు, నాటకాలు అన్నారు, డ్రామాల నుంచి ఎవరు వచ్చారు, నాటకాల నుంచి ఎవరు వచ్చారు, మీకు తెలుసు, మాకు తెలుసు, రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికి తెలుసు అయ్యా,

(అంతరాయం)

Just look at the way the Minister is behaving. మంత్రి వ్యవహారం, ధోరణి, సరళి మంత్రికి సరిపడా వుందా? లేదా? మీరు చెప్పండి. The way he spoke for one hour -- సహచర శాసన సభ్యుడు, ఆత్మత్యాగం, ఆత్మబలి దానం చేయడానికి సిద్ధ పడితే , డ్రామాలు, నాటకాలు, సినిమాలు అంటారా అండీ? Is it proper? ఆయనగారు మాట్లాడింది అంతా వింతగా అనిపిస్తుంది. నిన్నగాక మొన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. పాపం ఇంతకుముందు అంతా కాంగ్రెస్ పార్టీ వాళ్లే అధికారంలో ఉన్నది. నిన్న మొన్న కాంగ్రెస్ నుంచి తెలుగు దేశం పార్టీ అధికారం తీసుకొన్న తరువాత వీళ్లకి మూడు రోజులో మమ్ములను ఇది చేయలేదు అది చేయలేదు చెప్పి అంటారు. మేము 40 రోజుల్లోనే ఈ కార్యక్రమం చేశారు అంటారు. 40 రోజుల్లో ఇంత కార్యక్రమం చేసిన వాళ్లు గడిచిన 20 సంవత్సరాలలో ఒక్క 5 సంవత్సరాలు తప్ప మిగిలిన 15 సంవత్సరాలలో తమరే కదా అధికారంలో ఉన్నది. 40 రోజుల్లో ఇంత పెద్ద మేలు చేసిన వాళ్లు 15 సంవత్సరాలల్లో ఎందుకు చేయలేకపోయారు. The proof of fooding is eating. అన్నీ చాలా గొప్పగా జరుగుతున్నాయి అట. నీరు-మీరు కార్యక్రమం బ్రహ్మాండంగా జరుగుతుంది. అందుకే ఫ్లోరిసెస్ తగ్గిపోయిందట, ఫ్లోరోసిస్ ఏమేరకు తగ్గిందో, పెరిగిందో అనేది మంత్రిగారికి కనపడడం లేదేమో ఫోటోలు చూసిన వాళ్ల అందరికి కళ్లకికట్టినట్లు కనపడుతున్నాయి, అనేక రకాలుగా చెప్పారు. కరెంటు వాడకం చాలా గొప్పగా పెరిగింది, తెలుగుదేశం పార్టీ ఘనకీర్తి అట. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు 13 గంటలు కరెంటు ఇస్తావుంటే ఇవాళ

కరెంటు 9, 7, 5 గంటలు సరఫరా చేస్తూ, మీరు ఎవరికి ఇస్తున్నారు అని అడుగుతున్నాను. పర్‌క్యాపిటా పవర్ కన్జంప్షన్ పెరిగిందని చెప్పి డబ్బాలు కొట్టుకుంటున్నారు. ఎవరికి వస్తుందండీ పవర్? అవసరమైన రైతాంగానికి రావడం లేదు.

(అంతరాయం)

గడచిన 7 సంవత్సరలాలో 2,700 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, 5,200 కోట్ల రూపాయలు లోను తీసుకొనివచ్చారు. అందులో మీరు అంతో ఇంతో ఖర్చు పెట్టారు. కాని పెట్టిన ఖర్చు దేనికి క్రింద ఖర్చు చేశారు. నీరు, మీరు కార్యక్రమం పేరు చెప్పి 26 కోట్ల రూపాయాలు నొక్కివేశారు. మీకు ఇవి అన్ని కనపడవా? ప్రజలకు గుక్కెడు మంచి నీరు అందించడానికి ఉద్దేశించిన బీబినగర్ పథకానికి 26 కోట్ల రూపాయలు వ్యయం చేసినా చుక్క మంచినీరు అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం వుంది. నల్గొండ జిల్లాలో భువనగిరి నియోజకవర్గం పరిధిలోని 115 గ్రామాల ప్రజలు మంచినీటి కోసం ఈ పథకానికి 1999లో ప్రారంభించారు.బీబీనగర్, భువనగిరి, చినమూసి చెరువులను నీటివనరులుగా వాడుకోవాలని నిర్ణయించారు. ఈ మూడు చెరువుల్లో అసలు నీరేలేదు. మీరు కాంట్రాక్టర్లకు మేలుచేయడం కోసమే ఖర్చు పెడుతున్నారు. నీరు మీరు కార్యక్రమం కోసం 1800 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. గడిచిన 7 సంవత్సరాలలో మీరు చెప్పిన లెక్క ప్రకారం 2,700 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మంచి నీరు లేవు నీరు, మీరు కార్యక్రమం క్రింద ఖర్చు పెట్టిన డబ్బు భూమిలో ఇంకిపోయింది, ఇది పరిస్థితి. 1992 సంవత్సరంలో డిఫ్లోరేషన్ ప్లాంట్సు పెడితే అవి 2 సంవత్సరాలు సక్రమంగా పనిచేస్తే గడచిన 8 సంవత్సరాలలో సక్రమంగా పనిచేయకపోతే దానికి బాధ్యత కాంగ్రేస్ పార్టీదా, చెప్పండి మంత్రిగారు? 1992 సంవత్సరంలో డిఫ్లోరేషన్ ప్లాంట్సు పెట్టడం తప్పా? అవి కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నంతవరకు మర్యాదగా పనిచేస్తే 1994 నుంచి ఇంతవరకు పనిచేయకపోతే దానికి కాంగ్రేస్ పార్టీ వాళ్లదే తప్పా? మా మీదే సమాధానం ఇచ్చారు మంత్రిగారు. The way he spoke – did he spoke like a Minister? మంత్రిగారు అనుకుంటారు కాంగ్రేస్ పార్టీని తిడితే సమస్య పరిష్కారం అవుతుంది, కాంగ్రేస్ పార్టీని తిడితే సమస్య పరిష్కారం కాదండీ, సమస్యకు సరైన జవాబు వస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఆ సమస్యను తీర్చడానికి మార్గాలు అన్వేషిస్తే సమస్య పరిష్కారం అవుతుంది ఆ కార్యక్రమం చేయండీ మంత్రిగారు. రాష్ట్ర ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. ఆ అధికారాన్ని ప్రజలకు మేలు చేసే విధంగా వాడుకోండి. That is what we want. అసలు అడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చింది, ఎందుకు? గౌరవ శాసన సభ్యుడు మనందరికి కొలీగ్, తన ప్రాంతానికి సంబంధించిన ప్రజలయొక్క బాధలుచూసి భరించలేక ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కోసం 147 కోట్ల రూపాయలు శాంక్షన్ అయిన పనులు త్వరితగతిని జరగాలి. అంతే కాకుండా జి.ఒ.ఎం .నెం . 70 ఇవ్వడం పూర్తిగా తప్పు ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రిగారు నల్గొండ జిల్లాకు వెళ్లినప్పుడు శాసన సభ్యుల అందరి ముందు , మీ తెలుగుదేశం పార్టీ పార్లమెంటుసభ్యులు ఈ జిఒఎంఎస్ నెం .70 తీసివేయమని ముఖ్యమంత్రిగారికి ఉత్తరం రాశారు, ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్న మేరకు ఈ కార్యక్రమాన్ని చేయండి అని ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రజాస్వామ్య బద్దంగా సత్యాగ్రహం చేస్తే తప్పు వచ్చిందండీ. కేవలం డ్రామాలు, సినిమాలు, నాటకాలు అంటారండీ. ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రజా సమస్యలు అన్నీ తీర్చండి, ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు ఆపండి, ఫ్లోరిసెస్ లేకుండా చేయండి, దానికి సంబంధించిన క్రెడెట్ అంతా మీరే తీసుకోండి మాకు అభ్యంతరం లేదు . కాని కేవలం ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి, మోసపూరిత మాటలతో కాలం వెళ్ల బుచ్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది తప్పు అని మటుకే అంటున్నాము. ఇండివిడ్యువల్ డిఫ్లోరేషన్ చిన్న చిన్న ప్లాంట్సు ప్రతి ఇండివిడ్యువల్ అవసరాలకు ఎన్ని కావాలంటే అన్నీ ఇస్తామని అంటారు. ఫిల్టర్లు ఇప్పుడు ఇస్తారట, గడిచిన 8 సంవత్సరాల నుంచి ఎందుకు ఇవ్వలేదు. మా అజ్ఞానం అపారం అనుకోండి మాకు ఇన్‌ట్రిక్సు అర్ధం కావు అనుకోండి, మాకు అర్ధం కానిది 8 సంవత్సరాల నుంచి కాంగ్రేస్ పార్టీ కాదు కదా? అధికారంలో ఉన్నది.

మ.2.10

అంతకుముందు అయిదు సంవత్సరాలో, ఏడు సంవత్సరాలో వీరే అధికారంలో ఉన్నారు. ఈరోజు ఎస్.సి., ఎస్.టి. కులాలవారికి 90% సబ్సిడి ఇస్తున్నారు. బిలో పావర్టీ లైన్ ఉన్నవారికి 50% సబ్సిడి ఇస్తామని అంటున్నారు. ఇన్ని రోజులు ఎందుకు ఇవ్వలేదు? The way the minister responses is absolutely మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, మన పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో ఆ పద్ధతులు ఉండకూడదు. ఇప్పటికైనా మేము కోరేది ఒకటే. మీరు తెస్తున్న కోట్లాది రూపాయల డబ్బు నీరు పేరు చెప్పి దుర్వినియోగం కాకుండా చూడండి. ఫ్లోరోసిస్ ఉన్న ప్రాంతాల్లో త్వరితగతిన ఈ కార్యక్రమాలు పూర్తయ్యేట్లు చూడండి. నల్గొండలో ఈ సమస్య ఉంది. జి.ఓ.ఎమ్.ఎస్. నెం.70 ఉంది. సుంకిశాలనుండి నీరు తెస్తే తప్పితే హైదరాబాదు సిటీకి నీటి సమస్య తీరదు. అక్కంపల్లినుండి నీరు తేవటం చేయవద్దని కోరుతున్నాను. స్పెసిఫిక్‌గా ఈ విషయం మీరు జవాబులో చెప్పండి. సహచర శాసనసభ్యుడు చేస్తున్న నిరాహారదీక్షను మీరు ఏమాత్రం అగౌరవపరచవద్దు. ఆయనతోపాటు ప్రజలతో ఎన్నికకాబడిన మునిసిపల్ ఛైర్మన్ కూడా దీక్ష చేస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. సమస్యను త్వరితగతిన తీర్చే కార్యక్రమం చేయాలి. ప్రజాస్వామ్యంలో పీపుల్స్ రిప్రజెంటేటివ్స్ చేయవలసిన కార్యక్రమం చేస్తున్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఉన్న ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా గాంధేయవాదంతో ఒత్తిడి తీసుకురావటం ఏవిధంగా తప్పు? దానిని నాటకం అని, సినిమా అని, డ్రామా అని మాట్లాడటం చాలా తప్పు. ఇటువంటి పదాలన్నీ విత్‌డ్రా చేసుకుని పద్ధతిగా, చక్కగా జవాబు చెప్పండి. Ultimately you are responsible to the people and we are also responsible to the people. Please bear with us. We are here only to play our role. అపోజిషన్ పార్టీగా, ప్రతిపక్షంగా మేము చేయవలసిన కార్యక్రమం మేము చేస్తున్నాము. If that is not correct మేము ఏమిచేయాలో మీరు చెప్పండి. గాంధేయపద్ధతిలో తప్ప వేరే పద్ధతిలో మేము ఏమైనా చేశామా? Don't redicule people, that too your own colleagues. కేవలం రెండు మాత్రమే తీర్చవలసిన సమస్యలు ఉన్నాయి. రూ.147 కోట్లకు సంబంధించిన స్కీమ్‌ను త్వరితగతిన పూర్తిచేసే కార్యక్రమం చేయటం, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.70ని విత్‌డ్రా చేయటం. వీటిపై మంత్రిగారు స్పెసిఫిక్‌గా జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా జిల్లా మంత్రివర్యులు ఉన్నారు. నేను, నల్గొండ ఎమ్.పి., మిగిలిన అందరు శాసనసభ్యుల ముందు 18వ విడత జన్మభూమి సందర్భంగా ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గంలోని భీమారం విచ్చేసిన రోజున జి.ఓ.ఎమ్.ఎస్.నెం.70 అమలుచేయను, సుంకిశాలనుండి నీరు తీసుకుపోతామని చెప్పారు. తాత్కాలికమని అంతకుముందు అన్న మాట చెప్పారు. తాత్కాలికమనే ప్రశ్నే ఇక పెట్టనని కూడా చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పింది చేయటంలేదు. ఈ విషయం క్లారిఫై చేయాలి. రెండవ విషయం ఏమంటే జి.ఓ.ఎమ్.ఎస్.నెం.70 రద్దుచేయకుండా తాత్కాలికంగా అక్కంపల్లినుండి నీరు తెస్తామని అంటున్నారు. అక్కంపల్లిలో చుక్క నీరు ఉందా? నీరు లేని చర్లనుండి హైదరాబాదుకు నీరు ఇస్తారా? సుంకిశాలనుండి చక్కగా నీరు ఇవ్వగలరు. అక్కంపల్లిలో చుక్క నీరు లేదు. ఎట్లా ఇస్తారు? నీరు లేని అక్కంపల్లినుండి హైదరాబాద్‌కు నీరు ఎట్లా ఇస్తారో చెప్పండి.

శ్రీమతి ఎ. ఉమామాధవరెడ్డి: అధ్యక్షా, గౌరవ రాజశేఖరరెడ్డిగారు బీబీనగర్ ప్రాజెక్ట్‌గురించి చెప్పారు. మాధవరెడ్డిగారు ఉండగా డ్రింకింగ్ వాటర్ కోసం బీబీనగర్ చెరువు, భువనగిరి చెరువులను తీసుకురావాలని ప్రాజెక్ట్‌లు చేపట్టారు. పనులన్నీ పూర్తయ్యాయి. వారు వెళ్లి ఊరూరు చూసుకుంటే పైప్‌లైన్ పనులు అయ్యాయా, లేదా అనేది తెలుస్తుంది. బీబీనగర్ నిండినట్లయితే రెండు సంవత్సరాలకు సరిపడా నీరు ఆ చెరువులో ఉంటాయి. గత రెండు సంవత్సరాలుగా నీరు లేని కారణంవల్ల ఆ ప్రాజెక్ట్‌ను మేము ఇంప్లిమెంట్ చేసుకోలేకపోయాము. పనులన్నీ పూర్తయ్యాయని తెలియచేసుకుంటున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. నిరాహారదీక్షలో ఉన్న మునిసిపల్ ఛైర్మన్‌పైన ఒక అభియోగం చేశారు. మా లీడర్‌గారు ఒక విషయం లేవనెత్తినప్పుడు మంత్రిగారు దానిని ఖండించారు. వాస్తవ విరుద్ధమైన విషయాలు చెప్పారు. మంత్రిగారు చదివి విన్పించారు. బీబీనగర్ స్కీమ్‌కు ముందు ఏవైతే రిజల్యూషన్స్ కావాలని అడిగారో ఆ రిజల్యూషన్స్

నల్గొండ మునిసిపాలిటీకి 28-10-2002 నాడు పంపించారు. 28-10-2002 నాడు వారు పంపిస్తే 31-10-2002 నాడు రిజల్యూషన్ పాస్ చేసి వారు పంపించారు. ఎక్కడ ఆలస్యం ఉంది? మూడు రోజుల్లో రిజల్యూషన్ పాస్‌చేసి పంపించారు. మునిసిపల్ ఛైర్మన్ మీద ఎలిగేషన్ చేస్తూ సంవత్సర కాలం ఆయన పంపించలేదు అంటూ మంత్రిగారు వాస్తవ విరుద్ధమైన విషయాలు చెప్పారు. మీవద్దకు రిజల్యూషన్ కాపీ పంపిస్తున్నాను. మునిసిపల్ కమిషనర్‌గారిని ఇప్పుడు ల్యాండ్ అడుగుతున్నారు. 2-01-2003 నాటి లెటర్ ఇది. ఇంకొకమంత్రిగారు లేచి బీబీనగర్ స్కీమ్‌గురించి చెబుతున్నారు. మునిసిపల్ మెట్రోపాలిటన్ వర్క్స్‌వారినుండి నీటి సోర్స్ లేకుండా ఈ సోర్స్‌కు టెండర్స్ పిలిచారు. బీబీనగర్ స్కీమ్‌కు నీటి సోర్స్ ఐడెంటిఫై చేయకుండా టెండర్స్ పిలిచారు. కోట్లాది రూపాయలను నాబార్డ్‌నుండి తెచ్చారు, ఇంకొకచోటనుండి తెచ్చారు. ఒక రూపాయి, రెండు రూపాయలు, లక్ష రూపాయలు కాదు, రూ.27 కోట్ల స్కీమ్ ఇది. మునిసిపల్ మెట్రో వాటర్ సప్లై వారిని నీరు ఇవ్వమని అడిగారు. 27-01-1998 నాడు సూపరింటెండింగ్ ఇంజనీర్‌గారిని అడిగారు. Tenders Notification No.AE3/SMP/4/97-98, Dt.5-3-98 నాడు టెండర్స్ పిలిచారు. అదే మెట్రోవాటర్ వర్క్స్‌వారు 25-5-1998 నాడు టెండర్స్ రిసీవ్ చేసుకున్నారు. మెట్రోవాటర్ వర్క్స్‌నుండి 14-7-1998 నాడు రిప్లై వచ్చింది. గవర్నమెంట్ కూడా 29-7-1998 నాడు క్వశ్చన్ చేసింది. టెండర్స్ 10-8-1998 నాడు ఫైనలైజ్ చేశారు. వారిపై గవర్నమెంట్ ఏమి చర్యలు తీసుకుంటుంది? రూ.27 కోట్లు రెండు సంవత్సరాలుగా ఐడిల్‌గా పడిపోయి ఉంది. అంత డబ్బు ఏరులో పోసినట్లు అయినది. దుర్వినియోగం అయిన డబ్బుగురించి మంత్రిగారు ఆరాతీసి చర్యలు తీసుకోవలసిందిపోయి ఇక్కడ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది దేనిగురించి? నల్గొండలో నీటి సప్లైగురించి అడిగాము. అందుకొరకు అక్కడ నిరాహారదీక్ష చేస్తున్నారంటే ఏవేవో చెబుతారు. మంత్రిగారి సమాధానంలోనే ఉంది కాబట్టి నేను బీబీనగర్ స్కీమ్‌గురించి అడుగుతున్నాను. లేకపోతే ఈ బీబీనగర్ స్కీమ్‌గురించి అడిగి ఉండే వాడినే కాదు.
మ.2.20

అధ్యక్షా, బీబీనగర్ స్కీమ్ గురించి, ఆ చైర్మన్ గురించి మంత్రి గారే కామెంట్ చేశారు. కాబట్టి మీరు సోర్స్ లేకుండా ఆ స్కీమ్‌ను రు.27 కోట్లతో ఏవిధంగా ఫైనలైజ్ చేశారు? ఆ రు.27 కోట్ల ప్రాజెక్టు ఈ రోజున idleగా వుంది. ఆ డబ్బు దుర్వినియోగం అయ్యింది. కాబట్టి ఆ విషయమై సంబంధిత అధికారుల మీద ఏమి చర్య తీసుకుంటారు? నా దగ్గర dates తో సహా ఇఉ గారి రిపోర్ట్ వుంది.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు ......

(అంతరాయం )

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మంత్రి గారు ఇస్తున్న రిప్లై సరియైన ఆర్డర్‌లో లేకపోతే నేను పాయింటాఫ్ ఆర్డర్ ఇచ్చాను. అధ్యక్షా, నేను ఆ రిపోర్ట్ మీ ద్వారా మంత్రి గారికి పంపుతాను దానికి మంత్రి గారిని సమాధానం చెప్పమనండి.

చైర్మన్ః ఏమిటండీ ఇది?......

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, Am I speaking out of the way. బీబీనగర్ స్కీమ్ గురించి, చైర్మన్ గురించి పంచాయతిరాజ్ శాఖ మంత్రి గారు మెన్షన్ చేశారా లేదా? బీబీనగర్ స్కీమ్ గురించి నల్గొండ మునిసిపల్ చైర్మన్ గురించి

మంత్రిగారే కామెంట్ చేశారు. మంత్రి గారు అన్నీ సత్య దూరమైన విషయాలు మాట్లాడుతున్నారని దాని మీద పాయింటాఫ్ ఆర్డర్ లేవనెత్తి నేను మాట్లాడుతున్నాను. నేనేమీ తప్పు మాట్లాడడం లేదే?

CHAIRMAN: Is it a Point of Order?

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, సభలో లేని వ్యక్తి మీద... అదీ నిరాహార దీక్ష చేస్తున్న తోటి శాసనసభ్యునిపై సత్యదూరమైన మాటలు మాట్లాడితే దాని గురించి మాట్లాడడానికి నే ను పాయింటాఫ్ ఆర్డర్ లేవనెత్తాను. అది తప్పంటారా?

CHAIRMAN: Point of Order can never be like this.

DR. M.V.MYSOORA REDDY: How can it be? What is the subject raised in the Adjournment Motion you may please see. బాధ్యతాయుతమైన పదవిలో వున్న మంత్రి గారు సభను తప్పుదోవ పట్టించే విధంగా తప్పు సమాధానాలు చెబుతుంటే దాని గురించి నేను మాట్లాడుతున్నాను. అంతలో మీరు మైక్ కట్ చేస్తే ఎలా సార్?

CHAIRMAN: You are not concerned with the Adjournment Motion.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మంత్రి గారు చెబుతున్న విషయాలను బట్టి నేను అడుగుతున్నాను. ఇవన్నీ ఎందుకు గానీ అధ్యక్షా, ..... నేను సి.ఇ. గారి రిపోర్టు పంపిస్తున్నాను. అదేవిధంగా రిజల్యూషన్ కూడా పంపిస్తున్నాను.ఆ ల్యాండ్‌కు సంబంధించిన డీటెయిల్స్ అవన్నీ పంపిస్తున్నాను తమరికి. వాటిని మంత్రి గారికి పంపించి వాటిపై పిన్ పాయింట్‌గా సమాధానం చెప్పమనండి. నేను పంపించినవి మళ్లీ నాకు పంపించండి అధ్యక్షా....ఎందుకంటే వేరే కాపీలు లేవు నా దగ్గర . అధ్యక్షా, మీరు చేస్తున్న పనులు ఏమిటి? మీ రెవిన్యూ రిసీట్స్ ఏమిటి? ఇవి చెప్పమనండి. ఈ పనులు అప్పులతో చేస్తున్నారా? మీకు వచ్చే ఆదాయం ఏమి చేస్తున్నారు? మీ రెవిన్యూ రిసీట్స్ ఏమి చేస్తున్నారు? ఈ వివరాలు చెప్పమనండి అధ్యక్షా? ఊరికే అలిగేషన్స్ చేస్తే ఎలా అధ్యక్షా?

డా.ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు దబాయించడానికి చాలా ప్రయత్నం చేస్తున్నారు. దబాయిస్తే అవాస్తవాలు వాస్తవాలు అవుతాయని ఎంతో ప్రయత్నం చేసి దబాయించాలని చూస్తున్నారు. అధ్యక్షా, నేను ఛైర్ పర్సన్ సంతకం చేసిన రిజల్యూషన్ చదువుతాను. కౌన్సిల్ రిజల్యూషన్ నెం . 353 ఆ రిజల్యూషన్‌లో క్లియర్‌గా మెన్షన్ చేశారు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

చదువుతాను. అది కూడా చదువుతాను. ఓపికుండాలండీ.... చదివేంత వరకు ఓపిక లేకపోతే ఎలా?

( కాంగ్రెస్ సభ్యుల నుండి మళ్లీ అంతరాయం)

అధ్యక్షా, ENC అంటే గవర్నామెంటు కాదా అధ్యక్షా? ENC 5.10.2001 నాడు రిజల్యూషన్ పంపమని లెటర్ రాస్తే మీరు పంపకుండా అశ్రద్ధ చేశారు. ఎందుకు పంపడం లేదని మళ్లీ ఇంకొకసారి అడిగిన తరువాత కానిపంప లేదు. అడిగిన వెంటనే పంపకుండా ఆలస్యంగా పంపించి ఏదో ఘనకార్యం చేసినట్లు చెబుతున్నారు. what is this? అధ్యక్షా, మైసూరా రెడ్డి గారికి ఆ రిజల్యూషన్ కాపీని పంపిస్తున్నాను. చూసిన తరువాత మాట్లాడమనండి. I am prepared for the debate.

( కాంగ్రెస్ సభ్యుల నుండి మళ్లీ అంతరాయం)

అధ్యక్షా, బీబీనగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడారు. ఈ బీబీనగర్ ప్రాజెక్టును రూపొందించినప్పుడు బీబీనగర్ చెరువులో ఫుల్‌గా నీళ్లున్నవి. ఆ చెరువు ఒకసారి పూర్తిగా నిండినట్లయితే రెండేళ్ల వరకు ఆ నీళ్లు సరిపోతాయి. మీకు శాశ్వతంగా కరువు వుండాలని వుంటుంది. మేము రాష్ట్రం ఎప్పుడూ సుభిక్షంగా వుండాలని కోరుకుంటాము. కాని మీరు మాత్రం ఆ విధంగా కోరుకుంటారు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, నేను సి.ఇ. గారి రిపోర్టు మీకు పంపించాను... మంత్రి గారికి ఇవ్వమని...

చైర్మన్ః అది మంత్రి గారికి పంపించాసండీ.

DR. N. JANARDHAN REDDY: I will give answer. I am prepared to answer.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, నేను సి.ఇ. గారి రిపోర్టు మంత్రి గారికి పంపించింది దాని గురించి మాట్లాడడానికే కదా! దాని గురించి చెప్పమనండి.

చైర్మన్ః మైసూరా రెడ్డి గారూ! That is not the subject matter now.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఎన్నో గ్రామాల్లో నీరు మూసీ నది వల్ల కలుషితమై పోవడం వల్ల ఆ గ్రామాల్లోని ప్రజలను ఆదుకోవాలని ఆ రోజు బీబీనగర్ చెరువులో నీళ్లు పూర్తిగా వున్నందువల్ల ఆ ప్రాజెక్టుకు రూపకల్పన చేయడం జరిగింది. Submersion ప్రాజెక్టు కింద దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి శాంక్షన్ కూడా తీసుకోవడం జరిగింది. ఆ చెరువు ఒక్కసారి నిండితే రెండేళ్ల వరకు ఆ చెరువులో నీళ్లుంటాయన్న వుద్దేశంతోఆ ప్రాజెక్టుకు రూపకల్పన చేయడం జరిగింది. ఒక వేళ ఆ చెరువులో నీళ్లు లేకపోయినా మెట్రోవాటర్ నుండి నీరివ్వడానికి ఆల్టర్‌నేట్‌గా ఒక సోర్స్‌ను అడగడం జరిగింది. ఆవిధంగా ఆ బీబీనగర్ ప్రాజెక్టు పనులను చేపట్టడం జరుగుతుందని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్! నేను సి.ఇ. గారి రిపోర్టు మంత్రి గారికి పంపించింది దాని గురించి మాట్లాడడానికే కదా! దాని గురించి చెప్పకుండా ఏదేదో చెబుతూ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. దాని గురించి చెప్పమనండి. లేకపోతే నా పేపర్లు నాకు ఇవ్వమనండి.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత 20 ఏళ్లలో కేవలం ఐదేళ్లు తప్పించి మిగతా సమయమంతా మీరే పరిపాలించారని అన్నారు. ఈరాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తెలుగుదేశం పాలనలోనే జరిగిందితప్ప వాళ్ల కాలంలో జరిగింది ఏమీ లేదంటే ఒప్పుకోవడం లేదు. మీ ఐదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏమి చేశారు? ముఖ్యమంత్రులను మార్చుకుంటూ ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధి గురించి పూర్తిగా మరచిపోయారు. ఈ రాష్ట్ర ప్రజలను విస్మరించారు. వారి సమయాన్నంతా వారి గద్దెలు కాపాడుకోవడానికే వినియోగించారు తప్ప రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించింది ఏమీ లేదు. అందరు ముఖ్యమంత్రులను దింపిన దానిలో మన సారు (డా.వైస్.రాజశేఖర్ రెడ్డి గారినుద్దేశించి) పాత్ర వుంది అధ్యక్షా, ఇది నేను అనడం లేదు అధ్యక్షా, గతంలో చెన్నారెడ్డి గారే అన్నారు. అదేవిధంగా..... అధ్యక్షా, ఈ బీబీనగర్ ప్రాజెక్టుకు సంబంధించి రు.26 కోట్లమేరకు పనులు జరుగుతున్నాయి. ఈ బీబీనగర్ ప్రాజెక్టుకు రు.147 కోట్ల ఖర్చుతోచేపడుతున్న అఖు కెనాల్ నుండి నీరు ఇవ్వడం జరుగుతుంది. దాని కోసం రు.17 కోట్లు అదనంగా ఖర్చుచేసి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

మ.**2.30**

ఆనాడు మేము పదమూడు గంటలపాటు కరెంటు ఇచ్చామని రాజశేఖర్‌రెడ్డిగారు అంటున్నారు. 93-94లో వాళ్లు ఇచ్చిన కరెంటు ఎలా వుందంటే, ఐదు నిముషాలు కరెంటు వస్తే, అర్థ గంట పోయేది, రైతులు చేన్లను ఎండపెట్టుకుని దిక్కుతోచకుండా వుంటే, మహబూబ్‌నగర్ జిల్లాలో పదమూడు సీట్లుంటే మీకు ఒక్క సీటు కూడా దక్కని ఘనత గల కరెంటు మీది. ఒక్క సీటు కూడా మీరు గెలవలేదు. మేము గత ఎనిమిది సంవత్సరాల నుంచి కరెంటు సక్రమంగా ఇస్తున్నాం . పంటలు కాపాడుకోవడానికి సరైన కరెంటును ఇచ్చాం, అది గుర్తించుకోవాలని సవినయంగా మీకందరికీ మనవి చేస్తున్నాను. మంత్రిగా నేను ఎలా మాట్లాడాలో నేర్చుకోమన్నారు, అది కూడా రాజశేఖర్‌రెడ్డిగారన్నారు. రాజశేఖర్ రెడ్డిగారూ, నేను డిడిఆర్‌సి ఛైర్మన్‌గా వున్నపుడు మీరు ఎలా మాట్లాడారో నాకు తెలుసు, మొత్తం కడప జిల్లా వాసులంతా విన్నారు. మీరు నాకు చెప్పవలసిన పని లేదు. ఈరోజు ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం ఇచ్చారు, ఇక ముందుకూడా ఇస్తారు. ఎందుకంటే ప్రజలకు మామీద తప్ప మీమీద ఎన్నటికీ విశ్వాసం వుండదు. మీ పార్టీ అధికారంలోకి వస్తే ఎవరు ముఖ్యమంత్రిగా వుంటారో, ఎప్పుడుంటారో, ఎప్పుడు పోతారో తెలియదు. మీకు ఒక విజన్ వుండదు, మీరు ఏ పనీ చేయలేరు, అందుకోసం ....................

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఈరోజు ఇక్కడ హౌస్ నడుస్తోంది. అసెంబ్లీలో స్పెషల్ మెన్షన్ క్రింద మీరు దయతో వారికి పర్మిషన్ ఇచ్చారు. స్పెషల్ మెన్షన్ క్రింద చర్చించి తర్వాత కూడా వీళ్లు ఈవిధంగా చేయడం భావ్యం కాదు. ఈ సభ మీద వీరికి గౌరవం వుందా? అసెంబ్లీ నడుస్తున్నపుడు ఇక్కడ ఏదైనా సాధిస్తే సాధించాలి గాని బయటకు వెళ్లి హంగర్ స్ట్రైక్ చేస్తామంటే ఎలా? దీనికి వాళ్లనే సమాధానం చెప్పమనండి. ఇక్కడ వున్న హౌస్ మీద వారికి గౌరవం లేదా? అసెంబ్లీ మీద నమ్మకం లేదా? హౌస్ నడుస్తున్నపుడు వాళ్లు ఆవిధంగా హంగర్ స్ట్రైక్ చేసి సమర్థించుకోవడం సరైన విధానం కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి, డా. ఎం . తిప్పేస్వామి, శ్రీ దోసపాటి గోపాల్ గార్లు పోడియం వద్దకు వెళ్లి మంత్రి చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేయసాగారు.)

ఛైర్మన్: దయచేసి వెళ్లి కూర్చోండి, ఇప్పటికే చాలా సమయం అయింది.

(ఛైర్మన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి, డా. ఎం . తిప్పేస్వామి, శ్రీ దోసపాటి గోపాల్ గార్లు తమ తమ సీట్లకు వెళ్లి ఆశీనులయ్యారు.)

డా.ఎన్. జనార్థన్‌రెడ్డి: అధ్యక్షా, ఇండివిడ్యువల్ డొమెస్టిక్ ఫిల్టర్స్ గురించి అడిగారు. మేము ఆల్‌రెడీ పదకొండు వేల డీఫ్లోరైడేషన్ డొమెస్టిక్ ఫిల్టర్స్ ఇవ్వడం జరిగింది. మేము ఈరోజు కొత్తగా ఇవ్వడం లేదు, ఒక్క నల్గొండ జిల్లాలోనే వాటన్నింటినీ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. జీ.ఓ. 70 ను రద్దు చేయాలని అంటున్నారు. మేము క్లియర్‌గా చెప్పాం, సుంకిశాల నుంచి వాటర్‌ను తీసుకొస్తామని చెప్పాం . మాకు రెండు వర్కింగ్ సీజన్లు కావాలని చెబుతున్నాం . అక్కంపల్లి నుంచి కూడా అవసరమైతే ఎన్ని చర్యలు తీసుకోనైనా తెస్తాం . వాళ్లు అన్నారు ఒక్క చుక్క నీరు కూడా అక్కడ లేదని. అవసరమైతే బోటు మీద మోటార్లు వేసి అక్కడి నుంచి అక్కంపల్లికి తీసుకుని వచ్చి ఇవ్వడానికి అవకాశం వుంది. విధానాలు మాకు తెలియవని వారు చెప్పడం కరెక్ట్ కాదు. ఈనాడు రాజశేఖర్‌రెడ్డిగారు కోరారు, రూ. 147కోట్ల స్కీమును త్వరితగతిన పూర్తి చేయాలని. We are committed for this. ఖచ్చితంగా ఆ ప్రాంతంలో వున్నటువంటి ప్రజలను ఆదుకోవడానికి మేము సిద్ధంగా వున్నాం . రూ. 30కోట్లు ఒకటి, రూ. 19 కోట్లు ఇంకొకటి, ఇవే గాకుండా మళ్లీ రూ. 45 కోట్లు ఇప్పుడు పోస్ట్ చేశాం . మాకు చిత్తశుద్ధి వుంది. అధ్యక్షా,

రాజశేఖర్‌రెడ్డి గారి నోట గాంధేయవాదం వస్తుంటే నాకు చాలా సంతోషంగా వుంది. నరసింహయ్యగారు మాట్లాడుతూ, తాత్కాలికంగా ఎలా చేస్తారని అన్నారు. కావాలంటే బోటుమీద మోటార్లు పెట్టి అక్కంపల్లికి కొడతాం, అక్కడి నుంచి తీసుకొస్తామయ్యా నరసింహయ్యా . మాకు ఆ శక్తి వుంది, మాకు ఆ యుక్తి వుంది, మాకు ఆ తెలివి వుంది, తీసుకొస్తాం . దయచేసి రాజకీయం చేయవద్దని వీళ్లందరికీ మనవి చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులను కోరుతున్నాను, వెంకటరెడ్డిగారిని, మున్సిపల్ ఛైర్మన్‌ను దీక్ష విరమించమని చెప్పండి. ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళదాం, వారితో మాట్లాడిస్తాను, ఆయన నియోజకవర్గంలో ఏవైనా సమస్యలుంటే చర్చిద్దాం . అధ్యక్షా, వాళ్లు ముందు ఏమన్నారంటే, మేము ఫ్లోరైడ్ సమస్య గురించి హంగర్‌స్ట్రైక్ చేస్తున్నామన్నారు. ఇప్పుడు జీ.ఓ. నెం . 70 ను రద్దు చేయాలని కోరుతూ హంగర్‌స్ట్రైక్ చేస్తున్నామని అంటున్నారు. ఎందుకు మీకు consistency వుండదు? ఒకసారి పేపర్లు తీయండి తెలుస్తుంది. మీరెందుకు ఇలా మారుతారు? ఇదంతా నాటకం, డ్రా అని నేనంటే తప్పని మీరంటారు. ఎవరిని మోసం చేయడానికి ఇదంతా? మాప్రభుత్వం కమిటెడ్‌గా వుంది, ఫ్లోరోసిస్ ను ఈరాష్ట్రంలో ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా వున్నాం . గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈనాడు మేము చేయడానికి సిద్ధంగా వున్నాం . రాజకీయాలకు అతీతంగా మనమందరమూ వ్యవహరించి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని, దయచేసి రాజకీయం చేయవద్దని గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 5.00 p.m. today i.e. the 11th day of March, 2003.

**(Then the House adjourned at 2.36 p.m. to meet again at 5.00 p.m. today i.e. the 11th day of March, 2003. )**

**************

***(THE HOUSE RE-ASSEMBLED AT 5.00 P.M. WITH SRI M.V.KRISHNA RAO IN THE CHAIR)***

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః సార్, ఇంత అన్యాయం చేయకూడదు, ప్రజాస్వామ్యానికి కొన్ని విలువలుంటాయి. With due respect to the Chair, ఇది నాలుగవసారి సార్, ఈ సెషనలో అన్యాయం జరుగుతోంది. అపోజిషన్‌గా వుండి మా వాణి ఏదైతే వినిపించాలనుకుంటున్నామో, డెమోక్రటిక్‌గా ఏదైతే మేము ప్రొటెస్ట్ చేయాలనుకుంటున్నామో ఆవిధంగా చేయడానికి అవకాశం లేకుండా పోతోంది. మేము మీకు ముందుగా తెలియజేశాం . This is happening fourth time. ఒకసారి కృష్ణారావు గారిని అరెస్ట్ చేసిన సందర్భంలో జరిగిన చర్చలో ఆరోజు చివరి మాటగా ప్రొటెస్ట్ చేయడానికి మాకు అవకాశం లేకుండా అర్థాంతరంగా సభ వాయిదా పడింది. రెండవ సారి బడ్జెటు డిస్కషన్ సమయంలో కూడా ఇదే విధంగా జరిగింది. మళ్లీ ఈవేళ కూడా ఇదే విధంగా జరిగింది. ఈరోజు కనీసం మా ప్రొటెస్ట్ చెప్పడానికి అవకాశం లేకుండా, మీరు డెమోక్రటిక్‌గా పార్లమెంటరీ సాంప్రదాయాలలో వచ్చినంటువంటి.....................

(అంతరాయం)

ఇప్పుడు కూడా ఇంత అన్యాయం జరిగిన తర్వాత కూడా మా నోరు మూయిస్తారా సార్?

ఛైర్మన్ః అలా మీరు అనుకుంటున్నారు. You please listen to the Chair.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః దయచేసి మీరు ఒకటి వినండి సార్. బయట ఏమంటున్నారంటే, మీరు అపోజిషన్ వాళ్లు, మీరు మాట్లాడేటపుడు ట్రెజరీ బెంచీలలో వున్న వాళ్లు మాట్లాడుతుంటారు, కూర్చున్న స్పీకర్లు కూడా మాట్లాడుతుంటారు, మీరు మాట్లాడేది అసలు వినిపించదని అంటున్నారు. నేను మీకు అప్పీల్ చేస్తున్నాను. చాలా స్ట్రాంగ్ ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తున్నాము. దయచేసి మీరు భవిష్యత్తులోనైనా ఇటువంటివి జరగకుండా చూడాలి. పార్లమెంటరీ సాంప్రదాయాలను ఇక్కడ కాలరాస్తుంటే ఎలా సార్? సార్, ఈరోజు కూడా మేము వచ్చి తమరికి చెప్పడం జరిగింది. నేను లాస్ట్‌లో రిక్వెస్ట్ చేశాను, అర్థాంతరంగా హౌస్‌ను వాయిదా వేయవద్దని రిక్వెస్ట్ చేశాను. మేము ప్రొటెస్ట్ చేస్తామని మా లీడర్‌గారు, మేమంతా నిలుచొని వుంటే సభ అర్థాంతరంగా వాయిదా వేశారు, ఇది చాలా అన్యాయం . ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం తప్ప మరొకటి కాదు. దయచేసి ఇంకొకసారి ఈవిధంగా జరగకుండా చూడండి. ఇప్పుడు జరిగిన దానికి మేము చాలా మనస్తాపానికి గురయ్యాం, చాలా అన్యాయం జరుగుతోంది. సార్, ఇక్కడ మా సొంత విషయాలను మాట్లాడతామా? సబ్జెక్ట్ గురించి మాట్లాడతామే తప్ప వేరే విషయాలు మాట్లాడం కదా. దయచేసి You should come to our rescue. ప్రతి సందర్భంలో కూడా ఇదే విధంగా వాళ్లు They cannot take all the things granted. నేను ఒక్కటే చెబుతున్నాను. మంత్రిగారు అసందర్భమైన మాటలన్నీ మాట్లాడుతున్నారు. మేము ఇచ్చిన వాయిదా తీర్మానమేమిటి? ఆయన మాట్లాడిందేమిటి? 1989

నుంచి జరిగిన చరిత్ర మాట్లాడారు. ఈరోజు వీళ్లు ఫ్లోరైడ్ సమస్య గురించి మాట్లాడకుండా, అదే విధంగా జీ.ఓ. నెం . 70 ను రద్దు చేయకుండా ఏవేవో మాట్లాడుతున్నారు. ఒక ఎంఎల్ఏ నిరాహార దీక్ష చేస్తున్నారు, దాని గురించి మాట్లాడకుండా వేరే విషయాలు గంటల తరబడి మాట్లాడుతున్నారు. వాళ్లకు చెప్పకుండా మా నోళ్లు మూయిస్తున్నారా? వాళ్లు కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తుంటే వాళ్లకు గంటలకు తరబడి సమయం ఇస్తున్నారు. ఇది చాలా తప్పు సార్. ఇది సరైనది కాదు. ఇటువంటి సమయంలో మీరు దయచేసి మా రెస్క్యూకు రావాలి సార్. ఆరు రోజుల నుంచి ఒక శాసన సభ్యుడు హంగర్ స్ట్రైక్‌లో కూర్చుంటే ఎంత చులకనగా మాట్లాడారండీ వీళ్లు ! Is it the way? మీరు మా రెస్క్యూకు రాకపోతే ఇక ఎవరు వస్తారు?

ఛైర్మన్ః మీరు రానిస్తున్నారా? ముందు దయచేసి అందరూ కూర్చోండి. Let me tell you as to what has happened in the morning. Please listen to me. What is this? Today, what has happened, I will tell you. ప్రొద్దున డిస్కషన్ అంతా అయిపోయింది. మినిష్టర్‌గారు రిప్లై పూర్తి చేసే ముందు వచ్చి చెప్పారు వై.ఎస్. గారు మాట్లాడతారని. సరే, మాట్లాడమన్నాను. డిస్కషన్ అయిపోయిన తర్వాత I wanted to adjourn. మినిష్టర్‌గారు మాట్లాడిన తర్వాత వై.ఎస్. గార్కి నేను ఛాన్స్ ఇచ్చాను. ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడిన తర్వాత మినిష్టర్ గారు రిప్లై ఇచ్చారు. తర్వాత నేను హౌస్‌ను ఎడ్జోర్న్ చేశాను.

(INTERRUPTIONS)

DR.P.LAXMAIAH(Jangona): When the Leader of the Opposition stands, how can you adjourn the House?

CHAIRMAN: Do not raise questions like that. Don't think that everybody is innocent. You should know the Rules before you question? You have no right to question. You should know the Rules before you question.

DR.Y.S.RAJASEKHARA REDDY: The way Democracy is being throttled, ఇది చాలా తప్పు అధ్యక్షా, మీరు ఇటువంటి పని చేస్తారనే అనుమానంతో మా సభ్యుడు ................

CHAIRMAN: You are trying to raise insinuations against the Chair. After 1.30 p.m., I have a liberty to adjourn the House. I have given you ample chance. First, you are initiating the subject. Then on somebody raising some points, you are asking for clarifications. You are utilising it. Again after Minister's speech, you are asking for clarifications and you are utilising. Thereafter, as a protest, you are repeating the entire lot. It is not supposed to be done. By way of protest, you can utilise two or three minutes. Even then, several times, I have allowed you to speak for more than twenty minutes. If you think that we are not doing properly, it is unfortunate.

Dr. G.CHINNA REDDY: Sir,

CHAIRMAN: Chinna Reddy Garu, I am not giving you chance.

(INTERRUPTIONS)

SRI N.RAGHUVEERA REDDY: When we are not satisfied with the answer, is it not our democratic right to protest?
సా. 5.10

CHAIRMAN: I would like to draw your attention to the Rules. In our Rules, there is no provision for protest. But as a convention, we are allowing you.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, this is supposed to be very august House. ఈ రాష్ట్రానికి సంబంధించిన అత్యున్నతమైన ప్రజాస్వామిక సంస్థ. ఇటువంటి ప్రజాస్వామిక సంస్థ ప్రజాస్వామికబద్ధంగా పని చేసే అవసరం ఉందా, లేదా? వెల్. రూల్స్‌లో ప్రొటెస్ట్ చెయ్యడానికి ఉందా, లేదా, కన్వెన్షన్స్ ప్రకారం ఉందా, లేదా అనేవి టెక్నికాలిటీస్. అల్టిమేట్‌గా ప్రజల వాణి ఈ సభ ద్వారా ఏ మేరకు వినిపిస్తోందనే విషయాలు ప్రతి ఒక్కరూ గమనించవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు అంటే ఎర్లియర్ సెషన్స్ గురించి కాదు. ఈ సెషన్‌లోనే నాలుగు సార్లు ప్రధాన ప్రతిపక్ష పార్టీకి, మిగతా ప్రతిపక్ష నాయకులకు ఒక ఇష్యూ డిస్కషన్ పైన చర్చ పూర్తి అయిన తరువాత ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన లేదా వాకౌట్‌కు అవకాశం ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం. ఇంతకు ముందు రఘువీరా రెడ్డిగారు చెప్పారు. This is the fourth time in this particular Session. ఇంతకు ముందు గవర్నర్ అడ్రస్ టైంలో, కృష్ణారావుగారి ఇష్యూలో జరిగింది. ఈ పర్టిక్యులర్ ఇష్యూలో మీ మీద చాలా ప్రెషర్ వస్తుందనే ఉద్దేశంతోనే, ప్రభుత్వ పక్షం నుండి వస్తుందని, ట్రెజరీ బెంచెస్ నుంచి ప్రెషర్ వస్తుందని, స్లిప్స్ వస్తాయని, ఇషారాలు వస్తాయని, పైరవీలు చేసే వారు వస్తారని, అటువంటి ప్రెషర్స్ వస్తాయని, మా సభ్యుడు రఘువీరా రెడ్డిగారు ప్రొటెస్ట్‌కు అవకాశం ఇవ్వండి అని అడిగారు. ఈ రకమైన ప్రెషర్స్ ఓపెన్‌గా అందరికీ కనిపిస్తున్నాయి. టీవీలలో చూస్తున్నారు. రఘువీరా రెడ్డిగారు మీ వద్దకు పర్సనల్‌గా వచ్చి అడిగారు. అడిగిన తరువాత కూడా, చర్చ పూర్తవుతుందని మీ దృష్టిలో ఉన్నప్పుడయినా, ప్రతిపక్షనాయకుడిగా నేను లేచి నిలబడింది కూడా గమనించకుండా, కావాలని చూడకుండా, ఈ పక్కకు తల తిప్పకుండా, సభను అర్ధాంతరంగా వాయిదా వేశారు. It is nothing but killing Democracy. ప్రజాస్వామ్యంలో ఇటువంటి కార్యక్రమాలు జరగకూడదు.

( అధికార పార్టీ సభ్యులు శ్రీ కాగిత వెంకట్రావు, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి తదితరుల నుండి అభ్యంతరాలు)

ఈ రోజు మీరు చేసింది ఛైర్‌కు ఏ మాత్రం సమంజసంగా లేదు. You definitely owe us an explanation. మామూలు పరిస్థితులలో we are not supposed to question the Chair. We are not intending to question the Chair. But we really seek an explanation from you.

ఛైర్మన్ః రాజశేఖర రెడ్డిగారూ దయచేసి వినండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  మీరు కానీ మేము కానీ, సభ అంతా కానీ we are all answerable to the people. People are supreme to us.   ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థలు పనిచేస్తున్నాయా, లేదా అనేది తెలుసుకోడానికి ఉంది. మరొక విషయం ఉంది. మేము మాట్లాడేటప్పుడు మీరు ఇంటర్‌ఫియర్ అవుతారు. అధికార పక్షానికి ....

CHAIRMAN: You have made your point.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మీరు మా పట్ల, వారి పట్ల ఖచ్చితంగా తేడా చూపిస్తున్నారు.  మేము మాట్లాడేటప్పుడు మీరెందుకు ఇంటర్‌ఫియర్ అవుతారు?

ఛైర్మన్ః  రాజశేఖర రెడ్డిగారు నేను చెప్పేది వినండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  రికార్డ్స్ చూడండి. ఈ ప్రొసీడింగ్స్ చూసే వారిని అడగండి. ఏ ఒక్కరినయినా వారు మాట్లాడేటప్పుడు ఇంటరప్ట్ చేస్తారా? మేము మాట్లాడేటప్పుడు ఎందుకు వస్తాయి?

ఛైర్మన్ః  నేను ఎప్పుడూ చెప్పలేదు? Do not frame allegations like that. I have never disturbed you.  We have as much respect as we have for the Leader of the House. We have given freedom as we give to the Leader of the House.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వారికొక నీతి మాకొక నీతి అనే పద్ధతిలో ఉన్నారు. ఇది ఎంత మాత్రం బాగా లేదు.

ఛైర్మన్ః  నేను చెప్పేది వినండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిఃమీకు డబుల్ మైక్ ఉంది. మీరు మాట్లాడేదే వినిపిస్తుంది. ఇది ఏ మాత్రం సమంజసం కాదు. We want an explanation. We really request an explanation, not for us but for the people at large. Please tell us.  రాష్ట్ర ప్రజలకు తప్పకుండా ఈ సభ ప్రజాస్వామ్యబద్ధంగా పని చెయ్యకపోతే  ఎందుకు పని చెయ్యడం లేదని కారణం చెప్పవలసిన అవసరం ఉంది. People are supreme to us.

ఛైర్మన్ః  నేను మధ్యాహ్నం ఉన్నప్పుడు రఘువీరా రెడ్డిగారు వచ్చారు. రాజశేఖర రెడ్డిగారు ఛాన్స్ ఇవ్వమంటే ఇచ్చాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః  నేను ప్రొటెస్ట్‌కు అవకాశం అడిగాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇది మరీ అన్యాయమండీ. స్పెసిఫిక్‌గా ...

ఛైర్మన్ః నేను చెబుతున్నాను. నేను ఛాన్స్ ఇచ్చినప్పుడు ప్రొటెస్ట్ చెయ్యాలి కదా?....  The duty of the Chair is to see that reasonable Debate is conducted in the House and after  1.30 p.m., you cannot demand the Chair not to adjourn the House. We give a chance for protest. You have to utilise it. You cannot go on demanding chance for staging a Protest.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః వారికి జవాబు ఇచ్చే అవకాశం ఇస్తారా?

CHAIRMAN: That is the way of the House.

SRI P. ASHOK GAJAPATHI RAJU: As a Member of this House for about 25 years standing, ... పేరుకు శాసన సభ, శాసనాలు చేసే వారం, it is the responsibility of the Legislators to protect the Chair and to run the House. Dr.Rajasekhara Reddy Garu knows very well as to what constitutes the Breach of Privilege. Reflections on the Chair, reflections on the impartiality of the Chair constitute Breach of Privilege. We have some Constitutional responsibilities. For fulfilling those Constitutional responsibilities, we are sitting in the evenings. The Government of the day is responsible to the people through this House. I agree. If only, we could remove repetitions from whatever we have all said, we need not work these hours also. How much of repetition, tedious repetition, our own Rules are against tedious repetitions. Who has to teach the Rules to Legislators? We are to sit 5 - 5 1/2 hours a day. But we are sitting more than that. We have to hear the same thing.

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ ఉపన్యాసం కాదు గొప్పదనం.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్ః నర్సింహయ్యగారూ ఏమిటిది? సభ విలువ తెలియకపోతే ఎట్లా? మీరు కూర్చుని మాట్లాడతారా? When you address the Chair, you have to stand up and address. You cannot sit like that and talk. You don't care for Rules.

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః అసహనం అందరిలో పెరిగింది. ప్రతిపక్ష పార్టీలలో పెరిగింది. ఫ్లోర్ లీడర్స్‌లో కూడా పెరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్యః వారా నీతులు చెప్పడం?

ఛైర్మన్ః మీరూ చెప్పండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్)ః నీతులు పాటించే వారు చెప్పాలి.

ఛైర్మన్ః మీరు పాటించండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఛైర్ మీద బోలెడంత గౌరవం ఉంది.

(అధికార పక్ష సభ్యుల నుండి '' ఆహా'' అనే కేకలు)

ఛైర్ నుంచి ఏ రకమైన ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చినా పాటించాలి అపోజిషన్ కానీ పాలక పక్షం కానీ. ఇంతకు ముందు జరిగిన సంఘటన మా విజ్ఞతకే వదిలేశారు. ఛైర్ విషయంలో కొన్ని పాటించాలి. అన్ని రకాలుగా ఆలోచించే విజ్ఞత ఉండాలి. కాదనం. రెండు రెండు క్లారిఫికేషన్స్ అడిగారు. రాజశేఖర రెడ్డిగారు ప్రొటెస్ట్ చేస్తారని అనుకున్నాను. మళ్లీ క్లారిఫికేషన్ అన్నారు. అన్న తరువాత, మంత్రిగారికి ఇస్తే, మంత్రిగారు 20 నిమిషాలు వదలకుండా అన్నీ ఇన్నీ అన్నారు. చివరకు ప్రొటెస్ట్ చెబుతారని అనుకున్నాను. కానీ మా రిక్వెస్ట్ ఏమంటే అందరూ మన వైపు చూస్తారు. కుస్తీ ఆట కాదు కదా? అందరం చెబుతున్నాము. రికార్డ్స్ ఉంటాయి,

పరిశీలిస్తారు. మీకు తెలుసు. మాకు అపారమైన గౌరవం ఉంది. ఈ రోజు జరిగింది I am extremely sorry. మీరు ప్రొటెస్ట్ కోసం రఘువీరా రెడ్డిగారికి చెప్పారు. అపోజిషన్ వైపు నుంచి చెప్పినట్లు ఉంది కదా అనుకున్నాము. విప్స్ మీ వద్దకు వస్తారు. విప్స్ ఏం చెప్పారో తెలియదు. గవర్నమెంట్ డిఫెన్స్‌లో పడుతోందా?

సా. 5.20

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ ఛైర్ ఏమి చేయాలి? The Chair has to protect the rights of the House and Members whoever he or she may be. రూలింగ్ పార్టీ మెంబర్స్ కానివ్వండి, అపోజిషన్ మెంబర్ కానివ్వండి ఎవరైన సరే అందరినీ సక్రమంగా వుంచే బాధ్యత ఛైర్‌కి వుంది. అంతేకాని తల్లి విషం పెడితే ఎట్లా అండి? తమరంటే నాకు చాలా గౌరవం వుంది. దయచేసి ఇంతకు ముందు కూడా 1-2 సార్లు తమ దృష్టికి కూడా తెచ్చాను.

CHAIRMAN: I have given time to protest.

SRI NOMULA NARASIMHAIAH: Let them say because they are in the Government. మేము అనేది మేమునాలి, లేకపోతే మాకు ఏమి విలువ ఉంటుందండి? టి.వి లలో చెబుతున్నారు, పత్రికలలో అడుగుతున్నారు అపోజిషన్ వాళ్లు ఏమి చేస్తున్నారని,వాళ్లు మమ్మల్ని ఓపెన్‌గా అడుగుతున్నారు. దయచేసి మమ్మల్ని అర్థం చేసుకోండి.

CHAIRMAN: రాజశేఖర రెడ్డి గారు అడిగినప్పుడు మేము టైం ఇచ్చాము. వారు మాట్లాడారు. మాట్లాడిన తరువాత మళ్లీ ప్రొటెస్ట్ అంటే ఎలాగండి, ఎన్నిసార్లు కావాలండి? This cannot be like that. వారు ఒకసారి డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేశారు. క్లారిఫికేషన్ అయిన తరువాత మినిస్టరు గారు రిప్లై ఇచ్చారు. Normally I have to adjourn the House. In the meanwhile, Dr. Y.S. Rajasekhara Reddy wanted to speak. Therefore, I allowed him to speak. If he wanted to protest at the same time he could have done after his speech. అంతేకాని మళ్లీ పావుగంట తీసుకుంటాననంటే that I cannot allow. నేను ప్రొటెస్ట్ అన్న తరువాత రెండు నిమిషాల కంటే ఎక్కువ ఇవ్వలేను. దయచేసి మీరు వినండి. You have known my mind. I have given ample chances to you.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, అది ఏమిటో కాని మేము నాలుగు నిమిషాలు క్లారిఫికేషన్ అడిగితే చాలా ఎక్కువ సమయం అనిపిస్తుంది. ప్రభుత్వ పక్షాన అరగంట సేపు మాట్లాడినా, ఎక్కువ సమయంగా అనిపించదు. ఇది దురదృష్టం అని మనవిచేస్తున్నాను. వాళ్లు 20 నిమిషాలు మాట్లాడిన తరువాత కూడా, హౌజ్ అడ్‌జర్న్ చేయబోయే ముందు రెండు పక్కల చూసి చేయవలసిన అవసరం వుంది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ లేచి నిలబడినప్పుడు ఎందుకు లేచి నిలబడ్డాడని ఆలోచన చేయకుండా మీరు హౌజ్ అడ్‌జర్న్ చేసే పద్ధతి ప్రజాస్వామ్యం ఏ మాత్రం ఒప్పుకోదు. మళ్లీ మీరు అదే చేశారు. మేము మాట్లాడిన తరువాత వాళ్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడమనండి. మేము వద్దనలేదు కదా. మేము ప్రస్తుతం కోరేది ఒక్కటే అది ఎటువంటి సంఘటనలైనా మరోసారి, మరోసారి ఈ విధంగా కానివ్వకండి. మళ్లీ మళ్లీ ఇటువంటివి పునరావృతం కాకుండా చూడండి. ఇప్పటికే చాలా సార్లు అయ్యాయి. ఇవ్వాళ ప్రభుత్వం యొక్క ధోరణి సత్యాగ్రహం చేస్తుంటే, సత్యాగ్రహం డ్రామాగా, సినిమాగా, వర్ణించే ధోరణికి నిరసనగా G.O.Ms.No. 70 విత్‌డ్రా చేయమని ఎంత గట్టిగా అడిగినా, ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పిన మేరకే ఆయన ఇచ్చిన మాటను నిలబెట్టుకోమని మేము ఎంత గట్టిగా అడిగినా కూడా ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోవడానికి ఏ మాత్రం ఒపుకోని ధోరణికి కాంగ్రెస్ సభా పక్షం ఉదయం చేయవలసిన వాకౌట్ ఇప్పుడు చేస్తున్నాము.

(కాంగ్రెసు పక్షమునకు చెందిన గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పి. అశోక గజపతి రాజు: అధ్యక్షా, తమరి గౌరవాన్ని కాపాడే బాధ్యత మా అందరిది. It is the House that has responsibility to honour the Chair. Continuously, not only since this Session has started but even in the previous Session there has been a continuous tirade against the Chair. Article 194 gives us Freedom of Speech here. But, we are misusing it. That Freedom of Speech has to reflect the people's problems but not for tedious repetitions and not for dictating to the House as to what it should do. It is a clear breach of privilege when reflections are cast on the character and impartiality of the Chair in the discharge of duties. This is clear. దురదృష్టవశాత్తు నేను ఏమి అనుకున్నానంటే సీనియర్ మెంబర్స్ కాని ఏ ఫంక్షనరీ The House is also reasonable. The Legislature would not be able to discharge its high functions entrusted to it properly if it had no power to punish offenders against breaches of its privileges and to impose disciplinary regulations upon its Members or enforcing dictum to comment. Even the Courts have observed. Anything said or done in the House is a matter to be dealt with by the House, itself. The Leader of the Opposition in the heat of the moment something he had slipped and therefore, he would apologize to the Chair అని నేను ఆశించాను. అది లేదు, మళ్లీ అబాండాలు, మళ్లీ రిఫ్లెక్షన్స్ అన్ ది ఛైర్. This House has to think that Freedom of Speech and Freedom of Expression - we hold on behalf of the people of the State. It is not a personal right. His reflections produced galore on the august Chair whoever may be the occupant. There is something called Parliamentary decency. The Legislators should not be allowed to be taken for a ride like this. We are accountable to this House. We are accountable to the people and by abusing the Chair we are not going to find solutions to the people's problems. Therefore, I request you because this ought to be put to an end. I request you to suo moto refer this matter to the Committee of Privileges. Let the Privileges Committee summon up the Leader of the Opposition. The Chair may kindly accede to the request and a time-bound programme be fixed for submission of the Committee Report to this august House as how to deal with Members who are persistently disobeying the Chair not only occasionally but daily. Throwing allegations and reflections on the Chair is not correct. Please, for heaven's sake, we have to protect democracy irrespective of what my good friend says. Please do it. Please refer this suo moto so that before the end of the Session at least, the Report is available.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు అశోక గజపతి రాజు గారికి బాగా రూల్స్, చట్టం అన్నీ తెలిసిన అనుభవజ్ఞుడు. నేను ఒక విషయం అడుగుతున్నాను. ఈ ఫ్రీడం ఆఫ్ స్పీచ్ కాని రూల్స్ కాని మిగిలినటువంటి ప్రిసిడెండ్స్ కాని ఈ రిఫ్లెక్షన్ ఫ్రమ్ ది ఛైర్ కాని ఇవన్ని ఒక వైపే వుంటాయా, రెండు వైపులా వుంటాయి కదా. తమకు అన్ని విషయాలు తెలుసు. కాని ఎదుటి వారికి చెప్పడం కోసం నీతులున్నాయి. ఉల్లిగడ్డ మన వరకు వేయవచ్చు కాని మందికి కాదు అన్నట్లుగా వుంది. వారు సీనియర్ మెంబర్. అన్ని విషయాలలో రియాక్ట్ కామనండి. మేము ఏదైనా అనరాని వర్డ్ స్లిప్ అయినా సరే, చేయరాని పని చేసినా సరే, Okay. The Chair has to take all these things. ఉదయం జరిగినటువంటి సంఘటన మళ్లీ పునరావృతం కానివద్దని చెబుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- గజపతి రాజు గారు చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు. ఆయన గారు ఇవ్వాళ జరిగింది అంతా *suo motu* గా ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయమన్నారు. చాలా సంతోషం. చేయండి. కాని అశోక్ గారికి ఒకటి చెబుతున్నాను. ఇప్పుడు చేసిన ఇబ్బందులే కనపడుతున్నాయా? 1989 నుంచి 94 సంవత్సరం వరకు తెలుగు దేశం పార్టీ ఇటు పక్క ఉన్నప్పుడు స్పీకర్ గారిని కుర్చీలో కుదేసిన విషయం మర్చిపోయారా? డెప్యూటీ స్పీకర్ గారిని కుర్చీలో కుదేసిన విషయం మర్చిపోయారా? అప్పుడు ఏమి చేశారు?

CHAIRMAN: I am not interested in that. I am just asking what you are going to do on what you have said.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- నీతులు ఒకరికి చెప్పడం కాదు. నర్సింహయ్య గారు అన్నట్లు ఒకరికి చెప్పడం కాదు. 1989-94 సంవత్సరాలలో స్పీకర్ గారిని ఘెరావ్ చేశారు. మాక్ అసెంబ్లీ కండక్ట్ చేసిన విషయం మర్చిపోయారా? నీతులు ఒకరికి చెప్పడానికే ఉండకూడదు. ఎక్కడైనా టెక్నికల్‌గా అంటే కూడా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికే.

చైర్మన్:- ప్రజాస్వామ్యం అంటే తిట్టుకోవడమా?

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉన్న బీదవాడి గొంతుక వినిపించే ప్రయత్నం చేయడం. అంతకంటే ఏమిటి? వారి ఆర్తిని వినిపించాలి. మీరు ప్రజాస్వామ్య పద్ధతులు, అసెంబ్లీ లో పద్ధతులు చాలా తెలిసిన వారే. 20 సంవత్సరాల నుంచి సభలో ఉన్నవారే. వాకౌట్ చేసిన తరువాత మళ్లీ మళ్లీ దే సమస్య పైన ఆయన--

చైర్మన్:- వారు చెప్పింది ఆ సమస్య పైన కాదు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- వాకౌట్ చేసిన తరువాత మళ్లీ అదే సమస్య చర్చకు ఆయన ప్రయత్నం చేయడం ఏమిటి? మీరు అవకాశం ఇవ్వడం ఏమిటి?

చైర్మన్:- ఆ సమస్య కాదు. ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేయమన్నారు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మీరు మళ్లీ మళ్లీ కూడా అదే మాట చెబుతున్నారు. మేము మాట్లాడుతున్నప్పుడు మీ కామెంటరీ వస్తుంటుంది. వారు మాట్లాడినప్పుడు కామెంటరీ ఎందుకు రాదు? It is not correct. మాకో చట్టం – వారికో చట్టమూనా? ఇటువంటి పరిస్థితులు మళ్లీ మళ్లీ రాకుండా చూసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- మళ్లీ అదే స్టార్ట్ చేస్తున్నారా? కానివ్వండి.

చైర్మన్:- ఏమిటండీ? మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. ఇంకెవరూ మాట్లాడకూడదా?

శ్రీ కడియం శ్రీహరి:- ఈవెనింగ్ సిటింగ్ డిమాండ్స్ మీద చర్చ చేద్దామని కూర్చున్నాము. చాలా ఇంపార్టెంట్ గ్రూప్ ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద చర్చ పెట్టుకున్నాము. మధ్యాహ్నం హౌస్ అడ్జర్న్ చేశారు. దాని మీద వారు ప్రొటెస్ట్ చెప్పారు. ఇటు నుంచి రెవిన్యూ మినిస్టర్ గారు స్పీకర్ గారి గురించి ప్రతిపక్ష నాయకులు చేసిన విషయాల పైన *suo motu* ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయాలని చెప్పారు. నాకు అర్థం కాని విషయం ప్రొటెస్ట్ చేసి వెళ్లారు. *suo motu* ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయమన్నారు. ఆ తరువాత కూడా చర్చ జరుగుతున్నది. ఏ ఇష్యూ మీద ప్రొటెస్ట్ చేసి వెళ్లిపోయారో అదే విషయం మీద మాట్లాడుతున్నారు. ఏ రూలు ప్రకారం మాట్లాడుతున్నారు? నాకు అర్థం కావడం లేదు. దయచేసి డిమాండ్స్ టేకప్ చేయండి.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి:- ప్రివిలేజ్ మోషన్ గురించి చెప్పారు. దానిని గురించి చెప్పవద్దా?

చైర్మన్:- రెవిన్యూ మినిస్టర్ గారు చేసిన ప్రపోజల్ I will refer the matter to the Hon'ble Speaker. Now, Discussion on Demands.

## 2003-2004సం.నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక(బడ్జెట్)

అభ్యర్థనకై చర్చ

| | | |
|---|---|---|
| **అభ్యర్థన నెం. XI (11)** | **-** | **రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు** |
| **అభ్యర్థన నెం. XXXIV (34)** | **-** | **చిన్న తరహా నీటిపారుదల** |
| **అభ్యర్థన నెం. XXXIII (33)** | **-** | **భారీ మరియు మధ్యతరహా నీటిపారుదల** |
| **అభ్యర్థన నెం. XXXV (35)-** | **ఇంధనం** | |

శ్రీ కె. సత్యనారాయణ:- అధ్యక్షా, ఈనాడు సభలో భారీ నీటిపారుదల పద్దుల మీద చర్చించే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈనాడు మానవ జాతికి నీరు చాలా ప్రధానమైనది సాగునీరు, తాగు నీరు యొక్క ప్రాముఖ్యత గుర్తించి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పెండింగ్ ప్రాజెక్టుల మీద ఒక సమగ్రమైన యాక్షన్ ప్లాన్ తీసుకోవలసిన అవసరం ఉందని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నీటిపారుదల సౌకర్యాలు ఎక్కడ ఉంటే అక్కడ భూమి సశ్యశ్యామలంగా ఉంటుంది. అక్కడ గ్రామీణ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సంవృద్ధి, సంపత్తి ఉంటాయి. వర్షాధారం లేని మెట్ట ప్రాంతాలలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. అక్కడ ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉండడం వల్ల బీద కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుంది. మెట్ట ప్రాంతాలలో గ్రామీణ పేదరిక నిర్మూలనకు ఇరిగేషన్ సౌకర్యాలను మీరు అభివృద్ధి చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదు. ఇదే విషయాన్ని ఆర్థిక నిపుణులు కూడా చెబుతున్నారు. మన రాష్ట్రానికి పుష్కలంగా జల సంపద ఉంది. గోదావరి, కృష్ణా జీవనదులతోబాటు వంశధార, పెన్నా, సువర్ణముఖీ అంతా రు.38 కోట్లతో --

చైర్మన్:- దయచేసి 20 నిముషాలలో కంప్లీట్ చేయండి. ఎందుకంటే ఇంకా ముగ్గురు, నలుగురు సభ్యులు మాట్లాడాలి. మంత్రి గారి రిప్లయ్ ఉంటుంది. లేటయితే ఇంకా లేట్ అవుతుంది.

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి):- తమరు వేస్ట్‌గా మాట్లాడే వారికి గంటలు గంటలు సమయం ఇస్తున్నారు. ఇంపార్టెంట్‌వి 4 పద్దులు ఉన్నాయి. అనవసరంగా మాట్లాడే వారికి రోజుల తరబడి సమయం ఇస్తున్నారు. చాలా మంచి సబ్జెక్ట్. రాష్ట్రానికి ప్రజలకు సంబంధించినది. కాబట్టి నాకు కొంచెం అవకాశం ఇవ్వాలి.

ఇంత జల సంపద మన రాష్ట్రంలో ఉంది. రెండు కోట్ల ఎకరాలకు నీరు అందించగలిగిన జలరాశి ఉంది. అయినా మెట్ట ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోకుండా దారిద్ర్య ఊబి నుంచి బయటకు రాలేకపోతున్నాయి. గోదావరి జలాల నుంచి 700 టిఎమ్‌సి లు మాత్రమే ఉపయోగించుకుంటున్నాము. మన వాటాకు వచ్చిన నికర జలాలలో 780 టి ఎమ్ సి లు సముద్రంలో కలసి పోతున్నాయి. అంతే కాకుండా 1000 టిఎమ్‌సి లు సముద్రంలో కలసిపోతున్నాయి. ఈ జలాలతో లక్షల ఎకరాల మెట్ట భూములు మాగాణి భూములు మార్చగలిగితే కోటి కుటుంబాలకు జీవనోపాధి కలిగించగలుగుతాము. గోదావరి జలాలను సత్వరమే వినియోగంలోకి తేవాలి. దీని గురించి బిజెపి సశ్యశ్యామల పాద యాత్రల ద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈనాడు గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే మనకు ఎత్తిపోతల పథకాలు తప్ప మరొక మార్గం లేద ని నిపుణులు

చెబుతున్నారు. ప్రాణహిత, ఇంద్రావతి కలిసిన తరువాత గోదావరిలో పుష్కలంగా నీళ్లు చేరాయి. ఇచ్చంపల్లి వల్ల రోజుకు లక్షల క్యూసెక్కుల నీరు 130 టిఎమ్‌సిలు ప్రాణహిత కలిసే చోట గోదావరి కాళేశ్వరం నదికన్నా ఎత్తున ఉండగా పక్కన తెలంగాణా మెట్ట భూములకు 150 మీటర్ల నుంచి 450 మీటర్ల ఎత్తున ఉన్నాయి. ఇంత ఎత్తున మనం డ్యామ్‌లను మన దగ్గర కట్టలేని పరిస్థితి ఉంది. అందుకని ఎత్తిపోతల పథకం ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను.
సా.5.40

ఈనాడు ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం మొదలైన ప్రాజెక్టులన్నింటిని త్వరగా చేపట్టి, ఎత్తిపోతల పథకాల ద్వారా రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గోదావరి నదీ జలాలను సద్వినియోగపరచే విధంగా ప్రాజెక్టలను నిర్మించి, మన ప్రాంత రైతాంగానికి ఉపయోగపడేవిధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. కృష్ణానదీ జలాల వినియోగానికి సంబంధించి గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలిగొండ ప్రాజెక్టులు మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల అవసరాలకు సరిపోవడం లేదు. కాబట్టి 100 టియంసిల గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించడం కోసం నదుల అనుసంధానం జరగాలని భారతీయ జనతా పార్టీ తరపున తెలియజేస్తున్నాను. దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి జరగాలంటే నీటివనరుల సద్వినియోగం జరగాలి. దురదృష్టవశాత్తు 50 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఈ కార్యక్రమాలు జరగలేదు. నదుల అనుసంధానం అనేది తప్పకుండా జరగాలని తమ ద్వారా కోరుతున్నాను. మన ప్రియతమ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పాయి గారు కూడా ఈనాడు గంగ – కావేరీ నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నారు. దాన్ని త్వరలో పూర్తి చేసి, దేశాన్ని సస్యశ్యామలం చేయడంలో రాష్ట్రం తనవంతు సహకారం అందించాలని కోరుతున్నాను. ఈనాడు చాలా ప్రాంతాలలో సాగునీరు త్రాగునీరు లేక ఒక వైపు ప్రజలు యిబ్బందులు పడుతూ వుంటే , మరొకవైపు గంగానది పొంగి బీహార్‌లో వరదలు వచ్చాయి. అనేక మంది వరదల్లో చనిపోవడం, ప్రాణనష్టం, ఆస్థినష్టం సంభవించింది. మన దగ్గర నీరు లేక నష్టం జరుగుతోంది. నదుల అనుసంధానం జరిగినట్లయితే వరదల ముప్పు, ఆకలి చావులు వుండవు. ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం వలన నేను చైనాకు వెళ్లి రావడం జరిగింది. చైనాలో దేశ రాజధాని అయిన బీజింగ్ కంటే షాంఘై బాగా అభివృద్ధి చెందింది. అందుకు కారణం అక్కడ నదుల అనుసంధానం కారణంగా నీటి ద్వారా వ్యాపార వస్తువుల రవాణా చౌకగా జరుగుతోంది. ఇరిగేషన్ కూడా బ్రహ్మాండంగా వుంది. ఆ రకంగా దేశాభివృద్ధికి నీరు ప్రాధాన్యత వహించింది. మన దేశంలో, రాష్ట్రంలోకూడా అనేక నీటి వనరులు వున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు పోవలసిన అవసరం వుంది.

మన దగ్గర అనేక పెండింగ్ ప్రాజెక్టులు వున్నాయి. వాటికి సరిపడ కేటాయింపులు మాత్రం జరగడం లేదు. అందువల్ల ఈ ప్రాజెక్టులు పూర్తి కావడానికి ఎంతో టైమ్ పడుతోంది. ప్రాజెక్ట్ ఎస్టిమేటెడ్ కాస్ట్ కంటే ఎన్నో రెట్లు కాస్ట్ పెరిగి, తలకు మించిన భారంగా తయారవుతోంది. ఎక్కువ నిధులను కేటాయించడం ద్వారా ఈ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. దేశ అవసరాల కోసం, రాష్ట్ర అవసరాల కోసం అప్పులు చేసైనా కొన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నాము. ఈ ప్రాజెక్టుల కోసం అప్పులు తెచ్చినా ఫరవాలేదు. ఎందుకంటే ఉత్పాదక రంగంలో ప్రజలకు ఉపాధి కల్పించిన వారమవుతాము. ఈ ప్రభుత్వం అప్పు చేసైనా సరే నదుల అనుసంధానం, ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతున్నాను.

ప్రాజెక్టుల కేటాయింపుల విషయం చూసినప్పుడు శ్రీశైలం ఎడమ గట్టు కాల్వకు రు. 20 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ కేటాయింపు చాలా తక్కువగా వుంది. అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్ వన్, స్టేజ్ టు యొక్క కేటాయింపులు కూడా తక్కువగా వున్నాయి. అందువల్ల వీటిని సత్వరమే పూర్తి చేయడానికి కేటాయింపులు పెంచవలసిందిగా కోరుతున్నాను. సింగూర్ ప్రాజెక్టు కొరకు కేవలం రు. 2. 60 కోట్లు కేటాయించారు. జూరాల ప్రాజెక్ట్, నిజాంసాగర్ ప్రాజెక్ట్, యస్ఆర్‌యస్‌పి రెండవ దశ, యస్ఆర్‌యస్‌పి వరద కాల్వ, భీమా ఎత్తిపోతల పథకం, పోలవరం ప్రాజెక్ట్, నెట్టెంపాడు ప్రాజెక్ట్, కల్వకుర్తి,

దుమ్ముగూడెం, ఎల్లంపల్లి, సోమశిల, దేవాదుల ప్రాజెక్ట్, యిచ్చంపల్లి కోసం ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. వాటి ప్రస్థావనే ఎక్కడా లేదు. కొన్ని ప్రాజెక్టులకు తక్కువ కేటాయింపులు చేయడం, కొన్నింటిని మర్చిపోవడం, ఈ రకంగా చేస్తే రాష్ట్రాభివృద్ధికి దోహదపడదు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఈ ప్రాజెక్టులన్నింటిని సత్వరమే పూర్తి చేయడం కోసం నిధులను కేటాయించి , తప్పకుండా వీటిని ముందుకు తీసుకుపోవాలని తమ ద్వారా కోరుతున్నాను. దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి గత బడ్జెట్ కంటే ముందే రు. 50 కోట్లు కేటాయిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి గారు సభలో చెప్పారు. ముఖ్యమంత్రిగారు స్వయంగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు యిది. కొంతమంది మేధావులు, శాస్త్ర వేత్తలు ఈ ప్రాజెక్టుపై ఖర్చు చేసే డబ్బును బ్యాంకులో వేస్తే రైతులు బ్రతుకుతారని, అంత ఖర్చు చేయవలసిన అవసరం లేదని మాట్లాడడం శోచనీయం . డబ్బు ఎన్ని కోట్లు ఎవరికి యిచ్చినా ఊరికే అన్నం రాదు. అందువల్ల ఏ రకమైన ఉపయోగం లేదు. ఈనాడు తెలంగాణా గ్రామీణ ప్రాంతం బాగా వెనుకబడి వుంది. ఈ ప్రాంత అభివృద్ధికి నీరు చాలా అవసరం . ఆ విధంగా నీటిని యిచ్చినట్లయితే మన రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసిన వారం అవుతాము. పట్టణాల్లో వున్న వారికి అన్నం పెట్టిన వారం అవుతాము. తెలంగాణా లోని గ్రామీణ ప్రాంతాలను ఆదుకోవడం కోసం దేవాదుల ప్రాజెక్ట్‌ను సత్వరమే పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. మెదక్ జిల్లాలోని లక్ష ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు యిస్తామని చెప్పినందున ఆ ప్రాంత ప్రజలు ఎంతో ఆశతో వున్నారు. మా దగ్గర వున్న ఒకే ఒక ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు. ఈ నీటిని జంటనగర వాసుల దాహార్తిని తీర్చడం కోసం ఉపయోగించబోతున్నందున, ఆ జిల్లా ప్రజలకు నీటిని అందించాలంటే దేవాదుల ప్రాజెక్టు సత్వరమే పూర్తి కావలసిన అవసరం వుంది. సింగూరు ప్రాజెక్ట్ పూర్తి కావాలంటే రు. 165 కోట్లు కావలసి వుండగా ఈ బడ్జెట్‌లో రు. 3 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. దాహం వున్న చోటి నుండి వేరే చోటికి నీటిని తరలించడం ఎంత నేరమో, ఆకలి వున్న చోటి నుండి ఆహారం తరలించడం ఎంత ఘోరమో, అదే ఘోరం మెదక్ జిల్లా విషయంలో జరుగుతోంది. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాగా వారు స్పందించి చిన్న నీటి వనరులకు సహాయం చేస్తున్న మాట వాస్తవం . ఆ జిల్లాకు చిన్న నీటి వనరుల అభివృద్ధి కోసం రు. 20 కేటాయించామంటున్నారు. కానీ ఆ డబ్బు ఏమాత్రం సరిపోదు. ఆ జిల్లాలో సుమారు 4500 వరకు చెరువులు , కుంటలు వున్నందున ఈ కేటాయింపు ఏమాత్రం సరిపోదు. ఈనాడు రైతన్నలు వందల, వేల సంఖ్యలో బోరు బావులు తవ్వుతున్నారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలోని ఒక గ్రామంలో త్రాగునీటి కోసం 500 అడుగుల లోతు వరకు బోరు బావులు వేసినా నీరు రాని పరిస్థితి వుంది. అటువంటి జిల్లా నుండి నీటిని తెచ్చి హైదరాబాదు సిటీకి యిస్తున్నప్పుడు , అక్కడి వారిని అన్ని రకాలుగా ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. ఈనాడు అనేక రాజకీయ పార్టీలు వారి ఆకలిని, దాహార్తిని ఎరగా వాడుకొని రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. సింగూరు నీటిని హైదరాబాదుకు యివ్వాలనే ఎగ్రిమెంట్ 1990లో జరిగింది. ఆ ప్రకారంగా యిరిగేషన్ రంగంలో మనం కేటాయింపులు చేస్తున్నాము. కానీ ఈనాడు సింగూర్‌పై పూర్తి ఆధిపత్యాన్ని మెట్రో వాటర్ వర్క్స్ చెలాయిస్తోంది. క్రింది ఆయకట్టుకు, నిజాంసాగర్ చెరువుకు నీటిని వదలాలంటే ప్రభుత్వం ఆదేశాలు యిచ్చినా అధికారులు విడుదల చేయని పరిస్థితి కనబడుతోంది.

సా.5.50

మరి ఈ రకంగా సింగూరు నుండి నీటిని మెట్రో వాటర్ వర్క్స్ వాళ్లు హైదరాబాద్‌కు తీసుకొని వెళ్లుతున్నారు. పెద్దాపూర్ వద్ద పంపింగ్ స్టేషన్ నిర్మించడం వల్ల టెక్నికల్ రిపోర్టు ప్రకారం 10 టిఎంసిల నీరు ఆవిరి అయిపోతున్నది. దాని వల్ల కూడ ఈనాడు మెదక్ జిల్లా రైతులకు ఎంతో అన్యాయం జరుగుతున్నది. 70 గ్రామాలను ఖాళీ చేయించి సింగూరు ప్రాజెక్టును నిర్మించారు. సింగూరు, మంజూరు ప్రాజెక్టుల కోసం ఎన్నో త్యాగాలు చేసిన జిల్లా ప్రజలకు ఈనాడు సాగు నీరు, తాగు నీరు దొరక్క దుర్భల జీవితాలను గడుపుతున్నారు. రాజకీయ పార్టీలు ఓట్లు కోసం, రాజకీయం కోసం ఒకరెమో కట్ట తెంపుతామంటున్నారు, మరొకరు కట్టను పగలగొడతామని అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని వారు అధికారంలో లేనపుడు ఈ రకంగా మాట్లాడుతూ, ప్రజల్ని మభ్య పెడుతున్నారు. కాబట్టి అటువంటి వాటికి తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఈ ప్రాజెక్టులోని నీటిని మెదక్ జిల్లా రైతులకే దక్కేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. మన యొక్క ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు, కృష్ణా జలాలను హైదరాబాద్‌కు తీసుకొని వస్తామని. కాబట్టి కృష్ణా జలాలు హైదరాబాద్‌కు

రాగానే, సింగురూ ప్రాజెక్టులోని నీటిని పూర్తిగా మెదక్ జిల్లా రైతులకే ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా సింగూరు బ్యాక్‌వాటర్స్‌ను ఈ రోజు రైతులకు అవకాశం ఇచ్చినట్లయితే అక్కడ ఉన్నటువంటి సంగారెడ్డి, నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్ వంటి నాలుగైదు అసెంబ్లీ నియోజకవర్గాల రైతులకు, ప్రజలకు లాభదాయకంగా ఉంటుంది. ఆ రకంగా సింగూరు బ్యాక్‌వాటర్స్‌ను ఉపయోగించుకోవడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. మంజీరా వేస్ట్ వాటర్ నుండి లిఫ్ట్ ద్వారా నీటిని పంపింగ్ చేసినట్లయితే, కలంగూరు, ఇస్మాయిల్‌ఖాన్ పేట, పసులమరి వంటి ప్రాంతాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. మరొకవైపు నర్సాపూర్ రైతులు కూడ అడుగుతున్నారు మాకు కూడ లిఫ్ట్‌కు అవకాశం ఇవ్వండి, వేలాది ఎకరాలను మేము పండించి ఈ రాష్ట్రానికి అన్నం ఇస్తాం, ఈ రోజు అన్ని రకాలుగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం, నీళ్లు ఇవ్వండి అంటే మనం ఇవ్వలేకపోతున్నాం . కాబట్టి ఆ ప్రాంతాలకు కూడ తప్పకుండా సాగునీరు, తాగునీరు అందించినట్లయితే అన్ని పంటలు పండించడానికి అవకాశం ఉంటుంది.

అధ్యక్షా, అదే విధంగా గత 16 సంవత్సరాల చరిత్ర చూసినట్లయితే 8 సంవత్సరాలుగా చాల నీళ్లు వృధాగా పోతున్నాయి. దాదాపు 100 నుండి 150 టిఎంసిల వరకు నీరు క్రిందకు వెళ్లిపోతున్నది. ఈ వరద నీటిని వాడుకోవడానికి అవకాశం ఇచ్చినట్లయితే ఎప్పుడైతే వర్షాలు వస్తాయో ఎప్పుడయితే వరదలు వస్తాయో, ఈ వరద నీటిని మనం లిఫ్ట్ చేసుకున్నట్లయితే జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్, నర్సాపూర్, రామాయంపేట వంటి అసెంబ్లీ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు అవకాశం ఉంటుంది. వృధాగా పోతున్న మంజీరా వరద నీటిని గజ్వేల్, దొమ్మాట, సిద్ధిపేట వంటి నియోజకవర్గాలకు తరలించినట్లయితే, ఆ ప్రాంతాలు కూడ సస్యశ్యామలం అవుతాయని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా కూడవెల్లి, హల్దీవాగుల వద్ద మంజీరా నదిని అనుసంధానం చేస్తే ఆ ప్రాంతం అంతా సస్యశ్యామలం అవుతుంది. కాబట్టి ఈ కార్యక్రమాలను చేపట్టి, జిల్లా ప్రజల్ని ,రైతుల్ని కాపాడటానికి ఆ కార్యక్రమం తీసుకోవాలని మీ ద్వారా నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిజాంసాగర్, ఘనపూర్ ఆయకట్టు కింద 40 వేల ఎకరాలకు 2 టిఎంసిల నీటిని ఇవ్వాలని అగ్రిమెంట్ ఉన్నప్పటికీ, దానిని పూర్తిగా విస్మరించడం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం జిఓ.ల ద్వారా మాత్రమే నీటిని ఆయకట్టుకు వదులుతున్నారు. ఈ విధంగా ప్రాజెక్టులో మిగులు జలాలను చూసి, ఆ తరువాతే జి.ఓ.ను విడుదల చేసి, తద్వారా నీటిని విడుదల చేయడం సరైన విధానం కాదు. ఆ నీటిపై రైతులకు అధికారం ఉంది. ఈ రోజు పెద్దాపూర్ వద్ద ఎక్కడయితే సింగూరు నుండి నీటిని గ్రావిటీ ద్వారా తీసుకొంటున్నామో, అక్కడ దాదాపు 10 టిఎంసిల నీరు ఆవిరి అయిపోతున్నదని టెక్నికల్ రిపోర్టు ఉంది. కొంచెం పంపింగ్ చేసినట్లయితే ఆ ఆవిరిని అరికట్టి సింగూరు ప్రాంత రైతులకు ఆ నీటిని ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఆ 10 టిఎంసిల నీరు మిగిలే అవకాశం ఉంటుంది. ఆ రకంగా చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వృధాగా పోతున్న నీటిని వాడుకోవడంలో చాల వెనుకబడి ఉన్నాం . టేక్‌మాల్ వద్ద 20 ఫీట్లు లిఫ్ట్ చేస్తే ఆందోల్, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వేలాది ఎకరాల్లో పంటలు పండించుకొని, సస్యశ్యామలం చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అట్లాగే అధ్యక్షా, రాష్ట్రంలో ఈనాడు కరవు వచ్చింది అనేక ప్రాజెక్టుల్లో, చెరువుల్లో నీళ్లు లేక ఎండిపోయాయి. ఎప్పుడో గాని ఇవి ఎండిపోవు కాబట్టి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, ఈ ప్రాజెక్టుల్లోని, కుంటల్లోని, చెరువుల్లోని మట్టి పూడికను తొలగించినట్లయితే రాబోయే వర్షా కాలంలో పడే వర్షపు నీటిని అధిక మొత్తంలో వీటిల్లో నిలువ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దాని మీద ప్రభుత్వం దృష్టి పెట్టి యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకొని, ప్రజల్ని ఆదుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా ఈనాడు నాబార్డు ద్వారా 20 కోట్ల రూపాయలను మంజూరు చేయించి, మెదక్ జిల్లాకు కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే ఈ నిధులను ఉపయోగించి కేవలం కొత్త ప్రాజెక్టులు, కొత్త చెక్‌డామ్‌లు ,

పర్క్యులేషన్ ట్యాంకులు నిర్మించడానికి మాత్రమే అవకాశం ఉంటుంది. అయితే నిజాం జమానాలో.....అధ్యక్షా, ఇది చిన్న తరహానీటిపారుదల శాఖ మంత్రికి సంబంధించినది, వారు వినాలి..... మెదక్ జిల్లాలో దాదాపు 4500 చెరువులు,కుంటలు ఎంతో చక్కటి పద్ధతిలో కట్టబడినవి, ఈనాడు అవన్నీ నిరాదరణకు గురవుతున్నాయి. కాబట్టి మీరు తెచ్చే నాబార్డు నిధులను ఇటువంటి పాత చెరువులు, కుంటల రిపేర్లకు ఉపయోగిస్తే, వాటికి ఉన్న ఫీడర్ ఛానల్స్‌ను మనం క్లియర్ చేసి, వాటిని పటిష్టపరిస్తే వాటిల్లోకి సమృద్ధిగా నీరు వస్తుంది. దానివల్ల కొన్ని వేల ఎకరాలను కొత్తగా ఆయకట్టు క్రిందకు తీసుకొని రావచ్చు. కాబట్టి నాబార్డు నిధులను ఉపయోగించి, పాత చెరువులను, కుంటలను, ఫీడర్‌ఛానల్స్‌ను పటిష్ట పరిస్తే మెదక్ జిల్లాను ముందుకు తీసుకొని వెళ్లడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దీని గురించి ఒక యాక్షన్ ప్లాన్ ఉండవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారికి మాజిల్లా ప్రాజెక్టుల మీద సంపూర్ణమైన అవగాహన ఉంది. రాష్ట్రంలో ఏ జిల్లాకు జరగని అన్యాయం అక్కడ జరుగుతున్నది. అక్కడ ఉన్న ఒకే ఒక సోర్స్ సింగూర్ ప్రాజెక్టు. దానిని కూడ హైదరాబాద్‌కు తీసుకొని వస్తున్నారు. కాబట్టి జిల్లాకు ప్రత్యేకమైన ప్యాకేజ్ ప్రకటించి, ఆ ప్రాంతానికి అవసరమైన చెరువులు, కుంటల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా. 6.00

ఆ రకంగా ఈరోజు ఈ జిల్లాలో చూస్తే, హల్దీవాగు, ఘణపురం ఆయకట్టు, నల్లవాగు ప్రాజెక్టు , మల్కాపురం చెరువు, గంగ కత్వా, రాయనిపల్లి, నారింజ, కుంటూరు, నర్సాపూర్ పెద్ద చెరువు, అన్నాసాగర్ చెరువు, రాచకట్ట, అమీన్‌పూర్ చెరువు, పటాన్‌చెరు చెరువు, తెల్లాపూర్, రుద్రారం, లక్డారం, ఇస్మాయిల్‌ఖాన్ పేట్ వంటి అనేక గ్రామాలలో ఉన్న పెద్ద చెరువులను రిపేరు చేసి, ఈ జిల్లాను సస్యశ్యామలం చేయడానికి ఒక ప్రత్యేకమైన ప్యాకేజీ తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. మా వద్ద ఉన్న ఈ చిన్న నీటి పారుదల చెరువులు, కుంటలను భారీ మధ్య తరహా సాగునీటి శాఖలలో దేనిలో తీసుకుంటారో తెలియదు గానీ తప్పకుండా వీటికి కేటాయింపులు చేయాలని, వీటిని ప్రత్యేకమైన ప్యాకేజీగా తీసుకుని చేయాలని కోరుతున్నాను. నీటి వినియోగాన్ని సంపూర్ణంగా తీసుకురావడానికి ఇద్దరు మినిస్టర్లూ దీని మీద నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, అట్లాగే కోస్తా ప్రాంతంలో గోదావరి జిల్లాలలో ప్రాజెక్టులను అన్నింటినీ పూర్తి చేసి రాష్ట్రానికి అందించాలని కోరుతున్నాను. కోస్తా ప్రాంతంలో ఈనాడు స్లూయిస్ ద్వారా వేస్టు వాటర్ బయటకు పంపిస్తున్న చోట్ల పరిస్థితులు చాలా అధ్వాన్నంగా, దారుణంగా ఉన్నాయి. చేలలోకి సముద్రం నీరు వచ్చి ఖరాబు అయిపోతున్నాయి. స్లూయిస్ పడిపోవడం వల్ల రవాణా స్తంభించిపోవడం, కొన్ని ప్రాంతాలలో ప్రమాదం జరిగి, ట్రాక్టర్లు పడిపోవడం, చాలా మందికి దెబ్బలు తగలడం, ఆస్తినష్టం, ప్రాణ నష్టం వంటివి అనేకం జరుగుతున్నాయి. కాబట్టి ఆ స్లూయిస్‌ను ఇమీడియెట్‌గా రిపేరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే విశాఖపట్నంలో చుట్టుప్రక్కల పరిశ్రమలకు, పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి 1995 ఆగస్టులో పారిశ్రామిక నీటి సరఫరా ప్రాజెక్టును మంజూరు చేశారు. గోదావరి నది నుండి 9.54 టిఎంసి నీటిని ఏలేరు ప్రధాన కాలువల ద్వారా తీసుకున్న కార్యక్రమాన్ని రూ.110 కోట్లతో త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందించి, వారికి నీటి అవసరాన్ని తీర్చి, అక్కడి ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈనాడు నీరు ఎంత ప్రధానమైనదో రాష్ట్ర అభివృద్ధికి, దేశాభివృద్ధికి రహదార్లు కూడా అంత ప్రధానమైనవి. ఈ రహదారుల అభివృద్ధి కోసం ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు చేసినదాని కంటే ఎక్కువ కేటాయించి, రోడ్లను ప్రజలందరికీ అందుబాటులో ఉంచి, ఎక్కడికైనా వెళ్లడానికి ఇబ్బందులు లేని పరిస్థితులను చేయాల్సిన అవసరం ఉంది. రోడ్లు చక్కగా ఉంటే, చాలా అభివృద్ధి జరుగుతుంది. కొన్ని వందల గ్రామాలకు కాలిబాటను కూడా పోలేని పరిస్థితులున్నాయి. ఆ యొక్క గ్రామాలను

సంపూర్ణంగా లింకేజీగా తీసుకువచ్చే ఉద్దేశంతో మన ప్రియతమ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గారు 500 జనాభా కలిగిన చిన్న పల్లెల నుంచి దేశ రాజధాని వరకూ పోవడానికి, ప్రతి చిన్న రైతు తాను పండించిన పంటను ఎక్కడికైనా ఎక్కువ ధర వచ్చే చోటుకు తీసుకుపోయి అమ్ముకునే విధంగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూ, రోడ్లను నిర్మించాలని, అప్పుడే దేశం బాగుపడుతుందని, 50 ఏళ్లుగా ఎవరూ ఆలోచించని విధంగా రైతులను, గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని, ఈ కార్యక్రమాన్ని తీసుకుని రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. ఈనాడు దేశంలో ఉన్న ప్రధాన నగరాలకు గోల్డెన్ క్వాడ్రిలేట్రల్ రహదారులను నిర్మించాలని, దేశంలో రవాణా మీద జరుగుతున్న వ్యయాన్ని తగ్గించి, సరుకులను సరసమైన ధరలకు లభించే విధంగా ఎకడకు వెళ్లాలన్నా త్వరగా వెళ్లే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఈ రోడ్లను అభివృద్ధి చేస్తూ ముందుకు వెడుతున్నారు.

మన రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామీణ రోడ్లను ఆర్ అండ్ బి కింద తీసుకోవడం, తీసుకున్న రోడ్లను చక్కగా చేయాల్సిన అవసరం ఉంది. దీనిలో అనేకమైన రోడ్లను ఇంకా సరిగ్గా చేయలేకపోతున్నాం. వాటిని తీసుకోవాల్సిన అవసరం ఉంది. వాటిని త్వరగా బాగు చేసి ప్రజలకు అందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే ఈ శాఖలో జరుగుతున్న అవినీతిని కూడా అరికట్టి, ఇంకా ఎక్కువ పారదర్శకతతో వాస్తవంగా పని జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తూర్పు గోదావరి జిల్లా నగరం నియోజకవర్గం పరిధిలో ముంగండ – ముంజవరం ఆర్ అండ్ బి రోడ్డును విజయరామారావు గారు మంత్రి గా ఉన్నపుడు పరిశీలించి వచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఈ రోడ్డు కోసం ఏ రకమైన చర్యలూ చేపట్ట లేదు. జన్మభూమి సభలో ప్రజలందరూ నిరసన తెలియజేసి బహిష్కరించారు. దీని పైన శ్రద్ధ పెట్టి, ఈ కార్యక్రమం పూర్తి చేయాలని కోరుతున్నాను. హఫీజ్ పేట వద్ద రోడ్డు గురించి నేను ప్రశ్న వేసినపుడు వాస్తవంగా పని జరిగింది. తరువాత మళ్లీ అది పెండింగ్ అయింది.

సా . 6 . 10

దీనివలన ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంది . ఒకేసారి మూడు ట్రైన్లు వస్తే 45 నిముషాల నుండి 1 గంట వరకు మొత్తం ట్రాఫిక్ జామ్ అవుతున్నది . పటాన్‌చెరు, బొల్లారం పారిశ్రామిక వాడలు ఆసియాలో నెం . 1 బెల్ట్‌గా వున్న ఆ రహదారి, హైదరాబాద్ సిటికి లింక్ ఉన్న ఏకైక రహదారి ఆ విధంగా ట్రాఫిక్ జాం కావడం సరైనది కాదు . దానిని వెంటనే టేకప్ చేయాలి . హైదరాబాద్ సంగారెడ్డి ఎన్ హెచ్ 9కు సంబంధించి అనేకసార్లు ఢిల్లీ వెళ్లి అధికారులను, మంత్రులను కలిసి హైదరాబాద్ నుండి పూణేకు ప్రయారిటీ తీసుకుని శాంక్షన్ చేయడం జరిగింది . అక్కడ వున్న అధికారులు దీనిపై ఏ విధమైన చర్య తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు . దీనివలన ఇక్కడ నుండి వెళ్లే వాహనాలు క్యూలో వున్నట్లుగా వుంటుంది . ఎక్కడయినా వాహనం ఆగితే వెంటనే ట్రాఫిక్ జామ్ అవుతుంది . కాబట్టి మంత్రిగారు దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను . నా కానిస్టిట్యుయెన్సీ రామచంద్రాపూర్, తెల్లాపూర్, బిహెచ్ ఇఎల్ రోడ్‌ను అనేకసార్లు గతంలో విజయరామారావుగారు మంత్రిగా వున్నపుడు , ఇంకా అనేక మంది మంత్రులు మా మండలానికి వచ్చినపుడు తప్పకుండా చేస్తామని చెప్పారు . ముఖ్య మంత్రిగారు ఏదో ఎన్నికల సందర్భంగా వచ్చినపుడు కూడా ఆ రూట్ తప్పకుండా చేస్తామని చెప్పడం జరిగింది . హైదరాబాద్ పక్కనే వున్న శేరి లింగంపల్లి మునిసిపాలిటీకి టచ్ అయ్యే ఆ ప్రాంతంలో ఇంతవరకు రోడ్ తీసుకోలేదు . ఆ మండలానికి ఉన్న ఏకైక లింక్ రోడ్, దీనిని వెంటనే టేకప్ చేయాలని కోరుతున్నాను . పటాన్‌చెరు నుండి మల్కాపూర్ వెళ్లే రెండు బ్రిడ్జిలు చినవాగు, పెదవాగు చాలా వీక్‌గా వున్నాయి . ఇది చాలా ప్రమాదకరంగా వున్నందున తప్పకుండా ఆ ప్రాంత ప్రజలకు వెంటనే ఈ బ్రిడ్జి కట్టిస్తారనీ, పటాన్‌చెరు నుండి బైపాస్ రోడ్ దీనిని క్లియర్ చేస్తే తప్పకుండా ఈ ప్రాంతవాసులందరికీ మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను . ఈ రకంగా గోల్డెన్ కో ఆర్డినేటర్లు గానీ, ప్రైమినిస్టరు సడక్ యోజన ద్వారా ప్రధానమంత్రిగారు ఈ రోజు తీసుకున్న కార్యక్రమాల ద్వారా లింక్స్ ఏర్పడి, ఎక్కడికక్కడ చిన్న గ్రామం నుండి రాజధాని వరకు , తద్వారా దేశాభివృద్ధికి సంపూర్ణంగా అవకాశం ఇచ్చినవారం అవుతాము . ఈ రకంగా రోడ్ల అభివృద్ధి

ద్వారా మనకు పూర్తి అభివృద్ధి జరుగుతుంది . ప్రపంచంలో ఏ దేశం చూచినా వారి అభివృద్ధికి రోడ్లు ప్రధానపాత్ర వహిస్తున్నాయి . వీటిని బాగుచేసుకుని మన దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లాలి, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కలలు కంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్‌కు రోడ్లు చాలా అవసరం . కాబట్టి రోడ్లకు ప్రయారిటీ ఇచ్చి, రోడ్లకు మంచి మంత్రిగారు వచ్చారు, ఆయన అధికారుల మీద కమాండ్ పెట్టి అన్ని ప్రాంతాలలో ఎక్కడెక్కడ రోడ్డు లింక్స్ మిస్ అవుతున్నాయో వాటన్నింటినీ బాగుచేస్తే తప్పకుండా మన రాష్ట్రంలో ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది . మన రాష్ట్రం బాగుపడుతుంది . బయటనుండి ఎంతమంది వచ్చినా హైదరాబాదు మాత్రమే కాదు, ఈ రాష్ట్రంలో రోడ్లు బాగున్నాయి, పల్లెటూరు నుండి దేశ రాజధాని కి సులువుగా వస్తున్నారు అనే విషయం మీ ద్వారా చెప్పాల్సిన అవసరం ఉంది . రైతులు చాలా గ్రామాలలో చెరుకు వేస్తున్నారు . రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆ పంట మానుకునే పరిస్థితి ఉంది . రోడ్ సౌకర్యం ద్వారా గ్రామాలలో పండిన సరుకు ఒక ప్రాంతంలో ఉల్లిగడ్డలు, వేరొక ప్రాంతంలో టమాటా పండితే వాటిని ఆ ప్రాంతం నుండి రెండవ ప్రాంతానికి తరలించి అమ్ముకోడానికి వారు ఆర్థికంగా బాగా పెరిగే అవకాశం దీనిద్వారా ఉంటుంది కాబట్టి దీనిని ప్రధానంగా తీసుకుని అభివృద్ధి చేయాలని మీద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను .

అధ్యక్షా, ఎనర్జీ విషయానికి వస్తే ఈ రోజు రాష్ట్రంలో రైతులు, ప్రజలు విద్యుత్ విషయంలో చాలా ఆందోళనగా వున్నారు . రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల సంఖ్య పెరిగింది . ప్రతి గ్రామంలో బోర్లు, ప్రతి ఇంటికి విద్యుత్ వాడకం పెరిగింది . దానికి తగినట్లుగా విద్యుత్ ఉత్పాదన పెరగాలి . అందుకు తగినట్లుగా ఉత్పాదన లేదు . వినియోగం బాగా పెరిగి మనకు జల విద్యుత్ తగ్గి, థర్మల్, ఇతర విద్యుత్ మీద ఆధారపడడం ద్వారా , పేదప్రజలకు కరంటు వాడకం కంటే బిల్లులు ఎక్కువగా వున్నాయని కంప్లయింట్ చేస్తునారు . వారికి కరంటుధరలు తగ్గించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . రాష్ట్రరైతులకు రోజుకు 9 గంటలు కరంటు ఇస్తుంటే సరిపోవడంలేదు . ఏ రకంగా పంటలు పండించుకోవాలి అంటుంటే ఈ రోజు ప్రభుత్వం దానిని ఇంకా తగ్గించి 7 గంటలు ఇస్తున్నామని ప్రకటిస్తున్నా, వాస్తవానికి 6 గంటలు ఇంకా కొన్ని ప్రాంతాలలో చాలా తక్కువగా వస్తున్నది . ఈ విధంగా ప్రజలు బాధపడుతున్నారు . విద్యుదుత్పాదనను ప్రభుత్వం ఏ రకంగా పెంచుతారు ? ప్రైవేటు రంగం నుండి పెంచుతారా, ప్రభుత్వరంగం నుండి పెంచుతారా ? దీనిపై ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది . రైతులకుగాని, పారిశ్రామిక వేత్తలకు గానీ పవర్‌కు సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసి ఉంది . ఏ పని చేయాలన్నా విద్యుత్ లేనిదే చేయలేని పరిస్థితిలో అతి ప్రధానరంగమయిన ఈ విద్యుత్‌కు ప్రయారిటీ ఇచ్చి రాష్ట్రప్రజలకు అందించే పద్ధతి వెంటనే చేయవలసి ఉంది . భగవంతుని దయవలన మన ప్రాంతంలో గ్యాస్ బాగా వచ్చింది . దానిపై విద్యుత్ ఎక్కువగా ఉత్పత్తిచేసి, మిగతావాటికి తగ్గించి రైతులకు, పేదప్రజలకు నూటికి నూరుశాతం తక్కువ రేటుకు పవర్ అందించాల్సిన అవసరం ఉంది . ఈరోజు మనం ప్రగతి సాధించి స్వర్ణాంధ్ర సాధించాలంటే పవర్ ఉండాలి . ఈ రకంగా విద్యుదుత్పాదనకు రాబోయే 5 సంవత్సరాలలో కనీసం రు 5 వేల ఎంవి ఉత్పత్తి పెంచడానికి కొత్త ప్రాజెక్టులు తేవాలి . ఈ ప్రాజెక్టుల మీద శాసనసభలో అనేక వివాదాలు వస్తున్నాయి . వివాదరహితంగా పరస్పర ఆరోపణలు లేని విధంగా ప్రజలకు జవాబుదారీ కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం , విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నపుడు కొద్దో గొప్పో లాభం ఉండాలి గానీ దీనివలన ప్రజలకు నష్టం కలుగుతున్నది . ఆ విధంగా కాకుండా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం ప్రజలకు కలిగేవిధంగా విద్యుదుత్పాదన చేయాలని మీద్వారా కోరుతున్నాను .

సా.6.20

ఈ రోజు కరెంట్ ఛార్జీలు తగ్గించాలి. అది ఏ రకంగా సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసినట్లయితే, అందుకు నేను 2, 3 సూచనలు మీ ద్వారా చేయదలచుకున్నాను. రాష్ట్రంలో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని చర్యల ద్వారా తప్పకుండా కొంత విద్యుత్ దొంగ వినియోగాన్ని అరికట్టడం జరుగుతోంది. ఇంకా దొంగతనం జరుగుతోంది. దానిని సంపూర్ణంగా అరికట్టవలసిన అవసరం వుంది. ఆ విధంగా దానిని అరికట్టినట్లయితే మనకు కొంత మిగులు వస్తుంది.

అంతే కాకుండా విద్యుత్ పంపిణీ, సరఫరాలలోని నష్టాలను ఇప్పుడు వున్న స్థాయి కంటే ఇంకా ఎక్కువగా తగ్గించడానికి ప్రయత్నం చేయాలి. ఇప్పుడు వేస్టేజ్ ఎక్కువగా చూపిస్తున్నారు. ఇది పెద్ద సమస్య. ఇందులో అవకతవకలు జరగడానికి అవకాశం వుంటుంది. మంత్రిగారు సంపూర్ణంగా దీని మీద దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ, ఏ ఐటమ్ అయినా సక్రమంగా చేరవలసిన ప్రదేశానికి చేరిందా లేదా అనేది చూడాలి. ఎందుకంటే ఇది ప్రజల సొమ్ము, ప్రజా ప్రభుత్వం. మనం పనులను పూర్తిగా అధికారుల మీద ఆధారపడి చేసినట్లయితే ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. అందువల్ల ప్రభుత్వం కూడా దీని మీద ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి చేయవలసిన అవసరం వుంది. ఆ రకంగా ఉత్పత్తిని పెంచి దొంగతనాన్ని అరికట్టి, పంపిణీ సరఫరా నష్టాలను తగ్గించుకుని ఆ మిగులు డబ్బుతో రైతులకు, వినియోగదారులకు, ఇండస్ట్రీలకు కూడా తక్కువ ధరకు కరెంట్ ఇవ్వవచ్చు.

మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ బాగా తగ్గిపోయాయి. మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ బాగా రావాలంటే వారికి సంపూర్ణంగా విద్యుత్‌ను ఇవ్వవలసిన అవసరం వుంది. గతంలో నాకు తెలిసిన మిత్రులు వేరే రాష్ట్రాలకు వెళ్లినపుడు నేను వారిని అడిగాను. కాంగ్రెస్ గవర్నమెంట్ వున్న టైమ్‌లో అడిగాను. మీరు మన రాష్ట్రం గురించి మాట్లాడుతున్నారు, మన రాష్ట్రంలో పరిశ్రమలు ఎందుకు పెట్టడం లేదు, మీరు పారిశ్రామికవేత్తలు, మన రాష్ట్రాభివృద్ధిని కోరే వ్యక్తులు, వేరే రాష్ట్రాలకు ఎందుకు వెళుతున్నారు అంటే, వారు 'ఏమి చెప్పాలి, ఇక్కడ కరెంట్ సరిగ్గా ఇవ్వరు, కరెంట్ కావాలంటే మంత్రుల చుట్టూ తిరగాలి, ఇన్ని ఇబ్బందులు పడేకంటే వేరే చోట ఇండస్ట్రీ పెట్టుకుంటే వారు సేల్స్ టాక్స్‌లో మినహాయింపులు ఇస్తారు, పవర్ బాగా ఇస్తారు కాబట్టి మేము మహారాష్ట్రకు వెళుతున్నామని' చెప్పారు.

ఆ రకంగా కాకుండా ఇండస్ట్రీస్‌కు 24 గంటలూ కరెంట్ సరియైన ధరకు ఇచ్చినట్లయితే, ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించిన వారం అవుతాము. మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ బాగా రావాలి. ఇండస్ట్రీస్ లేకపోతే అన్‌ఎంప్లాయ్‌మెంట్ బాగా పెరిగిపోతోంది. ఇప్పుడు యువత అనేక రకాలుగా అన్‌ఎంప్లాయ్‌మెంట్‌లో వుంది. తప్పకుండా నీటి వినియోగాన్ని పెంచుకోవాలంటే విద్యుదుత్పాదనను పెంచుకోవలసిన అవసరం వుంది. ప్రస్తుతం ఇండస్ట్రీస్ అన్నీ పవర్ సప్లయ్ సరిగా లేక అనేక ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.

ఆసియా ఖండంలోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ బెల్ట్‌గా పేరు గాంచిన 'పటాన్ చెరువు', 'బొల్లారం'లలో వున్న చాలా ఇండస్ట్రీస్ ఒక్కొక్కటే మూతపడి పోతున్నాయి. నేను అనేక మంది ఇండస్ట్రియలిస్ట్‌లను అడిగాను, మీరు ఇండస్ట్రీస్‌ను నడిపించాలి, లాభాలలో నడిపించాలి అంటే, వారు పవర్ ప్రాబ్లమ్‌ను పెద్ద ప్రాబ్లమ్‌గా చెబుతున్నారు. నేను మంత్రి గారిని కోరుతున్నాను. మన రాష్ట్రంలో విద్యుత్ సమృద్ధిగా వుంది, దానిని సరియైన ధరలకు ఇస్తామనే విశ్వాసాన్ని వారిలో కల్పించాలి. వేరే రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను అనుసరించి ఇక్కడ కూడా ఇండస్ట్రీస్‌కు పవర్ ఇస్తే, ఇక్కడకు ఇండస్ట్రీస్ బాగా వస్తాయి.

మనం సాగునీటి గురించి మాట్లాడినా, త్రాగునీటి గురించి మాట్లాడినా, వాటికి పవర్ బాగా అవసరం. మనం ఏ పని చేయాలన్నా దానికి పవర్ బాగా అవసరం. కాబట్టి 5000 మె.వా.కు పవర్ ఉత్పత్తి పెంచడానికి అవసరమైన చర్యలను తీసుకుని కాంపిటీషన్‌ను ఉత్పత్తిదారులలో కల్పించాలి. ఈ రోజు మార్కెట్‌లో మనం చూస్తున్నాము. ఉత్పత్తిదారులు ఒకరితో ఒకరు పోటీ పడుతుండడం వల్ల ధరలు స్థిరంగా వున్నాయి. అందువల్ల పవర్ ప్రాజక్ట్‌లు ఎన్ని వచ్చినా వాటికి అన్నిటికీ అవకాశం ఇవ్వండి. అప్పుడు కాంపిటీషన్‌లో తక్కువ ధరకు పవర్ రావడానికి అవకాశం వుంటుంది. ఆ రకంగా చర్యలు తీసుకోవాలని, ఉత్పత్తి పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అందుచేత ఈ పద్దుల మీద ఆయా శాఖల మంత్రులు దృష్టి పెట్టి, నేను సూచించిన విషయాలను పరిగణనలోకి తీసుకుని మన బడ్జెట్‌లో ఆ విధంగా పొందుపరచి, బడ్జెట్‌లో అందుకు అనుగుణంగా మార్పులు తేవడానికి అవకాశం లేకపోయినట్లయితే ఒక స్పెషల్ ప్యాకేజ్‌గానైనా తీసుకు రావాలని, రాష్ట్రాభివృద్ధికి ఆ విధంగా చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు(సిద్ధిపేట) : అధ్యక్షా, నీటి పారుదల రంగంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నిబద్ధత కాని, కేటాయించిన నిధులను ఖర్చు పెట్టే క్రమశిక్షణ కాని, బయట బహిరంగ సభలలో కాని లేకపోతే శాసన సభలో ఇచ్చిన హామీలను అమలుపరిచే నిజాయితీ కాని ఈ ప్రభుత్వానికి లేదని చాలా స్పష్టంగా మనవి చేస్తున్నాను. మంత్రి శ్రీహరి గారు ఇప్పుడే అడుగుతున్నారు, రిపీట్ చేయవద్దని.

నేను మొన్న బడ్జెట్ స్పీచ్‌లో చాలా స్పష్టంగా అనేక ప్రాజక్ట్‌ల పేర్లు చెప్పి, సంవత్సరాల తరబడి వందల కోట్ల రూపాయలను కేటాయించి వందల పైసలను కూడా ఖర్చు చేయని వైనాన్ని ఎవరూ కాదనలేని సత్యాన్ని సభ దృష్టికి తీసుకొచ్చిన విషయం మంత్రిగారికీ, సభకూ కూడా తెలుసు. ఇదే పద్ధతిలో వ్యవహారం చేస్తూ, వెనుకబడ్డ ప్రాంతాలను బాగు చేస్తాము, అదే విధంగా నీరు ఇస్తామని ప్రజలను నమ్మించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం తప్ప ప్రభుత్వం యొక్క సిన్సియారిటీ ఎక్కడా కూడా కనిపించడం లేదు. కారణం ఏమిటంటే, ఖర్చు చేసిన నిధులు కేటాయించకపోవడం, వరుసపెట్టి సంవత్సరాల తరబడి మళ్లీ కొత్త పథకాలకు శిలాఫలకాలు వేయడం, ఇందాకా వచ్చింది నీరు, అందాకా వచ్చింది నీరు అని ప్రజలను భ్రమలో పెట్టడం తప్ప వాస్తవంగా జరిగే పని చాలా తక్కువ.

మన పొరుగు రాష్ట్రమైన కర్ణాటక గత 7, 8 సంవత్సరాల నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి అడిషనల్ ఆయకట్ట విపరీతంగా తెచ్చుకున్నారు. వారు పూర్తి చేసుకోవలసిన ప్రాజక్ట్‌లను పూర్తి చేసుకుంటూ వున్నారు. ఇక్కడేమో ప్రాజక్ట్‌లకు కేటాయింపులు చేయడం, ఇంకొక తమాషా ఏమిటంటే మీడియం, మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు సమాధానంలో చెప్పాలి, కొన్ని ప్రాజక్ట్‌లను గురించి వారు బడ్జెట్‌లో మెన్షన్ చేసారు కాని బడ్జెట్‌లో కేటాయించింది సున్నా. కేటాయించింది సున్నా అయినపుడు బడ్జెట్‌లో ఎందుకు చూపించాలి ? ఆ ప్రాజక్ట్ కూడా వుంది అని ప్రజలను నమ్మించడానికి తప్ప ఇంకెందుకు ? ఈ విధమైన 'మెస్'లో మొత్తం రాష్ట్ర నీటిపారుదల వ్యవస్థను నిర్లక్ష్యం చేసి కరువు వచ్చినపుడు తట్టుకోలేని దుస్థితిని గత ప్రభుత్వాలూ కల్పించాయి, ఈ ప్రభుత్వం కూడా అందుకు ఏ మాత్రం తీసిపోమనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు తప్ప నీటి పారుదల రంగంలో ఇది చేసాము, అది చేసామని గొప్పగా ప్రచారం చేసుకుందామనే ప్రాకులాట తప్ప వాస్తవంగా చేసింది ఏమీ లేదు.

శ్రీరాంసాగర్ ప్రాజక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రభుత్వం, మంత్రులు, ముఖ్యమంత్రిగారూ అనేక పర్యాయాలు చెప్పినప్పటికీ దాని మీద అడిషనల్‌గా ఈ ప్రభుత్వ హయాంలో చూస్తే ప్రాక్టికల్‌గా నెట్ ఇరిగేషన్‌కు లక్ష ఎకరాలు కూడా రాలేదు. మేము ఏదో చేసేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకోవడమే తప్ప రియలైజేషన్‌లో మాత్రం మొత్తం 7 సంవత్సరాలలో చూస్తే లక్ష, లక్షన్నర ఎకరాలకు మించి ఇరిగేషన్‌లోకి రాలేదు. పరిస్థితులు ఈ విధంగా వుంటే, ఈ మధ్య ప్రభుత్వమూ, ముఖ్యమంత్రిగారూ ఒక కొత్త పల్లవి అందుకున్నారు. ఇది ఎట్లా వుంది అంటే, 'ఉట్టికి ఎక్కలేనమ్మ స్వర్గానికి పోతుందట'.

గోదావరీ జలాలు ప్రతి సంవత్సరమూ 1000 టి.ఎం.సి.లు సముద్రంలో కలసి నాశనం అయిపోతుంటే, వృధాగా అయిపోతే, రాష్ట్రంలో ఏ ప్రాంతానికీ దక్కకుండా పోతూ వుంటే, ఎన్నికల కోసం శిలాఫలకాలు వేసే ప్రభుత్వం, ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే ఆ ప్రాజక్ట్‌ల శిలాఫలకాలు గుర్తుకు తెచ్చుకునే ప్రభుత్వం, ఆ ప్రాజక్ట్‌లను ప్రక్కన పెట్టి ఈ మధ్య గంగా కావేరీ నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నారు. 'కూట్లో రాయి తీయలేని వాడు ఏట్లో రాయి తీస్తాడట'. మా ప్రాంతం గుండా

ప్రవహించే గోదావరీ జలాలు మాకు కావాలని తెలంగాణా ప్రజలు నెత్తీ నోరూ కొట్టుకుంటూ వుంటే, దశాబ్దాల తరబడి గోదావరీ ప్రాజక్ట్‌లు పెండింగ్‌లో వుంటే, ఇచ్చంపల్లి ప్రాజక్ట్ ఈ రోజు గాలిలో తేలియాడుతుంటే, ఎల్లంపల్లి ప్రాజక్ట్ ఎన్ని సంవత్సరాలు గడచినా ఈ రోజుకూ సర్వే దశలోనే వున్న పరిస్థితులలో గంగా కావేరీ నదుల గురించి మాట్లాడుతున్నారు.

బడ్జెట్‌లో దాని గురించి ప్రస్తావనే లేదు. పెనుగంగ ప్రస్తావన లేదు, లెండి ప్రాజక్ట్ కోసం మహారాష్ట్రలో శివసేన ఎం.ఎల్.ఎ.లు నిరాహార దీక్ష చేస్తునానరు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ లోపించింది.
సా.6.30

అందువల్ల ఆంధ్ర ప్రదేశ్ పార్ట్ ఆఫ్‌ది ప్రాజెక్ట్‌ని కట్ చేసి విథిన్ మహారాష్ట్ర ఇంప్లిమెంట్ చేయాలి. అక్కడ మహారాష్ట్రలో శాసనసభ్యులు నిరాహారదీక్ష చేస్తే, ఇక్కడ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఇవన్నీ కూడా పెండింగ్ పెట్టి చేసుకోగల అనుమతి ఉన్నా, నీటి కేటాయింపు ఉన్నా నీటి అవసరం విపరీతంగా ఉన్న ప్రాంతాలని వదిలేసి గంగ, కావేరి గురించి వారు మాట్లాడుతున్నారు. గంగా కావేరి నదుల అనుసంధానం దీని వెనక ఉన్న కథ ఏమిటో చెబుతాను. గంగ కావేరి ఒకప్పుడు ఎప్పుడో ప్రతిపాదించిన ప్రాజెక్ట్స్. అది ఏనాడో కేంద్ర ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. ఈనాడు ఆ పథకం గురించిన ఫైలు కేంద్రం దగ్గర లేదు. వారు దానిని పరిశీలన చేయడం లేదు.

ఈనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏదయినా ప్లాన్ మాట్లాడుతున్నారంటే అది నేషనల్ పర్స్‌పెక్టివ్ ప్లాన్. ఈ ప్లాన్ అమలుజరిగితే మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రయోజనాలు దెబ్బతింటాయి. మన కొంప మునిగిపోతుంది. మనకు వచ్చేవి ఏమీ లేదు. అదనంగా వచ్చేది ఏమీ లేదు. ఒక చుక్క కూడా లేదు. మహారాష్ట్ర నుండి గోదావరిని లిఫ్ట్ చేస్తామని గోదావరి నీరుపై కృష్ణా ప్రాజెక్ట్‌కి అడ్జస్ట్ చేస్తామని నేషనల్ పర్స్‌పెక్టివ్ ప్లాన్ చెబుతుంది. మనకువచ్చే ప్రాజెక్ట్ ఏమీ లేదు. మనకు వచ్చే ప్రయోజనం ఏమీ లేదు. మనం గంగానది నుండి చేసిన ప్లాన్ ప్రకారంగా మనకు లాభం లేదు. లాభం జరగకపోగా విపరీతమయిన నష్టానికి రాష్ట్రం గురయ్యే పరిస్థితి ఉంది. గంగా, కావేరి తెచ్చేది లేదు, చచ్చేది లేదు. దాని పేరుతో ఆ ప్రాజెక్ట్‌ని చూపించి లాభం వస్తుందనిచెప్పి ప్రజలను నమ్మించడానికి చేసిన ఒకప్రయత్నం తప్ప మరొకటి కాదు. గంగ కావేరి అనేది ఈనాడు నేషనల్ పర్స్‌పెక్టివ్‌ప్లాన్. ఆ ప్రాబ్లమ్‌లోకి వెళితే మనం -- we will be definitely doing a historical mistake, wherein this state is going to put to loss. ఈ ప్రాంతం, ఆ ప్రాంతంఅని కాదు. చాలా భయంకరమయిన తప్పిదం. అవగాహన లేకుండా దీనినిపెట్టి ప్రజలను నమ్మించడానికి పెద్ద పథకానికి శ్రీకారం చుడుతున్నామనే భ్రమను కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. దాని లోతుపాతులను తెలుసుకోకపోతే చాలా బాధ పెద్ద ఎత్తున దెబ్బతినే పరిస్థితి. అటువంటి పథకం గురించి మాట్లాడుతూ, ఈనాడు జనాన్ని మభ్యపెట్టే పరిస్థితి ప్రభుత్వం అనుసరిస్తున్నదితప్ప వాస్తవ పరిస్థితి ఆధారంగా ఈనాడు ప్రభుత్వం ఆలోచించె పరిస్థితి లేదు.

ముఖ్యంగా ఈ నేషనల్ పర్స్‌పెక్టివ్ ప్లాన్ వల్ల అన్నింటి కన్నా ఎక్కువ నష్టపోయే ప్రజలు తెలంగాణా ప్రాంతవాసులే. దానిలో వారు చూపిస్తున్న ప్లాన్ ప్రకారంగా ఇప్పుడున్న దానికన్నా అదనంగా 40, 50 టియంసి నీరుకన్నా తెలంగాణాకి ఎక్కువ వచ్చే అవకాశం లేదు. అందుకు మొదటి నుండి మేము ఈ గంగా కావేరి ప్లాన్ వల్ల తెలంగాణా ప్రాంతానికి తీవ్రమయిన నష్టం కలుగుతుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఈ గంగా కావేరి నదుల అనుసంధానం మీద ప్రభుత్వ లక్ష్యం ఏమిటో చెప్పాలి. ఏ లక్ష్యాలను ప్రభుత్వం ఆశిస్తున్నదో దీని వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనం ఏమీ లేదనే దానికి మంత్రిగారు తమ సమాధానంలో సభ ద్వారా సభ్యులకు బయటపెట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. ప్రభుత్వప్లాన్ ఈ విషయంలో ఏమిటో చెప్పాలి. ఆ అవసరం ఉందనిడిమాండ్ చేస్తున్నాను. గోదావరి నది గోదావరి జలాల మీద ఏకరువు పెడితే తెల్లారేదాకా చెప్పవచ్చు. చదివితే రామాయణం అంత కథ.

దుమ్ముగూడెం ప్రాజెక్ట్ దుమ్ములో కలిపారు. మందాకిని కాలువ కడెం ప్రాజెక్ట్‌కి ఎన్.టి. రామారావుగారు క్లియరెన్స్ తెచ్చి ఎప్పుడో 10, 11 సంవత్సరాల క్రింద ఫౌండేషన్ వేశారు. ఒక్క గజం కూడా త్రవ్వలేదు. పెనుగంగ ప్రాజెక్ట్ పెండింగ్‌లో ఉంది. ప్రాణహితకి ఎంత మొత్తుకున్నా ప్రాణం రావడం లేదు. నిజాంసాగర్ ఎండిపోయింది. అనేక సంధర్భాలలో బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడుతూ, మాకెప్పుడో నూరు సంవత్సరాల క్రింద ఇరిగేషన్ వచ్చింది. అనవసరంగా టి.ఆర్.ఎస్ వాళ్లు తప్పు మాట్లాడుతున్నారని అన్నారు.140 సంవత్సరాల క్రింద కట్టిన కాటన్ బ్యారేజ్ ఉందన్నారు. నేను అనేది ఏమంటే కాటన్ దొర కట్టిన మాట వాస్తవం. ఆయన కట్టిన బ్యారేజ్ ఈ రోజు ఆ ఆనకట్ట మీద నిలబడిచూస్తే శిధిలాలు కనబడతాయి. అది కొత్తగా కట్టిన ఆనకట్ట. అదే విధంగా ప్రకాశం బ్యారేజీ కొత్తగా నిర్మాణం చేసినదే. పెన్నా డెల్టా సప్లిమెంట్ చేయడానికి సోమశిల ప్రాజెక్ట్ కట్టారు.

ఈనాడు కె.సి కెనాల్ మాడ్రనైజేషన్ కోసం బ్రహ్మాండమయిన బ్యారేజ్ కట్టి దాదాపు రు.1200 కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం ముందుకు పోతోంది. నిజాంసాగర్ ఎండిపోయింది. దానికి సప్లిమెంటేషన్ ఎందుకు ఆలోచించరు. ఇది తెలంగాణా ప్రాజెక్ట్ కదా. దానిని మా నిజాం కట్టలేదా, కాటన్ దొర కట్టినట్లు? ఇది వెనకబడిన ప్రాంతంఅనే వివక్షత. రాజోలుబండ డైవర్షన్ స్కీమ్, 15.8 టియంసికి నీరు ఇవ్వవలసినది, 80,000 ఎకరాలలో పారించినటువంటిది ఈనాడు 4, 5 టి.యం.సిలకు దిక్కు లేదు. నీరు క్రిందకు పోతాయి. ఇది తెలంగాణా హక్కు కాదా. రు.13 కోట్ల బకాయిలు నాలుగు దశాబ్దాలుగా కర్ణాటకకు చెల్లించని మాట వాస్తవం కాదా? ఇది అబద్ధమా, అసంబద్ధమా? దీని మీద ఎందుకు పట్టించుకోరు. కె.సి కెనాల్ మీద ఉన్న ప్రేమ ఆర్‌డిఎస్ మీద ఎందుకు లేదు. ఆర్.డి.ఎస్ కెనాల్‌కి లైనింగ్ అవసరం లేదా? ఆర్.డి.ఎస్ రైతులకు నీరు అవసరం లేదా? మీ చేతులు మీ నెత్తి మీద పెట్టుకోండనే పద్ధతిలో ఇదంతా ఉంది. ఆర్.డి.ఎస్ మీద ఉన్న హక్కును శాశ్వతంగా హరించినట్లేకదా. ఇది వివక్షత. మంత్రిగారు సమాధానంలో చెప్పాలి. ఆర్‌డిఎస్‌ని కె.సి కెనాల్ మాదిరిగా మాడ్రనైజ్ చేసి అడిషనల్ ఆయకట్టుకి చర్య తీసుకొని తెలంగాణాకి ఉన్న నీటిని కాపాడతారా లేదా, దాని మీద వీరి స్ట్రాటర్జి ఏమిటి? ఈ విషయం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

అప్పర్ మానేరు ప్రాజెక్ట్ నిజాం కట్టింది. నర్మాల చెరువు అప్పర్ మానేరు ప్రాజెక్ట్, కరీంనగర్‌లలో 17,000 ఎకరాల నుండి 20,000 ఎకరాలు బ్రహ్మాండంగా పారింది. ఆ ప్రాజెక్ట్ నుండి పారినప్పుడు సిరిసిల్లా, నేరెళ్ల రెండు నియోజకవర్గాలకు బ్రహ్మాండమయిన పంటలు పండాయి. ఈనాడు అవి కరువు ప్రాంతాలుగా మారాయి. 500 నుండి 700 ఫీట్లు బోర్లు త్రవ్వుకుంటేతప్ప బ్రతకలేని దుస్థితికి వారు వచ్చారు. చిత్తశుద్ధితో , నిజాయితీగా ఉంటే నిజాంసాగర్, అప్పర్ మానేరు, ఎండిపోతున్న రాజోలుబండ మొదలయినవి తెలంగాణా ప్రాంత ప్రజలకు సప్లిమెంట్‌గా ఎందుకు చేయరు. ఎందుకు దాని గురించి ఆలోచించరు. దీని వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి? ఇక ఈ ప్రాంతాల సంగతి ఏమిటి? 600 , 700 ఫీట్లు బోర్లు వేయలేక కరెంటు బిల్లులు కట్టలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, దీని మీద స్ట్రాటజీ ఏమిటి? నిజంగా, నిజాయితీ ఉంటే, గోదావరి జలాలు రావా?

నిజాంసాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కోసం ఒరిజినల్‌గా ప్రతిపాదించిన సింగూరును ఈ రోజు మొదట హైదరాబాదుకి ధారాదత్తం చేశారు. కృష్ణా గురించి తెలిసినదే. కృష్ణా జలాలు తేవడానికి దశాబ్దాలు గడిచాయి. ఈనాడు ఉదయం నర్సింహయ్యగారు మాట్లాడుతూ ఉంటే నేను టి.విలో చూశాను. ఇక్కడ నుండనీ, అక్కడినుండని దానిలో 96 వివరాలు, అన్ని పెట్టి తెమలనీయకుండా చేసి ఇప్పుడు కృష్ణారావు రిపోర్ట్ ఇచ్చారు. ఈ జంటనగరాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. భవిష్యత్తులో విస్తరించేది, కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాదు దాహాన్ని తీర్చాలంటే ఈ నగరాన్ని ఉన్నది ఉన్నట్లు బాగుచేయాలంటే శ్రీశైలం నుండి 30 టియంసి నీరును తేవాలి. ఇది నిపుణులు ఇచ్చిన రిపోర్ట్. ఈనాడు ఇచ్చింది కాదు. Two decades back an expert committee has given the report. నీరు తేవడానికి ఒకసారి అక్కంపల్లిఅని చెప్పి మసి పూసి

మారెడుకాయ చేయడం, ఎన్నికలు వచ్చినాయని పునాదిరాయి పంచరంగుల్లో పెట్టి అదుగోనీరు, అదుగో నీరుఅని చెప్పే ప్రయత్నం చేయడంతప్ప హైదరాబాదుకు నీటి కొరత సమస్యను తీర్చడానికి ప్రభుత్వం ఏమీ చేయలేదు.

శ్రీశైలం నుండి 30 టియంసి నీటిని ఇతర జలాలను కేటాయించి పకడ్బంధీ పద్ధతిలో నగరానికి అమలుచేసి ఇక్కడి ప్రజల దాహార్తిని తీరుస్తారా? మెదక్, నిజామాబాద్ జిల్లాలలో హార్ట్అయిన ప్రజలకు నీరు ఇస్తారా లేదా? ఇస్తే ఎప్పటివరకూ ఇస్తారు. కార్యచరణ ఏ విధంగా ఉంది. ఈ విషయాన్ని మంత్రిగారు సూటిగా చెప్పాలి. అనేక సంవత్సరాల నుండి ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఉద్యమాలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వారు కూడా నిరాహార దీక్ష చేశారు. మంత్రి వెంకటేశ్వరరావుగారు సభలో ఉన్నారో, లేదో వారు చేశారు. మెదక్ జిల్లా యంఎల్ఏ, ఇతర పార్టీల వారు నిరాహారదీక్ష చేశారు.
సా.6.40

ఇవన్నీ చూసి, చూసి ప్రజలకు మొహం మొత్తిపోయింది. ఆ ప్రాజక్టులు ఇబ్బంది పాలౌతున్నాయి. సింగూరు వద్ద 30టిఎమ్.సి.ల స్టోరేజీ కెపాసిటి ఉంది. అదనంగా 15,20 టి.ఎమ్.సి. ల సర్ప్లస్పై పోతోంది. అక్కడ ఉన్న 50 టి.ఎమ్.సి. లను వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాలనే నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే, దాన్ని నిరూపించదలచుకొంటే, ఘనాపూర్ ఆనకట్ట వట్టిపోయింది, నిజాంసాగర్ ఆనకట్ట, అదే విధంగా అప్పర్ మానేరు ప్రాజక్టు ఇవ్వడానికి బ్రహ్మాండమైన అవకాశం ఉంది. దీని గురించి ఆలోచన ఉంటే, మాట్లాడరెందుకు. వెనుకబడిన ప్రాంతాలను బాగు చేస్తామని అంటారే తప్ప ఏ విధంగా సప్లిమెంట్ చేయాలన్న వ్యూహం ఉండదు. దాని గురించి ప్రస్తావనే ఉండదు. ఊరకే ఏదో కొంత చేసి, ఇది చేశాం, అది చేశామని, ఇది లక్ష ఎకరాలు అనుకోండి, అది పది లక్షల ఎకరాలు అనుకోండనే వ్యవహారంలో ప్రభుత్వం ఉంది. ఈ విధంగా మీరు వెళితే పనులు జరగవు. ఈ విధంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పడం డొల్ల మాట, కల్ల మాటే ఔతుంది. వాస్తవంగా అమలులోకి రావు. అందుకోసం, సింగూరు ప్రాజెక్టు నీటిని ఎప్పుడు ఎగువ ప్రాంతాలకు ఇస్తారు. దేవాదుల నుండి నీరు తీసుకు వస్తామని అంటున్నారు. కానీ దేవాదుల పథకం ఆ దేవునికే ఎరుక. పంచాయితీ ఎన్నికలప్పుడు, ఆ ప్రాంతానికి కనీసం రోడ్డు కూడా లేకపోతే, పైలాన్ కట్టే తాపీ మేస్త్రీని హెలీక్యాప్టర్ లో ముఖ్యమంత్రి గారు తన ప్రక్కన కూర్చోపెట్టుకొని తీసుకెళ్లి పునాది వేశారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, 5లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పారు. రెండు సంవత్సరాలు అయినా, సర్వే రిపోర్టు రాలేదు. ప్రముఖ పత్రికల్లో చదివాను, దేవాదుల పథకం ఆశాస్త్రీయంగా ఉందని నిపుణులు అంటున్నారు. వచ్చినా నడిచే అవకాశం లేదని అన్నారు. నిజంగా దీని కంటే సింగూరు ప్రాజక్టు చాలా బ్రహ్మాండమైన ఎత్తులో ఉంది. దీని నుండి నీటిని ఎక్కడికైనా తీసుకువెళ్లే అవకాశం ఉంది. నిజంగా ఇవ్వాలంటే నిజామాబాద్, కరీం నగర్ మెదక్ జిల్లాల ప్రజలకు సుమారు 5 లక్షల ఎకరాలకు నీటిని ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దానిని అలా ఇవ్వకుండా హైదరాబాద్కి ఇచ్చారు. హైదరాబాద్కి కృష్ణా జలాలను తెచ్చే ప్రాజక్టుని దశాబ్దాలపాటు పెండింగ్ పెట్టి, వెనుకబడ్డ ప్రాంతాల రైతులను ఇబ్బంది పాలు చేస్తున్నారు. దీనిపైన ప్రభుత్వంకి చిత్తశుద్ధి లేదు. ఎప్పుడు ఇస్తారు, ఏ విధంగా ఇస్తారని అడుగుతున్నాను. అప్పర్ మానేరు ప్రాజెక్టు బ్రహ్మాండమైన ప్రాజక్టు. నేడు ఇబ్బందుల్లో ఉంది. ఆంధ్రా ప్రాజక్టులను సప్లిమెంట్ చేసే మాదిరిగా దీన్ని చేయాలి. తెలంగాణా ప్రాజక్టులను ఆదుకొనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, లేదా అని అడుగుతున్నాను. అప్పర్ మానేరు రైతాంగానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈ విధంగా చెపితే ప్రాంతీయ తత్వం అంటారు. నిజాం నుండి విముక్తమై, తెలంగాణా ముఖ్యమంత్రి గా ఉన్న వెల్లోడి గారు 1951వ సంవత్సరంలో ప్లానింగ్ కమీషన్ ఆఫ్ ఇండియా ముందుకు వెళ్లి, గోదావరి మల్టీపర్పస్ ప్రాజెక్టుకి ఆరు జిల్లాలో 35 లక్షల ఎకరాల్లో నీరు పారడానికి అనుమతి తెచ్చారు. విలీనమైన పాపానికి గోదావరి మల్టీపర్పస్ ప్రాజెక్టు బంగాళా ఖాతంలో కలిసిపోయింది. దీనికి ప్రత్యామ్నాయంగా శ్రీరాం సాగర్ ప్రాజక్టు ఉంది. ఇది కట్టి 40 సంవత్సరాలైనా నేటికి స్టేజ్ 1 కంప్లీట్ కాలేదు. స్టేజీ 2 గురించి మొన్ననే చెప్పాను. ఆ వివరాల్లోకి పోను. ఈ ప్రభుత్వం అనేకసార్లు శంకుస్థాపనలు చేయడం, చేసిన చోటే మళ్లీ మళ్లీ చేయడం వందల కోట్ల నిధులు ఖర్చు చేస్తా మని చెపుతున్నారు. ఇవి నేను చెప్పేది కాదు. ముఖ్యమంత్రి గారు 1999వ సంవత్సరంలో Perspectives Plan and utilisation of Godavari water అనే నివేదికలో, దీనిపైన రూ.1200 కోట్ల

ఖర్చు చేస్తామని చెప్పినప్పటికి నేటికి 12రూపాయలు కూడా ఖర్చు చేయలేదు. ఇందులో అనేక ప్రాజక్టులు ప్రస్తావన చేసినప్పటికి ఒక్క ప్రాజక్టు కూడా ఈ బడ్జెటులో చోటు చేసుకోలేదు. ఇదేనా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసే పద్ధతి. దేవాదులకు పునాది వేశారు. నేటికి సైట్ ఫైనలైజ్ కాలేదు. సాంకేతికపరమైన సపోర్టు లేదు. అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నాయని, దేవాదుల నుండి నీరుపారే ప్రాంతం ఇదేనని ప్రభుత్వం రోడ్డుపై బోర్డులను ఏర్పాటు చేస్తోంది. నా నియోజకవర్గంలో కూడా బోర్డులు పెట్టారు. పంచాయితీ ఎన్నికలప్పుడు శిలాఫలకాలు వేశారు. రాబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బోర్డులు పాతుతున్నారు. ఈ విధంగా ప్రజలను గోల్ మాల్ చేస్తున్నారు. వీటిని ఏ విధంగా సమర్థించుకొంటారో మంత్రి గారు చెప్పాలి. దేవాదుల పథకానికి సైట్ సెలక్షన్ అయిందా? దానికి ఎంత ఖర్చు అవుతోంది. తదనంతర కరెంటు ఖర్చులు ఎవరు భరిస్తారు. రైతుల నెత్తిన వేస్తారా? దానికి పవర్‌టై అప్ ఎట్లా తీసుకొంటున్నారు. దాని గురించి సపోర్టుగా పవర్ ప్లాంట్ పెడతారా? ఏమి చేస్తారు. ఊరకే, దేవాదుల దేవాదుల అని దేవతలకే అర్థం కాకుండా గాలి మాటలు చెప్పుకొంటూ వెళుతున్నారు. దీని విషయంలో ప్రభుత్వం యొక్క స్ట్రాటజీ ఏమిటి? దీనిని ఎట్లా తీసుకొంటారు. ఏ పద్ధతిలో తీసుకొంటారు. ఎంత ఖరౌతుంది. మంత్రిగారు పూర్తిగా వివరాలు ఇవ్వాలి. మళ్లీ, అవసరం వస్తే క్లారిఫికేషన్ అడిగుతాను.

శ్రీరాం సాగర్ వరద కాలువ గురించి అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. 7 సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులు వచ్చాయి. ప్రభుత్వం దీనిపైన మనసు పెట్టలేదు. కేవలం భూసేకరణకే ఎక్కువ డబ్బు అని కుంటి సాకు పెట్టి 7 సంవత్సరాలు పెండింగ్ పడింది. లోక్ అదాలత్ నిన్నే మొన్నే పరిష్కరించి తొమ్మిది, పది కోట్లు ఖర్చు చేశారు. వెనుకబడిన ప్రాంతాలకు తొందరగా న్యాయం చేస్తామని చెపుతున్నారు. తెలంగాణా ప్రాంతానికి పెద్ద పీట వేశామని చాలా పెద్దఎత్తున ప్రచారం చేసుకొన్నారు. కానీ రాష్ట్రం మొత్తం మీద కేటాయించింది సుమారు 19000 కోట్లు. దీంట్లో రూ.700 కోట్లు తెలంగాణాకు కేటాయించారు. మిగిలిన ప్రాంతాలకు 12000 కోట్లు కేటాయించారు. తెలంగాణా ప్రాంతాన్ని జోరుగా అభివృద్ధి చేసే విధానం ఇదేనా? ఈ ఫిగర్స్ రివర్స్‌లో ఉంటే ప్రజలు నమ్మేవారు. ఈ ప్రాంత ఆయకట్టు ఎంత ఉంది, ఆ ప్రాంత ఆయకట్టు ఎంత ఉంది చూడాలి. ఈ ప్రాంతాన్ని సేమ్ లెవల్ లోకి తీసుకు వెళ్లాలంటే కేటాయింపులు ఎట్లా ఉండాలి. ఈ కేటాయించిన నిధులతో అభివృద్ధి సాధ్యమౌతుందా? వందల కోట్లతో అయ్యేది వేల కోట్లతో అవుతుందా. వరద కాలువ, ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్ 2, కేటాయింపులు చూస్తే ఒక శతాబ్ద కాలం అయినా పూర్తి కాని పరిస్థితి కనిపిస్తున్నది. ఈ ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయడానికి మీరు కేటాయించిన కేటాయింపులు సరిపోతాయా? మీరు ఆత్మ వంచన చేసుకొంటున్నారు. దీనిపై మీ వ్యూహం ఏమిటి ?

వెనుకబడిన ప్రాంతాలకు మేము ఇది చేసాము, అది చేస్తామని చెప్పడం కాదు. గోదావరి నది పై మీ స్ట్రాటజీ ఏమిటి? తెలంగాణా ప్రాంతం గోదావరి నదిపై మీ స్ట్రాటజీ ఏమిటి? తెలంగాణా ప్రాంతానికి గోదావరి నీటిని ఎంత ఇవ్వబోతున్నారు. ఏ ఏ ప్రాంతాల ద్వారా ఇవ్వబోతున్నారు. ప్రభుత్వం దగ్గర ఉన్న వ్యూహామేమిటి? ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు 40 సంవత్సరాల నుండి నడుస్తోంది. దీనికి ఇంకా డబ్బు కావాలి. నిజాం సాగర్, అప్పర్ మానేరు పై ఉన్న ప్రాజెక్టులు పట్టిపోయాయి. సింగూరు ప్రాజెక్టుని సిటీకి అప్పగించారు. అక్కడి ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. గోదావరి ప్రాజక్టుపై ప్రభుత్వం యొక్క స్ట్రాటజీ ఏమిటి? ఒకవేళ, దేవాదుల మీరు ఊహించిన రీతిలో, కాలలు కనే రీతిలో నిజం చేయాలంటే తెలంగాణాకి మీరు ఇచ్చేది కేవలం 50 టిఎమ్‌సిల నీరు మాత్రమే అని తెలియజేస్తున్నాను. తెలంగాణాలో ఇంకా ప్రాజెక్టులు లేవా? గోదావరిలో నీరు ఉంది కాబట్టి ఇతర ప్రాజెక్టులు చేపట్టాల్సిన అవసరం లేదా? ఏ ఏ ప్రాజెక్టుల ద్వారా ఎంత నీటిని గోదావరి నుండి ఇవ్వదలచుకొన్నారు. మీ ప్రభుత్వ వ్యూహం ఏమిటి? స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. శ్రీరాం సాగర్ స్టేజ్ 2 పూర్తి చేస్తే, దాని కెనాల్ కెపాసిటీ తక్కువగా ఉంది. క్యారియింగ్ కెపాసిటి తక్కువ ఉంది. దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమి చేస్తున్నారు. శాసనసభలో మేము అరిచి గోల పెట్టిన తరువాత ప్రభుత్వం కళ్లు తెరచి ఒక ఫీట్ సిమెంట్ లైనింగ్ పెంచారు. పనులు జరుగుతుంటే నేనూ చూశాను.

శ్రీ కడియం శ్రీహరి :- గోల పెట్టక ముందే చేశాము.

శ్రీ కె.చంద్రశేఖరరావు :– దానికి ముందు పనులు జరగలేదు. ఆ కాలువ ద్వారా మీకు మీరే నిర్దేశించుకొన్నటువంటి 15 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలన్న లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో మీరు సాధించలేరు. అందుకోసం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎమి చేయదలచుకొన్నారు. గోదావరి నీటి విషయమై సూటిగా అడుగుతున్నాను. ఎస్.ఆర్.ఎస్.పి. తరువాత కేవలం దేవాదుల గురించి మాత్రం చెపుతున్నారు.

సా. 6.50

ఎల్లంపల్లి సర్వే చేస్తున్నామని అంటున్నారు. అది చెప్పిచెప్పి అరిగిపోయిన రికార్డులా అయింది. ఆ సర్వే ఎన్ని సంవత్సరాలకు ఏవిధంగా పూర్తి అవుతుందో అర్థం కాని పరిస్థితి వుంది. గోదావరి జలాలలో తెలంగాణా ప్రాజెక్టులను మీరు ఏమేమి చేపడుతున్నారు? వాటి సామర్థ్యం ఎంత? అల్టిమేట్‌గా మీరు ఎన్ని ఎకరాలకు నీరు ఇవ్వ దలచుకున్నారు? అసలు ఇవ్వదలచుకున్నారా లేదా? లేదా గోల్‌మాల్ చేసి పెండింగు పెట్ట విధానం చేసి చివరకు నేషనల్ పర్స్‌పెక్టివ్‌గా ప్లాన్ తీసుకువచ్చి ఉన్న గోదావరి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించే కుట్ర చేస్తున్నారా? దీనికి సూటిగా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇది గోదావరికి సంబంధించింది.

ఇక కృష్ణా నదికి సంబంధించి వారు అనేక విషయాలు చెప్పారు. కానీ ఎక్కడా కూడా సరైన పద్ధతిలో సమన్వయం చేసే విధంగా చేయడం లేదు. ఆ విధానం ఒకటి వుంది. ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసే విధంగా, ప్రభుత్వం సూటిగా సమాధానం చెప్పాలి. శ్రీశైలం నుంచి నల్గొండ జిల్లాకు సొరంగం ద్వారా నీరు ఇవ్వడానికి అవకాశం వుంది. దానికి టెక్నికల్ క్లియరెన్స్ ఇచ్చింది. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చింది. ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు గ్లోబల్ టెండర్స్ పిలిచే వరకు వ్యవహారం వచ్చింది. అక్కడ ఏవో కారణాలు చెప్పి ఆపారు. ఆ విధంగా ఆనాడు అది ఆగిపోయింది. ఈ ప్రభుత్వం కూడా నిన్న మొన్నటి దాకా దీని గురించి మాట్లాడింది. అంటే 1995-96-97 సంవత్సరాల వరకూ మాట్లాడటం జరిగింది. ఆ తర్వాత నుంచి ఈ సొరంగాలు డిసప్పియర్ అయ్యాయి. ఇప్పుడు లిఫ్ట్ లు పెడుతున్నామని అంటున్నారు. నీరు ఇస్తామంటున్నారు. ఇస్తే సంతోషపడాలి. ఐతే అది శాశ్వత పరిష్కారం కాదు. అందులో చాలా ఇబ్బందులు వున్నాయి. అక్కడ నుంచి హైదరాబాదుకు నీరు ఇస్తున్నాము అంటే మొన్న ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చింది. నల్గొండ నుంచి ఉద్యమం చేయడానికి ప్రజలు వచ్చారు.

నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది శ్రీశైలం టన్నల్ కార్యక్రమానికి భరత వాక్యం పలికారా? అది ఆన్ వుందా? సంవత్సరం క్రితం వరకు మంత్రి గారు నో నో వియ్ హావ్ నాట్ క్లోజ్డ్, అది ఓపెనే వుంది. అండర్ యాక్టివ్ కన్సిడరేషన్ అన్నారు. అంటే శతాబ్దాలా? యాక్టివ్ కన్సిడరేషన్ అంటే ఏమిటి? ఈ రోజు బడ్జెటులో ఎందుకు దీనిని ప్రస్తావించ లేదు? అంటే సొరంగం చేపట్టే అవసరం ఈ ప్రభుత్వానికి లేదా? తెలంగాణా ప్రజలకు ప్రవాహ కాల్వల ద్వారా గ్రావిటీ ద్వారా వచ్చే నీటిని పుష్కలంగా ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇవ్వకుండా లిఫ్ట్‌ల ద్వారా ఎందుకు తిప్పుతున్నారు? దగా చేయదలచుకున్నారు తప్ప మరొకటి కాదు. లేకపోతే మీరు ఎందుకు ఇలా చేస్తున్నారు? సొరంగం త్రవ్వడానికి ఎందుకు పోవడం లేదు. మరి వెలిగొండ ప్రాజెక్టుకు పెడుతున్నారు. అక్కడ 42 కి.మీ టన్నల్ పెడుతున్నారు కదా? మేము టన్నల్ ద్వారా నీటిని పొందేందుకు నోచుకోలేదా? గ్రావిటీ ద్వారా నీరు రావడానికి దీని మీద కూడా శ్రీశైలం సొరంగం వ్యవహారం ఏమిటి? దాన్ని ఉంచారా? ముంచారా? సొరంగం గురించి బడ్జెటులో పెట్టలేదు. కనీసం ఫైనల్ పోయేప్పుడయినా మంత్రి గారు తమ పలుకుబడిని ఉపయోగించాలి. వెనుకబడిన ప్రాంతానికి మీరు ప్రనిధిగా వున్నారు కాబట్టి , ముఖ్యమంత్రి గారిని, మీ క్యాబినెట్ సహచరులను ఒప్పించి ఈ రోజు టన్నల్ కోసం ఫైనల్ అప్రాప్రియేషన్ లోపు టన్నల్ కోసం బడ్జెటులో నిధులు కేటాయించేలా చేస్తారా? అటువంటి సాహసం మీకు వుందా? ఆ విధంగా చొరవ ప్రదర్శిస్తారా? శ్రీశైలం సొరంగం సంగతేమిటి? దానిని స్పష్టం

చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా మంత్రి గారు ముఖ్యమంత్రి గారు ఫౌండేషన్ వేశారంటున్నారు. మేమడుగుతున్నది , మహబూబ్‌నగర్ జిల్లాలో బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ప్రాజెక్టులలో 50 , 60 టిఎమ్‌సిల నీరు ఇస్తామంటున్నారు. ఇస్తే మంచిదే. సంతోషం . మేము ఆహ్వానిస్తాము. ఆల్‌మట్టి అనే ఒక ప్రాజెక్టు వుంది. దాని ద్వారా నీరు ఇవ్వడానికి మిమ్మల్ని పరిశీలించమంటున్నాము. మీరు ఎందుకు పరిశీలించరు? వాటీజ్ రాంగ్ విత్ దిస్? అక్కడ నుంచి బ్రహ్మాండంగా గ్రావిటీ నీరు వచ్చే అవకాశం వుంది. మరో విషయం ఇక్కడ వుంది. నేను పదేపదే దీనిని ఎందుకు అడుగుతున్నానంటే కృష్ణానదికి ఒక ప్రత్యేకత వుంది. అన్ని నదులూ ప్రవాహం పెరుగుతూ వుంటే రూట్ కోర్స్‌లో ఎన్‌బీచ్ అవుతాయి. కానీ కృష్ణా నది చూసినట్లైతే అది బ్యూటిఫుల్ రివర్. అది చాలా వాటర్‌ను తీసుకు వస్తుంది. ఆ నది వెస్టర్న్ ఘాట్స్‌లో మొదలైన పాయింట్ నుంచే లాట్ ఆఫ్ వాటర్ వస్తుంది. వర్షాల వల్ల దానికి మంచి నీరు వస్తుంది. ఇది 100 టిఎమ్‌సిల నీటిని తెస్తుంది. 2,060 టిఎమ్‌సిల నీరు తుంగభద్ర నుంచి ఐ స్టాండ్ ఫర్ కరెక్షన్. మన రాష్ట్రంలో కలిసే సరికి నేననుకుంటాను హార్డ్‌లీ 300 లేక 400 టిఎంసిల నీటిని కాంట్రిబ్యూట్ చేస్తుంది. కట్టలేరు, ఆకేరు, మూసి అన్నీ చిన్నవే. మీద నుంచి బ్రహ్మాండంగా నీరు వస్తుంది. ఆల్‌మట్టి వుంది, కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. నారాయణపూర్ డ్యాం వుంది. జూరాల డ్యాం వుంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ డ్యామ్స్ ఉన్నాయి. ప్రకాశం బ్యారేజ్ వుంది ఒక వేళ అల్‌మట్టి లో నీరు లభ్యం కాకపోతే కింద ఈ ప్రాజెక్టులకు నీరు ఎలా వస్తుంది? ఇవి ఎలా నిండుతు న్నాయి? ఈ సంవత్సరం కరువు వచ్చింది. ఆ విధంగా ఎప్పుడో జరుగుతుంది తప్ప ప్రతిసారీ కాదు. ప్రతి సంవత్సరం ఈ ప్రాజెక్టులో నీరు సర్‌ప్లస్ అవుతూ వుంటుంది. ఈ రోజు నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నది అని మీరు అంగీకరించారు. నీరు సముద్రానికి వృథాగా పోవడం జరుగుతోంది కాబట్టి పులిచింతల ప్రాజెక్టు కడుతున్నాం అంటున్నారు. నేనడిగేది మీకు వెనుకబడిన ప్రాంతాల మీద నిజంగా చిత్త శుద్ధి వుంటే, మీ మాటలు నిజమే అయితే ఆల్‌మట్టి ద్వారా గ్రావిటీ వున్న నీటిని మీరు ఇవ్వవచ్చు. మహబూబ్‌నగర్ జిల్లా బార్డర్ వరకు, కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 9 కిమీ, 14 కిమీ వరకు నారాయణపూర్ కాల్వలు వచ్చాయి. అది టేకప్ చేస్తే, వారు తొందరగా నీరు ఇచ్చే అవకాశం వుంది. చెబుతున్న లెవల్ కంటే చాలా ఎక్కువ అవకాశం వుంది. ఇదానిని మీరు ఎందుకు పరిశీలించరు? మేము దానిని గురించి అడిగితే, మాట్లాడితే మేము ఏదో క్రైమ్ చేస్తున్నట్లు, రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మాట్లాడుతున్నట్లు ఒక తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు మీరు నీరు ఎందుకు ఇవ్వరు? తుంగభద్ర డ్యామ్ నుంచి మనం తెచ్చుకొనడం లేదా? కర్ణాటక, ఆంధ్ర ఇద్దరి పొత్తుల మధ్య ఆ ప్రాజెక్టు వుంది. అక్కడ మనం షేర్ చేసుకుంటున్నాము. అనేక రాష్ట్రాలు ఆ విధంగా నీటిని పంచుకుంటున్నాయి. మేము డిమాండు చేస్తున్నాము. మా అప్పర్‌లో కృష్ణా ప్రాజెక్ట్ మునిగి పోయింది. తెలంగాణాలో స్వతంత్ర్యం రాక ముందు శాంక్షన్ అయిన ప్రాజెక్టులు మునిగి పోయాయి. అక్కడ కట్టిన బ్యారేజ్‌లను సప్లిమెంట్ చేశారు. ప్రకాశం బ్యారేజ్ చేశారు. ఇక్కడ వున్న ప్రాజెక్టులను ముంచేశారు. ఆకలి చావులతో, కరువులతో వున్న ఈ ప్రాంతం నుంచి మేము నీరు కావాలని అడిగితే దానికి మీరు ఎందుకు స్పందించరు? ఎందుకు ఆ విషయాలను పరిశీలించరు? మహబూబ్ నగర్ జిల్లానుంచి నీరు ఇచ్చే మాట నిజమే అయితే ఎక్కడనుంచి అయినా ఇవ్వాలి కదా? అందులో మీకు ఇబ్బంది ఏముంది? ఆల్‌మట్టి నుంచి మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రవాహ కాల్వ ద్వారా నీళ్లు తీసుకు రావడానికి మీ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటి? మంత్రి గారు సమాధానం చెప్పాలని నేను డిమాండు చేస్తున్నాను.

మనకు రెండు వరద కాల్వలు ఉన్నాయి. గోదావరి వరద కాలువ, కృష్ణా వరద కాలువ. గోదావరి వరద కాలువకు మోక్షమే లేదు. నాగార్జున సాగర్ వరద కాలువ దశాబ్దం గడచినా ఒక కి.మీ కూడా తవ్వలేదు. 80 కి.మీ తవ్వవలసిన కాలువను ప్రతిపాదించి అనేక సంవత్సరాలు గడచినా ఇంతవరకూ 11 లేక 12 కి. మీ. లు మించి త్రవ్వడం జరగలేదు. నాగార్జున సాగర్ వద్ద వరద కాలువ పనులను చూసి మెల్లగా నడచే నత్త కూడా ' ఇంత మెల్లగా నడచే వాళ్లున్నారా' అని నవ్వుకుంటోంది. ఆ విధమైన దారుణమైన పరిస్థితి వుంది. అసలు మీరు ఈ వరద కాలువకు ఎందుకు ఇవ్వరు? ఈ బడ్జెటులో వరద కాలువలకు చాలా మీగర్‌గా బడ్జెట్ ఎలకేట్ చేశారు. దానిని పెంచే ఆలోచన ఉందా లేదా? దానిని ఎప్పటికి పూర్తి చేస్తారు? మీ స్ట్రాటజీని వివరించాలని నేను కోరుతున్నాను.

ఇంకో విషయం గవర్నమెంట్ ఒక జి ఓను ఇష్యూ చేసింది. 30 , 35 సంవత్సరాలు గడచి పోయింది. 1968 వ సంవత్సరంలో నల్గొండ జిల్లాలో 78 వేల ఎకరాలకు , ఖమ్మం జిల్లాలో 22 వేల ఎకరాలకు ఈ నాగార్జును సాగర్ ఎడమ కాల్వ వద్ద లిఫ్ట్ పెట్టి నీళ్లు ఇస్తామని చెప్పారు. మంత్రి ఉమా మాధవ రెడ్డి గారు, టిడిపి ఎమ్‌పి గారు వాళ్లందరూ వున్నపుడు నేను అక్కడకు పోయి గొడవ చేస్తే మేము బ్రహ్మాండంగా చేస్తున్నాము, కంప్లీట్ చేస్తామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. నీటి పారుదల శాఖా మంత్రి మాట్లాడ లేదు. నేను ఒకటే అడుగుతున్నాను. ఈ నాగార్జన సాగర్ లిఫ్ట్ కాలువ ద్వారా లక్ష ఎకరాలకు నీరు ఇస్తామన్నారు. దానిని మీరు టేకప్ చేస్తారా లేదా? దానికి పెద్ద ఇబ్బంది ఏమీ లేదు కదా? ఉన్న లిఫ్ట్‌లు అన్నీ ఆగిపోతున్నాయి. అయితే మొన్న అందుకుగాను రూ. 2 కోట్లు ఇచ్చారు. అవి అసమగ్రంగా రిపేర్స్ చేస్తున్నారు. ఇప్పటికీ ఆ రిపేర్స్ పూర్తి కాలేదు. టోటల్‌గా లక్ష ఎకరాల కోసం నీళ్లు ఇవ్వడంలో సాంకేతిక ఇబ్బందులు లేవు, నీటి కేటాయింపులు వున్నాయి. నీటి లభ్యత వుంది. దీనిలో ల్యాండ్ అక్విజేషన్ సమయంలో గవర్నమెంట్ సిన్సియర్‌గా చేయాలంటే దీనిని మూడు లేక ఆరు నెలలలో కంప్లీట్ చేయవచ్చు. అలా కాకుండా ఆచరణసాధ్యం కాని దేవాదుల వద్ద పునాది రాళ్లు వేసి గోల్‌మాల్ చేయడం వాస్తవం కాదా? ఇదేనా మీ ప్రభుత్వ నీతి? వెనుకబడిన ప్రాంతాలను ఆదుకునే పద్ధతి ఇదేనా? మీరు ఎందుకు దానిని ఆదుకునే విధంగా చేయరు? నాగార్జున సాగర్ ఎడమ కాలువకు సంబంధించిన పనులు మీరు కంప్లీట్ చేస్తారా ? ఈ బడ్జెటులో మీరు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మీరు కేటాయింపులు చేస్తారా? మీరు లిఫ్టుల ద్వారా నీరు ఇవ్వడం నిజమా? ఇంకా 30 ఏళ్లు పెండింగులో పెడతారా? వెనుకబడిన ప్రాంతాలను బాగు చేసే పద్ధతి ఇదేనా? నాగార్జున సాగర్ లిఫ్ట్ కెనాల్‌కు సంబంధించి మంత్రి గారు సరిగా సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.
రా.7.00

నిన్న మొన్నటిదాకా భీమా ప్రాజెక్టుని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద చూపించారు. అది సడన్‌గా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద చూపించారు. దానిని ఎందుకు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద చూపించారు. దాని వెనుక ఉన్న ఆతర్యం ఏమిటి? భీమా ప్రాజెక్టుకు 20 టిఎంసి నికర జలాల కేటాయింపులు ప్రభుత్వం చేసింది. ఎస్యూర్డు వాటర్ యాలకేషన్ వుంది. ఈప్రాజెక్టును స్పీడుగా ప్రభుత్వం పూర్తి చేయదల్చుకుంటే వరల్డు బ్యాంక్ అయినా నాబార్డను అడిగినా ఫండ్సు ఇస్తారు. దానికి 2.5 కోట్ల రూపాయలు కేటాయించారు. నీటి కేటాయింపులు లేని గాలిలో తేలియాడుతున్ననటువంటి కల్వకుర్తి పథకానికి 40 కోట్లరూపాయలు కేటాయించారు. ఈ ప్రాజెక్టును మేజర్ ప్రాజెక్టు క్రింద చూపించారు. నిన్నటిదాకా మేజర్ ప్రాజెక్టుగా వ్యవహరించిన భీమా ప్రాజెక్టును ఇప్పుడు మీడియం ప్రాజెక్టు క్రింద ఎందుకు చూపించారు. దానిని ఏమున్నా కుదించే దురుద్దేశ్యం వుందా? కారణం ఏమిటి? ఆయకట్టునుబట్టి మేజర్, మీడియం ప్రాజెక్టులుగా చూపిస్తారు. మొన్నటి దాకా 2.5 లక్షల ఎకరాలు చూపించారు.

(అంతరాయం)

ఏమో ఎక్కడ నుంచి ఎక్కడికి కొడతారో ఎవరికి ఎరుక? మంత్రిగారు మీరు ఈజీగా కథలని మాట్లాడితే. Why did you show it in medium irrigation? You should have conveniently shown in the major irrigation. మొత్తం మీద మైక్ లేకుండా మేజర్ ప్రాజెక్టుగా వుందని అన్నారు. ఆన్ రికార్డు మీరు ఆ మాట ఒప్పుకోవాలి. We want it to be in records. ఇక్కడ రాజకీయం ఏమిటి? అన్నీ కేటాయింపులు ఉన్న భీమా ప్రాజెక్టుకి 2 కోట్ల రూపాయల కేటాయించారు. ఏ కేటాయింపులు లేని కల్వకుర్తి ప్రాజెక్టుకు 40 కోట్ల రూపాయలు కేటాయించారు. 40 కోట్ల రూపాయలు కేటాయించి 4,5 ప్యాకేజిలు పెట్టి ఇప్పుడు దేవాదుల లాగా ఫైనల్‌గా శాంక్షన్‌కూడా ఏమి లేదు. శిలాఫలకం వేశారు, ఒత్తిడి పెరుగుతున్నది కాబట్టి ప్రజల నుంచి దూషణలు వస్తున్నాయి కాబట్టి , ఎన్నికలు వస్తునాయి..................., నేను ముగించే ముందు ఒకటే మాట చెబుతున్నాను.

ప్రజలకు కూడా పోవాలి ఎగ్జాట్లిగా ఇది జరగబోతుంది. 5 సంవత్సరాలు ఒక ప్రాజెక్టు మీద ప్రతి సంవత్సరం కేటాయింపుల చేసి 5 పైసలు కూడా ఖర్చు పెట్టనటువంటి ఈ ప్రభుత్వాన్ని ఏ విధంగా మేము నమ్మాలి. దేవుని దయవల్ల ఆ రోజు కూడా తమరే చైర్లో ఉన్నారు. I have requested the Chair to give a ruling. ఒక ప్రాజెక్టు మీద ప్రజలను పంచవర్ష ప్రణాళిక మొత్తం మోసగిస్తారు. దీని మీద ప్రభుత్వాన్ని అభిశంసించవాల్సిన అవసరం వుంది. The Chair has to come to the resque of the House.దయచేసి దీని మీద ఏదో ఒక నిర్ణయం జరగాలి . ఈ కేటాయింపులు చేసి ఎన్నికల కోసం మోసాలు చేసి పద్ధతికి స్వస్తి చెప్పవలసిన అవసరం వుంది. శాసన సభ ద్వారానే నిరవధిక తప్పులు పోతావుంటే పంచవర్ష ప్రణాళికలు మాట్లాడుతూ వుంటే శాసనసభ మౌనంగా ఉండడం అనేది ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు మంచిది కాదు. చట్ట సభలో మీద ప్రజలకు గౌరవం పోతుంది. ఎందుకంటే ఒకే ప్రాజెక్టు మీద కంటిన్యూగా 5 సంవత్సరాలు కేటాయించి 5 పైసలు కూడా ఖర్చు పెట్టకపోతే ఈ ప్రభుత్వాన్ని ఎవరు మందలించాలి? ఎవరు అడగాలి? ఈ రకమైన సిట్యూవేషన్ అన్నీ కూడా ఈ ప్రభుత్వం చేసిన మాట వాస్తవం . ఇవి రికార్డ్సులో ఉన్నాయి. నేను మొన్న చెప్పడం జరిగింది. తమరి ముందే నేను చదివాను. దాని మీద దయచేసి మళ్లీ మీ రూలింగ్ అడుగుతున్నాను. కల్వకుర్తి పథకానికి చేసిన కేటాయింపులు కాని ఇతరత్రా చేసిన కేటాయింపులు చూస్తే అన్నీ ప్రాజెక్టులను మేము చేయబోతున్నాము, ఈ ఎన్నికలు రాబోయే తరుణంలో ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేశారు. నీటి కేటాయింపుల లేకుండా నిధుల కేటాయిస్తే ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు, ఖచ్చితంగా నీటి కేటాయింపులు చేయాలి. నీటి కేటాయింపులు చేయవలసిన అవసరం వుంది. గంగా కావేరి పథకం మీద ప్రభుత్వంయొక్క ప్లాన్ ఏమిటి? దాని మీద మీ వ్యూహం ఏమిటి? నిర్దిష్టంగా మీరు సభ ద్వారా స్పష్టంగా చెప్పవలసిన అవసరం వుంది. ఔట్సైడ్ హౌస్ మీరు చాలా మాట్లాడుతున్నారు. మీరు ఎవరితో సంప్రదించారు? ఏమి చేయబోతున్నారు? మన రాష్ట్రానికి అదనంగా వచ్చే ప్రయోజనం ఏమిటి? తద్వారా జరిగేది ఏమిటి మీరు చెప్పవలసిన అవసరంవుంది. నీటి కేటాయింపులు మళ్లీ ఒకసారి చేయమని చెప్పి మేము రిక్వెస్టు చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలలో ప్రాజెక్టులు రావడం లేదు ఆలశ్యం అయినది చెప్పి స్వయంగా ప్రభుత్వం ఒప్పుకుంటుంది. ఈ ప్రాజెక్టులు నిర్మాణం కాలేదు. శాశ్వత దుర్భిక్ష ప్రాంతాల క్రింద శాశ్వత క్షామపీడిత ప్రాంతాల క్రింద ఈ ప్రాంతాలు మారిపోయినాయి కాబట్టి మేము స్పెషల్ డ్రైవ్ పెట్టి చేస్తామని గవర్నమెంటు చెబుతున్నారు. కాని చేయడం లేదు. నేను సిన్సియర్గా డిమాండు చేసేది ఏమిటి? నదుల నీటిని పునపంకం చేసి ప్రాజెక్టుల వారిగా చట్టబద్ధత కల్పించడానికి మీరు ఎందుకు పూనుకోవడం లేదు. What is preventing you? మేము పారదర్శకంగా వ్యవహరిస్తాము అని ప్రతి రోజు మీరు చెబుతూవుంటారు. నదుల నీటి పంపకంలో మాత్రం మీకు ఎందుకు పారదర్శకత లోపిస్తున్నది. ఈ పారదర్శకత లేకుండా మీరు వ్యవహరించడానికి కారణాలు ఏమిటి? అందువల్ల వెనుకబడిన ప్రాంత ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు కృష్ణానదీ జలాల్లో పున:పంపిణీ చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నదా? లేదా? చేస్తే ఎప్పటిలోగా చేస్తారు మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఎట్లాగు మాటలు చెబుతారు తప్ప పనులు చేయరు అనేది గత 7 సంవత్సరాలలో అనేక విధాల రుజువు అయినది. జరిగింది గోరంతలైతే చెప్పేది కొండంతలు వ్యవహారం అయినది తప్ప జరుగుతున్నది చాలా తక్కువ. రియలైజ్ అవుతున్న ఆయకట్టు చాలా తక్కువ. ఇదే పద్ధతిలో మీరు కొనసాగితే ప్రజల శిక్షకు గురౌతారని చెప్పి నేను తెలియచేసుకుంటున్నాను. మీరు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణా, జై భారత్ .

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బడ్జెటు కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఏ రకంగా నిర్లక్ష్యం చేసిందో ఈ విషయాలు అన్నీ కూడా తెలియచేయడం జరిగింది. ఇరిగేషన్కు సంబంధించి ఒకసారి చరిత్రపుటల్లోకి వెళ్లవలసిన అవసరం వుంది. చరిత్ర అంటే ఏమి లేదు మేము చేస్తున్నదే చరిత్ర మేము నడుపుతున్నదే చరిత్ర అనుకుంటారు. అది చరిత్రను విమర్శించిన వాళ్లు అంతా అజ్ఞానుల క్రింద లెక్క. చెప్పి చరిత్రలో ఉన్నటువంటి అనేక రకాల విషయాల సారాంశం .రాజుల కాలం తీసుకుంటే మీడియం ఇరిగేషన్ కాని ఇతరత్రా ఇరిగేషన్ విషయాలు చాలా ఉన్నాయి. ఆఖరి దశ నాజీ నైజాం అన్నా నవాబు చేసినటువంటి ఆయన ఏర్పాటు చేసినటువంటి ప్రాజెక్టులు ఇంకా కూడా ఉన్నాయి. మన ప్రక్కనే వుంది. ఇబ్రహీంపట్నం, హైద్రాబాదు మధ్యన ఏనాడు కట్టినారో మా చౌటప్పుల దాకా దానితో ఇరిగేషన్ అవుతుంది. ఆయనకు ఏమి అవసరం వుంది.

ఆయన ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలకు పోయేది వుందా? ఈ రకంగా ప్రతిసారి రాజులు కాని సామంత రాజులు కాని ఆఖరికి పరాయి పాలకులు 200 సంవత్సరాలు పరిపాలన చేశారు. బుచ్చయ్యచౌదరిగారు కాటన్‌దొరగారికి ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం వుందని చెప్పారు. గోదావరి జిల్లాలో నీరు వుంది, అయినా సరే జనాభా తగ్గిపోతుంది కొన్ని విషయాలను పరిస్థితులను పరిశీలన చేసిన తరువాత కరువు కాటకాలు, వరదలు పెరుగుతున్నందువల్ల , ఆ ప్రాజక్టు నిర్మాణం చేపట్టి అన్నీ రకాలుగా చరిత్ర మనకు చెబుతున్నటువంటి పరిస్థితి. ఇంతకుముందు చంద్రశేఖరరావుగారు చెప్పారు, ప్రత్యేకించి ఒక విషయాన్ని గమనించాలి, పెరుగుతున్న విద్యుత్ ఇరిగేషన్ వర్షం నీరు ఆదాచేసే దానికి కొన్ని ప్రయత్నాలు చేస్తున్నాము అని అంటున్నారు. ఈ ప్రయత్నాలలో విశ్వేశ్వరయ్యగారు అనేక పథకాలు ప్రత్యేకించి ఇరిగేషన్, విద్యుత్ ఉత్పత్తి పెరిగి త్రాగు నీరు అవసరాల కోసం మనం వాన నీటిని ఏ రకంగా నిల్వ చేసుకోవాలి అనే విషయాలలో అనేక పథకాలు రూపొందించారు. వీటి అన్నీటిని మనం పరిశీలన చేయకుండానే నేను చేయబడే ఇంకుడు గుంటలలో నీరుపెరుగుతుంది, వాటర్ షెడ్డ్స వల్ల వాటర్ లెవెల్ పెరిగిపోతుంది. కాస్త మట్టి లేపితే మొత్తం నీరు పైకి గంగ వస్తుందని చెప్పి చెప్పినట్టి అభూత కల్పనలు జరుగుతున్నాయి. ఈ డిమాండ్స విషయంలో కొన్ని విషయాలు మనం మరొకసారి చెప్పవలసిన అవసరం జరుగుతుంది. రా.7.10

ప్రత్యేకించి ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో భారీ నీటిపారుదల రంగంలో గోదావరి నీరు ఒకవైపు కృష్ణానీరు మరొక వైపు ఉపయోగించుకోవాలి. గోదావరికి సంబంధించి ఈరోజువరకు మనకు హక్కు ఉన్నటువంటి 793 టి.ఎం.సి.ల నీరు, సుమారు 800 టి.ఎం.సి.ల నీరు సముద్రంలో కలసిపోతున్నది. అదనంగా వచ్చే వర్షాలను కూడా కలుపుకుంటే సుమారు 1000 టి.ఎం.సి.ల నీటిని మనం ఏవిధంగా వాడుకోవాలన్నప్పుడు అనేక విషయాలు చెప్పారు. 130 మీటర్ల లోపు ఉన్న ప్రాంతానికి ప్రాజెక్ట్సతో అవుతుంది తప్ప 200 నుండి 400 మీటర్స్‌పైన ఉన్నవాటికి పంపింగ్ చేస్తేనే 48 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వటానికి వీలుంటుందని అనేకరకాలుగా విశ్లేషణలు చేసి చెప్పటం జరిగింది. ఇని విశ్లేషణలు చేసినప్పటికీ ఒక్కసారి కేటాయించిన మొత్తాన్ని చూడాలి. మంత్రిగారు సభముందు కేటాయింపులు పెట్టి వీటని తప్పకుండా ఆమోదించాలని సభలోని సభ్యులందరినీ కోరుతున్నారు.

ఇరిగేషన్‌కు సంబంధించి గోదావరిపైన ఉన్న కేటాయింపులను ఒక్కసారి పరిశీలన చేస్తే ఎస్.ఆర్.ఎస్.పి. మొదటి స్టేజ్‌కు సంబంధించి 2002-03లో రూ.303 కోట్లు పైచిలుకు కేటాయించి రూ.236 కోట్లు ఖర్చుచేశారు. ఇప్పుడు రూ.221 కోట్లకు అంచనాలు తయారుచేశారు. అదేవిధంగా దేవాదుల, రోజూ చెబుతున్న దేవాదులకు రూ.50 కోట్లు కేటాయించి రూ.32 కోట్లు ఖర్చుచేశారు. మరలా రూ.50 కోట్లు కేటాయించారు. ఎవరిని మోసంచేయటానికి ఈ కేటాయింపులు? ఇంతకుముందు ఈ సబ్జక్ట్ డిస్కషన్‌కు వచ్చింది. మనవద్ద రికార్డ్స్ ఉన్నాయి. మంత్రిగారు ఎంతో ఆదరాబాదరగా చేసిన ఈ దేవాదుల ప్రాజెక్ట్‌కు సంబంధించి రెండు సంవత్సరాల్లో ఇరిగేషన్‌లోకి తీసుకువస్తామని, సాగులోకి తీసుకువస్తామని చెప్పిన భూమి ఎటుపోయింది? అసలు అది ఏ స్థాయిలో ఉందని అడిగితే మాకింకా టెక్నికల్ శాంక్షన్ రాలేదని చెప్పారు. ఇదెంత బాధాకరం? ఇది ప్రజలను మోసం చేయటం కాదా? ఏమైనా అంటే బాధపడతారు? ఇవతలివారు అంతా రాజకీయం చేస్తున్నట్లు ప్రభుత్వంవారు మాత్రం చేయనట్లు చెబుతారు. దుమ్ముగూడెంకు సంబంధించి 2003లో ఒక్క పైసా కూడా కేటాయించలేదు. 2004 వచ్చేసరికి రూ.3 కోట్లు కేటాయించారు. అవేమి చేయాలో అర్థంకాలేదు. ఎల్లంపల్లికి గతంలో కేటాయింపులు లేవు. ఇప్పుడు రూ.10 కోట్లు కేటాయించారు. ఏమి చేస్తారు? అది గతంలో ఎప్పుడూ గుర్తుకు రాలేదు. ఈమధ్యకాలంలో మూడు సంవత్సరాలపాటు అసలు దానికి కేటాయింపులే లేవు.

వాటర్ అంతో ఇంతో మిగిలి ఉందంటే అది గోదావరి బేసిన్‌లో మాత్రమే. దానికి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్. ఎప్పటికప్పుడు అందరిని పిలిచి నీరు ఒక్క చుక్క కూడా సముద్రంలోకి పోకుండా కాపాడతామని అన్నారు. ఎక్కడ

కాపాడుతున్నారు? ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం ఆలోచించమంటే అటువంటి ఆలోచన చేసే పరిస్థితిలో కూడా లేదు. 1998లోనే నల్గొండ జిల్లాలోని నా నియోజకవర్గంలోని ప్రగతినగర్‌వద్ద , తిరుమలగిరివద్ద ఒక రాయివేసి మూసీవరకు కలుపుతామని చెప్పారు. గోదావరి జలాలతో తుంగతుర్తి, సూర్యాపేట, నకిరేకల్‌లోని కొంత భాగం సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. రెండు సంవత్సరాల్లో పూర్తిచేస్తామని చెప్పారు. రెండేళ్ల ప్రతిసారి రూ.25 కోట్లు కేటాయించారు. ఆ కేటాయించింది ఖర్చుపెట్టారా? ఎన్ని సంవత్సరాలు దాటిపోయింది? మీవన్నీ ఆపదమొక్కులంటే స్వీకరించటానికి మీరు సిద్ధంగా లేరు.

మీరు చెబుతున్న ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి పోయినసారి రూ.17 కోట్లు కేటాయించి అందులో రూ.2.7 కోట్లు ఖర్చుపెట్టారు. ఈసారి దానికి రూ.65 కోట్లు కేటాయించారు. ఏమి చేద్దామని? గోదావరికి సంబంధించి ఎప్పుడు చెప్పినా వారు చెప్పేదేమంటే మాదేముంది, ఆ భగవంతుడు నీరు ఇవ్వాలని చెబుతారు. భగవంతుడు నీరు ఇచ్చాడు. అదంతా రెండుసార్లు సముద్రంలో కలసిపోయింది. దానికి సంబంధించి మనం తీసుకున్న చర్యలు ఏమిటి? మనం చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి? గాలిలో దీపంపెట్టి దేవుడా నీవే రక్షించాలని చెప్పే అజ్ఞానులుగా ఉన్నారు. నీరును వాడుకోవటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదని చెప్పకతప్పదు.

కృష్ణాజలాలకు సంబంధించిన ప్రాజెక్ట్‌లకు కేటాయింపులు చూస్తే దారుణంగా ఉంది. ఏమైనా అంటే జుట్లు ముడిపెట్టే కార్యక్రమం ప్రభుత్వానికి బాగా తెలుసు. పులిచింతల కావాలని కొంతమంది పెద్దలు అన్నారని, వద్దని కొంతమంది అన్నారని కబుర్లు చెప్పే పరిస్థితికి తయారవుతున్నారు. శ్రీశైలం కుడిగట్టు కాలువకు సంబంధించి గత సంవత్సరం రూ.135 కోట్లు కేటాయించి రూ.95 కోట్లు ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరం రూ.139 కోట్లు కేటాయించి దానిని పూర్తిచేసే దాకా తీసుకువచ్చారు. అది, ఎడమకాలువ రెండూ ఒకేసారి స్టార్ట్ అయ్యాయి. దీనికి మాత్రం రూ.92 కోట్లు కేటాయించి గత సంవత్సరం రూ.73 కోట్లు ఖర్చుపెట్టారు. ఇప్పుడు రూ.80 కోట్లు ఇస్తామని అంటున్నారు. మేము పూర్తిచేయలేదా అని అంటున్నారు. మీరు చేయలేదని అనటంలేదు. కట్టిన ప్రాజెక్ట్‌కు కాలువలు త్రవ్విన మీరు మేమంతా చేశామని జబ్బలు చరుచుకుంటే ఎట్లా కరెక్ట్ అవుతుంది? ప్రాజెక్ట్ కట్టేవారు కట్టారు. వారు అనేక తప్పిదాలు చేసి ఉండవచ్చు. ఈ విషయాలన్నీ గమనించాలి. కేటాయింపులను సరైన పద్ధతిలో ఖర్చుపెట్టలేదు.

రోజూ ఇబ్బందులకు గురవుతున్న మహబూబ్‌నగర్ ఎడారిగా మారుతోంది. మహబూబ్‌నగర్‌లోని కల్వకుర్తికి సంబంధించి పోయినసారి రూ.24 కోట్లు కేటాయించినప్పటికీ ఖర్చుపెట్టింది సున్న. ఇంత దారుణమా? మహబూబ్‌నగర్‌మీద మాకంటే ఇంకా ఎక్కువ ప్రేమ ఎవరికి ఉందని, నేను దీనిని దత్తత తీసుకున్నానని ఏకంగా ముఖ్యమంత్రిగారు తొడకొడుతున్నారు. ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్న జిల్లాకు సం బంధించిన పరిస్థితులే ఇంత దారుణంగా ఉంటే ఇక ఏమనాలి? ఇతకంటే అధ్వాన్నం ఏమిటి? నెట్టెంపాడు అంతే. రూ.15 కోట్లు గత సంవత్సరం కేటాయించి ఒక్క పైసా కూడా ఖర్చుపెట్టలేదు. భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు రూ.4.96 కోట్లు కేటాయించి పైసా కూడా ఖర్చుపెట్టలేదు. ఈసారి రూ.2.50 కోట్లు కేటాయించారు. ఎవరు కేటాయించమన్నారు? ఎందుకు ఖర్చుపెట్టరు? మరలా ఎందుకు కేటాయిస్తున్నారు? మీకు వచ్చిన ఇబ్బందులు ఏమిటి? ఏ కల వచ్చి మీరు ఖర్చుపెట్టకుండా ఆగారు? ఏ కల వచ్చి మరలా ఈసారి అదనంగా కేటాయించారు? దీనిపై కాస్త వివరంగా చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఇరిగేషన్ మినిష్టర్‌గారు ఈ కేటాయింపుల విషయంలో ప్రత్యేకంగా చెప్పాలి. గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు పోయినసారి రూ.10 కోట్లు కేటాయిస్తే ఖర్చుపెట్టింది సున్న. హంద్రీ-నీవాకు రూ.14 కోట్లు కేటాయించి రూ.54 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు. మరలా ఈసారి మరలా రూ. 14 కోట్లు అంతే ఉంచారు. ఏమైనా అనుకుంటారనో ఏమో అంతే ఉంచారు. ఎవరిని మభ్యపెట్టటం కోసం ఈ కేటాయింపులు చేస్తున్నారనేది చెప్పాలి.

ఏది ఏమైనా ఒక విషయం స్పష్టంగా అర్థంచేసుకోవాలి. రోజూ ఏ రాష్ట్రం అప్పులు తీసుకురాలేదు, ఏ రాష్ట్రం ఏమి చేయలేదని అంటున్నారు. మన ప్రక్కనే ఉన్న మనకంటే చిన్నదైన కర్ణాటక మనం చూస్తుండగానే మాటల్లోనే ప్రాజెక్ట్‌లు పూర్తిచేసుకున్నారు. నీరు రాకుండా చేస్తున్నారని మనమే గొడవ చేస్తున్నాము. మహారాష్ట్ర , కర్ణాటకవారు ఇరిగేషన్‌కు టాప్ ప్రయారిటీ ఇచ్చారు. మనం ఎందుకు ఇవ్వలేకపోతున్నాము? మనకు ఇంకా విజన్ ఉంది, వారికి లేదు. మన విజన్ అగుపడటంలేదా? వారికి విజన్ లేకుండానే చేసుకున్నారు. మన విజన్ అసలు పనిచేయటంలేదా? మనం ఇదంతా విజన్ ఉండి చేస్తున్నామా లేక చేస్తున్నామా అనేది ఒక్కసారి పరిశీలిస్తే విజన్ లేకుండానే చేస్తున్నట్లు అర్థమౌతుంది. సుబ్బారెడ్డిసాగర్, తాండవ, పెద్దేరు, రాళ్లపాడు, పాకాలలేక్, జలసౌధవంటి ప్రాజెక్ట్‌లకు ఒక్క పైసా ఇవ్వలేదు. వీటి పేర్లు మరచిపోతారనో ఏమో పేర్లు మాత్రం ఇందులో వచ్చాయి. మీరు మరచిపోయారు, మేము జ్ఞాపకం ఉంచుకున్నామంటూ వీటి పేర్లు మాత్రం ఇందులో పెట్టారు. ఇంతకంటే దయనీయమైన పరిస్థితి మరొకటి ఏముంటుంది?

ప్రత్యేకించి ఒక విషయం గమనించాలి. కొంతమంది అనుకుంటూ ఉండవచ్చు, వెనుకబడిన తెలంగాణా ప్రాంతంపై ప్రేమ ఉందని అనుకుంటూ ఉండి ఉండవచ్చు. తెలంగాణా ప్రాంతం admitted backward area. తమరు (మిస్టర్ ఛైర్మన్) ఉన్నటువంటి ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం కాదా? ఈనాడు ఆంధ్రప్రాంతంలో ఉన్నటువంటి సర్కారు జిల్లాల్లో కూడా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. లెక్కలద్వారా ఒక్క విషయం గమనించాలి. మనకు ఉన్న సాగుభూమి 300 లక్షల ఎకరాలు అనుకుంటే ఇందులో వంద లక్షల ఎకరాల్లో నీరు పారుతుంది. తెలంగాణాలో 15 లక్షల ఎకరాలకు, రాయలసీమల 10 లక్షల ఎకరాలకు, 9 సర్కారు జిల్లాల్లోని కోస్తా ఆంధ్రాలో మిగిలిన 75 లక్షల ఎకరాలు ఉన్నాయి. మన పుణ్యమైనా, కాటన్ దొర పుణ్యమైనా సర్కారు జిల్లాల్లో ఆ వసతి ఉంది. మనం ఎంత అప్పు చేశాము? కోలుకోలేని అప్పులు చేశాము. రూ.15,000 కోట్లనుండి రూ.57,000 కోట్లకు వెళ్లాము. ఇంకా కూడా అప్పు తీసుకువచ్చి వడ్డీ కడుతున్నాము. మీరు వీటికి ఖర్చుపెట్ట ఉండి ఉంటే వడ్డీ కట్టడానికి మరలా అప్పుకు పోవలసిన అవసరం లేకుండా ప్రజలే మోసేవారు. మీకు ముందు చూపు ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఈ విషయాలలో ప్రభుత్వంనుండి స్పందన రావాలి. ఈ డిస్పారిటీస్‌కు మరెవ్వరో కారణం కాదు, పరిపాలన చేస్తున్న పెద్దలే కారణం.

రా.7.20

అధ్యక్షా, మీరు వచ్చి తక్కువ కాలమేమీ కాలేదు. మీరొచ్చి20 ఏళ్లయింది. అంటే అది తక్కువ కాలం కాదు. మీరు మేజరయ్యారన్న మాట. మీ పరిపాలనకు కూడా 20 ఏళ్లొచ్చాయన్న విషయం మీరు గుర్తించాలి. పరిపాలనలో మీరు మేజరయ్యారంటే అన్నింట్లోనూ మేజర్ ఆలోచనలే చెయ్యాలి తప్ప చిన్న చిన్న ఆలోచనలు చేయకూడదు. ఈ రోజు పొద్దున పంచాయతీరాజ్ మంత్రి గారు జంటనగరాలకు మంచినీటిని సుంకిశాల నుండి ఇస్తామని ఒకసారి, అక్కంపల్లి నుండిబ్యాలన్సింగ్ రిజర్వాయర్ నుండి ఇస్తామని ఇంకొకసారి ఈ విధంగా ఏమేమో చెప్పారు. జంటనగరాలకు కృష్ణా వాటర్ ఇవ్వవలసిన అవసరముంది. దాన్ని ఎవరూ కాదనడం లేదు. కాని ఎక్కడ నుండి ఇవ్వాలన్న దాంట్లోనే మీకు స్పష్టత వుండాలి. ఆ స్పష్టతనే మీకు లోపించింది. అక్కంపల్లికి సంబంధించి మనకు నీరుంది. ఎటువంటి పరిస్థితుల్లోనైనా కనీసం మోటార్ల ద్వారా అయినా అక్కడ నీరివ్వడానికి వీలుంది. మీరు సుంకిశాల నుండి నీరు తీసుకుంటే డెడ్ లెవెల్ స్టోరేజి నుండి కూడా అక్కడ నీరివ్వడానికి వీలుంటుందా? ఆ విషయాన్ని కూడా మీరు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది. అవేమీ పట్టించుకోకుండా మీరు సుంకిశాల నుండి నీరివ్వాలన్న ఆలోచన మనసులో పెట్టుకున్నారు కాబట్టే ఈ జీ ఓ 70 రద్దు విషయం గురించి తేల్చి చెప్పడం లేదు. మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రి గారు సూర్యాపేటకు వచ్చినప్పుడు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే నా నియోజకవర్గంలో మూసీ ప్రాజెక్టు కింద నీళ్లు ఉదయ సముద్రం నుండి పానగల్లు దాటి రావని ఆయన మనసులో మాట చెప్పకనే చెప్పారు. కాబట్టి ఈ హైదరాబాదుకు మంచినీరు ఇచ్చే విషయంలో మరింత స్పష్టత రావాలని కోరుతున్నాను. ఇక నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలకు సంబంధించినలిఫ్టుల గురించి మిత్రులు చంద్రశేఖర రావు గారు కూడా చెప్పారు. కుడి కాలువ కింద 91 లిఫ్టులు

పనిచేస్తున్నాయి. ఎడమ కాలువ కింద కేవలం 41 లిఫ్టులు మాత్రమే వున్నాయి. కాబట్టి వాటిని కూడా కుడి కాలువల మాదిరే ప్రభుత్వమే నిర్వహించవలసిందిగా ఎన్నో ఏళ్లుగా అడుగుతున్నా ఏమాత్రం దాని గురించి పట్టించుకోకుండా వాటిని మాత్రం రైతులపైనే నెట్టేస్తున్నారు. గతంలో రామారావు గారి పుణ్యమా అని ఎన్నో సార్లు చెప్పగా చెప్పగా ఆయన ఒప్పుకున్నారు. కాని మళ్లీ మీరొచ్చిన తరువాత మళ్లీ రైతుల నెత్తినేశారు. ఒకే సర్కారులో ఈవిధంగా diasparities వుంటే ఎట్లా అని,ఒకే గవర్నమెంటులో ఈ విధమైన వివక్షత చూపించడం న్యాయమా అని అడగ్గా అడగ్గా ఆ విషయం ఇక అనడం లేదు. ఏందుకు అనడం లేదో, ఏ ఉద్దేశంతో మానేశారో తెలియదు. కాని నిన్న గాక మొన్న నేను నా నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఏ ఒక్క చెరువు కూడా నిండే పరిస్థితి కనపడ లేదు. ఇక నా నియోజకవర్గంలోని వేములపల్లి మండంలోని ఒక్క చెరువు కూడా నిండక ఖాళీగా వున్నందువల్ల ఆ మండల జనరల్ బాడీ మీటింగును ఏకంగా ఆ చెరువులోనే పెట్టుకుంటేనన్నా ప్రభుత్వానికి మన బాధ తెలిసొస్తుందని వాళ్లు అంటున్నారు.అందువల్ల మీరు ఇప్పటికైనా ఆ షట్టర్స్ క్లోజ్ చేసి ఆ లిఫ్టుల ద్వారా ఆ కాలువల కింద చెరువులన్నీ నింపాలని కోరుతున్నాను.ఈ విషయంలో మీరు సవతి తల్లి ప్రేమ ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదు. ఏమైనా అడిగితే ఆ రైతులు వారంతటవారే డబ్బులు ఇవ్వడం లేదంటారు. ఏనాడైనా అడిగితే ఇవ్వకుడా పోయారా ఆ రైతులు? అడిగితే తప్పకుండా ఇచ్చే వారే తప్ప ఇవ్వకుండా ఎగ్గొట్టే వారు కాదు రైతులు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక ఇరిగేషన్ శాఖలకు సంబంధించి చిన్న నీటి పారుదల అయినా, మేజర్ ఇరిగేషన్ అయినా మీరు ఇచ్చిన ఎకనామిక్ సర్వే రిపోర్ట్‌లో ఒక మాట చెప్పారు. అదేమంటే 1989-90 లో 18.89 లక్షల హెక్టార్లు సర్వే జరిగిందని, ఇరిగేట్ అయ్యిందని చెప్పారు. అదే 2001-02 నాటికి 15.63 లక్షల హెక్టార్లు మాత్రమే వుంది. అంటే మీ లెక్కల ప్రకారమే అది మూడు లక్షల హెక్టార్లు తగ్గిందన్నమాట. మరి మీరేమో పది లక్షల హెక్టార్లు పెరిగిందని అంటున్నారు. మీరిచ్చిన ఎకనామిక్ సర్వేలో తగ్గినట్లు మీ లెక్కలు చెబుతుంటే మీరేమో పదిలక్షలు పెరిగాయంటే ఎక్కడ పెరిగిందని అడుగుతున్నాను. అది బయటి రాష్ట్రాల్లో పెరిగిందా? మరి మీ ఎకనామిక్ సర్వే తప్పుందా లేక మీరు చెప్పింది తప్పా? ఏది కరెక్టనుకోవాలి? మీకు ఇరిగేషన్ రంగం మీద నిజంగా ప్రేమ వుంటే మీరు ఈరంగంపై మేము ఇంతకుముందే ఎప్పుడో చెప్పిన వాటి గురించి ఆలోచించి వుండేవారు. సుందరయ్య గారు మన ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి సమగ్ర నీటిపారుదల వివరాలు ఇచ్చారు. ఆ వివరాల ప్రకారం ఈ ఆంధ్ర దేశంలో ఎక్కడ ఏరకంగా నీరు వస్తున్నది, దానిని ఏవిధంగా వుపయోగించుకోవచ్చును అన్నటువంటి అనేక విషయాల గురించి సమగ్రంగా మ్యాపులతో సహా చూపించారు. దానికి సంబంధించి ఏవిషయమైనా తప్పు వుందా చెప్పమనండి. కాబట్టి దానిని ఇప్పటికైనా పరిశీలించండి (అంటూ సంబంధిత మ్యాపును సభలో చూపించారు). దీని గురించి కనీసం ఇప్పుడైనా ఆలోచించండి. మీకు విజన్ ఉంది. ఆ విజన్‌తో స్వర్ణాంధ్రను సాధిస్తామంటున్నారు. అంటే నీరు లేకుండా ఆయకట్టు సాధిస్తామని మీరంటుంటే ఒక వైపు నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. ఇక్కడ కూర్చొని మీరేమో మీరు చేశారు..., మీరు చేశారని అనుకుంటుంటే ఎవరు చేశారన్న విషయం ప్రజలకు తెలియదనుకొంటున్నారా? వారికి బాగా తెలుసు కాబట్టే ఎవరు కారకులో వారికి కఠినమైన శిక్ష వేస్తారు. ఇక చిన్న నీటి పారుదల రంగానికి సంబంధించిన 2003-04డిమాండ్స్‌లో RIDF ఒకటి నుండి ఎనిమిది దాకా సుమారుగా 15 వేల హెక్టార్లకు అదనంగా నీరు ఇచ్చామని అంటున్నారు. ఇంతకుముందు ఎకనామిక్ సర్వేలో పేర్కొన్న వివరాలకు ఇది అతీతమా లేక అంతర్భాగమా? ఈ విషయం చెప్పండి. ఎందుకంటే ఒకటి నుండి ఎనిమిది దాకా మీరు ఖర్చు పెడుతున్నది నిపుణులయొక్క, ప్రజా ప్రతినిధులయొక్క సలహాల మేరకు కాకుండా కేవలం కాంట్రాక్టర్ల సలహాల మేరకు ఖర్చు పెట్టడం వల్ల ప్రజాధనం పెద్దయెత్తున దుర్వినియోగం అయ్యింది. ఎందుకంటే నీరు-మీరు కింద ఇంకుడు గుంతల కింద వాటి నిధులను డైవర్ట్ చేయడం వల్ల అవి దుర్వినియోగమయ్యాయి. మీరు కేటాయించిన డబ్బు ఈ విధంగా దుర్వినియోగం జరగడం వల్ల వాటి నుండి మీరు సాధించిన ఫలితాల గురించి మరొకసారి ఆలోచించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

ఇక ఇంధనానికి సంబంధించి మంత్రివర్యులు సుబ్బరాయుడు గారు ఈనాడు పేపర్ చూస్తారో లేదో తెలియదు కాని the largest circulated daily పేపర్లోనే వచ్చిన విషయాలు చెబుతాను. కటకటాల్లో మిగులు......, పల్లెల్లోనే కాదు పట్టణాల్లోనూ కోత విధిస్తున్నారు..., సేద్యానికిచ్చే కరెంటును కేవలం ఏడు గంటలకే కుదిస్తున్నారు..., మార్చి దాటితే సేద్యానికి కరెంటు లేదు పొమ్మంటారట..., విద్యుత్తు రోజుకు కనీసం నాలుగు సార్లు భారీగా మిగిలిపోతున్నది..., ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తున్నారు..., ఈ మిగులునుట్రాన్స్‌కో వారు పొరుగు రాష్ట్రాలకు అమ్ముతారట......, సేద్యానికి మాత్రం ఇవ్వరట..., అధ్యక్షా, ఇది నేను చెబుతున్నది కాదు. the largest circulated telugu daily ఈనాడు పేపర్లోనే ఇచ్చారు. మిగులు విద్యుత్ వుందంటే ఎక్కడుంది? మీరు గ్రిడ్‌లోనే స్టోరేజ్ చేసుకోవడానికి అది ధనం కాదు. గ్రిడ్ frequency లోపాల వల్ల గ్రిడ్ ఫెయిల్ అయితే దాని వల్ల ఎటువంటి దుష్పరిణామాలు వస్తాయన్న సంగతి మీరు ఆలోచించారా? ఆ రకంగా మీరు రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. అది మంచిది కాదని నేను మనవి చేస్తున్నాను.

రా. 7.30

రైతుకు రాత్రి పూట కరెంటు ఇస్తామన్నారు. అసలు తోటలే ఎండిపోతంటే కరెంటు ఏమి ఇస్తారు? రాత్రి పూట కరెంటు ఏమిటంటే అంటే వినిపించుకోరు. . మిగులు వుందని చెప్పి మీరు చెప్పారు. మన లార్జెస్ట్ సర్క్యులేటెడ్ పేపర్స్ కూడా చెప్పాయి. మన పరిస్థితి ఏమిటి? మనం మాత్రం దోషులం కాదు. మనం జనం కోసం వున్నాము మిగిలిన వారు జనం కోసం లేరని చెబుతున్నారు. మీరు జనం కోసం వుంటే ఇది ఎందుకు జరుగుతుంది. జరగవలసిన అవసరం లేదు కదా. దీనికి సంబంధించిన అంశం ఏమిటంటే, చాలా గొప్ప అంశం . అది విద్యుత్తుకు సంబంధించిన ప్రయివేటీకరణ. ఫ్రెంచైస్ అంటే వాణిజ్యహక్కు. దీనికి సంబంధించి ప్రయివేటు సంస్థలను ఎంపిక చేస్తున్నారు. వీటికి సంబంధించి 80 సబ్‌స్టేషన్‌లు వాళ్లకు ఇస్తారంట. ఇచ్చిన తరువాత ఆయనే మిగులుతగులు, మంచి చెడ్డలు చూసుకోవాలంట. మరి ఇలా వుంటే మంత్రిత్వ శాఖ ఎందుకు? దీనిని కూడా వాళ్లకు కాంట్రాక్ట్ బేసిస్‌లో ఇచ్చేస్తే పోతుంది. నేను ఒకటి అడుగుతున్నాను ఈ భారాలు పెంచేసి అనేక రకాలుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. I am not yielding, it is a demand,we have every right. మీరు పెద్దలు తమరే ఆలోచించాలి.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు: గౌరవ సభ్యులు మాట్లాడుతూ కొన్ని సబ్ స్టేషన్లు చేస్తున్నారు కనుక మినిస్ట్రీ ఎందుకు అన్నారు. నేను స్ట్రేట్‌గా ఒక ప్రశ్న అడుగుతున్నాను. వెస్ట్ బెంగాల్‌లో ఇండిపెండెన్స్‌కి ముందు నుంచి కూడా అక్కడ ప్రయివేటైజేషన్ జరుగుతుంది. తరువాత ఇండిపెండెన్స్ వచ్చింది. ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత బ్రిటీష్ సిస్టమ్స్ అన్నింటిలోను కూడా ఇంచుమించు మిగులు రాష్ట్రాలలో ఏదైనా వుంటే మార్పులు చేసుకుంటూ వచ్చాయి. కాని except వెస్ట్ బెంగాల్. వెస్ట్ బెంగాల్‌లో ఈ నాటికీ కూడా ప్రయివేటైజేషన్ జరుగుతుంది. అక్కడ ప్రభుత్వం ఎందుకని నేను అడిగితే గౌరవసభ్యులు ఏమి చెబుతారో మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సుబ్బారాయుడు గారు అర్థం కాకుండా బాగా చెప్పగల శక్తి వున్నటువంటి పెద్ద మనిషి, వాళ్ళు అధికారంలోకి వచ్చాకా ఎన్ని ప్రాజెక్టులు కట్టించారు? మన లాగనే వాళ్లకు 65 శాతానికి పైచిలుకు సాగు భూమి వుంది. మనకు ఎంత వుంది సుబ్బారాయుడు గారు? 15 లక్షల హెక్టార్ల సాగు భూమి కాలువల ద్వారా వస్తుంది. వెల్ ఇరిగేషన్ 1900 లక్షల హెక్టార్లకు వచ్చింది. మీరు చెప్పాలి. అంత తొందరగా మిమ్మల్ని వదలను.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు: అధ్యక్షా, అక్కడ వున్నటువంటి ప్రభుత్వం ఈనాటికి ప్రయివేటైజేషన్ కొనసాగిస్తుంది. నేను వేరే చెప్పడం లేదు. అక్కడ ఆ ప్రయివేటైజేషన్ కొనసాగించడం మూలంగా వున్నటువంటి కన్జ్యూమర్స్‌కి ఎఫెక్టీవ్‌గా సర్వీసెస్

వుంటాయని వాళ్ల ఉద్దేశం . వాళ్ల రాష్ట్రంలో ప్రయివేటైజేషన్ వుంది కాబట్టి ఎఫెక్టీవ్ సర్వీసెస్ కన్జ్యూమర్స్‌కి దక్కుతాయి. అదే ఆంధ్రప్రదేశ్‌లో నష్టపోతారని చెప్పడం సమంజసమని గౌరవసభ్యులను మీ ద్వారా అడుగుతున్నాను తప్ప వేరే ఉద్దేశం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రత్యేకించి ఇరిగేటెడ్ సోర్సెస్‌కి సంబంధించి నేను అంటున్నాను. ఇవాళ బెంగాల్‌కి సంబంధించి ఇరిగేటెడ్ లాండ్ వెల్ ద్వారా అతి కొద్దిగా మీగర్ పర్సేంటేజ్ మన దగ్గర 19 లక్షల హెక్టార్లు వుంటే మన కాలువల ద్వారా 15 లక్షలు వుంది. అంటే మూడు లక్షల హెక్టార్లు ఎక్కువగా వుంది. అక్కడ 5-10 పర్సెంట్ మాత్రమే వెల ఇరిగేషన్ వుంది. అది నక్కకు నాగలోకానికి వున్నంత ఇరిగేషన్ తేడా వుంది. మంత్రిగారు ఒక విషయాన్ని ఆలోచించుకోవాలి. బెంగాల్‌లో ప్రయివేటైజేషన్ చేస్తున్నారు. Let him వాళ్లు నేర్చే పాఠాన్ని వాళ్లను నేర్చుకోనివ్వండి. గతంలో ఎన్నడూ లేనంత అగ్రికల్చరల్ ప్రొడక్షన్స్ వాళ్లు పెంచుకున్నారు. మనము ఇప్పుడు ఎండిపోతున్నాం. ఎండిపోతుంటే మనకు ఇక్కడ దిక్కు లేదు. మీ కరెంటును సబ్‌స్టేషన్‌లలో గ్రిడ్‌లో ఆపుకోలేక ఫ్రీక్వెన్సీ దెబ్బతింటుంది. బెంగాల్ విషయం గురించి నేను అడగడం లేదు. నేను ఒక విషయం అడగదలచుకున్నాను. మీరు చెబుతున్నటువంటి లెక్కలలో తమరి ద్వారా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఇది మీ బిల్ అనుకోండి అంటే ఈ బిల్‌లో మీరు కరెంట్ ఛార్జ్ వేశారు, బాగానే వుంది. ఇక్కడ వున్నటువంటి పరిస్థితులలో మీ కరెంటు బిల్లు EMD ఛార్జెస్ తరువాత లోటు ఛార్జెస్ అంటే 260, తరువాత ఎలక్ట్రిసిటీ ఛార్జెస్‌కి సంబంధించి 4332/- అయితే అన్నీ కలిపే వరకు 4600/- అయినది. అంటే నాలుగు వందలు పెరిగింది ఒక బిల్లు మీద. ఈ పైసలు ఎవరు ఇవ్వాలి, వినియోగదారుడు ఇవ్వాలా. మీరు 150 కోట్ల రూపాయలు అయ్యాయని చెబుతున్నారు. మనము ఏ మాత్రం టారీఫ్ పెంచకుండానే చాప క్రింద నీళ్ల వచ్చినట్లుగా మకిర నాకినట్లుగా అంటే కాయ క్రింద కాయ వుంటుంది కాని లోపల గింజ మాయం అవుతుంది. మీరు 15 వందల కోట్ల రూపాయలు ఆ రకంగా కాజేసారు. విచిత్రం ఏమిటంటే నేను మొన్న కూడా చెప్పాను. 125 కోట్లు 3 హెచ్.పిలను 5 హెచ్.పికి కన్వర్ట్ చేయడం ద్వారా వసూలు చేసింది. మన లార్జెస్ట్ సర్క్యులేటెడ్ పేపర్‌లో వుంది. మీరు ఏమనుకుంటున్నారంటే పిల్లి కళ్లుమూసుకొని పాలు త్రాగుతూ తనను ఎవరూ చూడలేదనుకుంటుందట, కాని మీ పాలు అందరూ చూస్తున్నారు. ఇవన్నీ ఎందుకు వస్తాయి. ఎందుకని మీరు ప్రజలను ముంచుతున్నారు? మంత్రిగారు ఈ విద్యుత్ మంటను త్రాగలేకపోతున్నారు. మీరు చెప్పినట్లుగా కరవు వుంది, 11 లక్షల కుటుంబాలు వలస పోతే పది పది కిలోల బియ్యం నెలకు ఇస్తామన్నారు. వారు మీ కరెంటు బిల్లులను ఎక్కడ నుండి చెల్లిస్తారు? బిల్లులు చెల్లించడం మాఫీ చేస్తే తప్ప బాగుండదు. వీరిని ఆదుకున్నట్లవుతుంది. మీరు వసూలు చేస్తున్నటువంటి దాంట్లో ఇప్పుడు ట్రాన్స్‌కో లాసెస్ తగ్గుతాయి. ఉత్పత్తి పెరిగింది, మిగులు కరెంటు 11 కె.వి లేన్స్ వేశాము, పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ 220 కె.వి, 330 కె.వి అన్నీఏర్పాటు చేసుకున్నాము. బాగానే వుంది కాని బయటి వారికి ఎందుకు అమ్ముతున్నారు? ఎన్ని లక్షలు ఇంత మందిని కాల్చి చంపి లాఠీ దెబ్బలు కొట్టి ఎందుకు అమ్ముతున్నారు. నాలుగు వేల కోట్లు అప్పు కోసం ఎన్ని వేల కోట్లను అమ్ముకుందామని చూస్తున్నారు? ఇది విద్యుత్ విషయంలో చాలా పెద్ద కిరాతకమైన చర్య. ఇవాళ ఇరవై లక్షల పైచిలుకు తెలంగాణాలో ఎక్కువ వున్నాయి తరువాత రాయలసీమ తరువాత ఆంధ్రలో వున్నాయి. వీరికి ప్రేమ వుందని చెబుతున్నారు, ప్రేమ వుంటే ఈ పని ఎందుకు చేస్తారని స్పష్టమైన సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే రోడ్లు, భవనాలకు సంబంధించి కొన్ని విషయాలు దయతో పరిశీలించవలసిన అంశాలు వున్నాయి. ఎందుకంటే వారు గ్రాంట్సు అడుగుతున్నారు. ఆయనంటే ఎక్కువ గౌరవం నాకు. అందుకు వారు అవినీతికి రాజబాట రోడ్లుభవనాలలో. అవే పనులు కాంట్రాక్టర్లు చేసిన పనులకు ఒకరికి పరమ నాసిగా కనిపించాయి. ఆయన స్థానంలోనే వచ్చిన మరొకరికి మాత్రం అద్భుతంగా కనిపించాయి. మొదటి వ్యక్తి బిల్లు ఆపేశారు, రెండవది ఉదారంగా విడుదల చేశారు. ఇద్దరి మధ్య తేడా ఏమిటి? ఈ కథ సారాంశము ఏమిటి ,అవినీతి. మీరు చాలా విధాలుగా ప్రజల మీద భారం వేస్తున్నారు. కోట్ల రూపాయలు అనేక రకాలుగా పరోక్ష పన్నుల ద్వారా, ప్రత్యక్ష పన్నుల ద్వారా వాహనదారుల మీద ప్రజల మీద వేస్తున్నారు. ఈ అవినీతికి కారణం ఏమిటి?

రా.7.40

దీన్ని ఎలా అరికడతారు మీరు? మేము టెండర్లను చాలా సీక్రెట్‌గా పెట్టమంటున్నారు, అంతకంటె సీక్రెట్‌గా వాడు మిమ్ములను మోసం చేస్తున్నాడు. దాన్ని ఏరకంగా చేస్తారో ఆలోచించండి. అధ్యక్షా, జీ.ఓ. నెం . 211 ఒకటి వుంది. రోడ్లన్నీ రక్తసిక్తమవుతున్నాయి. ఆ జీ.ఓ. ప్రకారంగా మీ డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటు, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు ముగ్గురూ సమన్వయం చేసుకుని ఈ యాక్సిడెంట్ ప్రోన్స్‌ను పరిశీలన చేయవలసిన అవసరం వుంది. పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ప్రమాదాలను అరికట్టవలసిన అవసరం వుంది. పదివేల పైచిలుకు మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోయినట్లు నిన్న దేవేందర్‌గౌడుగారు చెప్పారు. మనం ఎటువైపు పోతున్నాం? డబ్బు వాళ్ల మీద పెడుతున్నాం గాని పరిశీలన చేయడం లేదు. దీన్ని గమనించవలసిన అవసరం లేదు. ఏదేమైనా సరే ఆర్ అండ్ బి కు సంబంధించిన అవినీతి విషయంలో మేము మీకు చెప్పవలసిన అవసరం లేదు. మంత్రిగార్కి, ప్రభుత్వానికి దాని గురించి బాగా తెలుసు . విపరీతమైన అవినీతి వుంది. దీన్ని ఎలా కంట్రోల్ చేస్తారో చేయండి. ఈ అవినీతి గురించి పత్రికలలో వస్తోంది. మిమ్ములను కోరేదేమంటే ఇప్పుడున్న అవినీతి విషయంపై ఆలోచించి తగు చర్యలు తీసుకోండి.

అధ్యకా, ఇక ఓడ రేవుల విషయానికి వస్తే, కాకినాడ పోర్టు రేపటికి మిగిలి వుంది. ఒక దగ్గర ప్రైవేటైజ్ చేసి తక్కువకు ఇస్తున్నారు, మరొక చోట ఎక్కువకు ఇస్తున్నారు, ఈ వేరియేషన్ ఎందుకు వస్తోంది? బేరం సాగకనే కదా, గిట్టుబాటు కాకనే కదా! ఈ గిట్టుబాటు లేని పరిస్థితిని పత్రికలకు అగుపడనీయవద్దు. '' ప్రైవేటుకు కాకినాడ పోర్టు, నీళ్లకు నిబంధనలు – కాకినాడు పోర్టుకు కాళ్లు '' ఈవిధంగా అనేక విషయాలు పేపర్లలో వస్తున్నాయి. వీటిని మాత్రం స్పోర్టివ్‌గా తీసుకోండి, వీటన్నింటినీ ఛాలెంజ్‌గా తీసుకోండి, ఎందుకు ఈవిధంగా వస్తోందో తెలుసుకొని చర్యలు తీసుకోండి. ఎందుకంటే We are custodians of the public property. మామీద బురద చల్లడానికో, లేకపోతే మీమీద పడిన బురదను కడుక్కోవడానికి ఏదో ఒక పద్ధతిలో నిందలు వేయడంలో ప్రయోజనం లేదు, చాలా అన్యాయమైన పరిస్థితులు ఇప్పుడున్నాయి. కోట్ల రూపాయలు గోల్‌మాల్ అవుతున్నాయి. రూ. 400కోట్ల ఆదాయానికి గండి అని పేపర్లలో వచ్చింది. ఇది నేను చెబుతున్నది కాదు, నా సొంత మాటలు అంతకన్నా కాదు. అక్కడ జరిగిన కొన్ని యథార్థాలను పరిశీలన చేసిన పత్రికలు ఈవిధంగా వ్రాశాయి, మన దగ్గర కూడా ఆధారాలున్నాయి. ఈ విషయాలన్నింటినీ గమనించకపోతే మనల్ని చరిత్ర క్షమించదు. ఎస్టాబ్లిష్ చేయాలనుకుంటున్నాం, ఎస్టాబ్లిష్ చేసేటపుడు ఇవన్నీ జరగనీయకండి.

అధ్యక్షా, నేషనల్ హైవేస్ విషయంలో 214 గురించి మాట్లాడుకున్నాం . కోస్తా ప్రజలు గోల చేస్తున్నారు. మంత్రిగారు చాలా చక్కటి సమాధానం చెప్పారు. నిజమే, ఇంతకుముందు బాలయోగిగారు వున్నపుడు అది చూపించారు, కోనసీమకు అది అవుతుంది, అదేమో నేషనల్ హైవే అవుతుంది, ఇది రహదారి చేశామన్నారు. రహదారి కోసం డబ్బు పెట్టేశాం, పని అవుతోందన్నారు. అది జాతీయ రహదారి, ఇది రహదారట. వీళ్లు కూడా జాతీయ రహదారే కావాలని అడుగుతున్నారు. మరి రెండు జాతీయ రహదార్లు వస్తాయా? ఏదేమైనా ఎక్కువ మందికి ఉపయోగపడే విధంగా చూడండి. చరిత్ర ఆధారాలను పరిశీలించి ఏ రకంగా చేస్తే బాగుంటుందో ఆలోచించండి. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా పోకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు వేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈ డిపార్టుమెంటులో ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా అనేక అవకతవకలున్నాయి. అవినీతి జరుగుతోంది. అసలు జరగాల్సిన పద్ధతుల్లో జరగడం లేదు. ఎక్కువ మంది ప్రజలకు గాకుండా కొంతమంది పెద్దలకు మాత్రమే సహాయం జరుగుతోంది. 90శాతం మెజారిటీ ప్రజలకు హాని, పది శాతం మంది ప్రజలకు ప్రయోజనం కలుగుతోంది. అందుకే ఈ డిమాండును ఒప్పుకోవాలంటే బాధాకరంగా వుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, చివరగా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని ఒక విషయం అడగదలుచుకున్నాను. మనం ఈ హౌస్‌లోనే ఎలోకేటెడ్ వాటర్ మీద పెద్ద చర్చ పెట్టాం . ఎలోకేటెడ్ వాటర్ లేకపోవడం వల్ల మనకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి గాని, వరల్డ్

బ్యాంకు ఫండింగ్ గాని రానటువంటి పరిస్థితి వుంది. ప్రత్యేకించి మహబూబ్‌నగర్ వంటి కరువు జిల్లాకు ఇది వర్తిస్తుంది. ఇంతకు ముందు సమగ్ర నీటి సాగు విషయంగురించి అనుకున్నాం . ఏదేమైనా మావైపు నుంచి గాని, మీ వైపు నుంచి గాని స్పష్టత వచ్చేలా చూడండి. ఏమి చేస్తారో చెప్పండి. ఎందుకంటే ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఏదో ఒక పేరుతో దాటేస్తామంటే మహబూబ్‌నగర్ జిల్లా కరువుకు అల్లాడి అటే పోతుంది ఎలోకేటెడ్ వాటర్ లేక, మిగిలిన విషయాలు కూడా అలాగే వుంటాయి . కాబట్టి ఒక స్పష్టమైన విధానాన్ని తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావుః అధ్యక్షా, రైతు దేశానికి వెన్నెముకని అన్ని పార్టీల వాళ్లం చెబుతున్నాం . జాతీయ సంపదలో అగ్రభాగం వ్యవసాయానిది. వ్యవసాయం సమృద్ధిగా వుండాలంటే రైతులకు కావలసిన ప్రాథమిక మౌలిక సదుపాయాలు నీరు మరియు విద్యుత్. అందుకే ప్రభుత్వ ప్రాధాన్యతలు వ్యవసాయ సాగునీటి రంగానికి, విద్యుత్‌కు వున్నాయి. నీరు లేకుంటే మనం లేమని ముఖ్యమంత్రిగారు నీరు–మీరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. అవకాశం వున్న చోట్ల నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపడుతున్నారు. ఉన్న వాటిని సంరక్షించే పద్ధతలను అవలంబిస్తున్నారు. తద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందగలిగే మార్గాలను అన్వేషిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు నీరు –మీరు, డ్రిప్ ఇరిగేషన్‌కు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని ఆయనను ప్రధానమంత్రిగారు టాస్క్‌ఫోర్స్‌కు ఛైర్మన్‌గా నియమించారు.

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖకు సంబంధించిన డిమాండులో రూ. 37227178000/– లు ప్రతిపాదించడం జరిగింది. సాగు కాగల భూమి 393 లక్షల ఎకరాలుండగా, వాస్తవంగా ఇప్పుడు 292 లక్షల ఎకరాలు సాగు అవుతోంది. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి, పెన్నా నదులు ప్రవహిస్తున్నాయి. నదులు, ప్రాజెక్టులు ఎక్కువ వున్నా మన భవితవ్యం వరుణ దేవుని కరుణ మీద ఆధారపడవలసి వస్తోంది. ఈరోజు వర్షాభావం వల్ల దుర్భిక్షం, కరువు ఏర్పడినందున రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని ప్రాజెక్టులను ప్రతిపాదిస్తోంది, నిర్మాణం చేయాలని తలపోస్తోంది. అయితే నికర జలాలు తక్కువ అవుతున్నాయి. గోదావరి, కృష్ణా, వాటి ఉపనదులపై ప్రాజెక్టులు నిర్మించాలనుకున్న ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకలు వాటి మీద నిర్మాణాలు చేపడుతున్నాయి. అందుకు చాలా పెద్ద దురదృష్టం ఆలమట్టి. వాస్తవంగా తెలంగాణా ప్రాజెక్టులకు సంబంధించి గత 55 సంవత్సరాలుగా కేటాయించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మరియు తెలంగాణాకు చెందిన మంత్రిగా శ్రీహరిగారు వచ్చిన తర్వాత, ఈ సంవత్సరం బడ్జెటు చూస్తే తెలంగాణా ప్రాజెక్టులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రావుగారు, వామపక్ష పార్టీకి చెందిన నరసింహయ్యగారు మాట్లాడడం జరిగింది. విద్యుత్ మీద, మేజర్ ఇరిగేషన్ మీద, ఆర్ అండ్ బి మీద వీళ్లంతా మాట్లాడుతూ, ఏదో రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతోటే ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రొద్దున లేచినప్పటి నుంచి తెలుగుదేశం ప్రభుత్వాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని విమర్శించాలన్నదే ధ్యేయంగా పెట్టుకుని వాళ్లు అటు బయట ఇటు శాసనసభలో విమర్శిస్తున్నారు. వాస్తవంగా ఆరోజు 1967లో గోదావరి మీద శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టు క్రింద మొదటి దశలో 9,68,632 ఎకరాలు, రెండవ దశ క్రింద 4.40 లక్షల ఎకరాలు, వరద కాలువ క్రింద 2.20 లక్షల ఎకరాలు, సరస్వతి కెనాలు క్రింద 79వేల ఎకరాలు, కడెం ప్రాజక్టు క్రింద 68వేలు మొత్తం 17,75,632 ఎకరాలను సేద్యం లోకి తీసుకరావడానికి రూ. 2562.74కోట్ల అంచనా వ్యయంతో దానికి 1967లో శంఖుస్థాపన చేశారు.
రా7.50

కానీ అధ్యక్షా, 1983 వరకు 17 సంవత్సరాలు ఆ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మూడు లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిచడం జరిగింది. దాదాపు 17, 18 లక్షల ఎకరాలు సాగుచేయవలసిన ప్రాజెక్టు అది. వరంగల్‌కు తాగు నీరు అందించడం జరిగింది. అలాంటి ప్రాజెక్టును 1983 నుంచి 2002 వరకు 6 లక్షల ఎకరాలకు మొదటి దశలో ఇరిగేషన్‌కు తీసుకు

రావడం జరిగింది. ఈ రోజు కొంతమంది అసత్య ఆరోపణ చేస్తున్నారు. సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. వాస్తవంగా వరంగల్ జిల్లాలో రెండు సంవత్సరాలలో రెండు లక్షల ఎకరాలు సేద్యంలోకి రావడం జరిగింది. సభను తప్పుదోవ పట్టించడానికి, అసత్య ఆరోపణలు చేసి ప్రజలను మభ్యపెట్టడానికి ఈ రోజు వారు ప్రయత్నం చేయడం జరిగింది. 1989 నుంచి 94 వరకు ఆ రోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ అయిదు సంవత్సరాలలో కనీసం మొదటి దశను పూర్తిచేయలేదు సరి కదా రెండవ దశ గురించి ఊసు ఎత్తలేదు. వరద కాలువ గురించి వాస్తవంగా 1989 నుంచి 94 వరకు మాట్లాడ లేదు. ఎస్.ఆర్.ఎస్. పి కి సంబంధించి కాకతీయ కెనాల్‌కు సంబంధించి వంగర గ్రామం ఉంది. 5 సంవత్సరాలు తెలంగాణాకు చెందిన పి. వి. నరసింహా రావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నారు. ఆ 5 సంవత్సరాలు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు గురించి ఏమీ మాట్లాడలేదు. కానీ ఈ రోజు రాజకీయ లబ్ధి కోసం శ్రీరాంసాగర్ కట్టాము అంటున్నారు. నీళ్లు తెచ్చాము అంటున్నారు. 17 లక్షల ఆయకట్ సేద్యంలోకి తీసుకురావలసిన ప్రాజెక్టును 23 సంవత్సరాలు అధికారంలో ఉండి 3 లక్షల ఎకరాలు మాత్రమే సాగులోకి తెచ్చారు. అలాంటి వారు ఈరోజు రాజకీయ లబ్ధి కోసం మాట్లాడడం సరైన విధానం కాదు. ఈ రోజు 284 కి. మీ నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ 346 వకి. మీ వరకు గ్రానైట్ మీద 62 కి. మీటర్ల కాలువ తవ్వినట్లయితే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఈ మూడు జిల్లాలకు సంబంధించి 4.40 లక్షల ఎకరాలు సేద్యంలోకి వచ్చే అవకాశం ఉంది. అదే కాకుండా రెండవ దశ ప్రధాన కాలువ 62 కి. మీటర్ల డిస్ట్రిబ్యూటరీస్ పూర్తి చేసినట్లయితే 4.40 లక్షల ఎకరాలు సేద్యంలోకి వచ్చే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో 1,13,570 ఎకరాలు, ఖమ్మం జిల్లా 68,914 ఎకరాలు, నల్గొండలో 2,57,516 ఎకరాలు, తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాలలో 2 లక్షల పై చిలుక సేద్యం లోకి వచ్చే అవకాశం ఉంది. అలాటి ప్రాజెక్టును నా నియోజక వర్గంలో 15 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులుగా, 18 మాసాలు మంత్రిగా ఉండి ఏ ఒక్క రోజు కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రాముఖ్యత గురించి పట్టించుకోలేదు. వారు రాజశేఖర రెడ్డి గారి అనుచరుడు. వారిద్దరూ కూడా మంత్రులుగా ఉన్నారు. ఏ ఒక్క రోజు దాని గురించి మాట్లాడలేదు. ఈరోజు ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. 1996 మార్చిలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేయడం జరిగింది. శ్రీరాంసాగర్ రెండవ దశకు 1996లో శంకుస్థాపన చేసిన తరువాత ఆలస్యం అయిన మాట వాస్తవం. ఇందులో ఒప్పుకోవలసిందే. ఒక్క విషయం విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ శ్రీరాంసాగర్ రెండవ దశను స్వతంత్రం వచ్చినప్పటి నుంచీ ప్రతిపక్షంలో ఉన్న వామ పక్ష పార్టీలకు సంబంధించిన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు మిర్యాలగూడ, తుంగతుర్తి నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎవరూ పట్టించుకోనందు వల్లే 1999 లో జరిగిన ఎన్నికలలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మీద ఉన్న నమ్మకంతో తెలుగు దేశం పార్టీకి నిలబడే అవకాశం వచ్చింది. ఆ సందర్భంలో మా నియోజక వర్గ ప్రజలు ముఖ్యమంత్రి గారి మీద ఎంతో నమ్మకంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి చేస్తారన్న ఆకాంక్షతో, ఈ రోజు ముఖ్యమంత్రి గారికి ఈ హౌస్‌లో చేయూతనివ్వడానికి, ముఖ్యమంత్రి గారు అధికారంలోకి రావడానికి నాకు ఓటు వేసి నన్ను గెలిపించడం జరిగింది. ఆ రోజు ప్రధానంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడడం జరిగింది. 1996 నుంచి 98 వరకు ప్రతి సంవత్సరం రు.20 కోట్లు బడ్జెటులో పెట్టారు. కనీసం ఆ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన శాసన సభ్యులు కనీసం ఒక కోటి రూపాయలు బడ్జెటులో కేటాయిండం కాని, ఖర్చు పెట్టడం కాని, కాలువ తవ్వకం పనులు కాని, భూసేకరణ కాని చేయలేదు. అలాంటి వ్యక్తులు ఈ మధ్య కాలంలో శ్రీరాంసాగర్ గురించి మాట్లాడుతున్నారు. వాస్తవంగా రెండవ దశ జరుగుతుండగా కాంగ్రెస్, సిపిఐ, సిపిఎమ్, ఎమ్‌సిఐ పార్టీలు ఈ మధ్య కాలంలో ఉద్యమాలు చేస్తాము అంటున్నారు. అసెంబ్లీని ముట్టడిస్తాము అంటున్నారు.

ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు గతంలో తుంగతుర్తి నియోజకవర్గంలో, తిరుమల గిరి మండలంలోశ్రీరాంసాగర్ ప్రాజెక్టు కు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన స్థలంలో పోటీ శిలా ఫలకం వేయడం జరిగింది. చెట్లు నాటారు. వాస్తవం నా నియోజక వర్గ ప్రజలకే కాదు అందరికీ తెలుసు. వాస్తవంగా పనులు జరుగుతున్నాయి. 280 వ కి. మీ నుంచి 295 కి. మీ వరకు టెండర్లు పెట్టడమే కాకుండా పనులు పూర్తి అయ్యే దశలో ఉంది. 295 కి. మీ నుంచి 311 కి. మీ వరకు పరిపాలనా ఆమోదం కోసం ప్రభుత్వానికి రావడం జరిగింది. నా నియోజక వర్గంలో 334 కి. మీ నుంచి వెలిశాల నుంచి బండ్లపల్లి వరకు 6 కి. మీటర్లు,

టెండర్లు పెట్టడానికి పరిపాలనా ఆమోదం కోసం ఈ రోజు ప్రతిపాదనలు రావడం జరిగింది. రాజశేఖర రెడ్డి గారు వచ్చినప్పుడు కూడా 11 కి. మీ కాలువ పూర్తి అయ్యే దశలో ఉంది. అయినా కూడా ఏ రోజునా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్ర అభివృద్ధి గురించి కాని ప్రాజెక్టుల గురించి కాని పట్టించుకోలేదు. మర్చిపోతారు. సన్మాలకే పరిమితం అవుతారు. ఒక ముఖ్యమంత్రి గారిని దించడానికి తగాదాలకు తయారవుతారు. అలాంటి వ్యక్తులు నా దగ్గర చెట్లు నాటడం జరిగింది. 15 సంవత్సరాలు శాసన సభ్యునిగా 18 మాసాలు మంత్రిగా తుంగతుర్తి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో ఉంది. నా నియోజక వర్గంలో మీడియం ప్రాజెక్టులను ఈ మధ్య కాలంలోనే శ్రీహరి గారు శంకుస్థాపన చేయడం జరిగింది. నైజాం ప్రభుత్వంలో కేతిరెడ్డి ఆనకట్ట నిర్మాణం చేయడం జరిగింది. 1983 లో కేతిరెడ్డి ఆనకట్ట తెగిపోతే 2002 వరకు కూడా దానిని పునర్నిర్మాణం చేయలేదు. అధికారంలో ఉన్న తెలుగు దేశం పార్టీ ఉంది అనవచ్చు. మధ్యలో 5 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆ రోజు ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు నా నియోజక వర్గ అభివృద్ధి కొరకు నిధులు ఇచ్చారు. రు.25 లక్షలు వ్యయం చేస్తే కేతిరెడ్డి ఆనకట్ట పునర్నిర్మాణం అయ్యేది. ఆ రోజు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వారు చేసిన నిర్లక్ష్యం వల్ల దానికి కోటి రూపాయలు ఖర్చు పెట్టి నాబార్డ్ నిధుల నుంచి పునర్నిర్మాణం చేయవలసి వచ్చింది. ఈ మధ్య కాలంలో శ్రీహరి గారు శంకుస్థాపన చేయడం జరిగింది. శ్రీరాంసాగర్ రెండవ దశ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు. గతంలో బడ్జెటులో రు.20 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం 2003–2004 లో రు.43 కోట్లు కేటాయించడం జరిగింది. వాస్తవంగా రు.43 కోట్ల నుంచి 100 కోట్లకు బడ్జెటు పెంచాలని నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని కోరుతున్నాను. 62 కి. మీ ప్రధాన కాలువ 2004 సంవత్సరానికి పూర్తి చేయడానికి రు.100 కోట్లు బడ్జెటులో కేటాయిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటికైనా అవకాశం ఉంది. 62 కి. మీ ప్రధాన కాలువ పూర్తి చేయడానికి రు.100 కోట్లు బడ్జెటులో కేటాయించి ఈ రెండవ దశలో 5 డిస్ట్రిబ్యూటరీస్ ద్వారా ఏదైతే వరదన్నపేట దగ్గర 15 వేల ఎకరాలను సేద్యంలోకి తీసుకు రావాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

తుంగతుర్తి నియోజక వర్గంలో ఈ ప్రాజెక్టుకు దేవాదుల నుంచి ఎల్లంపల్లి బ్యారేజ్ నుంచి వాటర్ ఏలకేషన్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. వాస్తవంగా 2004 నాటికి ప్రధాన కాలువ పూర్తి చేసి తుంగతుర్తి నియోజక వర్గంలో సాగు నీరు మరియు ఫ్లోరిన్ పీడిత ప్రజలను కాపాడడం కోసం ముఖ్యమంత్రి గారు దీనకి ప్రాధాన్యతను ఇవ్వాలని, మైనర్ ఇరిగేషన్ సంబంధించిన ట్యాంకులను నింపి ప్రజలకు తాగు నీరు అందించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ రోజున ఏ.ఎమ్.ఆర్ ప్రాజెక్టుకు వాస్తవంగా ఆ రోజు ఎన్.టి. రామారావు గారు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ రోజున కమ్యూనిస్టు పార్టీ నాయకులు నర్సింహయ్య గారు మాట్లాడుతున్నారు. మీరు ఒకసారి ఆలోచన చేయండి. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చింది 1983 నుంచి. మధ్యలో 5 సంవత్సరాలు కాంగ్రెస్ వారున్నారు. 1983 నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా 2.70 లక్షల ఎకరాలకు సాగునీరు, 212 ఫ్లోరిన్ పీడిత గ్రామాలకు మంచినీరు అందించడానికి రు.1260 కోట్లతో ఆ రోజున వ్యయం అంచనా వేయడం జరిగింది. 1983 నుంచి 1990 వరకు రు.11.75 లక్షలు ఎస్టాబ్లిష్మెంట్ గురించి ఖర్చు పెట్టడం జరిగింది. మొత్తం రు.42.56 కోట్లు టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఖర్చు పెడితే ఈ రోజు ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. అసమానతల గురించి, తెలంగాణా, రాయలసీమ, కోస్తా గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణా వారికి అన్యాయం జరిగింది అన్నారు. గోవర్థన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మీరేం చేశారని అడుగుతన్నాను.

(అంతరాయం)

రా.8.00

కాంగ్రెస్ పార్టీ వారికి వాస్తవాలు మాట్లాడితే విసే ఓపిక లేదు. ఎందుకంటే ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని 40 సంవత్సరాలు పరిపాలించీ ఏమీ చేసిన పాపాన పోలేదు. దాని ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సభలో డిమాండ్ల పైన మాట్లాడుతుంటే విసే ఓపిక లేదు. 1989 నుంచి 94 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఏమీ చేయలేదు. రెడ్యానాయక్

గారు సిగ్గుపడాలి. ఏఎమ్ఆర్ ప్రాజెక్టు ఎస్టాబ్లిష్మెంట్ గురించి రు.14.11 కోట్లు, వర్క్స్ గురించి రు.9.34 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 1989 కన్నా ముందు తెలుగుదేశం ప్రభుత్వం లో పని చేసిన కంట్రాక్టర్లకు రు.6.00 కోట్లు బిల్లుల రూపంలో ఇవ్వడం జరిగింది. అంటే అయిదు సంవత్సరాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం రు.3.00 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. వారికి వాస్తవాలు వినడానికి ఓపిక లేదు. వాస్తవాలు నల్గొండ ప్రజలే కాకుండా అందరూ తెలుసుకోవలసిన అవసరర ఉంది. 1995 నుంచి 2001 వరకు రు.344.70 కోట్లు తెలుగు దేశం ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరిగింది. 2002-2003 లో రు.90.77 కోట్లు ఖర్చు పెట్టింది. టోటల్గా రు.565.77 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అంతే కాకుండా ఈ సంవత్సరం బడ్జెటులో రు.80 కోట్లు కేటాయించడం జరిగింది.

ఈ రోజు ఏఎమ్ఆర్ ఎత్తిపోతల పథకంలో 25 వేల హెచ్పి సామర్థ్యం గల మొదటి పంపు విజయవంతంగా పని ప్రారంభించింది. దాని ద్వారా మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు 2002 ఫిబ్రవరి లో దేవర కొండ నుంచి పానగల్లు వరకు నీళ్లు నింపడం జరిగింది. అది కాకుండా రెండవ పంపు పని పూర్తి చేయడం జరిగింది. 5.9.2002 నుంచి 28.9.2002 వరకు పంప్ ట్రయల్ నడిపి 0.84 టి. ఎమ్. సి ల నీటిని పంప్ చేసి ట్యాంకులలో నీరు నిలువ చేయడం జరిగింది. మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలలో ఈ నాడు మల్లేపల్లి గాని, నల్గొండ లో కాని పండ్ల తోటలు ఎండిపోకుండా కాపాడడమే కాకుండా మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. అది కాకుండా మిగిలిన రెండు పంపులను కూడా ఈ నెలాఖరు వరకు పూర్తి చేసి ట్రయల్ నడపడానికి సిద్ధంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితులకు భిన్నంగా తెలంగాణాకు అన్యాయం జరిగిందని, ఆంధ్రకు లాభం జరిగిందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేసిందో ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది. ఈ రోజు పులిచింతల గురించి మాట్లాడుతున్నారు. ఇది కొత్తగా ఆయకట్టు వచ్చే ప్రాజెక్టు కాదు. ఆలమట్టి కృష్ణా నది మీద కట్టడం వల్ల నాగార్జున సాగర్ కాని, శ్రీరాంసాగర్ కాని, ప్రకాశం బ్యారేజ్ కాని వాస్తవంగా రెండు సంవత్సరాల నుంచి ఒక్క పంట కూడా తీసుకోని పరిస్థితి. అలాంటి ప్రాజెక్టు అధిక వర్షాలు పడినప్పుడు ఫ్లో అయ్యి సముద్రంలో కలుస్తున్నదానిని రిజర్వాయర్గా 46 టిఎమ్సిల కెపాసిటీ కలిగిన పులిచింతలను కట్టినట్లయితే అది 9 టిఎమ్సిల వాటర్ డెడ్ స్టోరేజ్ ఉండే అవకాశం ఉంది. 36 టి. ఎమ్. సి ల వాటర్ జూన్ మొదటి వారంలో డెల్టా ఏరియాలకు నీరు ఇచ్చి ఏదైతే నాగార్జున సాగర్ రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ ద్వారా ఆలమట్టి నిర్మాణం వల్ల ఆగస్టు, సెప్టెంబరులో నాట్లు పెడితే దాని వల్ల అధిక దిగుబడి ప్యాడీకి రావలసి ఉండగా కనీసం రైతాంగానికి పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి ఉంది.

రా.8.10

ఈరోజున నాగార్జునసాగర్ ఓవర్ ఫ్లోను, అదే విధంగా మూసీ ఓవర్ ఫ్లోను ఎన్.ఎస్.కే, మధ్యలో ఉన్న ఎం .ఐ. ట్యాంకుల ఓవర్ ఫ్లోను పులిచింతలకు మళ్లించినట్లయితే, ఎన్.ఎస్. లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్స్కు జూన్ మొదటి వారంలోనే నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి ప్రాజెక్టు గురించి ఈ రోజున కొంత మంది రాజకీయ లబ్ది పొందడానికి చంద్రశేఖర్రావుగారు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు భిన్నమైన మాటలుమాట్లాడుతున్నారు. వాస్తవానికి....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి.గోవర్థన్ రెడ్డి : సార్ ఆయన గంట మాట్లాడాడు, నాకు కూడ గంట టైమ్ ఇవ్వాలి..

ఛైర్మన్ : ఆయన గంట ఎక్కడ మాట్లాడండి. కనీసం మొదలు పెట్టి అరగంట కూడ కాలేదు. 7.45 కు మొదలుపెట్టారు. మీరు పెద్ద మనుష్యులు. ఇలా బెదిరించడం మంచిది కాదు. ఆయన గంట మాట్లాడారని నాకే చెపుతారేమిటండీ? బెదిరిస్తారేమిటి?

శ్రీ సంకినేని వేంకటేశ్వరరావు : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు నిర్మాణానికి కాను 1995-96 సంవత్సరంలోనే 509 కోట్ల రూ.ల అంచనాలతో నివేదికలు పంపించడం జరిగింది. దానికి సంబంధించి భూసేకరణ కూడ కొనసాగుతున్నది. 1999 అక్టోబరులో బోర్‌వెల్స్ వేసి, త్రవ్వకం పనులకు కూడ 1 కోటి 72 లక్షల రూ.ల పరిపాలన ఆమోదాన్ని ఇచ్చింది. ఈ రోజున మా జిల్లాలో ఉన్న ఎ.ఎం .ఆర్. ప్రాజెక్టు ద్వారా 722 గ్రామాలకు మంచినీళ్లు అందించడానికి పనులు జరుగుతుంటే ఈ రోజున నిరాహార దీక్ష చేస్తు న్న వెంకటరెడ్డిగారు మరి కొంత మంది కాంగ్రెస్ ఎం .ఎల్. ఏ.లును తీసుకొని వెళ్లి అక్కడ ట్రయల్ పిట్ పనులు జరుగుతుంటే వాటిని ఆపు చేయించడం జరిగింది. అయితే ఈ రోజున వాస్తవాలు ప్రజలకు తెలుసు. నేను పది రోజుల క్రితం మేళ్ల చెరువుకు పోవడం జరిగింది. అక్కడ ఉన్న రైతాంగం ఎవరయితే పులి చింతల ప్రాజెక్టు క్రింద భూమిని కోల్పోతున్నారో ,వాళ్లు చెప్పారు మీరు ముఖ్యమంత్రితో మాట్లాడి, మాకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా డబ్బులు ఇప్పించండి, మేము భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెపితే, దానిని కూడ రాజకీయంగా ఉపయోగించుకోవాలని కొంత మంది ఈ రోజున ఆలోచిస్తున్నారు.

ఇక మైనర్ ఇరిగేషన్ విషయానికి వస్తే, 100 సంవత్సరాల కిందట త్రవ్విన చెరువులను ఈ అయిదు సంవత్సరాల్లో ఎపిఇఆర్‌పి 1 అండ్ 2 క్రింద స్ట్రెంథన్ చేయడం జరిగింది. అంతేకాకుండా మైనర్ ఇరిగేషన్ కింద నాబార్డు నుండి ఈ మధ్య కాలంలో కొత్త ప్రాజెక్టులను తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా ఈ రోజు మీ ద్వారా మీడియం ఇరిగేషన్ మంత్రిగారిని కూడ కోరుతున్నాను. దాదాపు 50,60 సంవత్సరాల కిందట తుంగతుర్తి మండలం వెలిపల్లి గ్రామంలో రుద్రమ చెరువు తెగిపోయింది. ఆ చెరువు తెగిపోయిన స్థలంలో కాకుండా కొద్దిగా ప్రక్కన ఆనకట్ట కట్టడం జరిగింది. వాస్తవంగా, ఆ తెగిపోయిన స్థలంలో ఇప్పుడు ఉన్న ఆనకట్టను కట్టినట్లయితే, అది రిజర్వాయర్‌గా మారడమే కాకుండా, తుంగతుర్తి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు మంచి నీటి సౌకర్యం అందించే అవకాశం ఉంటుంది. ఆ విధంగా తెగిపోయిన రుద్రమ చెరువు పునర్నిర్మాణం చేయడానికి మీడియం ఇరిగేషన్ మంత్రిగారు చర్యలు తీసకోవాలని కోరుతున్నాను.

ఇక రోడ్లు, భవనాల విషయానికి వస్తే, చాలమంది మాట్లాడారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోని రోడ్లు చాల బాగా ఉన్నాయి. ఈ రోజున నేషనల్ హై వేస్ నుండి, స్టేట్ హై వేస్ నుండి గ్రామాలను కలిపే రోడ్లను అభివృద్ధి చేయడం అయింది. ఈ రోజున రోడ్ల అభివృద్ధి గురించి నాబార్డు నుండి , వరల్డ్ బ్యాంక్ నుండి , సిఆర్‌ఎఫ్ నిధుల నుండి, అదే విధంగా పనికి ఆహార పథకం కింద రోడ్ల నిర్మాణం చేపట్టి, ఈ రోజున ప్రయాణీకులకు మంచి రవాణా సౌకర్యాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం మెరుగుపర్చడం అయింది. అధ్యక్షా, మీ ద్వారా ఆర్ అండ్ బి మినిస్టర్ గారిని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో జనగాం-సూర్యాపేట రోడ్డు ఉంది. 0 నుండి 85 కి.మీ. వరకు ఉంది. నేషనల్ హైవే విజయవాడ--హైదరాబాద్ నుండి రాజీవ్ రహదారి నుండి మహారాష్ట్ర.ను కలిపే ఈ రోడ్డు సూర్యాపేట నుండి సిద్ధిపేట వయా జనగాం ఉంది. రోడ్ డెవలప్‌మెంట్ ఫండ్ నుండి సిద్ధిపేట నుండి సూర్యాపేట వరకు పనులు నిర్వహించడానికి గాను టెండర్లు పిలవడం జరిగింది. కాని నా నియోజకవరంలోని తిరుమలగిరి నుండి నాగారం వరకు 10 కి.మీ. రోడ్డు ఉంది. ఆ రోడ్డు పనులు చేయడానికి టెండర్లు పిలిచారు కాని, తరువాత వాటిని క్యాన్సిల్ చేయడం జరిగింది. ఈ రోజున అటు గుంటూరు నుండి గాని విజయవాడ నుండి గాని వయా తిరుమలగిరి మీదుగా జనగాం, సూర్యాపేట, తిరుమలగిరి,అదే మాదిరిగా, సూర్యాపేట, సిద్దిపేట మీదుగా మహారాష్ట్రకు వెళ్లే అవకాశం ఉంది. అయితే అక్కడ హెవీ వెహికల్స్ ట్రక్కులు వెళ్లుతుండటం వల్ల టూ వీలర్, ఫోర్ వీలర్ వెహికల్స్ పోతూ ఉంటే చాల ఇబ్బందులు కల్గుతున్నాయి. 45 కి.మీ . నుండి 55 కిమి వరకు ఉన్న ఈ 10 కి. మీ రహదారిని త్వరలో చేపట్టాలని మీ ద్వారా మంత్రివర్యులకు తెలియచేస్తున్నాను. అంతేకాకుండా అటు వరంగల్, కరీంనగర్ కాని, ఇటు గుంటూరు, విజయవాడకు వెళ్లడానికి గాను ఎస్.ఎన్.డి అనే రోడ్డు నా నియోజకవర్గంలో ఉంది. సూర్యాపేట నుండి దంతాలపల్లి అంటారు. అది మంత్రిగారికి కూడ తెలుసు. ఈ రోడ్డు ప్రధానంగా ఇటు ఖమ్మం నుండి వరంగల్‌కు ఈ రోడ్డును వైడనింగ్

చేయడం జరిగింది.  అటు వరంగల్ నుండి వచ్చే వెహికల్స్ ఏవైతే ఉన్నాయో, అవి వయా దంతాలపల్లి సూర్యాపేట మీదుగా , అదే విధంగా మిర్యాలగూడ మీదుగా గుంటూరు వెళ్లడానికి అవకాశం ఉంది.  అది సింగిల్ రోడ్డు .  దాని మీద టూ వీలర్ వెహికల్స్ వెళ్లుతూ రోడ్డు దిగితే, మళ్లీ రోడ్డు ఎక్కే పరిస్థితి లేదు.  ఈ మధ్య కాలంలో ఈ మూడు సంవత్సరాల్లో 10,15 మంది చనిపోవడం జరిగింది.  గతంలో ఈ రోడ్డు నిర్మాణానికి గాను గతంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. కాబట్టి దానిని సి.ఆర్.ఎఫ్. నిధుల ద్వారా చేపట్టే రోడ్డు వెడల్పు కార్యక్రమంలో తీసుకోవలసిందిగా కోరుతున్నాను.  ఈ రోజున అటు ఛత్తస్‌గఢ్ నుండి ఇటు చిత్తూరు జిల్లాలోని రేణిగుంట వరకు 650 కి. మీ . జాతీయ రహదారి నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లుగా పేపర్లో వచ్చింది.  ఈ రోజున ఆదిలాబాద్, నల్గొండ, వరంగల్ వంటి తెలంగాణా జిల్లాల నుండి రేణిగుంట వరకు అంటే వయా తిరువంచ, మాథేపూర్, ములుగు, నర్సంపేట, ఎనుగుర్తి, తొర్రూర్, పర్కల్, వరంగల్, తుంగతుర్తి, నల్గొండ, నకిరేకల్, చలకుర్తి , మాచర్ల, ఎర్రగొండపాలెం,వెంకటగిరి, ఏర్పేడు, రేణిగుంట వరకు జాతీయ రహదారిని ప్రతిపాదించడం జరిగింది.  దీనిని కనుక చేసినట్లయితే అటు నల్గొండ, వరంగల్, కరీంనగర్ వంటి వెనుకబడిన తెలంగాణా ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.  కాబట్టి దీనిని ప్రాధాన్యత కల్గిన రోడ్డుగా భావించి, మంజూరు ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా ఈ రోజున విద్యుత్ డిమాండ్ మీద చాల మంది ప్రతిపక్షనాయకులు మాట్లాడారు.  ఎలక్ట్రిసిటీ మీద వేసిన సభా సంఘం తరఫున నేను కలకత్తా పోవడం జగింది.  కలకత్తాలో ఈ రోజున 4 లక్షల అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఉంటే ఈ ఆంధ్ర రాష్ట్రంలో 23 లక్షలు ఉన్నాయి.  అదే విధంగా ఈ రోజున ఒక్కొక్క కరెంట్ మోటారుకు మనం 10 వేల రూ.లు సబ్సిడీ ఇస్తున్నాం . 30 పైసలు పర్ యూనిట్ చొప్పున వ్యవసాయ కనెక్షన్సకు వసూలు చేస్తున్నాం .  అయితే కలకత్తాలో డొమెస్టిక్, వ్యవసాయ రంగ పంపు సెట్లు కింద కరెంట్ కనెక్షన్ పొందిన వారు ఎక్కువ భారం మోస్తునారు.  ఇంకా సిగ్గుపడాలి, 30 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడ ఇప్పటికీ కలకత్తాలో మనుష్యులను కూర్చో బెట్టుకుని రిక్షాలు గుంజుతున్నారు.  ఈ రోజున దేశంలోఎక్కడా లేని పేదరికం కలకత్తాలో ఉంది.
రా.8.20

ఈరోజు మాట్లాడుతున్నారు.  ప్రైవెటైజేషను కోసం మాట్లాడుతున్నారు.  ప్రపంచ బ్యాంకు అంటున్నారు.  కలకత్తాలో 1947కి పూర్వమే కలకత్తా టౌనుకే కాకుండా కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చేక రూరల్ ఏరియాలకు కూడా కరెంటిచ్చారు. అటువంటి వారు కరెంటు గురించి మాట్లాడుతున్నారు.  ఈరోజు గత 7 సం.ల నుంచి డిఎఫ్ఐడి కింద గాని, వరల్డు బ్యాంకు నుంచి గాని, ఎపిఆర్‌పి కింద గాని అనేక స్కీముల ద్వారా నాణ్యత కలిగిన కరెంటు ఇచ్చి, రైతాంగానికి లోవోల్టేజి సమస్య లేకుండా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్సు మొదలుపెడితే ఈరోజు 33 కెవి సబ్‌స్టేషన్సులో పవర్ ట్రాన్స్‌ఫార్మర్సు పెంచడం జరిగింది. ఉదాహరణకు 55 సంవత్సరాలలో నా తుంగతుర్తి నియోజకవర్గంలో మూడు 132 సబ్ స్టేషన్సు నుంచి కరెంటు వస్తోంది.  వడ్డి కొత్తపల్లి, చారి గౌరారం, సూర్యాపేట.  ఎక్కడ ఓవర్‌లోడ్ అయినా తుంగతుర్తికి కరెంట్ కట్.  ఈరోజు ఇలాంటి పరిస్థితులను మెరుగుపరచడానికి తుంగతుర్తి నియోజకవర్గం రైతాంగాన్ని ఆదుకోడానికి ఇండస్ట్రీ, డొమెస్టిక్, సర్వీసులను ఆదుకోడానికి 132 కెవి సబ్ స్టేషన్సును మంజూరు చేయడం జరిగింది.  ఈ రాష్ట్రంలో 132 కెవి సబ్‌స్టేషన్సే కాకుండా 11 కెవి లైన్సు గాని, 33 కెవి గాని ఈరోజు మెరుగుపరచడం జరిగింది.  ఇక లైను లాసెస్ కాకుండా ఈరోజు లోవోల్టేజి సమస్య పరిష్కారానికి ప్రయత్నించడమే కాకుండా వాస్తవంగా 9 గంటల కరెంటు రైతాంగానికి ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు, సంబంధిత మంత్రి గారు ఆలోచించడం జరిగింది.  కాని ప్రకృతి సహకరించలేదు.  ఈరోజు గ్రిడ్‌లో ప్రాబ్లెం వల్ల గాని, వేరే ప్రాబ్లెమ్సు వల్ల గాని ఎక్కడైనా ఒక గంటో రెండు గంటలో సమస్య ఉంటోంది.  దానిని కూడా రెక్టిఫై చేయాల్సిన అవసరం ఉంది.  ఈ రోజే కాదు.  ఏప్రిల్ 15 వరకు పంట చేతికి అందేంత వరకూ మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరేది, 9 గంటలు కరెంటు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని.  పశుగ్రాసం

పోసుకోవడం జరిగింది. కాబట్టి ఏప్రిల్ 15 తర్వాత కూడా వ్యవసాయ బావులకు, బోరుబావులకు కరెంటు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతు పక్షాన కోరుతున్నాను.

నా వద్ద ఇంకా కొన్ని ప్రాంతాలలో లోవోల్టేజి సమస్య ఉంది. ఆత్మకూరు మండల కేంద్రం. ఇప్పటి వరకూ సబ్‌స్టేషను లేదు. మండల కేంద్రానికి సబ్‌స్టేషనును ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉండగా మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మొన్న శ్రీహరి గారు పర్యటించినపుడు వారి దృష్టికి తేవడం జరిగింది. నాగారం క్రాస్ రోడ్, రావులపల్లి క్రాస్‌రోడ్, ఆత్మకూరు, పస్తాలలలో 33 కెవి సబ్ స్టేషన్సులో లోవోల్టేజి సమస్య ఉంది. ఫీజిబిలిటీ కూడా ఉంది. ఈ 4 సబ్ స్టేషన్సులో ఈ లోవోల్టేజి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నాకు ఈ డిమాండ్సు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. జైహింద్. జై జన్మభూమి.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, సభ్యులు వెంకటేశ్వరరావు గారు పశ్చిమ బెంగాల్‌లో మా కమ్యూనిస్టు పరిపాలన గురించి చెప్పారు. పశ్చిమ బెంగాల్ లో అక్కడున్న సాగునీటి వనరులెన్ని? ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని? అక్కడ 65 శాతం సాగునీటి వసతులు కల్పిస్తోంది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో నీరు-మీరు అని ఎంత పొగుడుకున్నప్పటికీ 40 శాతమే కల్పించారు. ఆహారోత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా ఉంది పశ్చిమ బెంగాల్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల నెలకొన్న కరువు దృష్ట్యా యావదాంధ్ర కరువుతో విలయతాండవం చేస్తూవుంటే, తెలంగాణా ప్రాంతానికి చెందిన ముఖ్యంగా ఉత్తర తెలంగాణా జిల్లాలైన కరీంనగరు, ఆదిలాబాదు, వరంగల్, నల్గొండ జిల్లాలలో కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈనాడు ప్రజానీకం ఇబ్బందులను ఎదుర్కొంటోందని చెప్పక తప్పదు. ఎందుకంటే ఇంత వర్షాభావ పరిస్థితులలో కూడా ఈ సంవత్సరం గోదావరి కనీసం 15 రోజులపాటు ఓవర్‌ఫ్లో అయి, లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిపోయింది. మీరు చేయని పని చేసినట్లు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారే తప్ప 1983 నుంచి మధ్యలో కేవలం ఒక 5 సంవత్సరాల పాటు మినహా మొత్తం తెలుగుదేశం అధికారంలో ఉంది. ఈ 15 సంవత్సరాలలో కనీసం ఒక్క టిఎంసి నైనా ఏ ప్రాజెక్టులోనైనా పెంచారా? చెప్పండి. గతంలో కాంగ్రెసు ప్రభుత్వ హయాములో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులు నాగార్జునసాగరు, శ్రీశైలం, ఇతర ప్రాజెక్టులతో బాటు శ్రీరాంసాగరు, ఎల్ఎండి ప్రాజెక్టు లలోని నీటి నిల్వలను ఉపయోగించుకోడానికి కాల్వలు త్రవ్వే ప్రయత్నం చేస్తున్నారే తప్ప, కాల్వలకు సరిపడే నీరు ఆ ప్రాజెక్టులలో ఉందా లేదా అన్నది ఎప్పుడైనా ఆలోచించారా? మిత్రులు వెంకటేశ్వరరావు గారు నల్గొండ, వరంగల్ జిల్లాలలో కాల్వలు తవ్వుతున్నారని గొప్పగా చెప్పారు, చాలా సంతోషం. దాన్ని అభినందిస్తున్నాను. కాని ఆ కాల్వలలో ప్రవహించే నీరు వస్తుందా అని ఆలోచించారా? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 112 టిఎంసి కెపాసిటీ కలిగి ఉంది. మేము కరీంనగర్ వాస్తవ్యులం. దురదృష్టం ఏమిటంటే, ప్రాజెక్టు నిండి ఓవర్‌ఫ్లో అయి కూడా, వర్షాలు లేటు కావడం వల్ల మొదటి పంట నష్టపోయాము. రెండవ పంట రబీకి సరిపోయే నీరు లేదని కేవలం స్టాండింగ్ క్రాప్ కాపాడుకోవడం కోసం వరాహనది ద్వారా వారం విడిచి వారం పంటను కాపాడుకుంటున్నాం. నేను మంత్రి గారిని ఒక్క విషయం అడుగుతున్నాను. ప్రాజెక్టు నిండిన సంవత్సరమే పంట వేసుకోడానికి సరిపోయే నీరు పొందలేకపోతే, ప్రాజెక్టు నిండని కాలంలో మా పరిస్థితి ఏమిటి? దీనికి మూల కారణం ఈ రాష్ట్ర ప్రభుత్వం సెక్యూర్డు వాటర్ ఉన్న గోదావరీ నదీ జలాలను వినియోగంలోకి తేలేకపోవడమే. నీటి నిల్వ లేని కృష్ణా ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తున్నారే తప్ప నీటి నిల్వలుండి, వృధాగా పోతున్న దానిని ఏ విధంగా ఉపయోగించుకోవాలనే ఆలోచన లేకపోవడం దురదృష్టకరం.

శ్రీరాంసాగరు ఫ్లడ్‌ఫ్లో కెనాల్ తీసుకుంటే ఆనాడు పి.వి. నరసింహారావు గారు ఏం చేశారని అడిగేరు. కేంద్ర జల వనరుల సంఘం ఆమోదం లభింప జేయడం గాని, 1996లో పర్యావరణ క్లియరెన్సు కల్పించడం గాని, పి.వి. నరసింహారావు గారి ప్రభుత్వం ద్వారా లభించడం జరిగిందో లేదో మంత్రి గారు చెప్పాలి. ఆనాటి నుంచి ఈ నాటి వరకూ దశాబ్ద కాలంలో కనీసం రూ.10 కోట్లు

ఖర్చు చేశారా అని అడుగుతున్నాను. శ్రీరాంసాగరు వరద నీటి కాలువ నిర్మాణం చేపడితే, ఎల్ఎండి పరీవాహకం లేకుండా పోయింది. ఒక్క టిఎంసి వాటర్ కూడా చేరుకోవడం లేదు. దానికి సప్లిమెంటు చేయడానికి ఇది ఉపయోగపడుతుందా లేదా? చెప్పండి. శ్రీరాంసాగరు స్టేజ్ 2 గురించి మాట్లాడుతున్నారు. ఆ కాల్వలో మీ కళ్ల ముందు గడ్డి మొలుస్తోంది. మీరు ఫ్లడ్ఫ్లో నిర్మాణం గాని, ఎల్లంపల్లి బ్యారేజీ గాని చేపట్టి, ఎల్ఎండి కి వాటర్ సప్లయి చేస్తే, వరంగల్, నల్గొండ లను ఆదుకున్న వాళ్లవుతారే తప్ప, ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టకుండా కేవలం కాల్వల నిర్మాణంతో ప్రజానీకాన్ని మభ్య పెడితే చరిత్ర క్షమించదు.
రా. 8.30

రాష్ట్రంలో ఏదైనా పని జరగకుంటే అది ప్రభుత్వ బాధ్యత కాదా? లేకపోతే అది శాసనసభ్యుడిదా? ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2 ప్రాజెక్టును తుంగతుర్తిలో 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేశారు. వారు సంతోషపడ్డారు. ప్రాజెక్టు 2 నిర్మాణం చేస్తారని అనుకుంటే, ఇప్పుడు 1996 నుంచి 2003లో ఉన్నాము. మీరేం చేయకపోవడమే కాకుండా, మిత్రులు వెంకటేశ్వరరావు గారు ఓడిపోయిన ఎమ్మెల్యే ఏంచేశాడని అడిగితే, సభలో లేని వ్యక్తిని గురించి అడిగితే ఇది సమంజసమా? మిత్రులు శ్రీహరి గారు బాధ్యతగల వ్యక్తి. తెలంగాణా ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో బాధ్యతగా వ్యవహరించే మంత్రి ఎవరైనా ఉన్నారంటే, అది శ్రీ హరి గారేనని, వారే న్యాయం చేస్తారని ఆశతో ఉన్నారు. సభలో మీ ప్రభుత్వాన్ని సమర్థించుకోడానికి ప్రయత్నం చేస్తే చేయండి. కాని తెలంగాణాకు జరిగే అన్యాయాన్ని సహిస్తే మాత్రం బాగుండదు. ఫ్లడ్ఫ్లో కెనాల్ నిర్మాణం రూ.65 కోట్లతో చేపట్టారు. ఈ రూ.65 కోట్లతో ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తారు? విజన్ 2020లో చెప్పారు. దానిలో ఫ్లడ్ఫ్లో నిర్మాణం పూర్తి చేస్తారని చెప్పండి. 1993-94లో కేంద్ర జల వనరుల సంఘ ఆమోదం లభించేక, రూ.800 కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను మంజూరు వస్తే పెద్దలు విజయభాస్కరరెడ్డి గారు అప్పుడు ముఖ్యమంత్రి గారున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇటు మావైపు ఇప్పుడు రామనారాయణరెడ్డి గారు కూర్చున్న సీటులో కూర్చుని, ప్రభుత్వాన్ని అభినందించారు. 10 సంవత్సరాలైనా రూ.10 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఫ్లడ్ఫ్లో కెనాల్ నిర్మాణం జాప్యం కావడానికి బాధ్యత ఎవరిది? ఇది ప్రభుత్వ బాధ్యత కాదా? ఈరోజు భూసేకరణ సమస్య తలెత్తిందని చెబుతున్నారు. నేననేది, భూసేకరణ సమస్య అసలు సమస్యే కాదు. ఆనాడే కాదు. భూములు కోల్పోతున్న రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. నేను ఒకటే కోరుతున్నాను. లోక్ అదాలత్ ద్వారా కాంప్రమైజింగ్ టెర్మ్స్తో ప్రయత్నం చేయండి. లోక్ అదాలత్ కాకపోతే, ల్యాండ్ ఎక్విజిషను ఇన్వోక్చేసి, భూసేకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. చేయాల్సిన పని చేయకుండా భూసేకరణ సమస్యను సాకుగా చూపెట్టి, కాలం గడుపుదామంటే అది ఏ విధంగా సమర్థనీయం? దయచేసి శ్రీరాంసాగరు ఫ్లడ్ఫ్లో కెనాల్లో కురుట్ల పెద్ద వాగు వద్ద ఒక రిజర్వాయరు కట్టాలి. అట్లాగే మన్వాడ వద్ద ఒక రిజర్వాయరు కట్టాలి. మన్వాడ వద్ద రిజర్వాయరు తో 30 వేల ఎకరాలకు గ్రావిటీ ద్వారా సాగునీరు లభించే అవకాశం ఉంది. మొత్తం 2 లక్షల ఎకరాలకు సాగునీరు లభించడానికి చెరువులు, కుంటలు నింపడమే కాకుండా భూగర్భ జలాలను పెంచే అవకాశం ఉంటుంది. దయచేసి గౌరవ మంత్రి గారు మా రెస్క్యూకి రావాలి. మా ప్రాంతం వారు ఇన్జస్టిస్కు గురి అవుతున్నాం. నేను 8 అసెంబ్లీ నియోజకవర్గాల సిగ్మెంట్సును రిప్రజెంట్ చేస్తున్నాను. మల్యాల, కొడిమెల మండలాల నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. కాని ఆ నీటిని ఉపయోగించుకునే అవకాశం మా ప్రాంతానికి లేదు. కాల్వ దిగువ ప్రాంతం నుండి పోతోంది. కురుట్ల పెద్ద వాగు నుండి కొడిమెల వద్ద పోతారం పెద్ద చెరువులోకి ఆ నీరును లిఫ్ట్ చేయగలిగితే, కోరుట్ల పెద్ద వాగు నుండి కోడూరు వాగు ద్వారా కొడిమెల, మల్యాల మండలాలతో బాటు చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, రామడుగు మండలాలతో బాటు సిరిసిల్ల నియోజకవర్గంలో బోయినపల్లి, వేములవాడ వంటి 6 మండలాలకు సాగునీరు లభించే అవకాశం ఉంది. మీకు తెలియంది కాదు. 9 లిఫ్టులతో ప్రభుత్వం దేవాదుల నిర్మాణం చేపట్టి శంకుస్థాపన చేశారు. కాని ఇది ఒక్క లిఫ్టుతో సాధ్యమవుతుంది. దాదాపు ఒక లక్ష ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది. దయచేసి, కోరుట్ల పెద్ద వాగు నుంచి కొడిమెల పోతారం పెద్ద చెరువులోకి లిఫ్ట్ చేయగలిగితే ఈ వరద నీటి కాల్వతో న్యాయం చేయగలుగుతారు. లేకపోతే లబ్ధి పొందలేము. దీనికి సంబంధించి మా వద్ద కరీంనగరు జిల్లాలో కొడిమెల గ్రామం పూడూరు గ్రామాల వద్ద హైవే మీద రాజకీయాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీతో సహా కాంగ్రెసు, టిఆర్ఎస్, బీజేపీ

అన్ని పార్టీల వారు 3 గంటల సేపు రాస్తా రోకో చేశారు. ఎందుకంటే నిన్న మంత్రి గారు డిమాండు మీద జవాబు చెబుతారని రాస్తారోకో చేశారు. కాబట్టి దయచేసి ఇన్‌వెస్టిగేట్ చేయించండి. ఇన్‌వెస్టిగేట్ చేయించి, లిఫ్ట్ ద్వారా అధిక ప్రయోజనం ఉండే అవకాశం ఉంది కాబట్టి, దయచేసి, ఎస్ఆర్ఎస్‌పి ఫ్లడ్‌ఫ్లో ప్రాజెక్టులో ఇన్‌క్లూడ్ చేయగలిగితే కరీం నగరుకు న్యాయం చేయగలుగుతారు.

అలాగే ఎల్లంపల్లి బ్యారేజీ. ఎస్ఆర్ఎస్‌పి ఓవర్‌ఫ్లో కావడమే కాకుండా కడెం కూడా ఒక నెల రోజుల పాటు ఓవర్‌ఫ్లో అయింది. ఎల్లంపల్లి బ్యారేజీ నిర్మాణం చేపట్టినట్లయితే 60 టిఎంసి వాటర్ లభిస్తుంది. ఎన్‌టిపిసి కి సంబంధించి 6.5 టిఎంసి వాటర్ మనకి ఉన్నా ఎస్ఆర్ఎస్‌పి 112 టిఎంసి నుంచి వారికి వృధాగా ఇస్తున్నాము. వాళ్లకు మనం ఇవ్వాల్సిన 10 సంవత్సరాల పీరియడ్ ఎప్పుడో గడిచిపోయింది. 10 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ఎస్ఆర్ఎస్‌పి పై ఓవర్ బర్డెన్ అవుతోంది. ఒకవేళ ఎల్లంపల్లి బ్యారేజీ నిర్మాణం త్వరగా చేపట్టగలిగితే ఎన్‌టిపిసి వారు వారి షేరును ఇన్‌వెస్టు చేయడానికి రెడీగా ఉన్నారు. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై బర్డెన్ తగ్గుతుంది. ఎల్లంపల్లి బ్యారేజీ నిర్మాణం చేపడితే ఎల్ఎండికి వాటర్ సప్లిమెంట్ చేయబడుతుంది. మంత్రి గారు చెబుతూ వుంటారు. కరీంనగరుతో మాకు తగువని. ఎల్లంపల్లి బ్యారేజీ నిర్మాణం చేపడితే అసలు వరంగల్, కరీంనగరు జిల్లాలకు తగువే ఉండదు. మీరే హెడ్‌రీచ్‌లో ఉంటారు. మీ తర్వాత నల్గొండ వాళ్లు వస్తారు. ఎస్ఆర్ఎస్‌పి స్టేజి 2 ద్వారా ఆ ప్రాంతం రైతాంగం బాగు పడే అవకాశం ఉంటుంది. ఇంత మంచి ప్రాజెక్టులున్నాయి గోదావరి మీద. ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఉంది. చరిత్ర చూస్తే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయాలనే ఆలోచన చేయడం జరిగింది. గౌ.ముఖ్యమంత్రి గారు స్థానిక సంస్థల ఎన్నికల ముందు శంకుస్థాపన కోసం నిర్మాణం చేశారు. ఏమయిందో గాని, ఇచ్చంపల్లి కడితే కాంగ్రెసుకు పేరు వస్తుందనో ఏమో ఇచ్చంపల్లి ఫ్లడ్‌ఫ్లో లేదు. ఎల్లంపల్లి లేదు. ఇంకొకటి కడదామని, దుమ్ముగూడెం పోయి శంకుస్థాపన చేశారు. ఆల్‌రైట్. మాకు అభ్యంతరం లేదు. కాని అన్ని ఆమోదాలు లభించి, జలవనరుల సంఘం, పర్యావరణం ఆమోదం లభించి నిర్మాణానికి సంసిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను వదలిపెట్టి, దేవాదుల చేస్తామంటే ఎట్లా? అదైనా చేస్తున్నారా? 2 సంవత్సరాల నుంచి ఇన్వెస్టిగేషను పూర్తి కాలేదు. ఇంకో సంవత్సరంలో ఎన్నికలకు పోతామంటున్నారు. దేవాదుల నిర్మాణం చేస్తే, దాని నిర్వహణ వ్యయం ఎంత అవుతుంది? అది ఎవరు భరించాలో ప్రభుత్వం వద్ద క్లారిటీ లేదు. 5 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని అంటున్నారు. సంతోషం. మేము పత్రికలలో చూశాం. నిర్వహణ వ్యయం రూ.300 కోట్లు ప్రతి సంవత్సరం అవుతుందని. 5 లక్షల ఎకరాలకు రూ.300 కోట్లు నిర్వహణ వ్యయం అయితే ప్రతి ఎకరానికి దాదాపు రూ.6 వేలు అవుతుంది. ప్రతి సంవత్సరం రూ.6 వేలు ఖర్చు చేసి నీరందించడం ఏ విధంగా సాధ్యమవుతుంది? దాని వల్ల ప్రయోజనం ఉందా మంత్రి గారు చెప్పాలి.

రా.8.40

మెట్ట ప్రాంత రైతాంగం విద్యుత్ వినియోగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాజెక్ట్ క్రింద వున్న రైతాంగంతో సరిసమానంగా వారికి అవకాశం కల్పించడానికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని అంటే, రాజకీయ ప్రయోజనం కోసం కాంగ్రెస్ పార్టీ వారు మాట్లాడుతున్నారని అంటారు. ఇదే ప్రభుత్వం – ఏ ప్రభుత్వమైనా కానివ్వండి – ఎక్కడైతే నదీజలాలను వినియోగంలోకి తీసుకు వచ్చే అవకాశం వుందో, అక్కడ ప్రభుత్వమే కోట్లాది రూపాయలను వెచ్చించి, రైతాంగానికి కేవలం నీటిపన్ను చెల్లిస్తే ఇరిగేషన్‌కు అవకాశం కల్పిస్తున్నారు. కాని ఆ అవకాశం లేని రైతాంగం కేవలం భూగర్భ జలాల మీద ఆధారపడి, లక్షలాది రూపాయలను వెచ్చించి బావులను త్రవ్వుకుని పైపులైన్స్ వేసుకుని విద్యుత్ మోటార్లు పెట్టుకుంటే, ప్రతి సంవత్సరమూ ఎలక్ట్రిక్ మోటార్లు కాలిపోవడం జరుగుతోంది.

అటువంటి రైతాంగానికి విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయమని అంటే సాధ్యం కాదని అంటారు. దేవాదుల ప్రాజెక్ట్ నిర్వహణ కోసం ప్రతి సంవత్సమూ రు.300 కోట్ల భారం మోయడానికి సంసిద్ధంగా వున్నామని అంటున్నారు. ఆ రు.300 కోట్లు

రైతాంగానికి కేటాయిస్తే, యావత్ రాష్ట్ర రైతాంగానికి విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేసే అవకాశం వుంటుంది. దయచేసి దాని గురించి ఆలోచించండి. ఈ సంవత్సరం రైతాంగం కరెంట్ బిల్ కట్టే పరిస్థితి లేదు. ప్రతి సంవత్సరమూ రైతాంగానికి విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తారో లేదో నాకు తెలియదు కాని కనీసం ఈ సంవత్సరమైనా రైతాంగానికి విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

CHAIRMAN : Jeevan Reddy garu, you have taken more than 45 minutes time. Please conclude.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, 'నీరు–మీరు' గురించి మీరు చాలా బాగా చెబుతున్నారు. చాలా సంతోషం, అది సఫలీకృతమైతే మేము హర్షిస్తాము. కాని ఈవాళ పరిస్థితి ఎట్లా అయిపోయింది అంటే, మా మిత్రులు చంద్రశేఖర రావు గారు చెప్పినట్లుగా కరీంనగర్ జిల్లాలో అప్పర్ మానేర్ డ్యామ్ ప్రాజక్ట్ పూర్తిగా కొలాప్స్ అయిపోయింది. దానికి కారణం వచ్చే క్యాచ్‌మెంట్ ఏరియా పూర్తిగా రెస్ట్రిక్ట్ అయిపోయింది. 'నీరు–మీరు' కార్యక్రమం క్రింద ఎక్కడ చెక్ డామ్స్ కట్టాలనే ఆలోచన లేకుండా ప్రభుత్వం అనాలోచితంగా చెక్‌డ్యామ్స్ నిర్మాణం చేయడంవల్లనే నర్మల్ ప్రాజక్ట్ లోకి వచ్చే నీరు పూర్తిగా నిలిచిపోవడం వల్ల తరతరాలుగా ఉపయోగపడుతున్న ప్రాజక్ట్ మూతపడిపోయింది. 20,000 ఎకరాలకు సాగునీరు కల్పించడమే కాకుండా 2 నియోజక వర్గాలకు త్రాగునీటికి, భూగర్భ జలాల నీటిమట్టం ఎప్పటికీ పూర్తి స్థాయిలో వుండే విధంగా ఉపయోగపడేటటువంటి ప్రాజక్ట్‌లో ఈవాళ ఒక్క నీటి బొట్టు లేదు. దీనికి కారణం ఒక్కటే, అది ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం.

'నీరు–మీరు' క్రింద ఆ విధంగా చేయడం వల్ల ఇది జరిగింది. నర్మల్ ప్రాజక్ట్‌ను ఏ విధంగా రెస్టోర్ చేస్తారో ఆలోచన చేయండి. లేకపోతే లాభం లేదు.

చైర్మన్ : ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం విజన్–2020 అంటున్నది, చాలా బాగుంది. తెలంగాణా ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, వివక్షతకు గురవుతున్న తెలంగాణా ప్రాంతంలో నదీ జలాల వినియోగానికి ప్రాజక్ట్‌ల నిర్మాణం గురించి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తున్నామని 1999 ఎన్నికల కంటే ముందుగా ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేసారు. ఒక సమావేశం కూడా ఏర్పాటు చేసారు. ఆ మంత్రివర్గ ఉపసంఘం ఏమైందో ఇప్పటికీ పత్తా లేదు. ఇప్పటికి 4 సంవత్సరాలు గడచిపోయింది. ఎన్నికలు వస్తేనే మీకు ప్రజలు గుర్తుకు వస్తారు, లేకపోతే లేదంటే ఎట్లా ?

మీరు దయచేసి శాశ్వత ఉపాధి లభించే ప్రాజక్ట్‌ల గురించి ఆలోచన చేయండి. డ్వాక్రా సంఘాలు, మహిళా సంఘాలు, స్వశక్తి సంఘాలు – ఇవన్నీ మంచివే, నేను ఏదీ కాదని అనడం లేదు. కాని మీరు శాశ్వత ఉపాధిని కల్పించే ప్రాజక్ట్‌లను నిర్లక్ష్యం చేయడం వల్ల యావత్ రాష్ట్రం అంధకారంలోకి పోతోంది. డ్వాక్రా సంఘాలు కాని, మహిళా సంఘాలు కాని, స్వశక్తి సంఘాలు కాని, వీరందరూ రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే. వారు ఇప్పుడు తిండికి ఇబ్బంది పడుతున్నారంటే మీ నిర్లక్ష్యం కాదా అని అడుగుతున్నాను.

మీరు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తెస్తున్నారు. రు.52000 కోట్ల అప్పు తెచ్చారు. దాంతో ఈ రాష్ట్రంలో సర్వే చేయించిన అన్ని ప్రాజక్ట్‌లనూ కట్టివేయవచ్చు. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలన్నిటిలోనూ అన్ని ప్రాజక్ట్‌లనూ నిర్మాణం చేయవచ్చు. కాని మీరు చెప్పిన విధంగా ఒక్క టి.ఎం.సి. నీటి కెపాసిటీ కూడా పెంచలేదు. రు.52000 కోట్ల అప్పు భారం ఒక వైపున రాష్ట్ర ప్రజానీకంపై వేస్తూ, ఇంకొక వైపున వారికి లభించే శాశ్వత ఉపాధి గురించి ఆలోచన చేయడం లేదు. ఈ రోజు

తెలంగాణా ప్రజలలో తాము వివక్షతకు గురవుతున్నామనే భావన కనిపిస్తోందంటే దానికి బాధ్యులెవరు ? మీరు కాదా అని అడుగుతున్నాను. ఈవాళ నువ్వంటే నువ్వని అనుకోవడం కాదు.

ఈ రోజు మీరు అధికారంలో వున్నారు. గత ప్రభుత్వం ఇన్‌జస్టిస్ చేసి వుంటే దానిని మీరు సరిచేయండి. ఆ విధంగా చేయకుండా మీరే చేసారని అంటే ఎట్లా ? తెలంగాణా జిల్లాలలోని ప్రాజక్ట్‌లకు రు.700 కోట్లు కేటాయించామని మంత్రి గారు అన్నారు. అధ్యక్షా, తెలంగాణాలో 10 జిల్లాలు వున్నాయి. రాయలసీమ ప్రాంతానికి రు.500 కోట్లు కేటాయించారు. రఘువీరా రెడ్డి గారికి కోపం రాకుండా వుంటే ఒక మాట చెబుతాను, వారి ప్రాంతంలో 4 జిల్లాలు వున్నాయి, ఆ 4 జిల్లాలకూ రు.500 కోట్లు కేటాయిస్తే, 10 జిల్లాలు వున్న తెలంగాణాకు కేవలం రు.700 కోట్లు మాత్రమే కేటాయించారు. మరి ఏ విధంగా తెలంగాణాకు పెద్ద పీట వేసారో చెప్పమనండి.

(అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి : ఆ విషయం రఘువీరారెడ్డి గారినే అడగండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అయితే రఘువీరా రెడ్డి గారిని అక్కడ కూర్చోబెట్టండి. రాయలసీమలో వెనుకబడ్డ ప్రాంతాలకు కూడా అధిక స్థాయిలో నిధులను కేటాయించినందుకు నేను అభ్యంతరం వ్యక్తం చేయడం లేదు. కాని తెలంగణా ప్రాంతానికి కేటాయించిన రు.700 కోట్లతో మీరు భుజాలు తడుముకోవడం సరియైన పద్ధతి కాదు. ఆ లెక్కన కనీసం రు.1000 కోట్ల పెట్టుబడి పెట్టే అవకాశం వుంది. సర్వేలు చేసి ఆమోదం పొందిన ప్రాజక్టులు మనకు అందుబాటులో వున్నాయి కాబట్టే నేను చెబుతున్నాను, లేకపోతే నేను అనకపోదును.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, రఘువీరా రెడ్డిగారు పాపంఇబ్బందికరమైన పరిస్థితులలో వున్నారు, ఆయన సమాధానం చెప్పలేని పరిస్థితులలో వున్నారు. రీజియన్‌వైజ్‌గా అలకేషన్స్ గురించి మాట్లాడారు. జనరల్‌గా ప్రాజక్ట్‌లు ఏ జిల్లాలోను, ఏ రీజియన్‌లోనూ అయితే వుంటాయో, ఆ రీజియన్స్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టాల్సి వుంటుంది. వితిన్ ది రీజియన్ చూసుకున్నా కూడా కాన్‌సంట్రేషన్ ఎక్కువగా వుంటుంది, ఇన్‌వెస్ట్‌మెంట్ కూడా ఎక్కువగా వుంటుంది. అట్లాగని, వరంగల్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్ ఎక్కువ వుంది, కర్నూల్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్ ఎక్కువగా వుంది, సోమశిలలో ఇన్‌వెస్ట్‌మెంట్ ఎక్కువగా వుంది అనే మాథమెటికల్ ఆలోచన సరియైంది కాదు.

రీజియన్స్ అయిపోయాయి, మనం అనవసరంగా జిల్లాలకు కూడా వెళ్లిపోతున్నాం, ఇది ఏ రకంగానూ రాష్ట్రాభివృద్ధికి శ్రేయస్కరం కాదు. ఒక జాతీయ పార్టీగా చెప్పుకునే వారు ఆ విధంగా ఆలోచన చేయకుండా, వున్న ప్రాజక్ట్‌లకు ఏ విధంగా ఆప్టిమమ్‌గా నిధులు కేటాయించుకోవాలి, ఏ విధంగా ఎర్లీగా మనం కంప్లీట్ చేయాలనేది తెలియజేస్తే బాగుంటుంది తప్ప, అనవసరమైన ఫీలింగ్స్ క్రియేట్ చేసి, ప్రజల మనసులు, వారి భావాలు నొప్పించే పద్ధతిలో మాట్లాడడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధక్షా, గౌరవ మంత్రిగారు ఇప్పటికైనా వాస్తవానికి వచ్చారు. ప్రాంతీయ భేదాలను రెచ్చగొట్టాలని ఎవరూ ప్రయత్నం చేయడం లేదు. జిల్లాల మధ్య అభిప్రాయ భేదాలను తీసుకురావాలని కూడా ప్రయత్నం చేయడం లేదు. మీరే తెలంగాణా ప్రాంతానికి ఎక్కువగా నిధులు కేటాయించాము, పెద్ద పీట వేసాము, గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించామని గొప్పలు చెప్పారు. రాయలసీమ వెనుకబడ్డ ప్రాంతం, తప్పకుండా వారికి అధికస్థాయిలో నిధులను కేటాయింపు చేయండి కాని ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులలో, ఇక్కడ సర్వే చేయబడి, అన్ని ఆమోదాలనూ పొంది,

కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిర్మాణం చేయబడకుండా ప్రాజక్టులు నిలిచిపోతున్నాయి. మీరు ఎస్.ఆర్.ఎస్.పి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు కాని, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ –2 కు కాని, ఇచ్చంపల్లి ప్రాజక్ట్‌కు కాని, ఎల్లంపల్లి ప్రాజక్ట్‌కు కాని, దేవాదుల ప్రాజక్ట్‌కు కాని, – ఇన్ని ప్రాజక్టులు వుండగా వాటికి కేవలం రు.700 కేటాయిస్తే, ఏ విధంగా సమంజసమని అడుగుతున్నాను. కనీసం మీరు రు.7000 కోట్లు కేటాయించాలి.

రా.8.50

ఈ విజన్ 2020కి పూర్తి చేస్తారా చెప్పమనండి. నిర్మాణాలన్నీ పూర్తి చేయాలంటే కనీసం ప్రతి సంవత్సరం రు.7,000 కోట్లు ఈ తెలంగాణా ప్రాంతంలోపల అన్నీ ఆమోదం లభింపచేయబడిన ప్రాజెక్టులకు వెచ్చించినట్లయితే ఇది సాధ్యమవుతుంది. దయచేసి వారి బాధ్యతను క్లియర్‌గా చేపట్టాలని , వారి మీదున్న విశ్వాసంతో మేము వేచి చూస్తాము. లేకుంటే, తదుపరి పరిణామాలు ప్రజానీకమే తీర్పు చెబుతుంది. నాకు మాట్లాడడానికి సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చివరగా ఆర్ అండ్ బి మంత్రిగారికి ఒక సూచన. కరీంనగర్ జిల్లాకు సంబంధించి మాకు రైలు సౌకర్యం లేదు. కేవలం రోడ్డు మీద ఆధారపడ్డాము. మాకున్న ఒకే రహదారి రాజీవ రహదారి. అది బాగా ఉంది. దాని మీద కామెంట్ చేయడం లేదు. దానిని నేషనల్ హైవేగా తీర్చిదిద్దగలిగితే కరీంనగర్ జిల్లాతోబాటు మంచిర్యాల, ఆదిలాబాద్, చెన్నూర్, జగిదల్‌పూర్ వరకూ లింక్ చేస్తుంది. దయచేసి శ్రీహరిగారికి తెలిపేదేమంటే వరంగల్ జిల్లాకు ఆమోదమే కాకుండా రాజీవ్ రహదారిని నేషనల్ హైవేగా రూపుదిద్దడానికి వారి బాధ్యత వారు చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః గౌరవసభ్యులు జీవన్‌రెడ్డిగారు చెప్పారు. కరీంనగర్‌కి సంబంధించి హైదరాబాదు నుండి రామగుండెం వయా కరీంనగర్ రాజీవ్ రహదారి రోడ్డును జాతీయ రహదారిగా గుర్తిస్తే బాగుంటుందని అన్నారు. ఆ ప్రతిపాదన సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను. కానీ తెలుగుదేశం ప్రభుత్వం 7,8 సంవత్సరాల పాలనలో హైవేస్ట్‌రోడ్ నెట్‌వర్క్ ఏదయినా జిల్లాలో వచ్చిందంటే, అది కరీంనగర్ జిల్లాలోనే వచ్చింది. జీవన్‌రెడ్డిగారు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఈ రోజు కరీంనగర్ జిల్లాకు ఎన్నో వైపుల నుండి మంచి రోడ్లు వచ్చాయి. అవన్నీ ఎవరి పిరియడ్‌లో అయినాయి. రోడ్ నెట్‌వర్క్ మొత్తం తెలంగాణా జిల్లాలో కరీంనగర్ ప్రథమ స్థానంలో ఉంది. కరీంనగర్ సాధించిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాధ్యమయ్యిందని తెలియచేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించడానికి సదరు మంత్రిగారికి సమాచారాన్ని అందిస్తానన్న భాధ్యతను చేపట్టినందుకు శ్రీహరిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈనాడు కరీంనగర్ జిల్లాలోని రహదారులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. అ ది వాస్తవం. 1989 నుండి 90 వరకూ ఉన్న మధ్య కాలంలో గౌరవనీయులైన చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తరువాత తీవ్రవాదభరితమయిన కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో కమ్యూనికేషన్ డెవలప్ చేస్తూ, తీవ్రవాద ప్రభావాన్ని తగ్గించే భావనతో రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ని చేపట్టి ఆనాడు ప్రతిపాదించిన రోడ్లు ఈనాడు పునఃనిర్మాణం చేబడుతున్నాయి. ఈనాడు కరీంనగర్, వరంగల్ జిల్లా కమ్యూనికేషన్స్ డెవలప్ అయిందంటే దానికి 1989-90లో చేసిందే. ఈ రెండు జిల్లాలు ఆ ప్రాధాన్యతను సంతరించుకొని కమ్యూనికేషన్స్ వ్యవస్థలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయంటే అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కంగ్రాట్యులేట్ చేయవలసినదే.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః నాకు మాట్లాడడానికి అవకాశం ఇప్పించండి.... ....

(అంతరాయం )

డా.ఎన్. సుధాకరరావుః అధ్యక్షా, రఘువీరారెడ్డిగారిని కూర్చోమనండి, మొత్తం వారే మాట్లాడితే ఎలా? 2020 సంవత్సరం వరకూ 15 లక్షల ఎకరాలకు సాగునీరు తీసుకురావాలనేది తెలుగుదేశం ప్రభుత్వం విజన్ 2020లో భాగమని అందరికి తెలుసు. ఇది తెలుగుదేశ ప్రభుత్వానికే దక్కింది. రైతు సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని వెనకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని మనం ముందుకు సాగడం జరుగుతోంది. దీనిలో ముఖ్యంగా ఎస్ఆర్ఎస్పి 2.....

( కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎన్. రఘువీరారెడ్డిగారు తమ స్థానంలోనిలబడి మాట్లాడసాగారు)

( అంతరాయం )

రఘువీరారెడ్డిగారిని కూర్చోమనండి, నేను మాట్లాడుతున్నాను. ఐయామ్ నాట్ ఈల్డింగ్....ఇది సభామర్యాద కాదు. నేను మాట్లాడుతూ ఉంటే డిస్టబ్ చేస్తున్నారు...దయచేసి వారిని కూర్చోమనండి.

CHAIRMAN: I am not going to give you a chance. మీ గురించి ఆయన అనలేదు. దయచేసి కోఆపరేట్ చేయండి. It is very unfair. You cannot get right, you do not have right to take a chance.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః ఆయన నా పేరు తీసుకున్నారు. He has taken my name, ask him to withdraw it. What is this?

CHAIRMAN: He has not criticized you. Why do you want to react to it? Kindly cooperate with the chair.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః నాకు అవకాశం ఇచ్చేవరకూ నేను నిలబడే ఉంటాను.

డా.ఎన్. సుధాకరరావు(చెన్నూరు)ః వారు కూర్చుంటే నేనుమాట్లాడతాను.

( శ్రీ ఎన్. రఘువీరారెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ వై.జి. శివరామరెడ్డిగార్లు తమ తమ స్థానాలలో నిలబడ్డారు)

CHAIRMAN: It is not proper on your part to demand a chance. I will not give you chance.

డా.ఎన్. సుధాకరరావుః ఎస్ఆర్ఎస్పి విషయంలో అప్పుడు కాంగ్రెస్ నాయకులు, తెలుగుదేశం పార్టీని అడిగినప్పుడు, వరంగల్‌కి కాకతీయ కెనాల్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు వీరు పెండింగ్ ప్రాజెక్ట్స్ గురించి మాట్లాడడం చాలా బాధాకరంగా ఉంది. వారెమన్నారంటే, గోదావరి నీరు రావు అంటే శ్రీహరిగారు,దయాకరరావుగారి, ప్రకాశ్‌రెడ్డిగార్లు అప్పుడు మన ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తే అప్పుడు ఎన్.టి. రామారావుగారి హయాములో కాకతీయ కెనాల్ ద్వారా వరంగల్‌కి నీరు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే వచ్చింది. తరువాత కొత్త ఆయకట్టును మొన్న ఈ మధ్యనే డోర్నకల్లు,మైపాదు, చెండూరు, పరకాల, సాయంపేట కానివ్వండి, ఆ విషయంలో ముఖ్యమంత్రిగారికి తెలియచేసిన తరువాత నీటిని ఆరు నియోజకవర్గాలకు 90,000 ఎకరాలకు ఇచ్చారు....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః ఆయన నాపేరు తీసారు. నాకు అవకాశం ఇప్పించండి...

CHAIRMAN: He has not criticized you. Kindly cooperate with the chair.

SRI N. RAGHUVEERA REDDY: He did criticize me.
CHAIRMAN: If it is so, it will be removed from the records.

డా.ఎన్. సుధాకరరావుః ఇది పద్ధతి కాదు. సభా మర్యాద కాదు... ఐయామ్ నాట్ ఈల్డింగ్. ఇది పద్ధతి కాదు. నేను మాట్లాడుతూ ఉంటే డిస్టబ్ చేయడం కాదు. ఎస్ఆర్ఎస్పి 2 విషయంలో మనం 20,000 ఆయకట్టు తీసుకువచ్చాము. టిఆర్ఎస్ చంద్రశేఖరరావుగారు అంటున్నారు. ఎస్ఆర్ఎస్పిలో బండ్లగూడ అసలు ఆయకట్టు ఏదని అంటున్నారు. వారికి ఆయకట్టు కనబడడం లేదు. ...

( అంతరాయం )

ఛైర్మన్ః రెడ్యానాయక్‌గారు, శివరామరెడ్డిగారు మీరు చేస్తున్నది మంచి పద్ధతి కాదు. మీ గురించి ఆయన ప్రొటెస్ట్ చేయలేదు. అది మంచి పద్ధతి కాదు. మీరు అలా డిమాండ్ చేయడం మంచి పద్ధతి కాదు. యు హ్యావ్ నో రైట్ టు డిమాండ్.

( అంతరాయం )

రా.9.00

ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 విషయంలో, వర్ధన్న పేటలో పది వేల ఎకరాల నిమిత్తం, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కి సంబంధించి ముఖ్యమంత్రి గారి చేతుల మీదగా, పనులు మొదలు పెట్టడం జరిగింది. అక్కడ పనులు జరుగుతున్నప్పటికీ, రాజశేఖరరెడ్డి గారు తుంగతుర్తికి వచ్చి మరో ఫౌండేషన్ వేశారు. అవగాహన లేకుండా వేశారా అంటే ఆయనకు అవగాహన ఉంది. ఎస్.ఆర్.ఎస్.పి. పనులు మొదలుపెట్ట లేదని చెప్పడం బాధకరంగా ఉంది. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2లో వర్ధన్న పేట, చెన్నూరు, తుంగతుర్తి, రామన్న పేట, నకిరేకల్ వస్తుందని నర్శింహయ్య గార్కి తెలిసిందే. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 విషయంలో జీవన్‌రెడ్డి ఆరు పనులు మొదల పెట్టలేదని అన్నారు. వారు సభని, ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ, రఘువీరారెడ్డి గారి పేరును ప్రస్తావించడం జరిగింది. రఘువీరారెడ్డి గార్కి తిరిగి చెప్పుకొనే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మీరు అవకాశం ఇవ్వడంలో తప్పు లేదు.

ఛైర్మన్:- సుధాకరరావు గారి ప్రసంగం అయిపోనీయండి. అయినా, రఘువీరా రెడ్డి గార్ని క్రిటిసైజ్ చేస్తూ మంత్రి గారు చెప్పలేదు. పేరు ప్రస్తావించారు కదా అని ఛాన్స్ తీసుకొవడం సబబుగా ఉండదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :- అధ్యక్షా, ఒక్క నిమిషం సమయం ఇవ్వండి. ఆయన పేరు ప్రస్తావించారు కాబట్టి, ఆయన ఏమి చెపుతారో చూద్దాం.

ఛైర్మన్:-.మంత్రి గారు క్రిటిసైజ్ చేశారు అంటే అనుకోవచ్చు.  కానీ క్రిటిసైజ్ చేయలేదు.  If the Minister said anything against you, I will definitely remove them from the records.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, రఘువీరారెడ్డి గారు సీనియర్ మెంబరు.  ఆయనపై డేరోగేటరీగా మాట్లాడలేదు. అనవసరంగా సభని అబ్‌స్ట్రక్ట్ చేస్తూ, హౌజ్‌లో నిలబడి ఉండడమన్నది సమంజసం కాదు.  మొండి పట్టుదల తో ఎట్లాగైనా మాట్లాడాల్సినదే అన్నది భావం కాదు.  ఆయన ఒక్క నిమిషం మాట్లాడితే, ఇటువైపు వారు మరో పది నిమిషాలు మాట్లాడతారు. ఇది మంచి పద్ధతి కాదు. Let us be serious,

ఛైర్మన్ :- మీకు డిబేట్ కావాలంటే  you please follow the rules.  Let us be serious about the business of the House.

డా.ఎన్. సుధాకరరావు :- అధ్యక్షా, ముసాయిదా బడ్జెటులో ఎస్.ఆర్.ఎస్.పి.2, రూ. 39 కోట్లు పెడితే,  మేము కోరిన పిమ్మట దాన్ని రూ.43 కోట్లకి పెంచారు. అందుకు ముఖ్యమంత్రి గార్కి, మంత్రి శ్రీహరి గార్కి  మా వరంగల్ జిల్లా తరఫున, నా నియోజక వర్గం ప్రజల తరఫున  ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

హౌజ్ ఆర్డర్‌లో లేదు.   అధ్యక్షా, 4లక్షల40వేల ఎకరాలని  284 నుంచి 384కి  మొత్తం వరంగల్, మెదక్, నల్గొండ విషయంలో ఎస్.ఆర్.ఎస్.పి.కి ఇచ్చారు.

(అంతరాయం )

ఛైర్మన్ :- మీరు క్లోజ్ చేయండి.

డా.ఎన్. సుధాకరరావు :-ఎస్.ఆర్.ఎస్.పి. లో పనులు కాలేదంటే 295 దాకా టెంటర్లను పిలిచారు.  పనులు జరుగుతున్నాయి.  95 నుండి 99 లో రిజర్వాయర్ అయింది.  299 నుండి 211 చెన్నూరు నియోజకవర్గం వస్తుందో దానికి కూడా టెండర్లు పిలవబోతున్నారు.  దానికి మంత్రి గార్కి, ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.  వెనుకబడిన ప్రాంతంగా, కరువు ప్రాంతంగా ఉన్న మా ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మంచినీటి విషయంలో  ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 లో చెన్నూరు నియోజకవర్గంలో కొడకండ్ల  మండలంలో  బయ్యన్న వాగు దీన్నే పాలేరు వాగు అని కూడా అంటారు.  బయన్నవాగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను.  దీని వాటర్ టేబుల్ 20 మీటర్లు పెరుగుతుంది.  సాగునీటి విస్తీర్ణం పెరుగుతుంది.  ఆయకట్టు పెరుగుతుంది.  దీనిని చేయాల్సినదిగా కోరుతున్నాను.  దీనికి ఎ.ఐ.బి.పి. ఫండ్స్  పూర్తిగా ఇవ్వాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్ :- మీరు క్లోజ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ పి.గోవర్ధనరెడ్డి :- Speaker Sir,

డా.ఎన్. సుధాకరరావు :- ల్యాండ్ అక్విజేషన్ విషయంలో 311 నుండి ఎస్.ఆర్.ఎస్.పి. 2, లో 330 వరకు దయచేసి చేయాలని కోరుతున్నాను. దీనిని తొందరగా చేయాలి. ల్యాండ్ అక్విజేషన్ పెండింగ్ ఉంటే మెయిన్ కెనాల్‌ని తీసుకోడానికి కష్టమౌతుంది. 330 వరకు ల్యాండ్ అక్విజేషన్ చేయాలని కోరుతున్నాను. మంచి నీటి విషయంలో కూడా..........

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మీకు నమస్కారం సార్.

ఛైర్మన్ :- తిరిగి మీకు నమస్కారం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, జీవన రెడ్డిగారు....

ఛైర్మన్ :- మళ్లీ మీరు పేర్లు చెప్పకండి. ఆయన గారు తన పేరు తీశారని, మాట్లడడానికి ఛాన్స్ అడుగుతారు. అందుకని, My humble request to all of you is to kindly cooperate with the Chair and while participating in the debate, do not mention the names of any member. I am not blaming anybody. It is not fair on the part of anybody to mention the names of other Members in the house. మీరు క్రిటిసైజ్ చేయలేదని నాకు తెలుసు. But, still he wants a chance.

రా.9.10

SRI P. ASHOKGAJAPATHI RAJU: According to our rules if any member's name is used in a derogatory manner, then the member is entitled for his explanation under rule 284. But if it is used only for a point of reference, then there is no need for him to give any explanation. If nothing is derogatory and even then the member gets up and demands for personal explanation, it is nothing but wasting the valuable time of the House and interrupting the business of the House and it is also against the parliamentary democracy. So, if the Chair is satisfied that there is derogatory remark against the member, it is for the Chair to decide.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః- అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ రఘువీరా రెడ్డి గారు ఏమీ అనుకోకుండా పోతే అని చెప్పి రాయలసీమకు ఇంత పెట్టారు, తెలంగాణాలో ఇంత పెట్టారు అన్నారు. దాని తర్వాత మంత్రి గారు మాట్లాడుతూ రఘువీరా రెడ్డి ఏమీ చెప్పలేని స్థితిలో వున్నారు అంటే దానికి నేను ఎక్స్‌ప్లనేషన్ చెప్పాలా వద్దా? రఘువీరా రెడ్డి ఏమీ చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు అంటే then I have asked for mike. నేను జీవన్ రెడ్డి గారు మాట్లాడినప్పుడే ఒక విషయాన్ని .....

(అంతరాయం )

ఒక విషయాన్ని మాట్లాడినపుడు మీరు చెప్పలేని స్థితిలో ఉన్నారు. నిస్సహాయ స్థితిలో వున్నారంటే ఈజిట్ నాట్ డెరగేటరీ? అంటే కనీసం దాని గురించి చెప్పుకునే అవకాశం కూడా నాకు ఇవ్వరా?

శ్రీ కె. శ్రీహరి :- అధ్యక్షా, చెప్పనీయండి.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :- ధన్యవాదాలు. కనీసం అతను చెప్పినవ తర్వాతైనా పర్మిషను ఇచ్చారు.

ఛైర్మన్ :- లేదు నేను ముందే పర్మిషను ఇచ్చాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :- మీరు చేసే ఈ పద్ధతి బాగాలేదు. మంత్రి గారూ హౌస్ నడచే తీరు గురించి బయట చాలా అపహాస్యంగా వుంది. రెవిన్యూ మంత్రి గారూ మీరు విన లేదు. పేరు తీసుకుంటే ఏమి మోజా? ఏమి మైకు ఏమీ దొరకదా? మాకు తెలుసు. ఒకటి మేము మీకు మనవి చేస్తున్నాము. మాకు ఏమీ అంత మోజు ఏమీ లేదు.

(అంతరాయం )

చిట్టీలు పంపడం, నా చెవి కొరకరు. వచ్చి చెవి కొరుకు. నేను ఏమీ ప్రొవకేషన్ చేయడం లేదు. అరగంట నుంచి నుంచుని అడుగుతున్నారు. అప్పుడే ఇచ్చి వుంటే ఒక అర నిమిషంలో అయిపోయేది. కాంగ్రెసు పార్టీ స్టాండ్ చాలా క్లియర్‌గా వుంది. ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే జీవన రెడ్డి గారు చెప్పింది. అతని తప్పు లేదు. అతను మాట్లాడుతూ తెలంగాణాకు ఎక్కువ ఇవ్వాలని అడగడం జరిగింది. ఎప్పుడైనా తమ ఊరిని గురించి, జిల్లాను గురించి మాట్లాడితే ఇతరులతో కంపేర్ చేస్తారు. అందరూ ఆ విధంగా నే కంపేర్ చేస్తారు. అందులో తప్పేముంది? నేషనల్ పార్టీ కాబట్టి ఊరూ, జిల్లా, రాష్ట్రం దేశాలతో కంపేర్ చేసుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్ ఈ రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని , జిల్లాను కూడా సమానంగా అభివృద్ధి చేయాలని, అభివృద్ధి కావాలని చూస్తుంది. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా కాడా దాని కోసం మేము పోరాడతాము.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, all the rules have been violated by the Member and part from that certain aspersions have also been cast upon the Chair which is against the norms of parliamentary democracy. The Chair has to find some sort of solution for it, otherwise we have to feel that we are not talking in a civilised manner. The entire House is hijacked with civility.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మీరు రఘువీరా రెడ్డికి పర్మిషను ఇచ్చార దానిని వారు క్వశ్చన్ చేస్తున్నారు. విత్ యువర్ పర్మిషన్ వారు మాట్లాడటం జరిగింది.

డా. ఎన్. సుధాకర్ రావు :- అధ్యక్షా, గోదావరి వాటర్ యుటిలైజేషన్ కమిటీని కూడా పెట్టింది టిడిపి పార్టీయే. పోయిన సంవత్సరం జనవరిలో దానిని క్రియేట్ చేయడం జరిగింది. తర్వాత సెంట్రల్ వాటర్ కమిషన్ ఎస్ఆర్ఎస్ పి –2 ఫేజ్ ను తీసుకు వచ్చింది కూడా టిడిపి ప్రభుత్వమే. దేవాదుల పథకం గురించి కాంగ్రెసు వారు చాలా బాధపడుతున్నారు. వారు ప్రభుత్వంలో ఉన్నపుడు ఎన్ని ఇండ్లను సర్వే చేశారో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవలసిందిగా కోరుతున్నాను. పోచంపాడు, నాగార్జున సాగర్ వీటన్నింటికీ ఎన్ని ఏళ్లు పడుతుందో అర్థం చేసుకోకుండా మాట్లాడటం జరుగుతోంది. దేవాదుల గురించి పోయిన సంవత్సరం రూ. 50 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం రూ. 50 కోట్లు పెట్టారు. వరంగల్ వెనుకబడిన ప్రాంతం దాని కోసం ఈ ప్రాజెక్టును మనం తీసుకు వస్తే కాంగ్రెసు వారికి బాధగా వుంది. వారికి ఎందుకు బాధగా వుందంటే ప్రజలు టిడిపి పార్టీని, ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారని. అందువల్ల వారు దేవాదుల పట్ల ఏదో మాట్లాడుతున్నారు. మేము చెబుతున్నాము దానిని సెంట్రల్ గవర్నమెంట్ వారికే ఇవ్వడం జరిగింది. ప్రయివేటు వారికి ఇవ్వలేదు. వరద కాల్వ గురించి కూడా వారు మాట్లాడారు. చిత్త శుద్ధి వుంటే వరద కాలువల గురించి వారు పెట్టాం అంటున్నారు. ఎంతవరకు నిజం ?

పి.వి. నరసింహా రావు గారు, ఇందిరా గాంధీ గారు ఎవరెవరో సభలలో చెప్పారు. అవన్నీ మరచి పోయారు. మళ్లీ ఈ రోజు వరద కాలువ గురించి మాట్లాడుతున్నారు. ఆ నాడు వారి ప్రభుత్వం పట్టించుకుందా? తెలుగు దేశం ప్రభుత్వమే పట్టించుకుంది. భూసేకరణ విషయంలో, ప్రతి విషయంలో, ఇప్పుడు వరద కాలువకు కూడా ఈ ప్రభుత్వం రూ. 65 కోట్లు పెట్టడం జరిగింది. కాంగ్రెసు పార్టీ వారు భూసేకరణను ఆపారు. అడ్డం పడ్డారు. అసెంబ్లీలో మాట్లాడటం, తప్పులు మాట్లాడటం తప్ప వారు మరేం చేయరు. వారు అన్నీ సత్యదూరాలే చెబుతారు. వాటిని వారు గ్రహించుకోలేరు. కాబట్టి సర్వేతో నార్మల్ టైము లేకుండా మనకు తెలియకుండా మాట్లాడటం మంచిది కాదు. దేవాదుల ప్రాజెక్ట్ పట్ల టిడిపి చిత్తశుద్ధితో వుంది. ముఖ్యంగా ఎగువ ప్రాంతాలు నల్గొండ, మెదక్, వరంగల్ జిల్లాలలో ఎన్నో ప్రాంతాలు కరువు పీడిత ప్రాంతాలుగా వుంటే వాటికి రక్షణ కల్పించే నిమిత్తం దేవాదులపని చేస్తుంది. దానికి కూడా వారు వంకలు పెడుతున్నారు. వారికి అదొక అలవాటు. ఆ అలవాటు మూలంగా వారు పొరపాటుగా మాట్లాడతారు.

ఎపిఆర్‌పి కింద వారు ప్రభుత్వంలో వుండగా ఒక్క తట్ట మట్టిని కూడా తీయలేదు. అలాంటి వారు ఈ రోజు ఇరిగేషన్ గురించి, పెండింగు ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. పెండింగు ప్రాజెక్టులనీ, ఎపిఆర్‌పి అనీ, నాబార్డ్ అనీ చెబుతున్నారు. ఇప్పుడు రూ. 100 కోట్లు వెనుకబడిన ప్రాంతాలకు పెట్టడం జరిగింది. అందులో తెలంగాణా ప్రాంతంలో రూ. 65 కోట్లు పెట్టిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిదే . రాయలసీమలో దగ్గర దగ్గర రూ. 30 కోట్లు, రూ. 35 కోట్లు ఎపిఆర్‌పి కింద పెట్టడం జరిగింది. అది చెరువుల మరమత్తులు చేయడం, సాగు నీటికి ఇబ్బంది వున్న చోట్ల ప్రతి పనిలోనూ టిడిపి ప్రభుత్వం వుంది. గత మూడు సంవత్సరాలుగా టిడిపి ప్రభుత్వమే తెలంగాణాలోనూ, వెనుకబడిన ప్రాంతాలకు మంచి చేసింది. నీరు ఇచ్చింది. చంద్ర శేఖర్ రావు గారు మాట్లాడుతూ ఏమీ పని చేయలేదు, ఇది లేదు అది లేదు అంటున్నారు. అయినా అయిన పనులను గురించి ఒప్పుకునే బాధ్యత గౌరవ సభ్యులకు ఉండాలి ఎపిఆర్‌పిలో మనం రూ. 100 కోట్లు పెట్టడం జరిగింది. మిగతా ఇంకో రూ. 50 కోట్లు పెండింగులో వున్నాయి. ఎపిఆర్‌పి సేవింగ్స్ నుంచి పెండింగులోని కుంటలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ముందుకు వచ్చే ఆయకట్, నాబార్డ్ కింద తీసుకోవలసిందిగా మంత్రి గారిని , మేజర్, మైనర్ ఇరిగేషన్ మంత్రులను కోరుతున్నాను.

రా.9.20

వెనుకబడిన ప్రాంతాలలో రోడ్సు డెవలప్‌మెంటు పూర్తిగా జరిగింది. రోడ్సు విషయంలో నెం .1గా మన రాష్ట్రం రాబోతుంది. దీంట్లో ఏ మాత్రం డౌట్ లేదు. తొర్రూరు, వలిగొండ రోడ్డు వైడనింగ్ అవసరం ఉన్నది.రెండు రోడ్సులో చాలా కలక్షన్సు ఉన్నాయి.ఘనాపూర్, పాలకుర్తి రోడ్డు వైడనింగ్ చేయాలని కోరుతున్నాను. దివ్యక్షేతంగా పాలకుర్తి వస్తుంది. 35 సంవత్సరాల కాంగ్రేస్ పరిపాలనలో 4 వేల మిలియన్ యూనిట్సి తయారుచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 18 సంవత్సరాలలో 6 వేల మిలియన్ యూనిట్సి ప్రొడక్షన్ చేసింది. ఒక కొత్త ప్రాజెక్టు తెచ్చారా అని ఒక శాసన సభ్యుడు మాట్లాడుతున్నారు. శ్రీశైలం లో టన్నల ద్వారా జరిగే పవర్ జనరేషన్ ఎవరు తెచ్చారని అడుగుతున్నాను. ఎస్టిమేట్సు కమిటితో తిరిగి వచ్చాము తోటి కాంగ్రేస్ సభ్యులు కూడా వచ్చారు. ఆ మంత్రి పేరు చెప్పవద్దు అన్నారు, విద్యుత్‌శాఖ మంత్రిగా పనిచేసినఆయన నేను శాసన సభలోనే ఉరివేసుకుంటామన్నారు . కాని 9 గంటలకు కరెంటు ఇవ్వడం లేదు. వాళ్లు మర్చిపోయారా? పుణ్యానికి కరెంటు అడిగారు. పంజాబులో కరెంటు ఎక్స్‌పరమెంటులో 6 నెలలోనే ఫైల్ అయినది. పంజాబ్‌లో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలను మోసపుచ్చింది. అది మర్చిపోయారా? పుణ్యానికి కరెంటు ఎక్కడ ఇవ్వడంలేదు. వాళ్లు అడిగిందే కరెక్టు అనుకుంటారు. అంతటా వాళ్లు ఫైల్ అవుతున్నారు. ఇవాళ నీటి సంఘాలు పెట్టాము, స్వయంసేవక సంఘాలు బాగా చేసుకుంటూ వచ్చాము. ఇవాళ తెలుగుదేశం ప్రభుత్వాన్ని అడిగే ముందట ఆత్మవిమర్శ చేసుకోవాలి . సర్వే చేయడానికి ఎంత టైము పడుతుంది. అంతా నాణ్యతగల కరెంటు ఇచ్చాము. మా వడ్డెకొత్తపల్లి సబ్‌స్టేషన్సులో 50 ఎం .యు నుంచి 80 ఎం .యుకి వచ్చాము. డిడిఆర్‌సి మీటింగ్‌లో ఎన్నో

సబ్‌స్టేషన్‌లు తీసుకొని వచ్చాము. మీరు కరెంటు ఇంత అయినా ఇవ్వలేదు. మీరు 4 గంటలు అయినా కరెంటు ఇవ్వలేదు. దయచేసి మరొకసారి ఇంతటైము ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.జి.శివరామరెడ్డి: అధ్యక్షా, హంద్రీ నీవా ప్రాజెక్టుకు 1999లో శంఖు స్థాపన చేయడం జరిగింది. కాని ఇప్పటివరకు కేవలం దీనిపైన 2 కోట్ల రూపాయల ఖర్చు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం 20 కోట్ల రూపాయలవరకు ఎలాట్ చేస్తే సుమారు 2,500 కోట్ల రూపాయలు ఇన్‌వెస్టు చేయవలసిన అవసరం వుంటే ఈ కెనాల్‌కు కేవలం రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం చింతించతగ్గ విషయం . ఇప్పటికైనా సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టగల్గితే సుమారుగా 3 జిల్లాలో 3 1/2లక్షల ఎకరాలకు నీరు వచ్చే పరిస్థితి వుంది. వెనుకబడిన రాయలసీమను ఎలాగొ ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఇది జాతీయ ప్రాజెక్టుగా తీసుకొని సెంట్రల్ గవర్నమెంటు ఫోర్సు తీసుకొని ఈ పథకాన్ని సక్సెస్ అయ్యేటట్లు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇలాంటి పరిస్థితులలో సెంట్రల్ గవర్నమెంటు మీద ఒత్తిడి తీసుకొనిరాకుండా నెగ్లెట్ చేస్తే తప్పకుండా అనంతపురం జిల్లా ఎడారి అయ్యే పరిస్థితులు ఉన్నాయి. సమాంతర కాలువులు వీలైనంత త్వరలో కర్నాటక గవర్నమెంటుతో మాట్లాడి తప్పకుండా దానిని చేపట్టాల్సిన అగత్యం కూడా వుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. హెచ్‌ఎల్‌సికు జి.బి.సి., జిహెచ్‌బిసి కూడా ఫండ్సు ఎలాట్ చేసి జిబిసి క్రింద ఇంతకుముందు సుమారుగా 6 వేల ఎకరాలకు నీరు సరఫరా కావడం లేదు. ముఖ్యంగా ఆవళికి, పాల్తూరు, డోనేకల్లు గ్రామస్థులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 40 లక్షల రూపాయలు కేటాయించాలి సుమారు 6 వేల ఎకరాలకు సాగులోకి తీసుకొని వచ్చే అవకాశం వుంటుంది. నీరు, మీరు కార్య క్రమం క్రింద తప్పకుండా దీనిని చేపట్టాలని కోరుతున్నాను. కండేకల్లు చెరువును మీటరున్నర ఎత్తు పెంచగల్గితే సుమారు 20 రోజులు అడిషనల్‌గా వాటర్ ఇవ్వవచ్చు. చాలా సార్లు దీనిమీద మంత్రిగారికి రిప్రజంటేషన్ చేయడం జరిగింది. వెంటనే చర్యలు చేపట్టి ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

ఎహెచ్‌బిసి 50 లక్షల రూపాయల డిపాజిట్ చేసి 6 నెలలు అవుతుంది. ఇంతవరకు దాని మీద దానికి సంబంధంచిన అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల రాబోయే రోజుల్లో సుమారు 14 వేల ఎకరాలకు సాగులోకి వచ్చే పరిస్థితిని అడ్డుకొనె పరిస్థితి వుంటుంది. సంబందించిన అధికారులు దీని మీద చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. జయరుట్లరామాపురం అనే గ్రామంలో బ్యాక్ వాటర్ హైడ్రాలిక్ పర్మిషన్ ఇవ్వకపోవడంవల్ల లిఫ్టు ఇరిగేషన్ చేయడానికి ఆ స్కీమ్ చాలా డిలే అవుతుంది. మంత్రిగారు సంబందించిన అధికారులకు ఆదేశాలు ఇచ్చి హైడ్రాలిక్ పర్మిషన్ ఇచ్చి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ చేయగల్గితే 600 ఎకరాలకు సాగులోకి వచ్చే పరిస్థితి వుంది. దీని మీద తప్పకుండా చర్యలు చేపట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కళెకుర్తి చెరువుకు పోయినసారి జన్మభూమిలో 80 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. దాని క్యాన్సిల్ చేసి నాబార్డు క్రింద పెట్టడంవల్ల చాలా డిలే అవుతుంది. వెంటనే చర్యలు చేపట్టి సుమారుగా 800 ఎకరాలకు సాగులోకి తీసుకోవలసిన అవసరం వుంది. రోడ్సు మాలెవ, కళెకల్లు బ్రిడ్జిలు లేక చాలా కాలం నుంచిహెచ్‌ఎల్‌సి బ్రిడ్జి పైన వాహనాలు తిరుగుతున్నాయి. అది చాలా వీక్‌గా ఉండడంవల్ల కొలాప్సు అయితే సుమారు 60 వేల ఎకరాలు సాగులోకి వచ్చే కెనాల్ సిస్టమ్ మొత్తం పాడైపోయి పరిస్థితి వుంది. దీనిని వెంటనే చేపట్టి మాకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడవలసిన బాధ్యత వుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. జల్లిపల్లి నుంచి కొకుంట్ల గ్రామనికి సుమారు 2.5 కోట్ల రూపాయలు నాబార్డు శాంక్షన్ చేయడం జరిగింది. కొంతమందికే ఉపయోగపడే అలాంటి స్కీమ్‌ను వాస్తవంగా ప్రజలకు అవసరమైన రోడ్డు కాకుండా ఒకరికో ఇద్దరికో ఉపయెగ పెట్టడం కూడా చింతించతగ్గ విషయం . రాకెట్‌పై పోల్గితే అక్కడ బ్రిడ్జి కట్టవలసిన పని లేదు. ప్రభుత్వానికి 1.2 కోట్ల రూపాయలు మిగిలే పరిస్థితిని సభా ముఖంగా వారికి తెలియచేస్తున్నాను. ఉరవకొండ, కళెకల్లు ,గుంతకల్లు ఉరవకొండ రోడ్డును డెవలప్ చేయగల్గితే మహారాష్ట్ర పోయే వాళ్లకు, అలాగే కర్నాటక, 3 నియోజకవర్గాలకు పోవడానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది దానిని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. అనంతపూర్ , బళ్లారి నేషనల్ హైవే 205ను ఎక్స్‌టెన్షన్ చేయగల్గితే సుమారుగా 30 కిలో మీటర్సు డిస్టెన్సు మహారాష్ట్రకు ఇతర రాష్ట్రాలకు పోవడానికి కూడా చాలా ఫెసిలిటిగా ఉంటుంది. ఇంతకు ముందు 13 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి కనీసం 9

గంటలైనా కంటిన్యూగా ఇవ్వగల్గుతారా? రైతులకు కొద్దోగొప్ప ఉపయోగపడే పరిస్థితి వుంటుంది. ఉచిత విద్యత్ ఇవ్వగల్గితే కరువుపరిస్థితుల నుంచి రైతులను ఆత్మహత్యలు నుంచి కాపాడి నివారించిన వారు అవుతారని మంత్రివర్యులకు తెలియచేస్తున్నాను.

రా.9.30

శ్రీ వై. శివరామరెడ్డి: కం. : అలాగే మా జిల్లాలో 1000 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో మా ఏరియాలో నైట్ టైమ్స్‌లో కరెంట్ లేనందున స్టూడెంట్స్‌కు ఇబ్బందికరంగా ఉంది. రాత్రి 10 గంటలనుండి 12 గంటలవరకు, ఉదయం 5 గంటలనుండి 7 గంటలవరకు ఎలక్ట్రిసిటి తీసివేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు ఎగ్జామ్స్‌కు ప్రిపేరయ్యే పరిస్థితి లేదు. మంత్రివర్యులు దీనిని గమనించి ఆ టైమింగ్స్‌ను ఇమ్మీడియెట్‌గా మార్చాలి. దయచేసి ఇవన్నీ వీలైనంత త్వరలో చేపట్టి మా జిల్లాను కాపాడటమే కాకుండా ఇరిగేషన్ మంత్రిగారు చొరవచూపి ధర్మవరం కెనాల్‌ను వీలైనంత త్వరలో చేపట్టగలిగితే దాని క్రింద ఉండే చెరువులను నింపుకోవటానికి అవకాశం ఉంటుంది. దానివల్ల మా ఏరియా అంతా బాగుపడటానికి అవకాశం ఉంటుంది. దీనిపై మంత్రివర్యులు తప్పకుండా స్పందించాలని మీద్వారా తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి(మక్తల్): ఈరోజు డిమాండ్స్‌పై మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు మన ప్రభుత్వం పెద్దపీట వేయటం ఎంతో అభినందనీయం. వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ బడ్జెట్ కూడా కేటాయించటం చాలా సంతోషకరం. మన ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగారు ఈ వెనుకబడిన ప్రాంతాల్లో ఉండే ప్రాజెక్ట్‌లకు ఎక్కువ కేటాయింపులు చేయటం ఎంతో సమంజసం. మన బడ్జెట్‌లో 20% ఇరిగేషన్ రంగానికే కేటాయించటం హర్షించదగిన విషయం. ఇప్పుడు రాష్ట్రంలో ఉండే మిగిలిన ప్రాజెక్ట్‌ల జోలికపోకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్ట్‌ల విషయం మాత్రం తెలియచేయదలచుకున్నాను. మా జిల్లాలో కొన్ని పెండింగ్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. గత మూడేళ్లుగా మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్‌ల విషయంలో ప్రభుత్వం అవసరమైన నిధులను కేటాయిస్తూ ఆ ప్రాజెక్ట్‌లు త్వరితగతిన పూర్తిచేసే కార్యక్రమాలు చేపడుతూ ముందుకువస్తోన్నది. జూరాల ప్రాజెక్ట్‌కు రూ.70 కోట్లు నిధులు కేటాయించారు. ఈ సంవత్సరం రూ.70 కోట్లతో జూరాల ప్రాజెక్ట్ కాలువ పనులు చేపడుతున్నందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. భీమా ప్రాజెక్ట్‌గురించి ఎప్పటినుండో చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిలో ఇది ప్రధానమైనది. భీమా ప్రాజెక్ట్ సర్వే, సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్‌లు కేవలం తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పటానికి నేనెంతో గర్వపడుతున్నాను. గత పాలకులు ఇవన్నీ పట్టించుకోలేదు. భీమా ప్రాజెక్ట్‌కు ఈసారి రూ.2.5 కోట్లు మాత్రమే కేటాయించటం కొద్దిగా బాధాకరంగా ఉంది. ఎందుకంటే ఈ ప్రాజెక్ట్‌కు అన్ని క్లియరెన్స్‌లు ఉన్నాయి. సి.డబ్ల్యు.సి., మిగిలిన క్లియరెన్స్‌లు అన్నీ వచ్చాయి. కనుక ఈ ప్రాజెక్ట్‌కు నిధులు పెంచి పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను. దీని క్రింద ఉన్న ఫేజ్-1 సంగంబండ ప్రాజెక్ట్ కొరకు ఈ సంవత్సరం రూ.42 కోట్ల పనులకు టెండర్స్ పిలిచిన తరువాత రూ.33 కోట్ల విలువైన పనులు అక్కడ గ్రౌండ్ అయ్యాయి. ఆ పనులన్నీ ఈ సంవత్సరం పూర్తిచేస్తారు. అయితే ఈ బడ్జెట్‌లో రూ.9.50 కోట్లు మాత్రమే కేటాయించారు. సంగంబండ ప్రాజెక్ట్ రెండు సంవత్సరాల్లో పూర్తవుతుంది. మన మేజర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారు అయినటువంటి కడియం శ్రీహరిగారు ఈ మధ్యకాలంలో ఈ ప్రాజెక్ట్‌ను పరిశీలించి రెండు సంవత్సరాలలో ఈ ప్రాజెక్ట్ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అందుకుగాను మంత్రిగారికి హృ దయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇప్పుడు కేటాయించిని రూ.9.50 కోట్లు తక్కువ కాబట్టి కనీసం దానికి మరో రూ.20 కోట్లు ఎక్కువ కేటాయిస్తే బాగుంటుందని మన ప్రియతమ ముఖ్యమంత్రిగారితో మనవిచేసుకుంటున్నాను. రెండు సంవత్సరాల్లో ఖచ్చితంగా ఇది పూర్తిచేసి నీరు ఇచ్చే అవకాశం ఉన్నది. 16,000 ఎకరాలకు నీరందే అవకాశం ఉన్నది.

మక్తల్ నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. ఒకవేళ ఈ ప్రాజెక్ట్ పూర్తిచేయకపోతే మహబూబ్‌నగర్ జిల్లా ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉన్నదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కనుక సంగంబండ ప్రాజెక్ట్ పూర్తిచేయటానికి కనీసం మరో రూ.20 కోట్లు కేటాయించాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా అంతా ఎప్పుడూ కరువుతో విలవిలలాడిపోతోంది. గత 5 సంవత్సరాలనుండి కరువు రక్కసి అక్కడ విలయతాండవం చేస్తోంది. మా ప్రజానీకం అంతా కరువుకు అలవాటుపడిపోయారు. వారంతా వలసలు పోతున్నారు. వలసల నివారించాలంటే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి. అవి తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వమే పూర్తిచేస్తుందనే నమ్మకం మహబూబ్‌నగర్ జిల్లా ప్రజానీకానికి ఉన్నది. ప్రజలందరూ పూర్తిగా విశ్వసించారు. మిగిలిన ప్రాజెక్టులు అయిన కల్వకుర్తికి రూ.40 కోట్లు, నెట్టెంపాడు, కోయిలసాగర్ ప్రాజెక్టులకు కూడా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. వాటిని కూడా తప్పకుండా పూర్తిచేయటానికి కృషిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సంగంబండ ప్రాజెక్ట్‌పై ఈ సంవత్సరమే రూ.50 కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉన్నది. రూ.50 కోట్ల విలువైన పనులు జరిగే అవకాశం అక్కడ ఉన్నది. అక్కడ వర్క్స్ నడుస్తున్నాయి. దీనికి మరో రూ.20 కోట్లు పెంచాలని మరొక్కసారి మనవిచేస్తున్నాను. నాబార్డ్‌నుండి రూ.43 కోట్ల విలువైన వర్క్స్ మంజూరుచేయించి ఈ పనులు తొందరగా పూర్తిచేయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. బుద్ధప్రసాద్(అవనిగడ్డ): అధ్యక్షా, రోడ్లు, భవనాలు, ఓడరేవులశాఖకు సంబంధించిన కొన్ని విషయాలు మాట్లాడదామని అనుకున్నాను. మంత్రిగారు బయటకు వెళ్లిపోయారు. ఏ ప్రాంతం అభివృద్ధి అయినా ఆ ప్రాంత కమ్యూనికేషన్ వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. బౌద్ధుల కాలంనుండి బ్రిటీష్ హయాంవరకు నౌకా వాణిజ్యం ప్రధానంగా ఉండేది. మంచి రోడ్లు, రైళ్లు, విమానాలు లేని ఆ రోజుల్లో ఓడరేవులు ప్రధానపాత్రను వహించాయి. ఆరోజుల్లో నదీపరీవాహక ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. అలా ఆనాడు అభివృద్ధి చెందిన మా కృష్ణాతీరం ఓడరేవుల ప్రాధాన్యం తగ్గిన తరువాత అభివృద్ధిలో మిగిలిన ప్రాంతాలకంటే వెనుకబడిపోయింది. జాతీయ రహదారి, రైల్వే మార్గాలు కావాలని ప్రజలు పోరాటం చేసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర అభివృద్ధిలో ఆర్ అండ్ బి శాఖ కీలకపాత్ర వహిస్తోంది. జరిగిన నిధుల కేటాయింపులు ప్రజల ఆకాంక్షలను తీర్చేవిధంగా ఉందని నేను అనుకోవటంలేదు. వాస్తవ పరిస్థితి గమనిస్తే రహదారులు మట అటుంచి ఉన్నవాటి మరమ్మత్తులకు కూడా ఆశించినమేరకు నిధులు లభ్యంకావటంలేదు. ప్రపంచబ్యాంక్, నాబార్డ్‌వంటి సంస్థలద్వారా నిర్మించే రహదారులు మినహాయించి మిగిలిన రాష్ట్ర రహదారుల పరిస్థితి అ ధ్వాన్నంగా ఉంది. కనీసం రోడ్ల మరమ్మత్తులైనా చేయాలని అధికారులను అడిగితే వారు నిధులు లేవంటున్నారు. చేసిన పనులకు బిల్లులు కూడా చెల్లించని పరిస్థితిని నేను స్వయంగా ఎరిగి ఉన్నాను. పనికి ఆహార పథకంలో భాగంగా ఆర్ అండ్ బి వారు చేయించిన పనులకు బిల్లులు ఇవ్వకపోవటంవల్ల కాంట్రాక్టర్స్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కృష్ణా డిస్ట్రిక్ట్‌లో ఉంది. రోడ్ల అభివృద్ధికి నిధులు స్పీడ్ బ్రేకర్స్ మాదిరిగా ఉన్నాయనటంలో అతిశయోక్తి లేదు. రాష్ట్రప్రభుత్వం గ్రామప్రాంతాల్లో విస్తరించి ఉన్న రహదారులకు నిధుల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని చెప్పటానికి విచారిస్తున్నాను:గ్రామ ప్రాంతాల్లో క్రొత్త రోడ్లు నిర్మించే మాట అటుంచి ఉన్న రోడ్లకు నిధులు కూడా మంజూరుచేయటంలేదు. తరచుగా తుఫానుకు గురవుతున్న తీరప్రాంత గ్రామాలకు రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి.
రా . 9.40

మా అవనిగడ్డ నియోజకవర్గంలో బావగారిపల్లి, సంగమేశ్వరం, కోడూరు, ఊటగుండం రహదార్లు చాలా అధ్వాన్నకర పరిస్థితుల్లో వున్నాయి. వీటి గురించి గౌ.మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని నబార్డు నిధులతో చేపట్టే ప్రతిపాదన చేస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి వాటి విషయంలో వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిందిగా గౌ. ఆర్ అండ్ బి మంత్రి గారిని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో 4,104 కిలో మీటర్ల మేర జాతీయ రహదార్లున్నాయి. కొత్తగా మరో నాలుగు వేల కిలో మీటర్లు జాతీయ రహదార్లు గా మార్చడం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది కాబట్టి వాటిని సాధించి తీసుకురావడానికి కేంద్రం పై గట్టి వత్తిడి తీసుకు రావలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా కోస్తా ప్రాంత ప్రజల

చిరకాల వాంఛితమైన దిగమర్రు నుండి నర్సాపురం, లక్ష్మీపురం, మంచిలీపట్నం, చల్లపల్లి, పులిగడ్డ , పెనుమూడి, రేపల్లె మీదుగా ఒంగోలు నేషనల్ హైవే–5ను కలిపే జాతీయ రహదారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొదట వేరే ప్రతిపాదన చేసినప్పటికీ ఆ తరువాత ప్రజాభిప్రాయాన్ని మన్నించి కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు కోరుకున్న విధంగానే తాజాగా ప్రతిపాదనలు పంపించినందుకు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగాజాతీయ రహదార్లను చేపట్టే విషయంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అనుకూలం కాదని వారు ప్రకటించినప్పటికీ రాష్ట్రంలోని తెలుగు దేశం ప్రభుత్వం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నది కాబట్టి మన రాష్ట్రంలోని కొత్త జాతీయ రహదార్లను సాధించే విషయంలో కేంద్ర ప్రభుత్వంపై గట్టి ఒత్తిడి తీసుకువచ్చి వాటిని సాధించడంలో తగిన విధంగా కృషి చెయ్యవలసిందిగా గౌ.ఆర్ అండ్ బి మంత్రి గారికి నేను మరీ మరీ కోరుతున్నాను. ఇక వంతెనల విషయానికి వస్తే కృష్ణా జిల్లాలోని మల్లేశ్వరం నియోజకవర్గంలోని రోసరీ–పల్లెపాలెం వద్ద ఉప్పుటేరుపై వంతెన నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయింది. ఇది గౌరవ చీఫ్ విప్ కాగిత వెంకట రావు గారి నియోజకవర్గానికి సంబంధించినది కాబట్టి వారు కూడా ఈ విషయాన్ని అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. కాబట్టి దీనిని అతి త్వరలో పూర్తి చేయాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే కృష్ణా జిల్లాలోని పులిగడ్డ, పెనుమూడి వద్ద వంతెన నిర్మాణం అతి త్వరలో పూర్తి చేస్తామని మంత్రి గారు శాసనసభలో ప్రకటించడం జరిగింది. రానిని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపడతారా లేక బీ ఓటి ప్రకటించి పూర్తి చేస్తారా అన్న విషయాలను తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా రైల్వే బ్రిడ్జిల విషయానికి వస్తేఈ రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేనందువల్ల చాలా చోట్ల ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్న సంగతి మనం నిత్యం వార్తా పత్రికల్లో చూస్తున్న విషయమే. కృష్ణా జిల్లాలో చాలా చోట్ల ఈ రైల్వే బ్రిడ్జిలు లేకపోవడం వల్ల ఎంతోమంది ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా గన్నవరం నుండి ఆకిరిపల్లి రోడ్లో ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జిని అత్యవసరంగా చేపట్టవలసిన అవసరముంది. కాబట్టి దాని గురించి ఆలోచించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా గుడివాడ మల్లయ్య పాలెం దగ్గర కూడా ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించవలసిన అవసరముంది. ఎందుకంటే అక్కడే గతంలో ప్రస్తుత గుడివాడ శాసనసభ్యులు శ్రీ రావి వెంకటేశ్వర రావు గారి సోదరుడు శివరామ ప్రసాద్ గారు ప్రమాద వశాత్తూ మరణించిన సంగతి అందరికీ తెలిసిందే. కాబట్టి ఇప్పటికైనా అక్కడ తప్పకుండా ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను. ఇకపోతే శతాబ్దాల చరిత్ర గల మచిలీపట్నం పోర్టు విషయంలో ప్రభుత్వం ఎదుకనో సీతకన్ను వేసింది. బౌద్దుల కాలం నుండి ఈస్టిండియా కంపెనీ వరకు వైభవోపేతమైన చరిత్ర గలిగినటువంటి ఈ మచిలీపట్నం పోర్టు అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం 1995లో పత్రికా ముఖంగా ప్రయివేటు రంగం నుండిటెండర్లను ఆహ్వానించడం జరిగినప్పటికీ అందులో పాల్గొన్న వారికి ఎవరికీ ఆ పనులను అప్పగించకుండా పెండింగ్‌లో పెట్టారు. కనీసం ఇప్పటికైనా మచిలీపట్నం పోర్టు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి దాని అభివృద్ధికి వెంటనే తగినచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే గన్నవరం విమానాశ్రయం విషయంలో దాని యొక్క రన్ వే విస్తరణ విషయంలో కాని, విమానాల రాకపోకల విషయంలో కాని ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది. పది సంవత్సరాల క్రితం వరకు విమానాల రాకపోకలు బాగా వుండేవి. అప్పట్లో పది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి దానిని బాగా వినియోగించుకోవడం జరిగింది. ప్రస్తుతం కూడా దానిని ఎక్కువగా వినియోగించుకోవడానికి కాను దాని అభివృద్ధి విషయంలో అవసరమైన అన్ని చర్యలు తసుకోవాలని కోరుతున్నాను. ఈమధ్యదాని రన్‌వే విస్తరణకు సంబంధించిన పనులు చేపట్టడం వల్ల దాని ప్రక్కనున్నటువంటి చాలా కాలంగా ఎంతో ప్రసిద్ధి చెందిన వీ కే ఆర్ కాలేజీలోకి ప్రవేశించే మార్గాలు కూడా మూసుకుపోవడం జరిగింది. అటు విమానాశ్రయ రన్‌వే పనులుపూర్తిగా జరగకుండాఅసంపూర్తిగా నిలిచిపోవడం , ఇటు ఆ పనులు కోసం కాలేజీ ప్రవేశ మార్గాలు మూసుకుపోవడం వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కుంటున్న పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఆ విషయంలో మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విజయవాడ విమానాశ్రయం యొక్క అభివృద్ధి పనులను వేగిరపరచి అక్కడ గతంలో లోగా విమానాలు ఎక్కువగా నడిచేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రస్తుత కాలుష్య వాతావరణంలో కాలుష్యానికి తావులేని విధంగా

మనం అంతర్గత జల రవాణాకు అత్యంత ప్రాముఖ్యత నివ్వవలసిన అవసరముంది. మేము ఇటీవల చైనా, థాయ్‌ల్యాండ్ లాంటి దేశాలు పర్యటించినప్పుడు అక్కడ ఈ విషయానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తున్న విషయాన్ని గమనించడం జరిగింది. కాబట్టి మనం కూడా ఆ దిశలో ప్రయత్నాలు చేసినప్పుడు మాత్రమే కాలుష్యాన్ని కొంతవరకైనా అరికట్టే అవకాశముంటుంది కాబట్టి ఆ విషయాలపై దృష్టి పెట్టాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి.రాజయ్య(పర్కాల్)ః అధ్యక్షా, డిమాండ్స్ విషయంలో మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ రాష్ట్రం యొక్క సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలూ కృషి చేస్తూ ఈ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపించడానికిగౌ.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఈ తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక కేవలం విమర్శించాలన్న లక్ష్యంతోనే విమర్శిస్తున్న ప్రతిపక్ష పార్టీలు తమ పసలేని విమర్శలకు ఇంతటితోనైనా స్వస్తి పలికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో తాముకూడా భాగస్వాములై ఈ రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి తమ వంతు చేయూత నందించినప్పుడే ప్రజలు కూడా హర్షిస్తారు, దీవిస్తారు. గతంలో దాదాపు 15 సంవత్సరాల పాటు మిత్ర పక్షాలకు కేటాయించడం వల్ల నా నియోజకవర్గంలో అభివృద్ధి ఏమాత్రం కనిపించక పూర్తిగా నిర్లక్ష్యానికి గురికావడం జరిగినందువల్ల దానిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతోనూ మరియు సంబంధిత మంత్రివర్యుల సంపూర్ణ సహాయ సహకారాలతో కారంతో ఈనాడు నా నియోజకవర్గంలో బ్రహ్మాండమైన రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మిగిలిపోయిన రోడ్లను గరిమెళ్లపల్లి-మరికుంట, వయా అందుకు తాండా రోడ్డు కోసం నబార్డు కింద చేపట్టడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వాటిని వెంటనే మంజూరు చేయవలసిందిగా మంత్రి గారికి మనవిచేస్తున్నాను.పరకాల నియోజకవర్గానికి సంబంధించి రోడ్డు వైడెనింగ్ కోసం రు.60 లక్షలు మంజూరు చేయడం జరిగింది.వాటి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వాటికోసం ఇంకా అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా అటవీ ప్రాంతాలలో చాలినన్ని రోడ్లను ఇంకా నిర్మించవలసిన అవసరముంది.అడవి ఆదూర్ నగర్, నందిగామ రోడ్లు సరిగా లేనందువల్ల ప్రజలకు చాలా ఇబ్బందికరంగా వుంది. పైగా అవి తీవ్రవాదుల ప్రాబల్యం గల ప్రాంతాలు కాబట్టి వాటి విషయంలో కూడా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. పరకాల నియోజకవర్గంలోని మధ్యలో ఆగిపోయినటువంటి శాంతినగర్ నుండి జగదల్‌పేట, పరకాల చలివాగుపై ఒక ఓవర్ బ్రిడ్జిని కూడా వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వం CRF, Nabard, SR ప్రోగ్రాముల నుండి బ్రహ్మాండంగా నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా సింగిల్ రోడ్స్ అయినటువంటి రేగొండ నుండి గరిమెళ్లపల్లి, పరకాల నుండి మొగుళ్లపల్లి, మొగుళ్లపల్లి నుండి నార్లాపూర్ వరకు డబుల్ బీ టీ రోడ్లుగా వేయాలని కోరుతున్నాను.

ఇక ఇరిగేషన్ విషయానికి వస్తే మన రాష్ట్రంలో ప్రకృతి దయతలచనప్పుడు ఇబ్బంది పడకుండా వుండడం కోసం మన ముఖ్యమంత్రి గారి నాయకత్వంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నీరు-మీరు ప్రోగ్రామ్ వలన రాష్ట్రంలో వర్షాలు బాగా వచ్చి వుంటే వాటర్ టేబుల్ కూడా పెరగడానికి అవకాశాలుండేవి. ప్రకృతి సహకరించిరాబోయే రోజుల్లోనైనా వర్షాలు బాగా వచ్చినట్లయితే ఈ ప్రోగ్రామ్ వల్ల మనకు వాటర్ టేబుల్ పెరిగే అవకాశముంది.శ్రీ రామ్ సాగర్ కెనాల్స్ నా నియోజకవర్గంలో కూడాDB 38 ద్వారా నీరు తక్కువగా వదలడం వల్ల 15 గ్రామాలకు సరిపోవడం లేదు అయితే కరీంనగర్ జిల్లాకు మా కంటే నీరుఎక్కువగా వదులుతుండడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్లటేలెండ్ ప్రాంతాలకు కూడా నీరివ్వాలంటే వారబంది లేకుండా జోనల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి.అందువల్ల నా నియోజకవర్గంలోని DB 16,18, 20, 31 లలోని టేలెండ్ రైతాంగానికి నీరివ్వడానికి కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రా.9.50

నిజాంబాదు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ప్రాంతాలను దృష్టిలో వుంచుకుని నిర్మాణం చేసినటువంటి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నుంచి వచ్చే నీరు కేవలం కరీంనగర్, నిజాంబాదులకేనా, ఆ నీటిని వరంగల్ ప్రాంతాలకు కూడా ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారి అనుమతి పొంది తీసుకోవలసిన పరిస్థితి వుండకుండా వాళ్లు ఏవిధంగా నీరు వాడుకోవలసి వుందో అదే సిస్టం కూడా ఇక్కడ పెట్టి రైతాంగానికి అటువంటి సదుపాయం ఏర్పాటు చేసి మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి నిర్ణయం తీసుకుని పంచాయతీలు,తగాదాలు లేకుండా నీరు అందరికీ ఇచ్చేలా మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను. ఈరోజు వర్షం, నీరు లేని పరిస్థితుల్లో చెక్‌డ్యాములను విపరీతంగా నిర్మాణం చేసుకోవడం జరిగింది. అయితే మాదగ్గర తక్కువగా వున్నాయి. రూ. 15 లక్షలతో చెక్‌డ్యాములు నిర్మాణం చేసుకుంటే పుష్కలంగా పంటలు పండే అవకాశం వుంది. చిట్యాలలో ఒకటి, ఏలేటిరామయ్యపల్లి దగ్గర, నాగారం, కనిపర్తి, బంగ్లపల్లి, నార్లాపూర్, రంగాపూర్ ప్రాంతాలలో చెక్‌డ్యాములు నిర్మాణం చేస్తే రైతులకు సాగునీటి ఇబ్బంది, అదే విధంగా త్రాగునీటి ఇబ్బంది కూడా వుండదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, పరకాల లో చలివాగు ప్రాజెక్టు వుంది. అయితే ఈరోజు అది ఎండిపోవడం వల్ల పరకాల పట్టణానికి మంచినీటి సమస్య ఏర్పడే పరిస్థితి వచ్చింది. ఈ వాగులో నీరు రావడానికి ఎస్ఆర్ఎస్‌పి నుంచి ఒక కాలువను నిర్మాణం చేసి దాని ద్వారా నీళ్లు నింపుకుంటే త్రాగునీటికి, సాగుకు ఎటువంటి ఇబ్బంది వుండదు కాబట్టి ఆ కాలువ నిర్మాణం చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈరోజు నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని పరకాల పట్టణానికి మంచినీటి సమస్య లేకుండా వుండాలంటే పరకాల పెద్ద చెరువుకు కౌకుంటు నుంచి ప్రత్యేకమైన కాలువ నిర్మాణం చేసుకుని దాని ద్వారా చెరువులో నీళ్లు నింపుకుంటే కరువు నివారణ అవుతుంది.

అధ్యక్షా, దేవాదుల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రిగారు ఎంతో ధైర్యం చేసి మంజూరీ ఇచ్చి దానికి కావలసిన ప్రణాళిక రూపొందించారు. ఈరోజు అనుకోగానే అమలు అయ్యే పరిస్థితి లేనప్పటికీ కూడా దాని ద్వారా రాబోయే కాలంలో ఘనాపూర్, చేర్యాల, జనగాం, నల్గొండ జిల్లా వరకు, అదే విధంగా సిద్ధిపేట వరకు నీరు పోయే పరిస్థితి వుంటుంది కాబట్టి, దాన్ని నిర్మాణం చేసుకుంటే భవిష్యత్తులో తప్పకుండా లాభాలు వుంటాయని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మొట్టమొదటి కాలువ నా నియోజకవర్గంలో వున్నటువంటి భీమకరంపురం దగ్గర వుంటుంది, ఆ కాలువ ద్వారా నీరు ధర్మాసాగర్‌లోకి పోయే పరిస్థితి వుంది. ఇది చాలా విప్లవాత్మకమైన నిర్ణయం, అందుకు గాను ముఖ్యమంత్రిగారిని, మా జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తున్న శ్రీహరిగారిని అభినందిస్తున్నాను. మాదగ్గర ఇప్పటికే కాలువలు రావడం జరిగింది. మా ప్రాంతంలోని రైతుల ఎక్కువగా బావుల మీద ఆధారడి పంటలు పండించుకునే పరిస్థితి వుంది. ఎలక్ట్రిసిటీ సమస్య వున్నప్పటికీ దాన్ని అధిగమించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అక్కడ ఎలాంటి పెద్ద చెరువులు లేవు , అన్నీ చిన్న చిన్న కుంటలే. ఒక వర్షం పడితే పూర్తిగా నిండి మళ్లీ కొంత కాలానికి ఎండిపోయే పరిస్థితి వుంది. మా దగ్గర లింగాల అదే విధంగా ఆగనిపల్లిలో 11/32 కెవి ట్రాన్స్‌ఫార్మర్స్‌ను మంజూరు చేయాలి, అదే విధంగా లో ఓల్టేజీ సమస్యను అధిగమించడానికి మా ప్రాంతంలో ఒక 132 కెవి సబ్‌స్టేషన్‌ను కూడా మంజూరు చేసి అక్కడ వున్న ప్రజానీకం ఇబ్బందులను తొలగించాలని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను, జైహింద్.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గత 20 సంవత్సరాల నుంచి 18 0 టిఎంసిల కృష్ణా జలాలను కృష్ణా డెల్టా క్రింద మేము వాడు కుంటున్నాము. గత సంవత్సరం 135 టిఎంసిలు, ఈ సంవత్సరం 118 టిఎంసిలు మాత్రమే వాడుకున్నాం . వారబందితో 120 టిఎంసిల తోనే సమగ్ర నీటి నిర్వహణ కృష్ణా జిల్లాలో జరిగింది. గడచిన 20 సంవత్సరాలుగా మొత్తం మేము 234 టిఎంసిల నీటిని డెల్టాలో మేము వాడుకోవడం జరుగుతోంది. కాని 181 టిఎంసిలు మాత్రమే కేటాయించడం, దాంట్లో 29 టిఎంసిలు భీమా ఎత్తిపోతల పథకానికి కేటాయించరి కేవలం 152 టిఎంసిల కృష్ణా జలాలతోటే సరిపుచ్చుకోమని చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతానికి నీటి కేటాయింపుల విషయంలో అన్యాయం జరిగిందని, ప్రస్తుతం వాడుకునే 288

టిఎంసిలే గాకుండా మరొక 560 టిఎంసిలు కేటాయించాలని వాదిస్తున్నారు. ఇది చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను. ఈ వర్షాభావ పరిస్థితులు ఇలాగే కంటిన్యూ అయితే కృష్ణా డెల్టా క్రింద వుండే కృష్ణా జిల్లా గాని, గుంటూరు జిల్లా గాని , ప్రకాశం జిల్లాగాని , అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలలో అనేక గ్రామాలలో సాగునీరు కాదు కదా దాహం తీర్చుకోవడానికి కూడా కష్టమైన పరిస్థితి వుంటుంది. ఇప్పటికే ఆ పరిస్థితి ఏర్పడిందని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాలంటే పులిచింతల ప్రాజెక్టు ఒక్కటే మార్గం . నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజీల మధ్య ప్రాంతంలో 30 నుంచి 40 రోజుల వరకు డెల్టాకు సరిపోయే నీరు వుండడానికి ఉద్దేశించబడింది ఈ పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. 150 సంవత్సరాల క్రితం సర్ ఆర్థర్ కాటన్ సూచన మేరకు జనరల్ ఓర్ ఆధ్వర్యంలో కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీని నిర్మాణం చేయడం జరిగింది. అప్పటికి దాని క్రింద వుండే ఆయకట్టు ఐదు లక్షల ఎకరాలు. ఈరోజు 13 లక్షల ఆయకట్టు అక్కడ వచ్చింది. 40 లక్షల టన్నుల ధాన్యం, రెండు లక్షల టన్నుల చెరకు, మూడు లక్షల టన్నుల అపరాలు, ఆరు లక్షల టన్నుల చేపలు, అనేక రకాల వాణిజ్య ఉత్పత్తులు అక్కడ జరుగుతున్నాయి. దాని వల్ల వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి పన్ను రూపేణా రావడం జరుగుతోంది. ఇదే గాకుండా ప్రపంచ స్థాయిలోనే అత్యంత సమర్థంగా వుండే 1260 మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు కూడా ఈ ప్రకాశం బ్యారేజీ క్రింద వున్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. కృష్ణా జిల్లాలో గాని, డెల్టాలోగాని సాగునీటికి, త్రాగునీటికి ఇటువంటి పరిస్థితి వస్తుందని ఏనాడు కూడా ఎవ్వరూ కలలో కూడా ఊహించి వుండరు. వర్షం పడినా, నీటి చుక్కను చూసినా ప్రాణాలు లేచి వచ్చే పరిస్థితి ఈరోజు కృష్ణా డెల్టాలో వుంది. సాగునీరు ప్రక్కనపెడితే కనీసం త్రాగునీరు కూడా దొరకని పరిస్థితులు ఈరోజు డెల్టాలో నెలకొని వున్నాయి. ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో సాగునీరు కాలువల నుంచి రాకపోతే కనీసం భూమిలోనుంచైనా నీరు తీసుకుందామంటే ఉప్పునీరు పడుతోంది. అప్ల్యాండులో వచ్చిన విధంగా మంచినీరు రాదు, మా ఏరియాలో మొత్తం ఉప్పునీరు వస్తుంది. ఈనాడు కృష్ణా నదిలో నీరు లేని కారణంగా చివరికి త్రాగడానికి కూడా నీరు దొరకని దారుణ పరిస్థితులు డెల్టాలో వున్నాయి . దీన్ని అందరూ ప్రత్యేకంగా గమనించవలసిన అవసరం వుంది.

పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించినంత వరకు, 1995-96 వ సంవత్సరంలో రూ 509 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర జల సంఘానికి పంపించడం, దాన్ని ఆనాడు కేంద్రంలో వున్న పి.వి. నరసింహారావు గారి ప్రభుత్వం ఆమోదించి పంపడం జరిగింది. ల్యాండ్ అక్విజిషన్ కోసం, బోర్‌వెల్స్ వేసుకోవడం కోసం రెండు సంవత్సరాల నాడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే లోకల్‌గా వున్న నాయకుల వల్ల కొంత ఇబ్బంది ఏర్పడడంతో వెనక్కి వచ్చేశారని పేపర్లలో వార్తలు చూడడం జరిగింది. నల్గొండ జిల్లా నాయకులకు, ఇటు కాంగ్రెస్ కు గాని, అటు టిఆర్ఎస్ వాళ్లకు గాని ఒక్కటే మనవి చేస్తున్నాను. అక్కడ ముంపుకు గురవుతున్న గ్రామాలు కేవలం నాలుగో, ఐదో వున్నాయి. ఏరోజుకైనా వాళ్లు ఖాళీ చేయవలసిన పరిస్థితి వుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కాబట్టి అక్కడ ఎటువంటి డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ జరగడానికి అవకాశం లేదు. కాబట్టి మేము మా భూములు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం, మాకు ఇచ్చే నష్టపరిహారం ఇచ్చేస్తే వెళ్లిపోవడానికి సిద్ధంగా వున్నామని అక్కడి రైతాంగం చెబుతున్నట్టుగా సూచనలు వచ్చాయి. ఒక్కటే ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తప్పకుండా భూమిని తీసుకోవాలి, దానికి సంబంధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి, నష్టపరిహారం చెల్లించి న తర్వాతే ప్రాజెక్టును మేము మొదలు పెడతామనే గ్యారంటీ ప్రభుత్వపరంగా మాకు ఇవ్వండి చాలు .

రా.10.00

ఈ ప్రాజెక్ట్‌లకు ప్రభుత్వం ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టాల్సిన అవసరం లేదు. కృష్ణా జిల్లాలో ఉన్న రైతులు, డెల్టాలో ఉన్న రైతాంగం, ఆ రోజు ఉన్న నాయకులు 1992లో ఒక మీటింగ్ ఏర్పాటుచేసుకున్నారు. ఈరోజు అగ్రికల్చర్ మినిష్టర్‌గా ఉన్న వడ్డే శోభనాద్రీశ్వరరావుగారు, బి.జె.పి. అధ్యక్షులు వెంకయ్యనాయుడుగారు, మాజీ జడ్.పి. ఛైర్మన్ తమ్మినేని కోటేశ్వరరావుగారు కృ ష్ణాజిల్లాలోని విజయవాడలో ఒక మీటింగ్ వేసుకుని డెల్టా రైతాంగం కొరకు పులిచింత ప్రాజెక్ట్ నిర్మించే పరిస్థితి వస్తే దానికొరకు ఒక్కొక్క ఎకరానికి ఒక్కొక్క బస్తా చొప్పున గవర్నమెంట్‌కు మూల్యం కడతామని, దయచేసి ఆ ప్రాజక్ట్ కట్టించమని, ఎటువంటి

వర్షాభావ పరిస్థితులనుండైనా మా డెల్టాను రక్షించుకోగలమని చెప్పటం జరిగింది. మిగిలిన సభ్యులు కోరినట్లుగా ఇన్ని కోట్ల రూపాయలు శాంక్షన్ చేయాలని మిమ్మల్ని బలవంతపెట్టటంలేదు. మా డెల్టా ప్రాంతానికి సంబంధించిన ఎన్.ఆర్.ఐ.లు అమెరికాలో ఉన్నారు. వారందరూ ప్రత్యేకించి పులిచింతల ప్రాజెక్ట్కు తక్కువ వడ్డీతో డిపాజిట్స్ చేయటానికి ముందుకువస్తున్నారు. ప్రభుత్వానికి ఏరకంగానూ బర్డెన్ ఉండదు. డెల్టా స్థిరీకరణ జరగాలన్నా, అచ్చుటి ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండాచేయాలంటే తప్పకుండా పులిచింతల ప్రాజెక్ట్ ఏర్పాటుచేయాలి. రెండవ విషయం ఏమంటే విద్యుదుత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటంవలన నష్టం జరుగుతోంది. విద్యుత్శాఖామాత్యులకు, ఇరిగేషన్మాత్యులకు ప్రత్యేకంగా మనవిచేయదలచుకున్నాను. ఒక లక్ష ఎకరాలను సాగుచేయటానికి 14 టి.ఎం.సి.ల నీరు అవసరమౌతుంది. 1 టి.ఎం.సి. నీటితో కేవలం 5 మిలియన్ యూనిట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే ఉత్పత్తి అవుతుంది. అంటే 14 టి.ఎం.సి.లద్వారా 7 కోట్ల యూనిట్లు ఉత్పత్తి అవుతాయి. యూనిట్ రూ.1.50 లెక్కన తీసుకుంటే రూ.10.50 కోట్లు వస్తుంది. అంటే 14 టి.ఎం.సి.ల నీటికి మీకు వచ్చే లాభం రూ.10.50 కోట్లు. అదే నీటిని కాలువలద్వారా వదిలితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం సాగువల్ల రూ.34 కోట్లు, ప్రభుత్వానికి పన్ను రూపేణా వచ్చే ఆదాయం మరియు రైతుల మిగులు ఆదాయం రూ.40 కోట్లు, వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పన ద్వారా వచ్చే ఆదాయం రూ.27 కోట్లు, కాంట్రాక్టర్స్వంటి వారికి వచ్చే ఆదాయం రూ.2 కోట్లు, ముఠావనివారికి వచ్చే ఆదాయం రూ.2 కోట్లు. ఈవిధంగా ఎన్నోరకాలుగా ఆదాయం లభిస్తుంది. లక్ష ఎకరాలు సాగుచేసుకుంటే ప్రభుత్వంవారికి వచ్చే ఆదాయం రూ.118 కోట్లు. పంటకు కావలసిన టైమ్లో మీరు దయచేసి నీటిని విద్యుదుత్పత్తికి ఉపయోగించవద్దు. మామూలు టైమ్లో ఉపయోగించుకోండి. అనేకరకాలైన నష్టాలు గత సంవత్సరం చవిచూశాము. రానున్న కాలంలో కూడా చవిచూడటానికి అవకాశం ఉంది.

రెండవ విషయం ఏమంటే ఈ సభలో ఉన్న కొంతమంది సభ్యులు ప్రాంతీయ అసమానతలను రెచ్చగొట్టేవిధంగా ఎటువంటి పరిస్థితుల్లో పులిచింతల కట్టకూడదని, కడితే రక్తపాతం జరుగుతుందని సిద్ధమయ్యారు. దయచేసి ఇటువంటి స్టేట్మెంట్స్ ఇవ్వవద్దు. ప్రాంతీయ అసమానతలను రెచ్చగొట్టేవిధానం మనసులలో విషబీజాలు నాటుతుంది. ఇదెవ్వరికీ శ్రేయస్కరం కాదు. కృష్ణా డెల్టాకు 150 సంవత్సరాల చరిత్ర ఉంది. ఒక్క నయాపై సా కూడా ప్రభుత్వం ఖర్చుపెట్టలేదు. కేవలం ఆనకట్ట కట్టింది తప్పిస్తే ఈ 150 సంవత్సరాల్లో ఒక్క నయాపై సా కూడా ప్రభుత్వం ఖర్చుపెట్టలేదు. కృష్ణా, గోదావరిలలో పండిన పంట కారణంగానే అన్నపూర్ణ అన్న పేరు ఏర్పడింది. మీరు ఎస్.ఆర్.ఎస్.పి. కట్టినా, నాగార్జునసాగర్ డ్యామ్ కట్టినా మేము ఏ రోజు అడగలేదు. మా డెల్టాకు ఒక్క నయాపైసా ఉపయోగంకూడా చేయకుండా ఎందుకు ఇంత ఖర్చుపెడుతున్నారని ఏ ఒక్క రోజు అడగలేదు.

ఉపాధికల్పన ఉన్నప్పుడే రేట్ ఆఫ్ గ్రోత్ కన్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ జరిగిన రోజునుండి లెక్క వేసుకుంటే ఆంధ్రప్రదేశ్లో ఉన్న జిల్లాలన్నింటిలోకంటే, తెలంగాణా జిల్లాలన్నింటికంటే గ్రోత్ రేటు ఎక్కువగా ఉన్నది. అక్కడ ఉన్న పరిస్థితులవల్ల, జాగ్రఫికల్గా అక్కడ ఉన్న నీటిసౌకర్యంవల్లకానీయండి, వర్షపునీరువల్ల కానీయండి, ఆరోజు ఏర్పడిన డెల్టావల్ల కానీయండి అనేకరకాలుగా కోస్తా ఆంధ్ర ముందంజలో ఉంది. గత 50 సంవత్సరాలనుండి ఒక్క నయాపైసా కూడా ఉపాధికల్పన కోసం కృష్ణా డెల్టాలో ఖర్చుచేయలేదు. అయినప్పటికీ ఏ రోజూ మేము అడగలేదు. ఈనాడు 19 లక్షల పంప్సెట్లు ఆంధ్రరాష్ట్రంలో ఇస్తే అందులో 12 లక్షలు తెలంగాణాలో, 4 లక్షలు రాయలసీమలో, 3 లక్షలు ఆంధ్రలో ఇచ్చారు. 10 బిలియన్ యూనిట్స్కంటే ఎక్కువ ఖర్చుపెడుతూ రూ.2000 కోట్లు పైన సబ్సిడీ రూపేణా ప్రభుత్వం ఇస్తుంది. పర్టిక్యులర్గా ఒక రీజియన్లో ఇంత డబ్బు ఖర్చుపెడుతున్నా కృష్ణాడెల్టావారు ఏనాడూ ప్రభుత్వాన్ని అడగలేదు, ఏరోజూ ప్రభుత్వాన్ని నిలదీయలేదు. ఆంధ్రప్రదేశ్లో అన్ని రకాల వనరులను తీసుకుని ఈనాడు హైదరాబాదు అభివృద్ధి చెందింది. పెద్దపెద్దవారు ఉన్నారు. టి.ఆర్.ఎస్. నాయకులు, మా కాంగ్రెస్పార్టీలోని తెలంగాణా నాయకులు ఉన్నారు. అదేవిధంగా తెలుగుదేశం నాయకులు కూడా ఉన్నారు. వారందరికీ ఒకటే మనవిచేస్తున్నాను. మూడు రీజియన్స్ను ఒకటిగానే చూడండి. ఏరోజూ ఆంధ్రప్రదేశ్లో ఉన్నందుకు మేము బాధపడలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని జిల్లాలు మాకంటే వెనుకబడి ఉన్నప్పటికీ, మావద్ద ఉన్న డబ్బు తీసుకెళ్లి వేరేచోట ఖర్చుపెడుతున్నప్పటికీ ఏనాడు కూడా కృష్ణాడెల్టావాసులు మాకు ఈరకంగా నష్టం జరుగుతుందనే మాట లేపలేదు.

ఈనాడు కృష్ణా డెల్టాలో మాకు త్రాగునీటికి కూడా ఇబ్బంది ఏర్పడింది. బోర్లు వేసుకున్నప్పటికీ నీరు రాని పరిస్థితి ఉంది. వర్షాభావ పరిస్థితి ఏర్పడింది. ఇన్ని రకాల ఇబ్బందులుపడుతున్నాము. పులిచింతల ప్రాజెక్ట్ వస్తే తప్పించి మాకు శరణ్యం లేదని కృష్ణాడెల్టావాసులందరూ అడుగుతుంటే, నాలుగు జిల్లాలవాసులందరూ అడుగుతూంటే దానికి సంబంధించి ఈరకమైన అభ్యంతరాలు లేవనెత్తటం మంచి పద్ధతి కాదు. ఏ ఒక్కరో అడిగారని చెప్పి అందరికీ ఉపయోగపడే ప్రాజెక్ట్‌ను ఆపటం మంచి పద్ధతి కాదు. వారికి కూడా ఉపయోగపడే ప్రాజెక్ట్ ఇది. ఆరోజు నాగార్జుసాగర్ ప్రాజెక్ట్ కడుతుంటే కొన్ని వేలమంది అడ్డంపెట్టారు. ఆ రోజుల్లోనే ప్రభుత్వం సాగునీరు అందించటం కోసం ఇంత భూమిని ఎక్వైర్ చేస్తున్నామని చెప్పి నాగార్జునసాగర్‌ను కట్టటం జరిగింది. అటువంటి వ్యతిరేకత ఈరోజు కూడా వచ్చినా ప్రభుత్వపరంగా మీరు తప్పకుండా యాక్షన్ తీసుకోండి. నల్గొండ జిల్లాలో ఉన్న వారందరినీ కేకవేయండి. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం ఒకటి ఏర్పాటుచేయండి. అందరితో ఉన్న సాదకబాధకాలు చర్చిద్దాము. పులిచింతల కట్టటంవలన తెలంగాణాకు ఎటువంటి నష్టం లేదనే విషయం మరొక్కసారి మనవిచేస్తున్నాను.
రా.10.10

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ గాని, ఎస్ఆర్‌బిసి గాని లేకపోతే నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలు గాని వీటన్నింటికీ కూడా ఈ పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉపయోగపడుతుంది. పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోని నీరును మేము వాడుకున్న రోజున నాగార్జున సాగర్ మీద ప్రెజర్ పడకపోవడం వల్ల ఆ నీటిని ఏ రకంగా ఉపయోగించినా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. దయచేసి మంత్రిగారు ఈ విషయాలను గమనంలోకి తీసుకోవాలి. ఎటూవంటి ఈర్ష్యా ద్వేషాలు లేకుండా, రాగద్వేషాలకు తావు లేకుండా మూడు రీజియన్లలో అసమానతలు లేకుండా ఎన్నో సంవత్సరాలుగా డెల్టా ప్రజలు కోరుకుంటున్న పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను రాబోయే కాలంలో శాంక్షన్ చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది – ఆర్ అండ్ బి మంత్రిగారికి ఒక చిన్న మనవి. డెల్టా ఏరియాలో ఆర్ అండ్ బి రోడ్ల కు సంబంధించినంత వరకు మాకు రోడ్లు వేస్తే ఆరు నెలల కాలం కూడా అవి వుండవు. అదే అప్‌ల్యాండులో రోడ్లు వేస్తే రెండు, మూడు సంవత్సరాల పాటు చెక్కు చెదరకుండా వుంటాయి. కాని నిధులు కేటాయించేటపుడు అక్కడ, ఇక్కడ సమానంగా కేటాయిస్తున్నారు. అలా కాకుండా అప్‌ల్యాండ్‌కు లక్ష రూపాయలు కేటాయిస్తే మాకు రెండు లక్షల కేటాయించవలసిన పరిస్థితి వుంది. రానున్న కాలంలో ఆర్ అండ్ బి కి సంబంధించి నంతవరకు కేటాయింపుల విషయంలో కొంత పక్షపాతం చూపించి డెల్టాకు ఎక్కువ నిధులు కేటాయించాలి. అధ్యక్షా, బిఓటి క్రింద వంతెనలు ఇస్తున్నారు, మాకెటువంటి అభ్యంతరం లేదు. బిఓటి క్రింద సంవత్సరం, సంవత్సరమున్నర మేము టోల్‌ట్యాక్స్ కడతాం . కాని ఇంతకు ముందు 1985, 90, 92 సంవత్సరాలలో కట్టిన వంతెనలకు ఈనాడు కూడా పది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంతకంటె అన్యాయం మరొకటి లేదు. ఆనాడు కట్టిన బ్రిడ్జీలకు సంబంధించి ఆరుకొలను దగ్గర ఒక బ్రిడ్జి వుంది, అక్కడ ఇప్పటికీ పది రూపాయలు వసూలు చేస్తున్నారు. దానికి సంబంధించి ఇప్పటికే మూడు బ్రిడ్జీలకు సరిపడ డబ్బు వచ్చి వుంటుందని నా అనుమానం . అలాగే కీసర దగ్గర ఆనకట్ట వుంది. విజయవాడ నుంచి హైదరాబాదుకు వస్తే ఖచ్చితంగా అక్కడ ఆపుతారు, రోజుకు రూ. 5లు కట్టించుకుంటున్నారు. విజయవాడలోని కృష్ణా వారధి దగ్గర రూ. 5లు కట్టించుకుంటున్నారు. చిన్న వంతెనైతే పది రూపాయలు కట్టించుకుంటున్నారు. ఈరకంగా ఇంతకు ముందు ఏదైతే కట్టారో వాటిని రద్దు చేయించండి. తప్పకుండా ఈ దారి దోపిడీని అరికట్టవలసిందిగా ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. 12the March, of 2003.

**(The House then adjourned at 10.13 p.m. to meet again at 8.30 a.m. on Wednesday the 12th March of 2003**.)

-------★-------